జనవరి, ఫిబ్రవరి 1999

అరుణతార

సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక



7/-

విరసం సాహిత్య పాఠశాల - జనవరి 14, 15

కావలి





KLVA101M116

2005 (logo)

జనవరి, ఫిబ్రవరి 1999

సంపుటి : 22 సంచిక : 10

సంపాదకుడు
జి. కళ్యాణరావు
12-1-38
పార్వతమ్మ గుడి వద్ద
గుంటూపాలెం,
ఒంగోలు - 523002

సంపాదకవర్గం
షరీఫ్
వి. చెంచయ్య

సంపాదకుని లేఖ

VISION

విజన్ కొత్తమాట కాదు. పాత మాట. చాలా విలు[illegible] Plan the future with great imagination or wisdom [illegible] రాజకీయంగా వుంది. ఆర్థికంగా వుంది. సాంఘికంగా [illegible] పరంగా వుంది. అట్లా అనేక విధాలుగా వుంది.

Jesus came to Paul in a vision – అర్థాన్ని వివరి[illegible] వాక్యం చాలనుకొన్నారు పాపం నిఘంటువు రాసినవాళ్ళు.

కాని విజన్ అంటే యిప్పుడు అక్కడే ఆగి ఆలో[illegible] వీలులేని పదమై పోయింది.

వాజ్‌పాయ్‌కి ఓ విజన్ వుంది. అద్వానికి ఓ విజన్ [illegible] పరివార్.......... మొత్తంగా బి.జె.పి.కి ఓ విజన్ వుంది.

ఆ విజన్ ఖరీదు మొన్న ముస్లిమ్‌ల నెత్తుటి వాగ, [illegible] క్రైస్తవుల వూచకోత.

విజన్ అంత భయంకరంగా వుంటుందని ఆ పదం [illegible] ఆ పదానికి తెలీదు. 'సావిత్రి'ని రాసిన అరవిందకూ అన్పిం[illegible]

చంద్రబాబుకు ఓ విజన్ వుంది. విజన్ 2020 అని [illegible] కొన్నాడు. దానికి విదేశీ పెట్టుబడిదార్ల ప్రశంస వుంది. స్వదే[illegible] మద్దతు వుంది. కుహనా మేధావుల సర్టిఫికెట్ వుంది.

రాష్ట్రాన్ని మొత్తాన్ని తాకట్టు పెట్టిన వైనం ఆ విజ[illegible] సామాన్యుల సమాధులకు విదేశీ పెట్టుబడులు వాకే [illegible] అందులో వుంది.

'విజన్' ఆలోచించాల్సిన పదమై కూర్చొంది చాలా [illegible]

(signature)

ఈ సంచిక వెల	:	7 రూ.
సంవత్సర చందా	:	75 రూ.
జీవిత చందా	:	1000 రూ.

రచనలు, [illegible]
ఎడిటర్‌కి [illegible]

చరిత్రపుటల్లో....

క్రిస్టోఫర్ కాడ్వెల్

Art is the Product of Society,
As the Peral is the Product of Oyster.

పై మాటలు క్రిస్టోఫర్ కాడ్వెల్‌వి. నిజమే. ఆణిముత్యాలు ఎక్కడ దొరుకుతాయి. అగాధమైన జలనిధులలోనే దొరుకుతాయి. కవిత్వం సమాజం వేరువేరుగా లేవు. సమాజంతో కవిత్వం ముడిపడి వుంది. అధ్యయనం ఆ రెంటినీ సమన్వయం చేసుకొనే జరగాలి. అట్లా కాకపోతే అది అధ్యయనం కాదు.

అది కవిత కావచ్చు, నవల, నాటకం, విశ్లేషణ, విమర్శ ఏదైనా కావచ్చు. ఎక్కడైనా పుట్టొచ్చు. కాలం ఏదైనా కావచ్చు. దేశం ఏదైనా కావచ్చు. అన్నీ సమాజంతోనే వున్నాయి.

అట్లా చెప్పకపోతూ కాడ్వెల్ మార్క్సిస్టు దృక్పథంతో సాహిత్యాన్ని, సమాజాన్ని, ఉత్పత్తి విధానాల్ని వాటి సంబంధాలని, మతాన్ని, కళని, సాంకేతిక శాస్త్రాలని అధ్యయనం చెయ్యడానికి తన రచనల ద్వారా ప్రపంచానికి ఓ నమూనాని అందించాడు. ఓ మార్గాన్ని చూపించాడు.

మార్క్సిస్టు తాత్విక రచయిత క్రిస్టోఫర్ కాడ్వెల్.

1907 అక్టోబర్ 20న పుట్టాడు. 1937 ఫిబ్రవరి 12న మరణించాడు. మరణం మామూలుది కాదు. నాజీ ఫాసిస్టులతో పోరుతూ మరణించాడు. యుద్ధరంగంలో మరణించాడు. అప్పటికి ఆయన వయస్సు 30 లోపే. సరిగ్గా 29 సంవత్సరాల మూడు నెల్ల పన్నెండు రోజులు.

అసలు పేరు సెంట్ జాన్ స్ప్రిగ్గ్. తల్లి పేరు జన్నీ మేరీ కాడ్వెల్. తల్లి పేరే కలం పేరైంది. మే, 1935లో 'దిస్ మై హాండ్' అనే నవలకు మొదటిసారి ఈ కలం పేరు వాడాడు. అప్పటి నుండి ఈ పేరుతోనే రాశాడు.

ఆయన రచనల్లో కన్పించేది నిజాయితీ, నిబద్ధత, మార్క్సిజం మీద ఆయనకున్న అచంచల విశ్వాసం. ఆయన కమ్యూనిస్టుగా బతికాడు. కమ్యూనిస్టుగానే చనిపోయ్యాడు. 1934 నుంచి ఆయన మార్క్సిస్టు అయ్యాడు. ఆయన అమూల్యమైన రచనలన్నీ ఆయన మరణం తర్వాతే అచ్చయ్యాయి.

ఆయన రచనల్లో "ఇల్యూజన్ అండ్ రియాలిటీ (భ్రమ వాస్తవికత) స్టడీస్ ఇన్ ఏ డైయింగ్ కల్చర్ (మరణోన్ముఖమైన సంస్కృతిపై అధ్యయనం), ఫర్దర్ స్టడీస్ ఇన్ ఎ డైయింగ్ కల్చర్ (మరణోన్ముఖమైన సంస్కృతిపై మరికొంత అధ్యయనం) ఆయన సునిశిత మేధాబలాన్ని, గతితార్కిక చారిత్రక భౌతిక వాద అవగాహనని మన ముందు వుంచుతాయి.

ఈ ప్రపంచంలో కమ్యూనిస్టులు స్వేచ్ఛ కోసం పోరాడుతారు. స్వేచ్ఛ కోసం మరణిస్తారు. ఎందుకు అట్లా పోరాడుతారు. ఎందుకట్లా మరణిస్తారు. అంతిమ విశ్లేషణలో కమ్యూనిజమే స్వేచ్ఛ అని ఎందుకు తెలుసుకోగలుగుతారు. కాడ్వెల్ తన "స్టడీస్ ఇన్ ఏ డైయింగ్ కల్చర్" లో వివరిస్తాడు. "స్వేచ్ఛ అంటే ఏమిటో వివరించడానికి చేసిన బలమైన, సంక్షిప్తమైన, విస్తృతమైన, తీవ్రమైన ప్రయత్నమే" అని ఆ పుస్తకానికి రాసిన ఉపోద్ఘాతంలో అంటాడు జాన్ స్ట్రాచీ.

ఆయన మనిషిని, ప్రకృతిని, చరిత్రని, మనస్తత్వాన్ని తత్వశాస్త్రాన్ని ఇట్లా ప్రతి అంశాన్ని గూర్చి మాట్లాడాడు. ఏది మాట్లాడినా సరుకుల ఉత్పత్తి ప్రధానమైన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్ సంబంధాలు ఆయా అంశాలలోని అసలు సమస్య సంక్షోభాని భగ్గున వేసి హీన సంస్కృతిని ఎట్లా సృష్టించాయో వివరిస్తాడు. ఈ ప్రపంచం తల్లక్రిందులుగా వుంది. దాన్ని సరిగ్గా నిలబెట్టాలి. అట్లా నిలబెట్టగలిగేది శ్రామిక రాజ్యం, ప్రజల సంస్కృతి మాత్రమే, మార్క్సిజం మాత్రమే అని ఆయన సమర్థవంతంగా వివరిస్తూ, నిరూపిస్తూ రచనలు చేశాడు.

సాహిత్య రంగాల్లో ఆధునికానంతర ధోరణులు రోజుకో వికృత రూపం దాలుస్తున్న ఈ రోజుల్లో కాడ్వెల్‌ను తప్పనిసరిగా చదవాల్సి వుంది. ఆయన ఆలోచనలు, ప్రతిపాదనలు, విమర్శలు, విశ్లేషణలు అందరికీ అవగాహన కాకపోవచ్చు, కాని ఆయన్ని చదివిన తర్వాత తల్లకిందుల్లో వున్న ప్రపంచాన్ని సరిగ్గా కాళ్ళమీద నిలపాలంటే మార్క్సిజం ఎంత సమర్థవంతమైందో అర్థమౌతుంది.

1946, ఫిబ్రవరి 18 - నావికా తిరుగుబాటు

ఫిబ్రవరి 18, 1946

బొంబాయిలో నావికా తిరుగుబాటు ప్రారంభమైంది. బొంబాయి ఓడరేవులో యుద్ధనావికులకు తర్ఫీదు ఇచ్చే ఓడలున్నాయి. వాటిల్లో "తల్వార్" అనే ఓడ ఒకటి. ఆ ఓడలో సిబ్బంది (Ratings) అకస్మాత్తుగా ఆందోళన ప్రారంభించారు. తమకు పెట్టే భోజనంలో యిసుక కలుపుతున్నారనేది తక్షణ కారణం. అలా ఆందోళన మొదలెట్టిన సిబ్బంది మీద అధికారులు తగిన చర్యను తీసుకోడానికి సిద్ధపడ్డారు. రేవులో వున్న 20 ఓడలలో వున్న సిబ్బంది అంతా తల్వార్ సిబ్బంది ఆందోళనలో భాగం అయ్యారు.

ముఖ్యమైన కోర్కెలు ముందుంచారు. నావికులలో జాతి విభేదాలు చూపరాదు. నావికాదళంలోని యూరోపియన్లకు వర్తించే

నిబంధనలు భారతీయ నావికులకు కూడా వర్తింపచెయ్యాలి. సరైన వసతి కల్పించాలి. ఆహార వసతి ప్రధానమైన డిమాండ్. బ్రిటిష్ అధికారులు భారతీయ నావికుల్ని అవమానాలకు గురిచెయ్యడం జరగరాదు.

నావికుల సమ్మె కమిటీ ఏర్పడింది. ఫిబ్రవరి 19న బొంబాయిలో ప్రదర్శన జరిగింది. అది రాజకీయ పోరాటంగా మారింది. పైన చెప్పిన కోర్కెలకు మరో రెండు కోర్కెలు కలిశాయి. రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యాలి. బ్రిటిష్ - ఇండియా సైన్యాలు ఇండోనేషియా నుండి వైదొలగాలి. సామ్రాజ్యవాద శక్తులను వ్యతిరేకించే అన్ని వర్గాల ప్రజల్ని ఐక్యం చెయ్యడానికి ఈ పోరాటం కృషి చేసింది.

ఫిబ్రవరి 20న నావికా సైనిక దళాలు బొంబాయి చేరాయి. పోరాటం చేస్తున్న నావికులు మరింత సంఘటితమై వచ్చారు. ఫిబ్రవరి 21న కాల్పులు జరిగాయి. ఫిరంగులు కాల్చబడ్డాయి. పగలు నాలుగు గంటల ప్రాంతంలో పోరాటం నిలిచిపోయింది.

ఈ వార్త దేశాన్ని కుదిపేసింది. తిరగబడ్డ నావికులకు మద్దతుగా కరాచీ, కలకత్తా, మద్రాసు, విశాఖపట్నం ఓడరేవుల్లోని నావికులు, ఢిల్లీ, థానా, పూనాలలో సముద్ర పనులకు సంబంధించిన నావికులు పోరాటంలోకి దిగారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు బొంబాయిలో ఫిబ్రవరి 22న జనరల్ సమ్మె ప్రదర్శనలు, సమావేశాలు జరిగాయి. ప్రజల మీదికి బ్రిటిష్ ప్రభుత్వం పోలీసు దళాలను పంపింది. సైన్యం కూడా వాటికి తోడయ్యింది. 300 మంది చనిపోయ్యారు. 4700 మంది గాయపడ్డారు.

పోరాటం సాయుధ పోరాట రూపం తీసుకొంది. ఈ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దత్తు ఇచ్చింది. జాతీయ కాంగ్రెస్ పోరాటానికి సానుభూతిని మాత్రమే ప్రకటిస్తూ చేతులు దులుపుకొంది. అంతేకాదు పోరాటాన్ని నిలుపు చెయ్యమని ప్రాధేయ పూర్వకంగా కోరింది.

నావికుల పోరాట కమిటీతో సంప్రదింపులు సాగించడానికి కాంగ్రెస్ నాయకుడు వల్లభాయి పటేల్ బొంబాయి చేరాడు. కాంగ్రెస్, ముస్లింలీగ్ నాయకుల ఒత్తిడి మూలంగా పోరాట కమిటీ ఫిబ్రవరి 23న సమ్మెను విరమించుకోడానికి అంగీకరించింది. కొన్ని ప్రాంతాలలో పోరాటం ఆగలేదు. కాల్పులు ఆగలేదు. పటేల్ తనకి సహజమైన పోరాట వ్యతిరేక ఎత్తులతో పోరాటం మీద నీళ్ళు చల్లాడు. గాంధీ అహింసావాదం అందుకు తోడ్పడింది. సిబ్బందిని లొంగి పొమ్మని, వారి మీద కేసులు లేకుండా చేసే బాధ్యత తనదని పటేల్ హామీ ఇచ్చాడు. ముస్లిం లీగ్ కూడా అదే వాగ్దానం చేసింది. కాని పోరాటం ఆగిన రెండు రోజులకే పోరాట నాయకులను అరెస్టు చెయ్యటం జరిగింది.

చివరిసారిగా పోరాట కమిటీ అధ్యక్షుడు "మేము భారతదేశానికి లొంగిపోతున్నాం. కాని, బ్రిటిష్ ప్రభుత్వానికి కాదు" అని ప్రకటన చేశాడు.

నిజానికి యిది ప్రజా ఉద్యమం. బ్రిటిష్ పాలనపైన ప్రజలు ఎంచుకొన్న సాయుధ పోరాటం. హిందూ ముస్లిం ఐక్యత ఇక్కడ ఆచరణగా కన్పించింది. సామాన్యులు ప్రధాన పాత్రధారులుగా ముందుకొచ్చారు. ఓడ పని కార్మికులు, సిబ్బంది యూనియన్ జాక్ పతాకాన్ని ఓడమీద నుంచి దించారు. ఇంక్విలాబ్ జిందాబాద్. హిందూ ముస్లిం ఐక్యత వర్ధిల్లాలి. బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలి. రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యాలి అంటూ నినదించారు. బ్రిటిష్ సైన్యానికి ఎదురొడ్డి నిలిచారు. దీన్ని హింస అన్నారు కాంగ్రెస్ జాతీయ నాయకులు. "నావికా సిబ్బంది ఆయుధాలు ధరించి ఉండవలసింది కాదని" వల్లభాయి పటేల్ ఒక ప్రకటనలో ప్రకటించాడు. బ్రిటిష్ సైన్యం కాల్పుల్లో పటేల్‌కు, గాంధీకి హింస కన్పించలేదు. దీన్ని వ్యతిరేకించే ప్రజల పోరాట రూపంలో వీళ్ళకు హింస కన్పిస్తుంది.

జాతీయ కాంగ్రెస్ చరిత్రంతా అట్లాగే సాగింది. గాంధీ అహింసా సిద్ధాంతమంతా పోరాడే ప్రజలను తొక్కి పెట్టడానికి నీతి సూత్రాలతో ముందుకు నిల్చింది. స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గాంధీ అహింసా సిద్ధాంతం తాలుకూ ఏ పేజీ తిప్పినా అదే కన్పిస్తుంది.

ము...

క్రిస్టొఫర్ కాడె...

వె... క...

డా...

లో...

ఇందులో. ..

సంపాదకుని ...
చరిత్రపుటల్లో
సంపాదకీయం
ప్రత్యేక వ్యా...
కవిత .....
పాట ....
కథ ....
కథ ....
కథ ....
నవల ....
అధ్యయనం . .
పుస్తక సమీక్ష .
పుస్తక పరిచయం
ఉత్తరాలు ...
వ్యక్తిత్వం

సంపాదకీయం

హిందుత్వ రాజకీయాలు - లౌకికవాదం

పాణి

జనవరి 22 ఒరిస్సాలోని కెయోజార్ జిల్లా మనోహర్‌పూర్ గ్రామంలో హిందూత్వ శక్తులు ఒక ఆస్ట్రేలియన్ మిషనరీపై దాడిచేసి ముగ్గురిని సజీవదహనం చేశారు. ఫిబ్రవరి 7 వ తేదీ కమందాల్ జిల్లాలో క్రైస్తవమతాన్ని ఆచరించే గిరిజన యువతిపై అత్యాచారం చేసి చంపేశారు. ఈమెతోపాటు మరోకుర్రాణ్ణి కూడా హత్య చేశారు.

గత కొన్నెల్లుగా క్రైస్తవులపై దాడుల పరంపర కొనసాగుతూనేవుంది. అధికారంలోకి రాకముందు బాబ్రీ మసీదు విధ్వంసానికి, ముస్లింలపై దాడులకూ పాల్పడ్డ హిందూ మతోన్మాదులు యిక క్రైస్తవులపై మొదలుపెట్టారు. యివేవీ యాదృచ్ఛిక చర్యలు కావు. మతదురంహకారం రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుంటే ఎంత ఫాసిస్టు లక్షణాలను ప్రదర్శిస్తుందో స్పష్టమవుతోంది. దేశవ్యాప్తంగానే సంచలనాన్ని, విషాదాన్ని పంచుతున్న ఈ దాడులు హిందూత్వ ప్రమాదాన్ని మరింత నిశితంగా చూడాల్సిన సన్నివేశాన్ని ముందుకు తెచ్చాయి. ఇది ప్రజాస్వామ్య శక్తుల్లో ఎంత ఆలోచనాత్మక చర్చను ముందుకు తెచ్చిందో, పాలకవర్గాల్లో కూడా అంత కదలిక తీసుకొనివచ్చింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, సమీకరణాల్లో మార్పులు చకచకా జరిగిపోతున్నాయి. పాలక రాజకీయాల స్వభావం మరింతగా బజారునపడ్డది. ఎప్పటికంటే చాలా ఎక్కువగా 'లౌకికవాదం' పై చర్చ నడుస్తోంది. సంఘ పరివార్ ఆంతరంగిక స్థాయినుండి, బైటివైపు బి.జె.పికి మద్దతు యిచ్చేవాళ్ళదాకా మైనారిటీ హక్కుల పరిరక్షణకై పూనుకున్నట్టు ప్రకటనలిస్తున్నారు. నిజానికి పాలకవర్గ రాజకీయాలు లౌకికవాదాన్ని బంతులాడు కుంటున్నాయి. కేంద్ర మంత్రి ఖురానా బి.జె.పి. ప్రభుత్వాన్ని కుహనా హిందూత్వవాదులు అప్రతిష్టపాలు చేస్తున్నారని నిరసనగా రాజీనామా చేశాడు. ఆయనకు 'కుహనా హిందూత్వ వాదుల'పై కోపమేగాని, సంఘపరివార్, బి.జె.పీ. లకు తను వ్యతిరేకం కాదని, బి.జె.పి ఎజెండాపై తనకు విశ్వాసం ఉన్నదని పదే పదే ప్రకటించుకున్నాడు. ఆయనే ఒక సందర్భంలో గ్రాహంస్టయిన్ కుటుంబంపై దాడికీ, భజరంగదళ్‌కు సంబంధం ఉందని ఆరోపించాడు. కానీ ఆ పార్టీ అధ్యక్షుడు కుశాభావు ఠాక్రే మాత్రం కేంద్రప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే ఇలాంటి ప్రచారం జరుగుతోందని అన్నాడు. స్వయంగా ప్రధాని మైనారిటీ హక్కులను కాపాడుతానని ప్రకటించాడు. జరిగిన ఘటనలపై విచారణ జరపమని కమిటీలను పురమాయించాడు కూడా. కానీ దాడుల పరంపర ఆగలేదు. ఆయన దాడులకు విదేశీశక్తుల కుట్రల్లో కారణాలు వెతికాడు.

సోనియా 'గాంధీ'ల వారసత్వంలో మత సహనం గురించి, లౌకిక ప్రజాస్వామ్యం గురించి దేశమంతా ప్రచారం చేస్తోంది. బాబ్రీ విధ్వంసం వేళ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పాత్రను దాచేసి హిందూత్వ శక్తుల దుర్మార్గాల గురించి మాట్లాడుతోంది. కాంగ్రెస్ హయాంలో వేలాది సిక్కుల ఊచకోతకూ, హిందూత్వ శక్తులకూ ఏ సంబంధం లేదని మనలను నమ్మమంటుంది. దేశంలో లౌకిక రాజ్యస్థాపన కోసం బి.జె.పి ప్రభుత్వ పతనాన్నీ, కాంగ్రెస్ చేతుల్లోకి పగ్గాలను రావడాన్నీ పరిష్కారంగా కోరుకుంటుంది.

ఉభయ కమ్యూనిస్టులు లౌకికశక్తుల ఏకీకరణకై సరికొత్త సూత్రీకరణతో కుస్తీ పడుతున్నారు. సందర్భానికి అనుగుణంగా తమ స్థానాలను మార్చుకోవడానికీ ఈ సూత్రీకరణలూ - వ్యాఖ్యానాలూ అవీ కనీసంగా కూడా దాచుకోలేని స్థితిలో వాళ్లున్నారు. చంద్రబాబు అభివృద్ధి పారదర్శకతతోపాటు రాజకీయ సమీకరణాలు అల్లడంలో కూడా మిగితా వాళ్లందరికంటే చురుకైనవాడనీ, లౌక్యుడనీ బి.జె.పి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆయన అనుసరిస్తున్న అన్ని అవకాశవాద పద్ధతులు తేటతెల్లం చేస్తున్నాయి. చంద్రబాబు హైటెక్ అభివృద్ధి, విదేశీ అప్పులు హిందూత్వ రాజకీయ చట్రంలో ఎంత చక్కగా యిమిడిపోగలవో తెలుస్తూనే ఉంది. వీళ్లంతా బి.జె.పి మైనారిటీ హక్కులను కాలరాస్తోందనీ..... యికసహించేది లేదనీ ప్రకటిస్తూనే ఉన్నారు. లౌకికవాదాన్ని కాపాడటమే తమ లక్ష్యమని చాటుకుంటున్నారు. విచిత్రంగా హిందూ మతోన్మాదులుగా పేరుమోసిన వాళ్లు కూడా లౌకికవాదం

గురించి మాట్లాడటంలో పోటీపడుతున్నారు. తమ రాజకీయ భవిష్యత్ కోసమో, పరువు ప్రతిష్ఠలను నిలబెట్టుకోవడం కోసమో, నాజూకుగా మోనకారితనాన్ని ప్రదర్శించడం కోసమో ఈ లౌకికవాద చర్చ ఉపయోగపడుతున్నది. వాస్తవానికి పాలక రాజకీయాల్లోని మతతత్వం నగ్నంగా బైటపడే మరో సందర్భాన్ని ఈ దాడులు ముందుకు తెచ్చాయి.

బి.జె.పి రథయాత్రలు నిర్వహించినపుడు, మసీదును కూల్చినపుడు ఓట్లకోసం హిందువుల్ని రాజకీయాల్లో రెచ్చగొడుతున్నదని చాలామంది ఉదారవాదులు అభిప్రాయ పడ్డారు. అధికారం కోసం పాలకవర్గాల్లోని ఒక సెక్షన్ హిందూత్వాన్ని ఉపయోగించుకుంటుందని విశ్లేషించారు. యిది కొంతవరకు నిజమే. కాంగ్రెస్ మొదలుకొని ప్రాంతీయ పార్టీలదాకా బి.జె.పి.ని హిందూత్వ పార్టీ అనీ, లౌకికవాదానికి అది ప్రమాదకరమనీ తిట్టిపోస్తున్నారు. యిటీవల తిరుపతి సభలో సోనియా బి.జె.పి.ని హిందూత్వ పార్టీ అంటే, ఆ పార్టీ పెద్దలకు ఎంత కోపం వచ్చిందో! వాళ్ళు కాంగ్రెస్ కాలంలో జరిగిన మతకలహా లన్నింటినీ ఏకరువు పెట్టారు. మిగితా పార్టీలన్నీ మతాన్ని ఉపయోగించు కుంటున్నాయనీ, తాము ప్రజల జీవితంలో మత ప్రమేయం లేని లౌకికతత్వాన్ని పెంచి పోషించడానికి పూనుకున్నామని హిందూత్వ శక్తులు దబాయిస్తున్నాయి. ఈ తరహా జీవన విధానాన్ని 'జాతీయ సంస్కృతి' అని తమ ఎజెండాలోకి ఎక్కించారు. అందువల్ల హిందూత్వాన్ని, హిందూత్వ రాజకీయాలను, లౌకికవాదాన్ని మరింత నిశితంగా పరిశీలించాలి.

భారతదేశంలో వలసపాలనవల్ల, మతతత్వ రాజకీయాల పునాదిగా, దేశవిభజన ప్రాతిపదికగా అధికార మార్పిడివల్ల కలిగిన లౌకిక భావనకూ మత ప్రమేయంలేని, మతరహిత ప్రజాస్వామ్యానికీ పొంతన కుదరదు. యిక్కడి లౌకికభావన అధికారమార్పిడివల్ల సంక్రమించిన 'ప్రజాస్వామ్య' చట్రంనుండి పుట్టినదే. దీనివల్లనే ఆ చట్రంలో భాగమైన పార్టీలన్నీ తమను తాము లౌకిక శక్తులుగా ప్రచారం చేసుకుంటాయి. ఎదుటివాళ్లను మతతత్వ శక్తులని తిట్టిపోస్తాయి. బి.జె.పి కూడా యితరులను కుహనా లౌకికవాదులనీ, తాము అసలైన సెక్యులరిస్టులమనీ చెప్పుకోవటంతోనే ఈ లౌకికవాద సారాంశం అర్థమవుతుంది. భూస్వామ్యానికీ, హిందూత్వానికీ, దళారీ పాలకులకూ ఉన్న సంబంధంరీత్యా 'లౌకికభావన'ను పాలకపార్టీలు ఎట్లా ఉపయోగించుకుంటున్నాయో తెలిసిపోతుంది. సాధారణంగా సెక్యులర్ భావనలో ఉండవలసిన స్వేచ్ఛ, సమానత్వం, మతపరమైన తటస్థతకు, పాలకవర్గరాజకీయాలకు అన్వయం కుదరదు. వీటికి బైట 'లౌకికవాదాన్ని' చూచి, లౌకికవాదానికి ప్రమాదం జరుగుతుందని నమ్మేవారికి హిందూత్వ రాజకీయ పరిణామాలు ఆందోళన కలిగించవచ్చు. వాస్తవానికి ఒకపక్క ముస్లింలపైన, క్రైస్తవులపైన దాడులు చేస్తూనే మరోపక్క లౌకికవాదం గురించి మాట్లాడే బి.జె.పి [illegible] అభ్యంతరం కానంతగా, యిబ్బంది కానంతగా మన [illegible] చెలామణిలో ఉంది. దీన్నుండే యింకాస్త లోతుగా [illegible] హిందూత్వం కేవలం ఓట్లకోసం మాత్రమే కాదని తెలుస్తుంది. [illegible] అధికారంలోకి వచ్చాక చేపట్టిన చర్చల్లో (అంతకు [illegible] జీవన రంగాలన్నింటినీ హైందవీకరించడం అనే [illegible] పని ఫ్యూడల్, సామ్రాజ్యవాద దోపిడీ చట్రంలో మిగ[illegible] బి.జె.పి నేరుగా, విచ్చలవిడిగా చేస్తున్నది.

క్రైస్తవులపై దాడులు పార్లమెంటరీ రాజకీయ[illegible] శక్తులకున్న గాఢమైన సంబంధాన్ని తెలియచేస్తున్నాయి. [illegible] కేవలం అధికారం కోసం మాత్రమే కాదనీ, అంతక[illegible] ప్రయోజనాల సాధన కోసం కూడా ననీ సూచిస్తున్నా[illegible] మైనారిటీల జీవితం చుట్టూ, నేలపాలైపోతున్న వా[illegible] అల్లుకొని వున్న పాలకవర్గ రాజకీయాలు, వాటి [illegible] విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఏ మతంలోనూ లే[illegible] పీడన పునాదిగా వున్న హిందూత్వం ఉన్మాదస్థాయిని [illegible] రాజ్యస్థానానికి చేరుకున్న ఫలితం యిది. నిజానికి [illegible] ఎదుర్కొంటున్నవారంతా మైనారిటీ హైందవ సమాజం[illegible] దళితులూ గిరిజనులే. గుజరాత్‌లోనైనా, ఒరిస్సాలో[illegible] బలైపోతున్నది వీళ్ళే. భూస్వామ్యానికీ, హిందుత్వా[illegible] దళారీ రాజ్యంతో, రాజకీయాలతో సంక్లిష్టమైపోయి [illegible] బైటపడుతున్నది. నగరాల నుండి పల్లెలదాకా సాగి[illegible] శక్తుల కవాతులు ఈ దేశంలోని మైనారిటీ మతా[illegible] సమస్య కాదు. సమస్త జీవనరంగాల్లో ఫాసిస్టు నియం[illegible] హైందవ విలువలు దురాక్రమణకు సన్నాహాలు జరు[illegible] జీవితంలోని అన్ని పార్శ్వాలపై బ్రాహ్మణీయ [illegible] సంపాదించుకోవడానికి సిద్ధపడుతోంది. ఈ సందర్భం[illegible] వల్లించే లౌకికవాదం గుట్టు విప్పి చెప్పాల్సి వుం[illegible] ముసుగులో నున్న రహస్య ఎజెండా (జీవన రంగా[illegible] నైజేషన్ అంటే బ్రాహ్మణీయ హైందవీకరణ [illegible] ప్రణాళిక)ను ఎండగట్టాల్సి వుంది. భూస్వామ్య, దళా[illegible], హిం[illegible] మధ్యవున్న విడదీయలేని సంబంధాన్ని ఎత్తిచూపడ[illegible] ప్రతిఘటించడానికి సంఘటిత నిర్మాణాలు అవసరం [illegible] ప్రతిఘటనోద్యమాలు మాత్రమే దళిత, మైనారి[illegible] హక్కులను పరిరక్షిస్తాయి.

ప్రత్యేక వ్యాసం

స్వేచ్ఛా విఫణి భంగపాటు

The Free Market Fiasco

ఎరిక్ టౌసెయింట్
మరియు
డినిసె కామన్నె

అనువాదం : అరుణ్

(1991నుండి దేశంలో స్వేచ్ఛావిఫణిని సమర్థిస్తూ టన్నులకొద్ది కాగితాలలో ప్రచారం సాగుతూ వస్తున్నది. ప్రధానమంత్రి నుండి మన రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు దాకా స్వేచ్ఛావిఫణి విధానాలనవలంభిస్తున్న 'ఆసియా టైగర్ల'ను, జపాన్‌ను మనం ఆదర్శంగా తీసుకోవాలనీ అనునిత్యం మనల్ని ఊదరగొడుతున్నారు. 'ఆసియాటైగర్లు' పిల్లులుగా మారడం, జపాన్ ఆర్థిక సంక్షోభంలో కూరుకపోవడం, ఆదేశాల్లో అవినీతి పరాకాష్టకు చేరి కొందరు అధ్యక్షులకు, ప్రధానమంత్రులకు శిక్షబడటం - యివన్నీ స్వేచ్ఛా విఫణి సాధించిన విజయాలు నీటిబుడగల్లాంటివనే విషయాన్ని స్పష్టం చేసాయి. స్వేచ్ఛా విఫణి విజయాల మాటల గారడీల వెనుక వాస్తవలేమిటో ఈవ్యాసం మనముందుంచింది - ఇక వాస్తవం నుండి సత్యాన్ని వెలికిదీయడం మన వంతు కర్తవ్యం -అనువాదకుడు)

జపాన్: అగష్టు 1995: బ్యాంకులకు మరియు ఇతర ఋణ మంజూరు సంస్థలకు వసూలుకాని సమస్యాత్మక రుణాల మొత్తం కనీసం 500 బిలియన్ డాలర్లుగా వుందని బయటపడింది.

జపాన్ దేశంలో వసూలు గాని ఈ అంతర్గత ఋణాల మొత్తం తక్కువైనదేమీ కాదు. ఇది, మూడవ ప్రపంచదేశాల, మరియు మాజీ సోవియట్ కూటమి దేశాల మొత్తం విదేశ అప్పులలో నాలుగవ వంతుకు సమానం. గత 15 సంవత్సరాలుగా జపాన్ పెట్టుబడిదారులు అనుసరించిన మితిమీరిన స్పెక్యులేషన్ వల్ల కలిగిన ఫలితమిది. కొన్నాళ్ళ క్రితం వరకు ఆయా సంస్థలకు మంచి, నిజాయితీ పరులైన కుటుంబ యజమానులుగా ఈ పెట్టుబడి దారుల గురించి బహుళ ప్రచారం జరిగింది కూడా. అయితే, ఆగష్టు 1995 బయట పెట్టిన వాస్తవాలు మనల్ని రెండు రకాల ఆలోచనలకు పురికొల్పాలి.

మనం సమ్మె చేయరాదనీ, సెలవులు యెక్కువరోజులు వినియోగించుకోరాదనీ, పారిశ్రామిక సంస్థల ప్రయోజనాలకు మనం అంకితం కావాలనీ, యెన్ని కష్టనష్టాలు కోర్చి అయినా పోటీకి సిద్ధపడాలనీ, ప్రపంచ కార్మిక వర్గాన్నంతా నమ్మించడానికే జపాన్ సాధించిన 'అద్భుత ప్రగతి' గురించి యెన్నో ప్రసంగాలు చేయబడ్డాయి. కాని వాస్తవం వేరుగావుంది. జపాన్ పెట్టుబడిదారులు, మనకు చెప్పినంతగా, నిజాయితీ పరులుకాదు. ముందు చూపుకలవారు గాదు. జపాన్ ఆర్థిక వ్యవస్థలో స్పెక్యులేషన్ వ్యాపారవువాటా తగినంతగా పెరిగింది. తమ బ్యాంకింగ్ వ్యవస్థ పతనం కాకుండా రక్షించేందుకు, జపాను ప్రభుత్వం తనదేశ ప్రజల ప్రయోజనాలనీ ఫణంగా పెట్టి పెట్టుబడీదారుల డబ్బును తిరిగి చెల్లించింది. (ఇదే విధంగా 1980లలో అమెరికా బ్యాంకులు దివాళా తీయకుండా వుండేందుకు అమెరికా ప్రభుత్వం "పొదుపు మరియు ఋణాల పేరుతో జోక్యం చేసుకున్నారు.) పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలని దెబ్బ తీస్తూ, జపాన్ ప్రభుత్వం సమస్యాత్మక ఋణాల్ని చాలా వాటిని మాఫీ చేసింది.

మూడవ ప్రపంచదేశాలు, అంతకన్నా కొంచెం తక్కువ స్థాయిలో మాజీసోవియట్‌కూటమికి చెందినదేశాలు జపాన్‌కు 90 బిలియన్ డాలర్ల మేరకు అప్పుగా వున్నాయి. అయితే జపాన్ స్వదేశీ మార్కెట్‌కు చెందిన 500 బిలియన్ డాలర్ల రుణంతో పోలిస్తే పై మొత్తం చెప్పుకోదగ్గదేమీకాదు. అంతేగాక, ఆ 90 బిలియన్ డాలర్ల రుణం సమస్యాత్మక మైనదీ కాదు. ఎందుకంటే అప్పుతీసుకున్న దేశాలు క్రమశిక్షణతో జపాన్‌కు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తాయి. జి-7 మరియు పారిస్ క్లబ్‌లకు చెందిన దేశాలన్నిటిలోనూ, వ్యవస్థాగత మార్పులను తాను రుణమిచ్చిన దేశాలు తు.చ. తప్పకుండా అమలు చేయాలని అతి కఠినంగా వ్యవహరించే దేశం జపాన్. అంతేగాక, మూడవ ప్రపంచ దేశాల రుణాల్ని యేకొద్దిమేరకు మాఫీ చేయడానికీ అంగీకరించని దేశంకూడా జపానే. మూడవ ప్రపంచదేశాలనుండి మరియు మాజీసోవియట్‌కూటమిదేశాలనుండి తాను వసూలు చేసిన మొత్తాన్ని తన జాతీయ ఆర్థిక రక్షణ ప్రణాళికకై జపాన్ కొంతమేరకు వినియోగిస్తుందని మనం ఊహించవచ్చు. 1990 నుండి 92 వరకు రుణగ్రస్థదేశాలనుండి జపాన్ వసూలు చేసినది 150 బిలియన్ డాలర్లుకాగా అది యిచ్చిన అప్పుకేవలం 90 బిలియన్ డాలర్లు మాత్రమేనని మనం గ్రహించాలి.

తన స్పెక్యులేషన్ ఆర్థికవ్యవస్థకు పడిన గండిని పూడ్చడానికి జపాన్ తనదేశ ప్రజలపైన పొదుపు (an3teni[illegible] చర్యలను అమలు చేస్తూవుంది. మరోవైపు మూడవ ప్రపంచదేశాల రుణ చెల్లింపు ద్వారాకూడా ఆగండిని పూడ్చడానికి ప్రయత్నిస్తుంది.

జపానేగాక, యితర ప్రముఖ అంతర్జాతీయ సంస్థలూ మెరుగైన పరిస్థితులలో యేమీ లేవు. ఉదాహరణకు ప్రధాన పెట్టుబడిదారి దేశాల కేంద్రబ్యాంక్‌లన్నిటినీ కూడగట్టే "బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్" (Bis) పరిస్థితిని పరిశీలిద్దాం. 1995లో అది సంవత్సరిక నివేదకను ప్రచురించింది. ఆ నివేదికలో జపాన్ తాను యెన్ని కష్టాలకోర్చి అయినా నిబంధనలను రద్దు చేయాలనీ బ్యాంక్ జపాన్‌ను కోరింది. అయితే పై నివేదికను జపాన్ అధికారులు చదవాల్సిన అవసరం లేకుండా పోయింది. ఎందుకంటే, స్పెక్యులేషన్‌కు సంపూర్ణ స్వేచ్ఛ నివ్వడానికి వారప్పటికే నిబంధనలన్నిటినీ రద్దు చేసారుకూడా. పై దృక్పధం వల్ల యేర్పడే ప్రమాదాలకు 1995 ఆగష్టులో యేర్పడిన పెద్ద ఆర్థిక సంక్షోభం ఒక సూచిక మాత్రమే. బ్యాంక్ నివేదికలోని విషయాల్ని వాస్తవాలు అబద్ధంగా నిరూపించాయి.

జపాన్ పరిస్థితిని వివరించడానికి, 1987లో రాయబడ్డ ఈ క్రింది వర్ణన సహాయపడుతుంది.

కాగితంపైన (ప్రచారంలో) పోటీ ప్రపంచంలో జాపాన్ ఒక

గొప్ప విజేతగా చెప్పబడింది. రెండేళ్ళ కాలంలోనే, ప్రపంచంలోని అదిపెద్ద పది బ్యాంకులలో మెజారిటీ బ్యాంకులు జపాన్‌వి కాగలిగాయి. అధివత్యవర్గాల దృష్టిలో జపాన్ ఒక ఆదర్శ సమాజంగా నెలకొనింది. కార్మిక వర్గం రెండుగా చీల్చివేయబడ్డఒకద్వంద్వసమాజమిది. లాభాలలో ఒక పెద్ద భాగం స్పెక్యులేషన్ రంగానికి తరలించబడింది..... ఈ తర్వాతయేంజరిగిందో మనకందరికీ తెలుసు.

1970ల మధ్యకాలంనుండి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యావత్తు మందకొడిగా సాగింది. గతంలో 30 ఏళ్ళుగా సాగిన వేగవంతమైన అభివృద్ధి దశకు, ఈ దీర్ఘకాలిక సంక్షోభం చరమగీతంపాడింది. 1970ల సంక్షోభకాలం ప్రారంభంనుండి ప్రపంచం ఒక ప్రధాన మార్పుకు గురయింది. ప్రపంచ జనాభాలోని మెజారిటీ ప్రజల జీవన ప్రమాణాలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. పెద్దయెత్తున నిరుద్యోగం, ఆదాయపంపకంలో అసమానత పెరిగింది. కార్మికవర్గపు మరియు పేదప్రజల ఆదాయం మరింత పడిపోయింది.

అభివృద్ధిచెందినదేశాల్లో, ఆదేశపు అధికారుల అంచనా ప్రకారమే, 35 మిలియన్ల నిరుద్యోగులున్నారు. 1970ల నుండి ఆదేశాలలో జనాభా సంఖ్య అభివృద్ధి రేటు 'సున్నా' అయినా కూడా, నిరుద్యోగుల సంఖ్యమాత్రం 30 రెట్లు పెరిగింది.

1990-94ల మధ్య నిరుద్యోగుల సంఖ్య 10 మిలియన్లు పెరిగింది. వాస్తవంలో ఆ దేశపు అధికారులు చెబుతున్న 35 మిలియన్ల సంఖ్య చాలా తక్కువ చేసి చూపుతున్న సంఖ్య. ఎందుకంటే, ఉద్యోగం లేని చాలా సెక్షన్ల ప్రజల్ని వారు పరిగణలోనికి తీసుకోలేదు. వాస్తవానికి ఆదేశాల్లో నిరుద్యోగులు 60 నుండి 70 మిలియన్లకు వుంటారు. ఇప్పుడు అమెరికాలో కొత్తగా ఏర్పాటు చేయబడుతున్న ఆర్థిక వ్యవస్థ 25 మిలియన్ల ఉద్యోగాలను ఒక అమెరికాలోనే రద్దు చేస్తుంది. అంటే వచ్చే 15-20 సం॥రాల కాలంలో ప్రతియేటా 1 లేక 2 మిలియన్ల మంది ఉద్యోగం నుండి తొలగించబడుతారన్నమాట. "ఎందుకు ఉద్యోగాలు రద్దవుతున్నాయో మాకు బాగా తెలుసు. కాని, కొత్త ఉద్యోగాలను యెక్కడ సృష్టించారో మాత్రం మాకు అర్థం కావడంలేదు" అని ఒక సలహానందించే సంస్థ డైరెక్టర్ తన నిస్సహాయతను వెల్లడిస్తాడు.

మాజీసోవియట్‌కూటమి దేశాల్లో నిరుద్యోగం వరదలా ఉప్పొంగింది. ఈ దేశాల్లో నిరుద్యోగం 20% దాకా చేరుతుందని చాలా నిరాశతో ప్రపంచబ్యాంక్ అధికారులు అంచనావేసారు. 'తూర్పుయూరోప్‌లో (వ్యవస్థాగత) సర్దుబాట్లు' అనే అంశంపై టురిన్‌లో 1992 ఏప్రిల్‌లో ఒక సెమినార్ నిర్వహించబడింది. ఆ సెమినార్‌లో పాల్గొన్న ఇరువురు ప్రపంచబ్యాంక్ ప్రతినిధులలో ఒకరు "కేంద్ర మరియు తూర్పు యూరోప్ దేశాల్లో తాము అమలు చేసిన 'సర్దుబాటు' రంగంలో తాము సాధించిన విజయాన్ని, నిరుద్యోగ పెరుగుదలను ప్రామాణికంగా తీసుకొని అంచనా వేయకూడదని, ఆ నిరుద్యోగాన్ని తగ్గించడంలో తమ శక్తిసామర్థ్యాలనుబట్టి అంచనా వేయాలని" కోరాడు.

1994 చివరిలో మరియు 1995 ప్రారంభానికి రష్యన్ ఫెడరేషన్‌లో అధికారికంగా నమోదు చేయబడ్డ నిరుద్యోగుల సంఖ్య 1,688,000-కాని వాస్తవ పరిస్థితి వేరు. వివిధ వనరుల నుండి జీన్ మేరీ చావియర్ సేకరించిన సమాచారం ఆధారంగా అదే కాలంలో 12 మిలియన్ ప్రజలు నిరుద్యోగం వల్ల దెబ్బతిన్నారు. అంటే 15.4% శాతం కార్మికవర్గం నష్టపడింది. ప్రపంచబ్యాంక్ అంచనా వేసిన 20% నిరుద్యోగ లక్ష్యం నెరవేరే ప్రమాదముంది.

మూడవ ప్రపంచదేశాల్లో నిరుద్యోగ స్థాయిని ఒక పద్ధతి ప్రకారం తక్కువ చేసి చూపబడుతోంది. ఆ దేశాల్లో ప్రతి వ్యక్తికి ఒక రెగ్యులర్ ఉద్యోగాన్ని కల్పించాలంటే ఒక బిలియన్ కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయి. చాలా కారణాలవల్ల, వ్యవస్థాగత సర్దుబాట్ల ప్రణాళిక నిరుద్యోగం పెరగడానికి దోహదం చేసింది. పబ్లిక్ రంగంలో ఉద్యోగాలను పెద్దసంఖ్యలో తొలగించారు. ఉదా: -ప్రపంచ బ్యాంక్ సూచన మేరకు మే-జూన్ 95లో జైరీ ప్రభుత్వం 300,000 సివిల్ ఉద్యోగులను తొలగించింది. దేశీయ ఆర్థిక మాంద్యం వల్ల చాలా సంస్థలు దివాళా అయ్యేటట్టు చేసింది. మెక్సికోలో, డిసెంబర్ 1994 మరియు మార్చి 1995 మధ్యకాలంలో 250,000 ఉద్యోగాలు రద్దయ్యాయి. వ్యవసాయరంగంలో 'ప్రతి ఉత్పత్తీ ఎగుమతి కోసమే' అనే విధానం ఆహారపంటల ఉత్పత్తిని నాశనం చేసింది. గ్రామీణ ప్రాంతాల నుండి నిరుద్యోగులు నగరాలకు పెద్ద యెత్తున తరలివెళ్ళడం జరుగుతోంది.

ఆదాయపంపిణీలో అసమానత మరింత ఎక్కువైంది. కేవలం వేతనాలపై బతికేవారు. వ్యవసాయంపై ఆధారపడే రైతులు మరియు నిరుద్యోగులు ఆదాయం రోజు రోజుకూ దిగజారుతోంది. దానికి విరుద్ధంగా, తమ పెట్టుబడిపై వచ్చే లాభాలపై బతికేవాళ్ళకు, ఉత్పత్తి అవుతున్న సంపదలో వాటా పెరుగుతూ వస్తూంది. 1960-90ల మధ్య 30 సంవత్సరాలలో ఆదాయ పంపిణీలో వున్న అసమానత రెండురెట్లు పెరిగింది. ప్రపంచంలోని అత్యధిక పేదలు 20 శాతం కన్నా, అత్యధిక 20% సంపన్నులు 150 రెట్[illegible] ఆదా[illegible] పొందుతున్నారు. ప్రపంచజనాభాల[illegible] మెజారిటీ ప్రజలు 3.5 బలి[illegible] ప్రపంచ ఆదాయంలో కేవలం 5.6% మాత్రమే [illegible] పంచుకుంటున్నారు.

ప్రపంచబ్యాంక్ వివరాల ప్రకా[illegible] ప్రపంచదేశాల్లో 1.3 బిలియన్ ప్రజలు రోజుకు [illegible] డాలర్ కన్నా తక్కువ ఆదాయంతో ([illegible] సెంట్లతో) బ్రతుకుతున్నారు. [illegible] పేద[illegible] రేఖ కన్నా దిగువ స్థానంలో [illegible] ప్రపంచబ్యాంక్ పేదరికపు స్థా[illegible] రోజుకు [illegible] సెంట్ల ఆదాయంగా నిరంకుశం[illegible] నిర్ణయించింది. అలా[illegible] పరిస్థితులకు అనుగుణంగా [illegible] హీనంగా వుంటుంది. వా[illegible] వ్యయం రోజుకు 2 లేక 3 డాలర్లు [illegible] వుంది. అలాంటి పరిస్థితుల[illegible] ప్రపంచదేశాల్లోని అత్యధిక జనాభా [illegible] మరియు నిత్యావసరవస్తువుల [illegible] జీవిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది.

కాని వాస్తవాల్ని [illegible] ప్రపంచబ్యాంక్ ప్రయత్నిస్తోంది.

వాస్తవంగా, మూడవ ప్రపంచదే[illegible] నిత్యావసరవస్తువుల ధరల [illegible] ఖర్చులను పరిశీలిస్తే, విద్య, ఆరోగ్యం [illegible] సంస్కృతిలాంటి అవసరాలి[illegible] కేవలం కనీస అవసరాలైన [illegible] వాటి కోసమే ఒక వ్యక్తికి 2 లేక 3 డాలర్లు [illegible] ఖర్చుకు చాలవు. అలాంటి [illegible] రేటు 80 సెంట్లకు కు[illegible] పేదరికంలో వుండే ప్రపంచ జనాభా [illegible] చూపేందుకు ప్రపంచబ్యాంక్ చేస్తున్న ప్రయ[illegible] తప్ప మరేదికాదు. దాని ఉద్దేశ్యం[illegible] మూడవ ప్రపంచదేశాల్లో [illegible] మాత్రమే. అలా చూపించడం [illegible] స్పష్టంగా కన్పడుతున్న ప్రపంచబ్యాంక్ [illegible] అంతర్జాతీయ ద్రవ్య సంస్థ విధానాలైన స[illegible] సర్దుబాట్ల ఘోరమైన వైఫల్యాలకు [illegible] దాచివుంచే ప్రయత్నమే అంతే [illegible] అభివృద్ధికి తప్పనిసరతుైన మరింత సర్[illegible] పంపిణీ వ్యవస్థకు అవకాశం కల్పించే [illegible] మార్పుల అవసరాల్ని నిరాకరించడమే [illegible] బ్యాంక్ లక్ష్యం.

రష్యా ఫెడరేషన్‌లో, వేతనాలపై బతికే[illegible] ఆదాయం 1991 స్థాయితో పోలిస్తే 1994[illegible]

పడిపోయింది.అత్యధికసంపన్నులైన 15 మిలియన్ల జనాభా మరియు అత్యధిక పేదలైన 15 మిలియన్ల జనాభాయొక్క ఆదాయాల మధ్య నిష్పత్తి 1993లో 9.05 వుండగా ఒక సంవత్సరానికే అది 16కు పెరిగింది. అధికారవర్గాల సమాచారం ప్రకారం రష్యా జనాభాలోని 25% ప్రజలు నెలకు 33 డాలర్ల విలువ చేసే కనీసగృహావసరాలను పొందలేని స్థితిలో వున్నారు. అయితే అధికారికంగా నిర్ణయించిన కనీస నెలవేతనం కేవలం 5 డాలర్లు మాత్రమేనని మనకు తెలిసినపుడు పైసమాచారం మనకేమీ ఆశ్చర్యం కల్గించదు. పై లెక్కల ప్రకారం ఒకనెలరోజుల కవసరమైన కనీసగృహావసరాలను సంపాదించుకోవాలంటే 25% రష్యన్లు 6 నెలలు పనిచేయాల్సి వుంటుంది.

అంతేగాక, చాలా పారిశ్రామిక దేశాల్లో కూడా అత్యధిక జనాభా యొక్క ఆదాయం దిగజారుతుందన్నవాస్తవాన్నియెవ్వరూ కాదనలేరు. అమెరికాలో 1958 మరియు '70ల మధ్య కాలంలో మాత్రమే అన్ని కుటుంబాల ఆదాయం పెరిగింది. ఆ తర్వాత మెజారిటీ అమెరికన్ల ఆదాయం తరుగుతుండగా, కేవలం సంపన్నుల ఆదాయం మాత్రమే పెరుగుతూ వచ్చింది. రీగన్ పాలనలో ఒకవైపు పేదరికం పెరుగుతూ వుంటే అమెరికాలోని సంపన్నులైన 1% కుటుంబాల సగటు ఆదాయం 50% పెరిగింది. పారిశ్రామిక దేశాల్లో యిప్పుడు పేదరికపు స్థాయికన్నా దిగువ స్థాయిలో వున్నవారు 100 మిలియన్ ప్రజలున్నారు. ఈ పరిస్థితి విభిన్నజాతులను పరిగణలోనికి తీసుకోవడంబట్టి మారుతూ వుంటుంది. జర్మనీలో విదేశాలనుండి వచ్చిన వారిలో 24% పేదవారుగా వున్నారని అంచనా. అయితే మొత్తం జర్మనీలో పేదవారిగా పరిగణిస్తున్న వారి శాతం 11% మాత్రమే.

మరొక విషయమేమిటంటే ఉత్తరదేశాలు, దక్షిణదేశాలకు ఆర్థికసహాయాన్నిప్రచారసాధనాలు గొప్పగా చేసి చెప్పడంతో పై అభిప్రాయం మరింత బలపడింది.

అయితే జూలై '94లో నేపాల్‌లో జరిగిన ఏడు పారిశ్రామికదేశాల శిఖరాగ్ర సమావేశంలో ఫ్రెంచి అధ్యక్షుడు మిట్టరాండ్ చెప్పిన వాస్తవాల్ని మనం గమనంలోకి తీసుకోవాలి. "యెంతో మొత్తాన్ని ద్వైపాక్షిక మరియు బహుళార్థ ఒప్పంద సహాయంలో (పారిశ్రామి దేశాలు) వెచ్చించినా, పారిశ్రామిక దేశాలకు ఆఫ్రికానుండి తరలి వచ్చిన పెట్టుబడి, పారిశ్రామికదేశాలనుండి అభివృద్ధి చెందుతున్న దేశాలకు తరలిన పెట్టుబడికన్నా చాలా యెక్కువ" అని మిట్టరాండ్ ఒక నగ్న సత్యాన్ని పలికాడు. వాస్తవమేమిటంటే దక్షిణ దేశాలనుండి, అందులోనూ అత్యధిక పేద దేశాలనుండి పారిశ్రామిక దేశాల్లోని సంపన్నకులీన వర్గాలకు మరియు దక్షిణ దేశాల్లోని వారి "సహచరులకు" (దళారీలకు) పెద్ద మొత్తంలో సంపద బదిలీ అయ్యింది. అయితే ఈ సంపద బదిలీ కేవలం యయాదృచ్ఛికం కాదు. ఒక స్పష్టమైన విధాన నిర్ణయాల వల్ల మరియు గ్లోబల్ సంబంధాల బాగంగానే జరిగింది. ఈ సంబంధాలకు భిన్నమైన పేర్లున్నాయి.నయావలసవాదం,సామ్రాజ్యవాదం, నయా ఉదారవాదం,నూతనప్రపంచవ్యవస్థలాంటి పేర్లతోపిలవబడుతున్నాయి.అయితే ఈ భిన్నమైన పేర్లన్నీ ఒకే విషయాన్ని తెలియజేస్తాయి. అదేమిటంటే మానవ వనరుల్ని మరియు ప్రకృతి వనరుల్ని (కొంతమంది సంపన్న వర్గాలు) అతి క్రూరంగా దోచడం.

ఈసంపదమార్పిడిరకరకాలమార్గాల్లోజరుగుతుంది. అయితే ఆ మార్గాలన్నిటి అంతిమలక్ష్యం ఒకటే. అదేమిటంటే ఋణాల చెల్లింపు పేరుతో దక్షిణ ప్రాంత ప్రజలనుండి సంపద ఉత్తర ప్రాంతకులీన వర్గాలకు మరియు దక్షిణ దేశాల్లోని కులీన వర్గాలకు తరలించడమే.

ఈమధ్యనే ఐక్యరాజ్యసమితి తయారు చేసిన ఒక నివేదికపై విషయం గురించి వివరాలతో మరింత స్పష్టపరుస్తుంది.

ఆ నివేదిక ప్రకారం 1980లలో అభివృద్ధి చెందుతున్న దేశాల మొత్తం విదేశీ అప్పు 567 బిలియన్ డాలర్లు. 1986లో 1086 బిలియన్ డాలర్లకు చేరుకోగా 1992 నాటికి అది 1419 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంటే 12 సంవత్సరాలలో అభివృద్ధి చెందుతున్నదేశాల విదేశీ అప్పు 250% పెరిగిందన్నమాట. అదేకాలంలో వడ్డీల చెల్లింపు 771 బిలియన్ డాలర్లుకాగా, అసలు చెల్లింపు 891 బిలియన్ డాలర్లు. అంటే ఈ 12 సంవత్సరాలలో మూడవ ప్రపంచదేశాల విదేశీ అప్పులకే చెల్లించిన మొత్తం 1662 బిలియన్ డాలర్లు. ఈ మొత్తం 1980లలో అవి చేసిన మొత్తం అప్పుకన్నా మూడురెట్లు అధికం. పైగా ఆదేశాల ప్రజల్ని మరింత యిబ్బందికి గురిచేసినా ఫలితం శూన్యం. ఆదేశాలు చేసిన అప్పులు మొత్తం తగ్గకపోగా, 1980ల కన్నా అవి మరింత యెక్కువ మొత్తాన్ని చెల్లించాల్సివుంది. ఇదంతా ప్రపంచంలో అతిపెద్ద మేధావులుగా కీర్తించబడుతున్న ఆర్థిక శాస్త్రవేత్తల అంచనాలను తలకిందులుచేసింది.

1980లనుండి పెరుగుతున్న వడ్డీరేట్లవల్ల అప్పుతీర్చడానికి మూడవ ప్రపంచదేశాలు మరిన్ని అప్పులు చేయాల్సి వచ్చింది. మూడవ ప్రపంచదేశాలు చేసిన బయటి రుణాలను 'శాశ్వత రుణాలు'గా పేర్కొనవచ్చు. వడ్డీగా 771 బిలియన్ డాలర్లు చెల్లించడంతోపాటు, మూడవ ప్రపంచ దేశాలు 'అసలు' కింద ఒక ట్రిలియన్ డాలర్లు చెల్లించిన విషయం యెక్కువమందికి తెలియదు. ఈ విషయం తెలియనిది కేవలం సాధారణ ప్రజానీకానికే కాదు, చాలమంది జర్నలిస్టులు, టీచర్లు రాజకీయ కార్యకర్తలకు పైవాస్తవం తెలియదం. పై వివరాల వల్ల మనకు స్పష్టమయ్యేదేమిటంటే మూడవ ప్రపంచదేశాలు తాము తీనుకున్న రుణాల్ని యెప్పుడో తిరిగి చెల్లించాయనే వాస్తవం.

మరి 1980లో వున్న 567 బిలియన్ డాలర్ల అప్పు, 891 బిలియన్ డాలర్ల అసలు, చెల్లింపుగా యెలా పెరిగింది ? దానికి కారణం ఉత్తరదేశాల బ్యాంకర్లు (ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంక్‌తో సహా) అమలు చేసిన బదిలీ పద్ధతి. ఆదేశాలు, మూడవ ప్రపంచదేశాలకు వడ్డీ, అసలు చెల్లించడానికై కొత్త రుణాలిస్తాయి. అందువల్లే మూడవ ప్రపంచదేశాల విదేశీరుణం 250% పెరిగింది. అదే 12 సంవత్సరాల కాలంలో ఈ దేశాల ఎగుమతి వస్తువుల ధరలు తగ్గిపోగా, దిగుమతి చేసుకున్నర వస్తువుల ధరలు మాత్రం పెరిగాయి. ఆవిధంగా ఉత్తరాది దేశాలు యిచ్చిన రుణం, వ్యాపారలోటు రూపంలో మరల ఆదేశాలకే చేరుతున్నాయి. పోతే, అందులో కొంత భాగం ఉత్తరదేశాల పాలకవర్గాల తాబేదార్లుగా వ్యవహరిస్తున్న మూడవ ప్రపంచదేశాల పాలకవర్గాలకు 'కమీషన్' రూపంలో అందుతుందనేది ఒక వాస్తవం.

మొత్తం మూడవప్రపంచదేశాల్లో వాటి రుణాల మరియు జాతీయాదాయం మధ్య నిష్పత్తి 1982లో 37.5% గా వుంది. అది 1987లో 51%కు, 1992లో 38%కు మారింది. అయితే సబ్‌సహరన్ ఆఫ్రికా పరిస్థితి మరింతహీనంగా వుంది. ఆ నిష్పత్తి 1982లో 51%; 1987లో 91%; మరియు 1992 నాటికి 100% చేరింది. అక్కడి విదేశీ ఋణాలు మరియు ఎగుమతుల మధ్య నిష్పత్తి 1982లో 192% కాగా, అది 1992 నాటికి 290% పెరిగింది. ఈ విధంగా మూడవప్రపంచదేశాలనుండి 70 బిలియన్ డాలర్ల అసలు చెల్లింపును కలుపుకొని, ప్రతి యేటా 160 బిలియన్ డాలర్లు, రుణాల వడ్డీ కింద ఉత్తరాది దేశాలకు చేరుతున్నాయి. ఈ మొత్తం మూడవ ప్రపంచదేశాలు అందుకొనే అభివృద్ధి సహాయంకన్నా 21/2 రెట్లు యెక్కువ.

చాలా దక్షిణాది దేశాలు కేవలం ముడిసరుకును పారిశ్రామిక దేశాలకు ఎగుమతి చేసి, తయారైన వస్తువులను దిగిమతి చేసుకొనే పరిస్థితిలోనేవున్నాయి. ఈవిషయం సాధారణంగా

అందరికీ తెల్సిందే. అయితే చాలా మందికి తెలియని విషయమేమిటంటే, తన ప్రజల మరియు పశువులు పోషణకై మూడో ప్రపంచదేశాలు వ్యవసాయపు సరుకులను దిగుమతి చేసుకుంటాయని, అందులోనూ, అలామేపిన పశువులను ఉత్తర ప్రాంతదేశాలకు ఎగుమతి చేస్తాయనే వాస్తవం.

అంతేగాదు ఈ ఎగుమతి దిగుమతుల విధానంలో నష్టపోయేది మూడో ప్రపంచదేశాలే. ఐక్యరాజ్యసమితి అందించిన సమాచారం ప్రకారం మూడో ప్రపంచదేశాల ఎగుమతి మరియు దిగుమతి ధరల మధ్య నిష్పత్తి 1980లలో 100 వుండగా 1992 నాటికి 42కు దిగజారింది. అంటే 1980లో దక్షిణ దేశాల 100 యూనిట్లు ఉత్తరదేశాల 100యూనిట్ల సరుకును కొనగోలు చేయకలిగేది. కాని 1992 నాటికి అది కేవలం ఉత్తర దేశాలనుండి 42 యూనిట్ల సరుకును మాత్రం కొనుగోలు చేసే స్థితి ఏర్పడింది. ఆ విధంగా 12 సంవత్సరాలలో దక్షిణదేశాలు తన వాస్తవ ఎగుమతి ఆదాయాన్ని 52% కోల్పోయింది. ఇక పెట్రోల్ ఎగుమతి చేసే దేశాలు మరింత నష్టానికి గురవుతున్నాయి. 1992లో ముడి పెట్రోలియం వాస్తవపు ధర, 1981 నాటి దాని ధరలో కేవలం 1/3 వంతు మాత్రమే. దక్షిణ సహారా ఆఫ్రికాలో 1986 నుండి 1989 మధ్యకాలంలో ఈ వ్యాపార లావాదేవీల వల్ల కల్గిన నష్టం 55.9 బిలియన్ డాలర్లు. అదేవిధంగా, అర్జెంటీనా, బొలీవియా, బ్రెజిల్, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఐవరీకోస్ట్, మెక్సికో, మొరాకో, నైజీరియా, పెరూ, ఫిలిప్పైన్స్, యురుగ్వే, వెనిజులా, మరియు మాజీయుగోస్లావియా లాంటిదేశాలు 1981-89ల మధ్య మారిన వ్యాపార నిబంధనల వల్ల 247.3 బిలియన్ డాలర్లను నష్టపోయాయి. ఉత్తర-దక్షిణ కమీషన్ యొక్క మాజీ సభ్యుడు అగస్టిన్ పాపిక్, అభిప్రాయంలో వ్యాపార నిబంధనల మార్పు వల్ల ప్రతి సంవత్సరం ఈ నష్టం 200 బిలియన్ డాలర్లు వుండవచ్చు.

పారిశ్రామిక దేశాల్లో పునాదులున్న బహుళ జాతి కార్పోరేషన్ల అంతర్జాతీయంగా రవాణా, వ్యాపారం మరియు పంపిణీ రంగాలకు చెందిన అన్ని సాధనాలను నియంత్రిస్తున్నాయి. మూడో ప్రపంచదేశాలు తమ ఎగుమతుల-దిగుమతులకై మరియు సరుకుల రవాణా, భీమా, ప్యాకేజీ, మార్కెటింగ్‌లకై, ఈ బహుళ జాతి కార్పోరేషన్లకు అత్యధిక ధరలు చెల్లిస్తున్నాయి. పారిశ్రామిక దేశాలకు చెందిన నౌకాకంపెనీలన్నీ కలసి కార్టెల్స్‌గా ఏర్పడి, రవాణా సేవకు యెక్కువ చార్జీలు వసూలు చేస్తున్నాయి. 1972లో మొత్తం ప్రపంచపు నౌకా రవాణాలో 74% ఈ కంపెనీల అదుపులో వుండగా, అభివృద్ధి చెందుతున్న దేశాలుగా చెప్పబడుతున్న వాటి అదుపులో కేవలం 9% మాత్రమే నౌకారవాణా రంగం వుండేది. మిగిలినది తూర్పుయూరోపుదేశాల ఆధీనంలో వుండేది.

చాలా అధ్యయనాల ప్రకారం ఉత్తరదేశాల వినియోగదారులు చెల్లించే చిల్లర ధరలలో సగటున కేవలం 10-15% మాత్రమే మూడవ ప్రపంచదేశాలు పొందగలుగుతున్నాయి.

1980 నుండి 1992 దాకా ఎగుమతి దిగుమతుల వల్ల బహుళజాతి కంపెనీలు పొందిన లాభాలు 122 బిలియన్ డాలర్లు. ఈ కంపెనీలు తమ లావా దేవీలలో ధరలను ఎక్కువ తక్కువ చేసి చూపడం వల్ల (over billing and under billing) వాస్తవంగా అవెంత లాభాలు ఆర్జించింది తేల్చి చెప్పడం కష్టం. రకరకాల పద్ధతుల, పన్నులరేటు, మాతృ సంస్థకు లాభాల తరలింపు, లాంటి అనేక అంశాల వల్ల అవి యెంత వీలైతే అంత లాభాన్ని ప్రోగుచేసుకుంటున్నాయి. ఒక్కో బహుళ జాతి కంపెనీ తనకు లభించే అవకాశాల బట్టి వివిధ దేశాల్లో వివిధ పద్ధతుల ద్వారా లాభాలను గడిస్తూ వుంటున్నది.

ఒక సాధారణ పద్ధతేమంటే, యింకా రుణ సంక్షోభం బద్దలు కాకముందే, బహుళ జాతి కంపెనీలు మూడవ ప్రపంచదేశాల్లోని తమ సబ్సిడరీ కంపెనీలకు, సరుకులను, సేవలను యెక్కువ ధరలకు అమ్మడం. రుణ సంక్షోభం బ్రద్దలయ్యే దానికి ఒక సంవత్సరం ముందుగా 1972లో ఎర్నెస్ట్ మాండెల్ వివరించినట్టుగా, "చాలా పెద్దపెద్ద ముడిసరుకుల కంపెనీల స్వదేశి మార్కెట్ లాభాలుగా సామ్రాజ్యవాదదేశాలు చూపుతున్న మొత్తంలోని ఒక భాగం వాస్తవంలో నయావలస దేశాల్లోని ఉత్పత్తిదారులు ఉత్పత్తి చేసిన అదనపు విలువ" మాత్రమే. దానికుదాహరణగా ఆయన రబ్బరు పరిశ్రమలు ఎగుమతులరేటు 40% పెంచి చూపిస్తున్నాయని, అదేవిధంగా ఎలక్ట్రానిక్ పరిశ్రమ 258 నుండి 1100% మేరకు పెంచి చూపిస్తున్నాయని తెలిపాడు. బహుళజాతి మందుల కంపెనీలు తమ లాటిన్ అమెరికన్ ఏజెంట్ సంస్థలకు ప్రపంచ మార్కెట్ ధరలకన్నా 33 నుండి 314% యెక్కువ చేసి మందుల నమ్ముతున్నాయని అగస్టిన్ పాపిక్ అంచనా వేసాడు.

గత 15 సంవత్సరాలల్లో మూడవ ప్రపంచ దేశాల్లోని, మరియు చైనా, తూర్పు యూరోపు కూటమి దేశాల్లోని "స్వేచ్ఛా విఫణి ప్రాంతాలు" (free enter prise zones), ఈ బహుళజాతి కంపెనీల దోపిడీని మరింత సులభతరం చేసాయి.

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ప్రకారం, ప్రపంచంలోని అతి పేదదేశాలు అభివృద్ధి సహాయంగా 46% మరియు సాంకేతిక సహాయంగా 38% పొందుతున్నాయి. కాని ఘోరమైన విష[illegible] మేమిటంటే, సాంకేతిక సహాయం [illegible] సంవత్సరం ఖర్చయ్యే 12 బిలియన్ డాలర్లలో 90% డబ్బు విదేశి సాంకేతిక సి[illegible] చెల్లించడానికే ఖర్చవుతుంది. ఈ మొత్తం [illegible] స్వదేశి నిపుణునికి చెల్లించేదానికన్నా [illegible] నుండి 40% ఎక్కువగా విదేశి నిపుణులకు చెల్లించ బడుతుంది. ఆ విధంగా మూడవ ప్రపంచదేశాలు పొందే ఆర్థిక సహాయం తిరిగి ఉత్తరదేశాలకు తరలివెళ్ళడం జరుగుతూ వుంది.

దక్షిణదేశ శాస్త్రవేత్తలు మరియు సాంకే[illegible] నిపుణులు విదేశాలకు (ఉత్తర ప్రాంతాలకు) తరలివె[illegible] అంటే పశ్చిమదేశాల 'నిపుణుల [illegible] దక్షిణదేశా[illegible] రెండువిధాలుగా నష్టాలు చేకూరుస్తున్నాయి. దక్షిణదేశాలలో నిపుణులను, శాస్త్రవేత్త[illegible] తయారుచేసేందుకు అయ్యే ఖర్చు [illegible] ఆదేశాలు వారి మేధస్సు వల్ల [illegible] ప్రయోజనాలను కోల్పోతున్నా[illegible] 19[illegible] అమెరికాకు 11,236 మంది విదేశీ నిపుణు[illegible] వలసవచ్చారు. అందువల్ల ఆ ఒక్క [illegible] వత్స[illegible] 3.7 బిలియన్ డాలర్ల విలువ [illegible] సాంకేతిక వి[illegible] అమెరికాకు ఉచితంగా బదిలీ అయ్యింది. [illegible] మరియ అభివృద్ధి' పై జరిగిన ఐక్యరాజ్య[illegible] సభ ప్రకారం 1961-72[illegible] మధ్య [illegible] కాల[illegible] పారిశ్రామికదేశాలు, మానవ వనరుల [illegible] కింద 51 బలియన్ డాలర్ల [illegible] పొంద[illegible] అదే కాలంలో అమెరికా, కెనడా మరియు [illegible] మూడవ ప్రపంచదేశాలకు అందచేసిన అ[illegible] సహాయం కేవలం 45 బిలియన్ డాలర్లు మా[illegible] ముఖ్యంగా కెనడా, తాను [illegible] మూడవప్రపంచదేశాలకిచ్చిన ఆర్థిక సహాయం [illegible] 7 రెట్లు యెక్కువగా మానవ వనరుల [illegible] పొందింది.

ఈ వనరుల బదిలీ మరో [illegible] జరుగుతుంటాయి. బహుళజాతి కంపె[illegible] మూడవ ప్రపంచదేశాల్లో [illegible] కంపెనీలున్నాయి. ఈ [illegible] మాతృసంస్థలు (బహుళజాతి కంపెనీలు) [illegible] నైపుణ్యాన్ని బదిలీ చేస్తాయి. [illegible] ఖర్చు మూడవ ప్రపంచ దేశాల్లో [illegible] భరించాల్సింది. ఈ విధంగా [illegible] మూడవప్రపంచదేశాలను [illegible] తరలిపోతాయి. ఇక 'గాట్' [illegible] మరింత తీవ్రతరం చేస్తుం[illegible] అంతర్జాతీయ [illegible] సంస్థయిచ్చిన అంచనా [illegible]

సంవత్సరంలోనే 13 అత్యధిక రుణాలు గల దేశాల బాకీ చెల్లింపుల కింద 180 బిలియన్ డాలర్ల పెట్టుబడి తరలివెళ్ళింది.

మారకపు రేట్ల మార్పు నేరుగా డబ్బు సరఫరాపై దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ మధ్యనే సెనెగల్ మరియు ఫ్రెంచి భాష మాట్లాడే పశ్చిమ ఆఫ్రికా దేశాల్లోని కరెన్సీ విలువను 50% తగ్గించడం వల్ల 1994 జనవరిలో రాత్రికి రాత్రే వాటి విదేశి రుణం రెండింతలయింది. కరెన్సీ మారకపు విలువ తగ్గింపు అనేది, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ మరియు ప్రపంచ బ్యాంక్ రుణాలిచ్చేందుకు పెట్టు షరతులలో ఒకటి. ఈ విధానాన్నే 1990లో రువాండలో అమలు చేసారు కూడా.

1977-75లలో మొదలైన మాంద్యపు పెరుగుదల చాలా కాలం కొనసాగడంతో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన మార్పులు జరిగాయి. ఈ మార్పులే చాలా మంది ఆర్థిక శాస్త్రవేత్తలను 'గ్లోబలైజేషన్' గురించి మాట్లాడేందుకు పురికొల్పాయి. క్రమంగా ఉత్పత్తిలోనూ-మార్కెట్‌లోనూ బహుళ జాతి కార్పోరేషన్లు ప్రపంచమంతటా తమ ఆధిపత్యాన్ని పటిష్టపరుచుకున్నాయి. నేడు అవి 70 శాతం ప్రపంచ వాణిజ్యాన్ని మరియు 75% విదేశి ప్రత్యక్ష పెట్టుబడులను తమ గుప్పిట్లో వుంచుకున్నాయి. 200 పెద్ద బహుళ జాతి కంపెనీల ఆదాయం మొత్తం ప్రపంచపు స్థూల ఉత్పత్తిలో 4వ వంతుగా వుంది. అతిపెద్ద బహుళ జాతి కంపెనీల ఆదాయం చాలా దేశాల మొత్తం జాతీయ ఉత్పత్తికన్నా యెక్కువ ఆదాయం కల్గివున్నాయి. అయితే గ్లోబలైజేషన్‌ను కేవలం బహుళ జాతి కార్పోరేషన్ల ప్రాముఖ్యత పెరగడంగా మాత్రమే చూడరాదు. మనం దాని రాజకీయ లక్షణాలకు ప్రాముఖ్యత యివ్వాల్సి వుంటుంది. గతంలో వివిధ ప్రాంతాల ఆర్థిక, మానవ, ప్రకృతి వనరులను కొల్ల గొట్టేందుకు వీలులేకుండా నిబంధనలుండేవి. ఇవి బహుళ జాతి కంపెనీల దోపిడీకి అడ్డంకుగా వుండేవి. ఆ నిబంధనలను రద్దు చేసి బహుళ జాతి కంపెనీల దోపిడీకి రాచబాట వేసింది థాచర్, రీగన్ ప్రభుత్వాల మరియు వారి తాబేదార్లయిన యితర ప్రభుత్వాల రాజకీయ జోక్యమే.

ఈ రాజకీయ జోక్యం నాలుగు ప్రధాన లక్ష్యాల పేరుతో కొనసాగుతోంది. 1) సరళీకరణ (పెట్టుబడి స్వేచ్ఛగ రవాణా, దేశీయ మార్కెట్లను విదేశి కంపెనీల పోటికై తలుపులు తెరవడం) 2. ప్రైవేటీకరణ (పబ్లిక్ రంగాలను మరియు సేవారంగాన్ని) 3. నిబంధనల సడలింపు (కార్మిక ప్రయోజనాలను కాపాడే చట్టాలను మరియు సామాజిక రక్షణలకు సంబంధించిన నిబంధనలను) 4. పోటీతత్వం)ఇదిపై మూడు లక్ష్యాలను నెరవేర్చినపుడుగాని, అమలు చేస్తున్నపుడుగాని సాధ్యమవుతుంది). రాజకీయ ఒత్తిడి మూలంగా చాలా దేశాల్లో పై విధానాలు అమలు కావడంతో " పెట్టుబడి దారి పోటీ విధానపు సార్వత్రిక విజయం ఆశ్చర్య పడే అంశం కాదని స్పష్టమవుతుంది.

నేడు యింకా మొదలు కాబోతున్న మరో యుద్ధాన్ని దాచివుంచేందుకు అధికారవర్గాల ఉపన్యాసాలు ప్రయత్నిస్తున్నాయి. వాస్తవ వేతనాలను మరియు ఉద్యోగులు పొందే ప్రయోజనాలను తగ్గించేందుకు తరచు యాజమాన్యం కార్మిక వర్గంపై దాడి చేస్తూనేవుంది. అంతేగాక ఉత్పత్తి పరికరాల వినియోగాన్ని తీవ్రతరం చేయడానికి పనిని మరింత అనిర్దిష్టంగా తయారు చేస్తుంది. కార్మికుల ప్రతిఘటన వుండి కూడా, యాజమాన్యపు దాడులు ఫలిస్తున్నాయి. విపరీతమైన నిరుద్యోగాన్ని పెంచి, ఆధిపత్య వర్గాలు, దాన్ని అన్నిరంగాలలో అంతవరకు సాధించబడ్డ సామాజిక లాభాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అధికారులు, కార్మికులకు నేడు త్యాగాలు చేస్తూ, భవిష్యత్తులో అవి సంపదకు, కొత్త ఉద్యోగాల సృష్టికి దారి తీస్తాయని హామీలు కురిపిస్తున్నారు. కాని అందుకు విరుద్ధంగా లాభాలు మరియు అమ్మకాలనబడే చక్రభ్రమణం మాత్రం కన్పడటం లేదు. లాభాల కొరకు అవసరమైన ముందు షరతులు పునరుద్ధరింపబడ్డాయి. కాని అదే సమయంలో పెరుగుదల చాలా నెమ్మదిగా వుండటం మరియు సామూహిక నిరుద్యోగం మాత్రం కొనసాగుతూనే వుంది.

అందరూ చెబుతున్నట్టుగా 1974-75 సంక్షోభం (పెద్ద యెత్తున నిరుద్యోగం ప్రబలిన కాలం) నాటి చమురు నూనెల ధరల పెరగడం వల్ల ఏర్పడలేదు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని వివరించడానికి ఎప్పటిలాగానే యేదో ఒక బలిపశువును వెతుక్కున్నారు. వ్యవస్థాగతమైన కారణాల్ని దాచిపెట్టడానికి చమురు ఉత్పత్తి దేశాలను, ముఖ్యంగా అరబ్ దేశాలను తమ సంక్షోభానికి కారణంగా ప్రచారం చేసారు.

అయితే వాస్తవంలో యేం జరిగింది? చమురు నూనెల అధిక ధరల వల్ల అదనపు ఆదాయాన్ని పొందిన అరబ్ దేశాలు. తమ ఆదాయాన్ని అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలకు బదిలీ చేసాయి. ఇలా తమ దేశాలకు పెద్ద యెత్తున బదిలీ అయిన మొత్తాలను పెట్టుబడిదారీ దేశాలు మూడవ ప్రపంచదేశాలకు రుణంగా యిచ్చాయి. అయితే ఈ రుణాలివ్వడం తమ ఉత్పత్తులకు మార్కెట్లను తయారు చేసుకొనడానికే అనే వాస్తవాన్ని మనం మరవకూడదు. ఈ విధంగా తమ ఉత్పత్తులను పెంచుకొని, ఉత్తరదేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను తిరిగి పుంజుకొనడానికి అరబ్ దేశాలనుండి బదిలీ అయిన సంపదను వినియోగించుకున్నాయి. మూడవ ప్రపంచదేశాల 'భరించలేని రుణాల'కు యిదే మూలం. యేయే దేశాల ప్రభుత్వాలు మరియు పాలకవర్గాలు మొదటి ఈ రుణబోనులో తలలు పెట్టాయో, అవి యెక్కువ మూల్యాన్ని చెల్లించవలసి వచ్చింది. సహజంగా దానివల్ల కలిగే చెడు ఫలితాల్ని ఆయా దేశాల్లోని అణగారిన వర్గాలే మొదట అనుభవించాల్సి వచ్చింది.

1980ల ప్రారంభంలో మూడవ ప్రపంచదేశాలు మరియు తూర్పు యూరోప్ దేశాలు పొందే రుణాలెండిపోయాయి. నాటి నుండి, పెట్టుబడిదారీ దేశాల బ్యాంకర్లు, మూడవ ప్రపంచ మరియు తూర్పు యూరోప్ దేశాల నుండి సంపద తరలింపుకు, పాత బాకీ వసూళ్ళు ఒక కొత్త, శాశ్వత మార్గంగా యెంచుకున్నారు. ఆనాటినుండి ఈ దేశాలు చేసిన రుణాలు, అవి గతంలో తాము తీసుకున్న బాకీలను శాశ్వతంగా చెల్లిస్తూ వుండేందుకే. దాంతో శాశ్వత రుణాల యంత్రాంగం తయారయింది. దీనివల్ల పెట్టుబడిదారీ దేశాలు తమ రుణాలకు యెక్కువ వడ్డీని పొందే అవకాశం కల్గింది. ఈ క్రమంలోనే మూడవ ప్రపంచదేశాల్లోని కులీన వర్గాలు కమీషన్ పొందే అవకాశాలు మరింత యెక్కువయ్యాయి. ఈ వ్యవస్థ క్రూరమైనదైనా కనీసం ఈ నాటివరకు పనిచేస్తూనే వుంది.

'గ్లోబలైజేషన్' అనే పదం, ఈ ప్రపంచంలోని ఒక పెద్ద భాగం, అక్రమం బయటవుందనే వాస్తవాన్ని దాచి పెట్టడానికి దోహదం చేస్తుంది ఎవరైతే ఒక గ్లోబల్ గ్రామం ఏర్పడుతుందని మాట్లాడుతున్నారో, వారు నేడు వాస్తవంగా పనిచేస్తున్న గ్లోబలీకరణను సమర్థించడానికి సమాయపడుతున్నవారే.

విదేశి ప్రత్యక్ష పెట్టుబడుల పెరుగుదల మూడవ ప్రపంచదేశాలను దీనస్థితికి దిగజారుస్తుంది. అదీ, మూడవ ప్రపంచదేశాల (180 దేశాలలో దాదాపు 140 దేశాలు) మధ్యగల తేడాలను మనం పరిగణలోనికి తీసుకుంటే, వాటి ఆర్థిక పరిస్థితి యెంతగా పతనం చెందిందో మనకు కొట్ట వచ్చినట్టుగా కన్పిస్తుంది. ఎందుకంటే మూడవ ప్రపంచదేశాలు అని చెప్పబడేవాటిలో చైనాతో సహా పది ఈశాన్య ఆసియాదేశాలు మాత్రమే 1990 ప్రారంభంలో విదేశి పెట్టుబడులలో సింహభాగాన్ని పొందాయి. 1986 మరియు '91 మధ్య కాలంలో

ప్రపంచంలో వంద అతిపేద దేశాలు పొందిన పబ్లిక్ మరియు ప్రైవేట్ రంగ పెట్టుబడులు మరియు రుణాలు ప్రపంచ పెట్టుబడి, రుణాల మొత్తంలో కేవలం 3% మాత్రమే.

ఈ మూడవ ప్రపంచదేశాల్లో కూడా కేవలం కొన్నిదేశాలు, ముఖ్యంగా దక్షిణ కొరియా మరియు తైవాన్ మాత్రమే పేదరికం నుండి బయట పడగలిగాయి. (ఇప్పుడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయనేది మరొక వాస్తవం). వాటితో పాటు సింగపూర్, హాంకాంగ్ లాంటి నగర రాజ్యాలు పేదరికం నుండి బయట పడ్డాయని చెప్పవచ్చు. 1990లో మూడవ ప్రపంచదేశాలనుండి అయిన మొత్తం ఎగుమతులలో పైనాలుగు దేశాల ఎగుమతుల వాటా 61% వుండింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు ప్రపంచబ్యాంక్ మెక్సికో లాంటి దేశాలు సంపన్నవంతమైనాయని ప్రచారం చేసాయి. అయితే 1980ల రుణ సంక్షోభం, ఆ తర్వాత 1990లలో విదేశి పెట్టుబడులు ఆదేశంనుండి వెనక్కు తీసుకోవడంతో దాని ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందనే విషయం అందరికీ విదితమే.

ఇప్పుడు కొనసాగుతున్న పద్ధతులను మనం నిర్లక్ష్యం చేయరాదు. చాలా మూడవ ప్రపంచ దేశాలు పటిష్టమైన పారిశ్రామిక పునాదులు కలిగివున్నాయి. అవి అంత త్వరగా నాశన మయ్యేటివి కావు కూడా. అయితే ప్రైవేటీకరణ మరియు ఇతర నయా ఉదార విధానాల ద్వారా ఆ దేశాల్లో బహుళజాతి కంపెనీలకుండే అవకాశాలు తక్కువైనవేమీకాదు. ఆదేశాల్లోని కీకమైన రంగాలు యిప్పుడు బహుళజాతి కంపెనీలకు అప్పజెప్ప బడుతున్నాయి. ఆ విధంగా కాలం వెనక్కి తిప్ప బడుతున్నది. స్వతంత్రమైన అభివృద్ధి పంథా చేపట్టి, కొంతమేరకు విజయవంతమైన మెక్సికో, ఇండియా, అల్జీరియా, బ్రెజిల్ లాంటి మూడవ ప్రపంచ దేశాలూ, తిరిగినప్పుడు గతకాలం నాటి లొంగుబాటుకు మరియు పారిశ్రామిక దేశాలపై ఆధారపడి బతికేందుకు సిద్ధమవు తున్నాయి.

నూతన ఆసియా పులులుగా పిలువ బడుతున్న మలేషియా, ఇండోనేషియా, థాయ్ లాండ్ మరియు ఫిలిప్పైన్స్ (అవి యిప్పుడు పిల్లులుగా మారాయన్నది దిన పత్రికలు చదువు తున్నవారందరికీ తెలిసిన విషయమే) లాంటి దేశాల ఆర్థిక ప్రగతికి వాస్తవంలో బహుళ జాతి కంపెనీల పైన ప్రత్యేకంగా సామ్రాజ్యవాద దేశాలకు చౌకగా శ్రమను సరఫరా చేయడమే. అదే విధంగా ఆఫ్రికా, మధ్య అమెరికా మరియు కరెబియన్ దేశాలు, దక్షిణ అమెరికా మరియు దక్షిణాసియా దేశాల ఆర్థిక దుస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సినదేమీ లేదు.

గ్లోబల్ వ్యాప్తంగా రుణాలు 1980లలో మరియు 1990 ప్రారంభంలో పెద్దయెత్తున పెరిగినా, అందులో సోవియట్ కూటమి దేశాలను మినహాయించి మిగతా మూడవ ప్రపంచదేశాల వాటా మాత్రం తరుగుతూ వుంది. కాని తరగని దేమిటంటే, ఆరుణాల వడ్డీ చెల్లింపులకై, ఆదేశాల ప్రజలపై బలవంతాన రుద్దబడుతున్న అనేక యిబ్బందులు. ఇదే కాలంలనే పారిశ్రామిక దేశాలు కూడా, తమ దేశపు పబ్లిక్ రంగ రుణాల్ని తగ్గించాలనే నెపంతో, తమ దేశ ప్రజలను సౌకార్యాలను వదులుకొమ్మని ఒత్తిడి చేస్తున్నాయి. ఇదొక నూతన పరిణామం.

కొన్ని గణాంక వివరాలను పరిశీలిద్దాం.

1994లో మూడవ ప్రపంచదేశాల మరియు మాజీసోవియట్ కూటమి దేశాల (దాదాపు 85% ప్రపంచ జనాభా యొక్క) రుణాలు 1900 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 1993లో యూరోపియన్ సమాఖ్య యొక్క 12 దేశాల మొత్తం పబ్లిక్ రుణం 4000 బిలియన్ డాలర్లకన్నా యెక్కువే. 1980లలో రీగన్ మరియు బుష్‌ల పరిపాలనలో అమెరికా యొక్క రుణం ఐదింతలయ్యింది. నేడు ఆ మొత్తం 4900 బిలియన్ డాలర్లు. 1994లో మూడవ ప్రపంచ దేశాలు వడ్డీ చెల్లింపుగా 203 బిలియన్ డాలర్లు చెల్లించగా, 1993లో యూరోపియన్ కమ్యూనిటీ దేశాలు 350 బిలియన్ డాలర్లు చెల్లించాయి. అయితే మూడవ ప్రపంచదేశాల మరియు మాజీ సోవియట్ కూటమిదేశాల రుణ సమస్యలకు మరియు చాలా పారిశ్రామిక దేశాల రుణ సమస్యలకు మధ్య తేడాలున్నాయి. కాని ఈ రుణ సమస్యపట్ల అన్ని ప్రభుత్వాలు ఒకే విధంగా స్పందిస్తున్నాయి. అవి ప్రజలనుండి యెన్నో త్యాగాల్ని కోరుతున్నాయి. ఆ త్యాగాలు అనంగీ కారమైనవే గాక ఫలితం లేనివికూడా. (ప్రజలు ఎన్నియిబ్బందులకుగురవుతున్నా) రుణాలు పెరుగు తూనేవున్నాయి. ప్రజలపై ఉత్తరదేశాలు మోపుతున్న భారం, దక్షిణ మరియు తూర్పు దేశాల ప్రజలపై నున్న భారమంతా విషాదకరమైనది కాకపోయినా, ఫలితమేమో వినాశనకరమైనదే.

అందరూ ఒకే విధంగా యెదుర్కొంటున్న ఈ యిబ్బందులకు వ్యతిరేకంగా, ప్రజా ఉద్యమాలు, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన ఒక పరిష్కారాన్ని కనిపెట్టాలి. ప్రయాణించాల్సిన దారి సుదీర్ఘమైనదే. కాని మరో మార్గంలేదు. బ్రస్సెల్ సమావేశంలో 1995 మార్చిలో విడుదల చేసిన చివరి ప్రకటన "ఈ భూగోళపు యితర గొంతుకలు" మనకు పథ నిర్దేశాన్నిస్తుంది.

ఎప్పటి మాదిరిగనే, విభజనరేఖ పీడకుల-పీడితులమధ్య నేడు స్పష్టంగా కన్పడుతుంది. "బ్రెట్టన్ వుడ్ డేగలు" (అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంక్) కొనసాగిస్తున్న ఆర్థిక, సా... అన్యాయాలను రూపు మాపేం... కు ప్రపంచవ్యాపితంగా సంఘటితం కావాలి ... ఆమోదయోగ్యమైన ఉమ్మడి డిమాండ్ల ... జి-7 ప్రభుత్వాల వారి తాబేదార్ల మరియు ... జాతిసంస్థలకు వ్యతిరేకంగా అభ్యుదయ ... ఏకం కావాలి.

ప్రత్యేకంగా, మూడవ ప్రపంచ దేశాల ... మాజీసోవియట్ కూటమి దేశాల రుణాల ... పై మనం ఈ కింది డిమాండ్ల సాధనకై పోరా...

1. ప్రపంచలోని ... ప్రాంతాల సమానస్థాయి సంబంధాలు ... కావాలంటే ప్రాతిపదికగా పబ్లిక్ రుణాలన్నింటిని మాఫీచే... అలా చేయడం ద్వారా పారిశ్రామిక దేశా... 'సంపద' తరలింపబడే మార్గం ఒక ... మూసి... బడుతుంది. దీన్ని సాధించాలంటే ... సం... అన్యాయంగా తరలించేపద్ధతులను ప్రశ్నించి ... మధ్య మంచి సంబంధాలు ఏర్పడాల్సి వుం...

2. ఉత్తరదేశాల నియంతల మరియు ... పాలకుల వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చే... వాటినీ దక్షిణదేశాల ప్రజలకు పంచాలి. వారి ... డిపాజిట్లు, షేర్‌వాటాలు మరియు ... ఎల్... అన్నీ దోపిడిద్వారా పొందినవే. ... తల పా... దక్షిణ దేశాల ప్రజలు ... ప్రయత్నిస్తుంటే, సామాజిక న్యాయం ... వాతావరణ సమతుల్యం దెబ్బతిన... అభివృద్ధిని సాధించడం సాధ్యమైనదని ... కలిగించాలి.

3. అన్యాయంగా సంపద ... నుండి, వారి దేశాల విదేశీ అప్పులకు ... బాధ బేరీజువేసి, దానికనుగుణం వారి ఆస్తులను ... అభివృద్ధినిధికి అప్పగించాలి. ... ప్రజాదరణగల సంస్థలు నడపాలి. ... మాఫీ అంటే, స్వదేశీ కులీన వర్గాల ఆస్తు... వదిలివేయడం కాదు. ... చెల్లించడం, విదేశీ, స్వదేశీ కులీన వర్గాల ... స్వాధీనం చేసుకొనడం ద్వారా జరగాలి.

పై చివరి డిమాండ్ల సాధన ద్వారా ... ఆధిపత్య వర్గాల సంపద పునఃపంపకం జ... సాధ్యమవుతుంది. అలా జరగడం ... అభివృద్ధికి, మరియు ... విధానాల అమలుకు తప్పనిసరవుతుంది

(మూలం: మ్యాన్ కైండ్ (MANK... తొలుత ఐ.ఎం.ఎఫ్/ వరల్డ్ బ్యాంక్ / ... దిఫ్రీ మార్కెట్ ఫియస్కో... గా ... ప్రచురింపబ...

నువ్వుచేసే హత్యలన్నీ ప్రతీకారాన్నే కోరుకుంటాయి

- జయప్రద

నేలపై పారిన నెత్తురు తడిఆరకముందే
చుట్టూ ప్రతీకారంతో బిగుసుకుంటున్న పిడికిళ్ళు
ధారాళంగా కురుస్తున్న కన్నీళ్ళ చివరన
కసిరూపం తీసుకుంటున్న వియోగబాధ
తమ్ముని మరణం సాక్షిగా అన్న ఆయుధాన్ని అందుకుంటున్న దృశ్యం
అన్న మరణం సాక్షిగా చెల్లెలు తుపాకీ గురి పెడుతున్న దృశ్యం
కన్నపేగు కడసారి చూపుకైననూ నోచుకోని కళ్ళు నిప్పులకొలిమలౌతున్న దృశ్యం
కేంద్రీకృతమౌతున్నకోపం భూమిలో పాతిపెట్టబడ్డమందు పాతరలౌతున్నదృశ్యం
అధికారం చేస్తున్న హత్యలకు చట్టబద్ధత కల్పిస్తున్న కుట్ర
వర్తమానం భవిష్యత్తుపై లిఖిస్తున్న రక్తాక్షరాల చరిత్ర
ఏపేరు పెట్టినా ఏ ముసుగు కప్పుకున్నా
నువ్వు హంతకుడవన్న దొక్కటే
ఇప్పుడు రుజువవుతున్న నిజం
అడవిలో చంపినా ఊళ్ళో చంపినా
ఎదురు కాల్పులని చెప్పినా
లాకప్‌లో మరణమని చెప్పినా
అర్ధరాత్రి తీసుకెళ్లి చంపావో
కన్నవాళ్ళనుండీ కన్నపిల్లలనుండీ
కట్టుకున్న సహచరినుండీ
విడదీసి ఈడ్చుకుపోయి చంపావో
అకస్మాత్తుగా దాడిచేసి చంపావో
నిజంగానే ఎదురుపడితే తేరుకునే లోపే చంపావో
నువ్వు చెప్పకపోయినా
కన్నీళ్లకీ కారణానికీ మధ్య
నీ భాష చెబుతుంది
నువ్వల్లిన కథలు చెబుతున్నాయి
మౌనంగా వీచే గాలి చెబుతుంది

బుల్లెట్ దూసుకెల్లిన శరీరం నుండి స్రవిస్తున్న
నెత్తురు చెబుతుంది
విషాదవదనంతో కొమ్మల చేతులు జాపి
ఒరిగిన వీరుని శరీరాన్ని తడుముతున్న
పచ్చని చెట్లు చెబుతున్నాయి
అమరత్వాన్ని గుండెలకు హత్తుకున్న పుడమి చెబుతుంది
నువ్వు చేసింది హత్య అవునోకాదో నీకూ తెలుసు
కన్నీళ్ళను సైతం బహిరంగంగా ప్రకటించ లేకపోతున్న జనానికీ తెలుసు

నువ్వు చేస్తున్న హత్యలేవీ
ఇప్పుడు చరిత్రలో సాయుధఘర్షణలుగా మాత్రమే మిగిలిపోవడంలేదు
ప్రతీ ఒక హత్య ప్రతీకారాన్ని కోరుకుంటుంది
అది మరో పదిమందిని సాయుధం చేస్తుంది
ఎంతమందినని హత్య చేస్తావు
మూడు దశాబ్దాల కాలంలో ఎన్ని హత్యలు చేసుంటావు
భవిష్యత్తులో ఇంకా ఎన్ని హత్యలు చేయ బోతున్నావు
సుందర సమాజ స్వప్నాలను శవాలగుట్టలుగా మార్చి
నువ్వింత దాకా దేన్నైనా ఆపగలిగావా !?
నెత్తురు పారించి భూమినంతా రక్తసిక్తం చేస్తావేమోగానీ
మనిషి కళ్ళల్లో రేగే ప్రతీకారాగ్నిని చల్లార్చలేవు
హత్యలు చేసి మనుషుల్ని లేకుండ చేస్తా వేమోగానీ
మనసుల్లో మెదిలే వారి జ్ఞాపకాల్నీ
వాళ్ళు నడిచి వెళ్ళిన దారుల్ని లేకుండా చెయ్యలేవు
అధికార బలంతో నువ్వు చేసే హత్యలకు
ఎన్‌కౌంటర్లని పేరు పెట్టినా
జరుగుతున్నవన్నీ హత్యలేననే సత్యాన్ని
ప్రజల మనసుల్నించి నువ్వు చెరిపెయ్యలేవు
అందుకే నువ్వు చేస్తున్న ప్రతీహత్య
ప్రతీ కారాన్నే కోరుకుంటుంది తప్ప
నువ్వాసించిన ఫలితాన్నివ్వటం లేదు.

టెర్మినేటర్ ఉరఫ్ బోల్‌గార్డ్

- నాగేశ్వర్

అదో పిడచగట్టిన పదార్థం
ఖజానా నింపుకోవటం తప్ప
దానికి కడుపునింపటం తెలియదు
ఒంటరిగా మొలవటమే కానీ
దానికి మొలకెత్తించటం చేతకాదు
దానికసలు గర్భసంచే లేదు
పునరుత్పత్తి ప్రశ్నేలేదు
వృద్ధాప్యంలో ముచ్చటగా ముద్దాడ
పువ్వుల...... మొగ్గల ..... పండ్ల వారసత్వమే లేదు
కడుపు పంటల్ని చూసి మురవాల్సిన పనేలేదు
అదో, కోరికలు....స్వప్నాలు..... స్కలనాల ధ్యాసేలేని జీవది
దాని సగటు జీవితకాలం చాలా చిన్నది
అది, అద్దె పుట్టి..... అదిగానే మరణిస్తుంది
అది, బాల్యం...యవ్వనం...వృద్ధాప్యం సరస్సుల్ని
ఒంటరిగా ఈదటమేకాదు
ఒంటరిగా బతుకు చాలిస్తుంది
నిజం, అదో అనాథ శవం
దాని చితికి నిప్పుపెట్టేదిక్కెవ్వరూలేరు
ఒళ్ళంతా విషం నింపుకున్న ఈ జీవి
నిర్మూలించేది బోల్‌వార్మ్‌నికాదు
పైరుల్ని.... పచ్చని బతుకుల్ని
అది మట్టై మొలకెత్తి
చుట్టూ కనుచూపుమేర

తన గుణాన్ని నీడలా పరుస్తుంది
అక్కడ నువ్వున్నా..... నేనున్నా
ఇంకెవరున్నా తనుగానే మారుస్తుంది
దానికి తను మినహా
మరొకరి ఉనికి నచ్చదు ......గిట్టదు
మనల్ని తనలాగే సంతాన రహితుల్ని చేస్తుంది
నిజం,
అదో బహురూపుల పక్షి
అక్కడెక్కడో మానశాంటో కడుపున పురుడుపోసుకుని
మహికో మారుతల్లి చేతుల్లో పెరిగే ఈ వలస పక్షికి
వేషాలేయటమే కాదు
పేర్లు మార్చుకోవటం కూడా తెలుసు
ప్రస్తుత దీని సరికొత్త నామధేయం
'టెర్మినేటర్ ఉరఫ్ బోల్‌గార్డ్'.

ఆరుతున్న దీపాలు

- బి. వెంకటయ్య

మానెత్తురులోంచి
లేచిన సూర్యుడు
అంతటా వెలుగు పంచుతాడు
శ్రమతేజంతో పరుగెత్తే కాళ్లు
కల్లారిపోయి రాలిపడతాయి
ఈ మట్టిలో విత్తిన ఆశలు
బతుకులో
పదును గాయాలు నింపినవి
అమ్మా నాన్నలు
అంతలోనే మాయమైతే
బతుకుబండలకేసి
బాల్యం తలబాదుకుంటుంది
కొడుక్కి
నూరేళ్లు ముంచుకొస్తే
తండ్రితలకొరివి పెడతాడు
కన్నీళ్లు చెమటనీటితో
దేశానికి
సుందరనగిషీలు చెక్కే శిల్పులం
ఎక్కడక్కడి ఎదలోనో తీపినింపే
శ్రమరసఫలాలం
ఓమెట్టు పైకెక్కించే
నోరులేని చేతులం
అవిశ్రాంత శ్రమయుద్ధం మాశ్వాస
విరిగినకాలో చేయో
చివరికి అమరత్వమో
మేం నడిచేబాట.

(మహారాష్ట్రలో మహబూబ్‌నగర్‌కు చెందిన వలసకూలీలు మృతి చెందిన సంఘటనకు స్పందించి ....)

రెండునదులొక ప్రవాహమై

- [illegible]

చిందిన రక్తం
ఇంద్రవెల్లి దైతేనేం
అర్వాల్ దైతేనేం
హంతక హస్తం
పార్లమెంటులో సంతకం
చేస్తూనే ఉంది
గ్రీన్ టైగర్లైతేనేం
రణవీర్‌సేన అయితేనేం
బ్లాక్ హండ్రెడ్
తన పనిసాగిస్తూనే ఉంది

క్రెమ్లిన్ కోటలో కూల్చిన
లెనిన్ విగ్రహాన్ని చూపి
తియాన్మెన్‌లో ఫోటోగా మిగిలిన
మావో ఆలోచనా విధానాన్ని చూపి
శత్రువు పరిహసిస్తున్నాడు

అందుకే ఓ చారిత్రక క్షణంలో
సోన్‌నది మీదుగా ఒక పవనం
దక్షిణానికి బయల్దేరింది
గోదావరి మీదుగా ఇంకో పవనం
ఉత్తరానికి ప్రయాణమైంది

దండకారణ్యం మీద కలుసుకుని
మోసుకుని తెచ్చిన వార్తల్ని
పరస్పరం అందించుకున్నాయి
"నా బటేదేర్" అంటూ
రెండు ప్రవంతులూ రేలావేసాయి
మూడు దశాబ్దాలుగా ఆయుధాల్ని
పట్టుదలగా పట్టిన భవిష్యత్ స్వప్నాలు
కరచాలనం చేసుకున్నాయి
ఓల్గా, యాంగ్సీ ఘనీభవిస్తేనేం
పొంగి పొర్లడానికి సిద్ధమంటూ
సోన్, గోదావరులు
ఐక్యతా సంగీతం ఆలపించాయి.

నెత్తుటి పొంటేన్

-వడ్డెబోయిన శ్రీనివాస్

ఎడారికంటున్న కలా!
తెలంగాణా !!
ఎండమావులు ఎగబడ్డ నెత్తుటిముద్దా
తెలంగాణా !!
తలా ఓ చెయ్యేసి
ఒప్పందం దింపుడుకల్లం చేశాక
నీ నెత్తుటి తడి ఒడిమీద
మళ్ళీ ఈగలు వాల్తున్నాయ్
భవిష్యత్తంతా పదువుల స్వప్నాలై
చీకట్లో రాత్రులు తోల్తుంటే
ఎవడిక్కావల్సింది వాడే నరుక్కొని
ఛొక్కల్లా మెళ్ళో వేసుకొని
నీ మీద వల్లమాలిన మాటలు వాపోతున్నారు
రక్తం చిమ్ముతున్న నెత్తుటి పొంటేన్!
తెలంగాణా !!
యుద్ధాలు విడిది చేసిన గుడారమా!
బతుక్కీ చావుకీ మధ్య
బాధ్యతాయుత సంబంధాన్ని రాస్తున్న దానా!
పేగు బంధాన్ని ముడివేస్తున్న దానా !!
తెలంగాణా!
అడుగడుగున కూంబింగుల జడివానా!!
అంతరాల రూపాంతరాలు
అంతటా కుబుసం విడుస్తున్నాయి
నిద్దట్లోంచే గొంతులు
నీతో ప్రేమను పాడుతున్నాయి
మట్టిని పిండితే
మనిషినొడ్తున్న దానా!
తెలంగాణా !!
హలాలో -
అంతా తప్పించడమో!
నీ కోసం
మెరుపులు మెరుస్తున్నారందరు మెరుపు కాయి దాల్చుట్టుకు
కత్తులై కలాలై
మిల మిలల మిత్రులై.

డప్పు

- సుబ్బమ్మ

డప్పు శబ్దం విన్నప్పుడల్లా
దాపరికం లేని డప్పుని చూసినప్పుడల్లా
విశాలమైన ఆకాశం గుర్తొస్తుంది.
ప్రేమగా కడుపారా పిలుస్తున్న
మా మాదిగ పల్లె గుర్తొస్తుంది.
తరాల బహిష్కరణ క్రమమంతా
గొంతు చించుకుని మరీ
కడుపులోని పేగులు తెగిపోయేలా
అరుస్తున్నట్టున్న మా మీసాల తాత గుర్తొస్తాడు.
అవును మేం ఎంత అరిచినా గోలపెట్టినా
దూరని మీ కర్ణ భేరిలూ గుర్తొస్తాయి
చర్మాన్ని తొలుచుకుని మరీ
మా రక్త నాళాల్లోంచీ చొచ్చుకొస్తున్న
మా అవ్వ కడుపులోని దుఃఖమంతా
ఈ చెవుల్లో గోదాట్లా సాగిపోతూనే వుంటుంది.
చెరచబడ్డ నా చెల్లెల్ల బతుకు
కళ్ళ ముందాడ్తది ....

డప్పు శబ్దం విన్నప్పుడల్లా
ఏటా మా వూర్లో జరిగే
అమ్మోరి పండుగ గుర్తు కొస్తుంది.
లయబద్ధంగా వరసలు తీరి
గజ్జెల మ్రోతతో డాన్సు చేస్తున్న
కోయ వేషాలు గుర్తొస్తాయి
వేటగాడి నుండీ పులి
పులిబారి నుండీ వేటగాడు
ఒడుపుగా తప్పించుకొనే పులివేషాలు గుర్తొస్తాయి
రక్తం ఉడికిపోతూ
నరాలు నాట్యం చేసినట్టనిపిస్తూంది
ఊరి సందడంతా తమదే అవుతూ
తూనీగల్లా తిరిగే
పిలగాళ్ల గుంపులు గుర్తొస్తాయి....
డప్పుశబ్దం విన్నప్పుడల్లా

దొరగారిదయవల్ల - పోలీసు గారి చలవవల్ల
కాలి బూడిదయిపోయిన
మా పేట కళ్లముందుకొచ్చి నిలబడుతుంది
ఈ దారితప్పిన పట్నంలో
నాదారినాకు దొరికె నట్టుంటుంది
పగిలిపోతున్నటీవీలు, కంప్యూటర్లూ గుర్తొస్తాయి.
అవును - నాదారి నాకు దొరికి నట్టుంటుంది
నావాళ్ల దారే నన్ను వెదుక్కొచ్చినట్టుంటుంది.
డప్పు శబ్దం విన్నప్పుడల్లా..........

పాట

పోరులోన ఒరిగిపోతివా... భానన్న

- విశాల్

పల్లవి :
సలామన్న నీకు లాల్
సలామన్న భానన్నా
గన్నూబట్టి గర్జించిన
గజవెల్లి భానన్నా
పోరులోన ఒరిగిపోతివా - భానన్న
పోరాటానికి వన్నె తెస్తివా .... ॥సలామన్న॥

చరణం 1:
లలితమ్మ సాయాగౌడ
కలలపట్టి వైనావు
ఉగ్గుపాలు లేక నువ్వు
ఉట్టిగానే పెరిగినావు
కన్నీళ్ళలో కష్టాలలా
అంబాడుతు ఆడినావు
పూటపూట గోసలనే
మాటలుగా నేర్చినావు
నల్లగొండ భానుప్రసాదా - కడుపు పట్టి
గజకెర్లిల కాలు బెడితివా ...... ॥సలామన్న॥

2.
కరడు గట్టిన దరిద్రానికి
కత్తివోలె ఎదురు నిలిచి
రెండు చేతుల చేసినగాని
పస్తుల రోజుల కిందా
నుగ్గు నుగ్గు వైనావు
కష్టపడిన ఫలితమేదని
ఆలోచనల మెదిలినావు
కాలేజీలో చేరినావురా - భానన్న
సమాజాన్ని చదివినావురా ..... ॥సలామన్న॥

3.
పుస్తకాలు విప్పగానె
పేదోళ్ళే కనిపించగ
పాఠాలు ,చదువుతుంటె
కడగండ్లే వినిపించగ
విద్యార్థుల పోగుచేసి
ఉద్యమాలు పంచిపెట్టి
కాలేజీ వేదికగా
సమరభేరి మోగించగ
రాడికల్ల సంఘం బెడ్తివా - భానన్న
గద్దారన్నను పిలుచుకొస్తివ .... ॥సలామన్న॥

4:
గద్దారన్నతో గజవెల్లి,
దద్దరిల్లి పోవంగా
నీ గుండెల విప్లవాలు
నిలువెత్తు వుప్పొంగగ
చాదస్తపు చదువులను
గేటు కాడ వొదిలేసి
శాశ్వత పరిష్కారం
సాయుధ పోరేయని
దళంలోన చేరేటుందుకు - భానన్న
ఇందుపురాల బాట బడ్తివా ...... ॥సలామన్న॥

5:
పాలకుల చెప్పులకు
కావలుండే పోలీసులు
కోట్లు మేసినా రాజుల
మాట అనని పోలీసులు
గన్ను బట్టినావనీ
నిన్ను బట్టుకొన్నారు
చిత్రహింసలూ బెట్టి
మనసు మార్చ జూసింద్రు
ఆకాశమై అల్లాడినావా .....భానన్న
భూగోళమై వొణికిపోతివా .... ॥సలామన్న॥

6:
అణగారిన జనం కొరకు
అన్నవై నిలిచినావు
తుపాకీని చేతబట్టి
కన్నీళ్ళను తుడిచినావు
స్వచ్ఛమైన మనిషివయ్యి
అందరికీ నచ్చినావు
ఉద్యమానికి హృదయమిచ్చి
ఊడిగమే చేసినావు
అరుణారుణ భానుడవన్నా - భానన్న
పేరు నిజం చేసిన వన్నా...... ॥సలామన్న॥

7:
భుజబలం చేదోడై
బుద్ధిబలం వాదోడై
ఉద్యమంలో మమేకమై
ఊపిరితో నడిసినావు
దళసభ్యుడి కాన్నుంచి
జిల్లా సభ్యుడైనావు
ప్రజా యుద్ధ పోరులో
ప్రాణమిచ్చి నిలిచినావు
దండ కారణ్య మూర్తివో - భానన్న
ఎగురుతున్న ఎర్ర జెండవో...... ॥సలామన్న॥

8:
లక్ష్మాపూర్ ఎన్‌కౌంటర్ల
లక్ష్మణుడివై గెల్చినావు
తీగుల్ ఎన్‌కౌంటర్ల
రగల్ పాటవై నిలిచినావు
దాడి మీద దాడి చేయ
మృత్యుంజయుడైనావు
చచ్చిన సోదరుల కొరకు
పిల్లుట్ల బాంబైనవు
వ్యూహరచన నీకు అండలో - భానన్న
చురుకు దనమే నీకాయిస్నో..... ॥సలామన్న॥

9:
ప్రభుత్వం రాక్షసులు
వుచ్చులెన్నో పన్నినారు
అలుపెరుగని ఆరాటాల
కనిపెట్టక తిరిగినావు
ద్రోహుడిచ్చిన సమాచారం
నీ మెడకే బిగిసిందా
యమలోకపు నరకాల్ని
నీ కిక్కడే జూపింద్రా
రేగుల గుట్టల కాల్చి చంపింద్రా - భానన్న
రక్తం మడుగున కుప్పకూల్తివా ... ॥సలామన్న॥

10:
వార్త విన్న గజవెల్లి
మాటరాక సొమ్మసిల్లె
కన్నీట మునిగిపోయి
ఎదురు చూపుల నిలిచినాది
తల్లిదండ్రుల తమ్ముళ్ళిద్దరు
తల్లడిల్లిరి పక్షులల్లే
ఎర్రా బట్టను చుట్టుకొని
వచ్చినావా భానన్నా
నీ తల కాడి దీపమైనమో - భానన్న
నీ యెద మీద మల్లెల మైనమో ... ॥సలామన్న॥

తెలంగాణ

- ఉదయమిత్ర

1. తెలంగాణ ! మన తెలంగాణ !
ఇది వీరుల పోరుల పురిటిగడ్డ ఇది !
తెలంగాణ ! భల్ తెలంగాణ ! భల్ తెలంగాణ
ఇది తూరుపు దిక్కున పొద్దుపొడుపు ఇది
దొరల, రాజుల - పరిపాలనలో
మూగభూమియై - కుంగిపోయినది
ఎట్టిబతుకులో - మట్టిబతుకులో
గంజిమెతుకులకు - గింజుకున్నము
కరువుకాటకాల్ - కాటువేయగా
వలసబతుకులో - సితికి పోయినం
జీవనదులు - ఎన్నెన్ని ఉన్ననూ
గుక్కెడు నీళ్లకు - కరువైపోతిమి
సకల సంపదల - తెలంగాణలో
నిత్యదరిద్రం - వెక్కిరించెను
॥ తరాలనుండీ - పరాయి పాలన
జాతికంతకూ - ముప్పుదెచ్చెనూ ॥తెలంగాణా॥

2. నిజామురాజుతో - యుద్ధం జేసిన
కొమురంభీముల - తెలంగాణ ఇది
దేశము ఖులకే - చెమటలు బుట్టిన
బందగిలదే - తెలంగాణ ఇది
పొలము, పంటకై - పోరుసల్పినా
ఐలమ్మలదీ - తెలంగాణ ఇది
సమ్మక్కలా - సారక్కలా
చరిత్రవెల్లిన - తెలంగాణ ఇది
సగం బెట్టీ - సంగతి జూసిన
దొడ్డికొమురయ్య - తెలంగాణ ఇది
॥రెల్లుగడ్డియే - ఒళ్ళు విరుచుకొని
అగ్గిబానమై - దూసుకొచ్చినది ॥తెలంగాణా॥

3. అడవి బతుకులకు - సిచ్చుబెట్టుటకు
అందిన దంతా - ఆరగించుటకు
సారేదార్లూ - సావుకార్లు
పిల్లుల్లాగా - మెల్లగ వొచ్చిరి
ఉప్పు, పప్పు - బెల్లం, బియ్యం
అధిక ధరలకే - అమ్మ సాగిరీ
ఫారెస్టోల్లని - కూడగలుపుకొని
అప్పులపేరున - భూములగుంజిరి
అడివి సంపదకు - మంటబెట్టగా
అడవి బిడ్డలను - వెంట దరమగా
॥అడవి కోసమూ - భూమి కోసమూ
గుండె గుండెనా - తుడుం మోగినది ॥తెలంగాణా॥

4. పల్లెటూల్లలో - పెత్తందార్లూ
పల్లెబతుకునూ - పెడికిటవట్టిరి
జన్నెకిడిసినా - దున్నపోతులయి
ఆడబతుకునే - సునువట్టిరీ
గుర్రమురుకనీ - పొలాలలోనా
కూలి బతుకులే - ఆరిపోయినయ్
అడిగినందుకే - తన్నులు, గుద్దులు
ముందుకువోతే - కేసులు, హత్యలు
బక్కచిక్కినా - రైతులందరూ
సంగంబెట్టీ - సంగతి జూడగ
దున్నేవానిదీ - భూమీ అంటూ
వలుగూపార - సేతబట్టగా
॥భూస్వాములకు - గుండెలదురగా
పట్నం దిక్కుకు - దారివట్టినరు ॥తెలంగాణా॥

5. బొగ్గు గనుల్లో - కార్మికన్నలూ
సెమట సెరువులై - బొగ్గుల దొవ్విరి
బొగ్గుపెల్లలు - విరిగినసోట
బతుకుముక్కలై - మిగిలిన సోట
దేశమంతటికీ - వెల్గుల నిచ్చీ
సొంతబతుకులో - సీకటిమిగలగ
యాజమాన్యమూ - కుట్రలు జేసీ
కట్టలు కట్టలు - బ్యాంకుల జేరగ
॥కార్మికన్నలూ - భగ్గునమండీ
అగ్గిమంటలై - పైకిలేచినరు ॥తెలంగాణా॥

6. డెల్టాదేగలు - మెల్లగ వాలీ
పచ్చనిభూముల - గుంజుకున్నవీ
ఐ.ఎమ్.ఎఫూ - చూపుకిందనే
పరాయిపాలన - జూలు దులిపినది
దళారిరాజ్యం - దొంగలరాజ్యం
దేశమంతనూ - అప్పుల భోజ్యం
ప్రైవేటోనికి - కిరీటమున్నది
ప్రభుత్వరంగం - పండుకున్నదీ
ఈ దోపిడీ - ఎన్నాల్లనీ
ఈ బాధలో - ఎన్నాల్లనీ
॥తెలంగాణ నే - ఒళ్లువిరిచినది
జమ్మిచెట్టుకే - దారిజూపినది ॥తెలంగాణా॥

7. మూగభూమికే - మాటనేర్పినది
పాలపిట్టకే - పరుగునేర్పినది
గోదావరికే - ఒరవడి దిద్దీ
గోండు బతుకునే - తీర్చిదిద్దినది
గుండ్లను దూసే - గుంపుల మీదకి
గుండెను జూపి - ఎదురు నిల్చినది
పొలాల దడిసిన - యువకులరక్తం
గళాలు విప్పే - పాడుతున్నదీ.
॥దేశంమతటికీ - దిక్కుగనిల్చీ
పోరుదారిలో - సాగిరమ్మనే ॥
తెలంగాణ ! మన తెలంగాణ
తూరుపు దిక్కున పొద్దుపొడుపు ఇది
తెలంగాణ ! భల్ తెలంగాణ ! భల్ తెలంగాణ
కాలపు గుండెల తుడుం మోత ఇది
కార్మిక కర్షక రగల్ జెండ ఇది
తల్లుల ఆశల రూపకల్పమిది
వీరుల పోరుల పురిటి గడ్డ ఇది
వీరుల పోరుల పురిటి గడ్డ ఇది .. ..

నాన్నా కత చెప్పవూ

రాప్తాడు గోపాలకృష్ణ

యెక్కన్నా కొడుకురా వీడు. యెన్ని కతలు చెప్పినా నిద్రపోడు అని విసుగొచ్చింది నాకు. యిప్పటికి ఐదు కతలు చెప్పాను. కనీసం తూగయినా తూగడే. నాకు జ్ఞాపకం వున్న కతలన్నీ చెప్పాను. ఊహించి చెప్పాను. అయినా నిద్రపోడే. నాకయితే కళ్ళ మీద కూర్చోనుంది నిద్ర. పొద్దున్నుండి చాకిరి చేయడమే నా కత. నా కత ముందు మీ కతలెంత అన్నట్టు నిద్రపోతోంది మా ఆవిడ.

కతలు వదలని యీ బాలవిక్రమార్కున్ని వదిలించుకొని నిద్ర పోడం దుర్లభం. ఆలోచించి ఆలోచించి అడుగు పొరల్లో దాగిన కతనొకదాన్ని బయటికి తీశాను. అమాంతం కత మొదలు పెట్టకుండా, కత అయిపోగానే నిద్రపోవాలనీ, లేకపోతే రేపటి నుండి కతలే చెప్పననీ మా వానితో అన్నిరకాల ప్రామిస్‌లూ చెయించుకొని గొంతు సవరించుకున్నాను.

మొదటి పదం గొంతులోకి వచ్చిందో లేదో What title daddy? అని తన కాన్వెంట్ లాంగ్వేజ్‌లో అడిగాడు.

The magic paint brush అని చెప్పాను.

మాజిక్ పెయింట్ బ్రష్షా! పక్కన పడుకున్నవాడు లేచొచ్చి నా రొమ్ముల మీద పడుకుని నా కళ్ళలోకి చూశాడు.

వాని కళ్ళు విప్పారి విరబూసి... తెల్ల ...మంల... వున్నాయి.

మధ్యలో నల్లటి గుండ్రని కనుపాపల ను...డి స్వ... కోటి కాంతి రేఖల పరిమళాలు నా ...ంట... హ... తాకుతున్నాయి.

వాని నిశ్వాసాలు వెచ్చగా నా మొహాని తాకి ... అలౌకికానందానికి గురి చేస్తున్నాయి. ఆ అనుభవాన్ని ... వదిల పరచుకుందామన్నంత ఆశగా వాని ముట్టా నా ... కప్పి కత మొదలెట్టబోయాను.

డాడీ నా దగ్గరుండే పెయింట్ బ్రష్ అట్లాం... చేనా అడ్డొచ్చాడు.

వాని కన్నీ ప్రశ్నలే!

వాని కన్నీ ఆశ్చర్యాలే!

ప్రపంచంలో ప్రతిదీ తనది కావాలనుకునే ఆ ...య...

అవును అలాంటిదే. వొక పెయింట్ బ్రష్. ని ... వయసున్న వొక boy దగ్గరుంది. ఆ boy పేరు హ... మామూలు బ్రష్ కాదు. మాజిక్ బ్రష్. దాంతో యే... చిత్రి... అది నిజమైనది అయిపోతుంది..........

'చిత్రించినా' అంటే వొట్ express చేశాడ...

యీ కాన్వెంట్ క్రియేచర్‌కి మనిషంటే అర్థ...గాదు అనాలి.

చిత్రించినా అంటే draw చేయటం ఆ బ్రష్‌తో ...న్ని ... చేస్తే అది real అయిపోతుంది. Dog draw చేశావనుకో ... అయిపోతుంది. Elephant చేశావనుకో eleph... అయిపోతుంది...........

డాడీని draw చేస్తే యింకో డాడీ అయిపోతాడా! ... అడ్డొచ్చాడు.

నాకు భలే నవ్వొచ్చింది......... ... .ంకో అయిపోతాడు అన్నాను.

డాడీ డాడీ ఆ హన్‌గానికి ఆ బ్రష వ...ళ్ళ డాడీ కొనిచ్చా... అని అడిగాడు.

అమ్మో...... వీడు అలాంటి బ్రష్ కోసం ...ంద వేస్తు... చచ్చాను. వచ్చే ప్రమాదం పసిగట్టిలేదు. .... .లేదు ...... డాడీ కొనివ్వలేదు.

అసలు వానికి మమ్మీ డాడీయే లేరు వొక పె...ల... పని చేసేవాడు. అప్పుడప్పుడూ యజమాని యింట్లో ... పని చేయాలి. యజమాని భార్య వాన్ని యెప్పుడూ ...ద... కూడా. తిండి కూడా సరిగా పెట్టేది గాద.

ఒక రోజు రాత్రి హన్ దుఃఖంతో యేడుస్తూ .... ఎవరయినా తనను తీసికెళ్ళి యే పనీ చెప్పకుండా, మంచిగా తిండి పెట్టి బట్టలూ, బొమ్మలూ కొనిస్తే చక్కగా ఆడుకోవచ్చు అనుకున్నాడు. ఆ పిల్లవానికి బొమ్మలేయడం అంటే చాలా యిష్టం. కానీ white paper, colour pencils ఎవరు కొనిస్తారూ ?

అలాగే యేడుస్తూ నిద్ర పోయాడు. కల వచ్చింది. కలలో ఒక తాత కనిపించి ఆ పిల్లవానికి ఒక మాజిక్ పెయింట్ బ్రష్ యిచ్చాడు. నీకేం కావాలంటే దాన్ని గోడమీద గానీ, పేపర్ మీదగానీ draw చెయ్. అది నిజమైనదే అయిపోతుంది. దాన్ని తీసుకొని హాయిగా బ్రతుకు అని చెప్పాడు.

కానీ యీ బ్రష్ తో ధనవంతులకీ, సోమరులకీ సహాయం చేయకు. కష్టాల్లో వున్న పేదలకి మాత్రమే సహాయం చెయ్. దీన్నినీ చేతులతో వుపయోగిస్తేనే పని చేస్తుంది. యితరుల చేతిలో పని చేయదు. అని కండీషన్ పెట్టి disappear అయ్యాడు.

ఉదయమే నిద్ర లేచాడు హన్. పక్కనే వున్న బ్రష్ చూశాడు. వానికి భలే ఆశ్చర్యమేసింది. రాత్రి కలంతా గుర్తొచ్చింది. తనకొక మమ్మీని, డాడీని, హౌజ్ ని draw చేశాడు. అవన్నీ నిజమైపోయాయి.

ఆకలితో వున్న వాళ్ళు వచ్చి అడిగితే అన్నం draw చేసిచ్చాడు. బట్టలు లేని వాళ్ళకి బట్టలు చేసిచ్చాడు. యిల్లు లేని వాళ్ళకి యిల్లు చేసిచ్చాడు. రోగాలతో బాధ పడేవాళ్ళకి మందులు చేసిచ్చాడు. హన్ అంటే అందరూ యెంతో యిష్టపడేవాళ్ళు.

ఆ వూరంతా తిరిగి షాపులల్లో, యిళ్ళల్లో, పరిశ్రమల్లో, కార్ఖానాల్లో చాకిరీ చేసే బాల కార్మికుల నందరినీ పిలిచి వాళ్ళకి కావలసినవన్నీ draw చేసిచ్చాడు.

వాళ్ళకోసం ఒక మంచి స్కూలు, కొట్టకుండా చదువు చెప్పే టీచర్లు, పెద్ద ప్లే గ్రౌండ్, టాయ్స్ అన్నీ draw చేశాడు. వాళ్ళంతా సుఖంగా, ఆనందంగా వున్నారు. కొన్నాళ్ళు గడిచింది.

పని చేసే పిల్లలే దొరకక ధనవంతులకీ, యజమానులకి మహా కష్టాలొచ్చాయి. వాళ్ళంతా కట్టగట్టుకొని వచ్చి హన్ ని కొట్టబోయారు. మిగతా పిల్లలూ, పేదలు యేకమై, వాళ్ళనందర్నీ తరిమేశారు.

మరుసటి రోజు పోలీసులొచ్చారు. వాళ్ళవెనుకే ధనవంతులు హన్ ని పట్టుకుని బ్రష్ లాక్కున్నారు. దాన్ని సగానికి విరిచి పడేశారు. బొట బొటా రక్తం కార్చింది బ్రష్. దానికుంచెనుండీ కన్నీళ్ళు జలజలా రాలాయి. తెగిన బల్లి తోకలా గిలగిలా కొట్టుకుంది బాధతో.

హన్ ని అక్కడికక్కడే కాల్చి పడేశారు. వాళ్ళ యిళ్ళన్నీ ధ్వంసం చేశారు. స్కూలునీ, బొమ్మలనీ మంటలకి ఆహుతి చేశారు. మళ్ళీ పిల్లలందర్నీ పట్టుకుని పనుల్లోకి లాక్కెళ్ళారు......

నేనింకా కత ముగించకనే మా వాని కళ్ళల్లో నీళ్ళుతిరిగి వెక్కి వెక్కి యేడ్వటం మొదలు పెట్టాడు.

అయ్యో ! వూరికే వాన్నేడిపించానే అని నాకూ బాధయింది.

నిద్రబుచ్చే కతలు చెప్పలేక పోవడం నా బలహీనత.

బిడ్డల్ని డాక్టర్లుగా, యింజనీర్లుగా, బిల్ గేట్స్ లుగా, డబ్బు సంపాదించే యంత్రాలుగా కని పెంచుతున్న లోకంలో నా బిడ్డని తడి వున్న మనిషిగా పెంచుదామని నా తపన.

చాలా సేపు నాన్నలాగే నా రొమ్ముల పై బుజ్జగిస్తూ జోకొట్టాను. నా యెద భాగమంతా వాని కన్నీళ్ళతో కాలువలు గట్టాయి. ఆ కాలువల్లోనే మొగమాన్చి నిద్రపోయాడు. అన్నింటికీ యెంతో సహజంగా స్పందించే వాని హృదయ తడి యెన్నటికీ యింకిపోకుండా కన్నీటి కాలువలన్నీ తిరిగి వానిలోకే ప్రవహిస్తున్న అనుభూతితో కౌగిలిని మరింత వెచ్చగా వానినిండా కప్పాను. ○

విరసం సాహిత్య పాఠశాల - జనవరి 14, 15

కావలి

ఎత్తిన ఆయుధం



"పేద ప్రజలు నా దేవుళ్ళు. వాళ్ళ కోసం ప్రాణాలు ధారపోస్తాను."

హైటెక్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉవాచ.

ఇవే ముక్కలు పదేపదే వింటున్నాం. ఎలక్షన్లు వొచ్చిన ప్రతిసారీ వీళ్లు ఇలా ప్రాణాలు ధారపోస్తూనే వుంటారు. కేవలం వాగ్దానాలు మాత్రమే గుమ్మరించే విచిత్ర నాటకం ఎన్నాళ్ళు?

బొటన వేలికి గాయమైతే పది రోజులు పేపర్లనిండా ఫొటోలు వేసుకునే వీళ్ళు - వాళ్ళు మండిన వాడొకడు రాయి విసిరితే ముక్కుమీద బాండేజీతో అంతర్జాతీయ పత్రికల్లో పెద్దక్షరాలతో కనపడే వీళ్ళు ..... ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తారు!?

డాక్టర్

వర్తమాన జీవితంలో యదార్థంగా ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తున్నవారు - నోట్లు, వోట్లు, కీర్తి ప్రతిష్టలు - ఏమీ ఆశించకుండా - ఈ సమాజ, రాపిడి కింద నలిగిపోతున్న అభాగ్యుల ఆక్రందనలకు చలించి, మరో మంచి సమాజపు భాగ్యోదయం కోసం, తమ సర్వస్వం అర్పిస్తున్నవారు నిజంగా వున్నారు. వారి పేరు కూడా పదిమందికి తెలియకపోయినా, తాము నమ్మిన సిద్ధాంతపు వెలుగులో పోరాడుతూ, అచంచల ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ.... ఆ పోరుదారిలో గుండె నెత్తురులు తర్పణ చేసేవారు వున్నారు. వాళ్ళు ఎంత వుదాత్తంగా ప్రవర్తిస్తారో నాకీ మధ్య ప్రత్యక్ష అనుభవంలోకి వచ్చింది.

దుందుడుకువాదులని, పొగరుబోతు రౌడీలని, ప్రజలతో సంబంధం లేకుండా ఒంటెత్తు వాదాలతో తమ స్వ, ఆర్థిక ప్రయోజనాల కోసం విప్లవమనే ముసు[గు] [వే]సుకున్న [హింసా] ప్రవృత్తిని ప్రదర్శించే ఆవేశపరులనీ పేపర్లలో [తరచు] చదువుతుంటాము. ఇలాంటి అవాస్తవ [ముద్ర] [ప]డిన [ఒక] గ్రూపుల్లోని వొక వ్యక్తి రవీందర్. ఆయనతో [పరిచయం] అనుకోని పరిస్థితుల్లో జరిగింది.

ఎక్కడో వూళ్ళో చేతికి దెబ్బ తగిలిన ఒక వ్య[క్తికి] ఆర్థో[పెడిక్] (ఎముకలకు సంబంధించిన) ఆపరేషను [చేయించి] [ఆ త]ర్వాత కొద్ది రోజుల పాటు అతనికి నా వైద్య స[హాయం] [అందించమని] ఒక మిత్రుడు కోరగా నేను అంగీక[రించాను]. [అలా] పర్యవేక్షణలోకి వచ్చిన వ్యక్తి రవీందర్. కొద్ది [రోజుల] [క్రి]తం పెద్ద ఆపరేషను జరిగి, 6-7 సీసాల రక్తం [ఎ]క్కి[ం]చు[కు]న్న[వా]డు అతను. అతనికి సహాయంగా మరో చిన్న పిల్ల[వాడు] [వు]న్నా[డు]. మోచేతి వద్ద మూడు ముక్కలకింద విరిగి[పో]యింది. [ము]ంజే[యి] రెండు ఎముకలు మోచేతి కింద లెక్క[పెట్ట]లేనన్ని [చిన్న] ముక్కలుగా నలిగిపోయాయి. ఈ ముక్కలన్నింటినీ జాగ్ర[త్తగా] సరి అయిన స్థానంలో అమర్చి, అవి [తి]రిగి [క]దలిపోకుండా ఇనపరాడ్లు, సూదులు, వైర్లు వేసి కట్టి [ఈ] [మొత్తాన్ని] 'ఎక్స్టర్నల్ ఫిక్సేటర్' అనే స్టీలు ఫ్రేముతో [బిగించి] [వు]ంచారు. ఇలాంటి చేతిమీద ఒక తుండు గుడ్డ కప్పు[కొని] [ఏ] [మా]త్రం [బి]డియం[లే]కుండా నా దగ్గరకు వచ్చాడు రవీందర్. మొహంలో ఏ బాధా [కన]పిం[చ]లేదు. కొద్దిపాటి నీరసం తప్ప.... నిజానికి అతనికి అ[ప్పుడు] 102 డిగ్రీల జ్వరం వుంది. కప్పుకున్న గు[డ్డ] [కి]ంద [చేతికి] [ఎ]క్కడా రక్తం మరకలు, అక్కడక్కడా కొద్దిపాటి [చీము] [కారుతోం]ది. అనుభవంలో ఇలాంటి స్థితిలో మరో [పే]షెంటు [అయితే] అరగంట సేపు తనకు ఎంత బాధ[గా] [వు]ంద[ో], [ఎం]త ఓర్చుకోలేకపోతున్నదీ చెప్పి మత్తు [ఇం]జక్ష[న్] [ఇవ్వమని] అడిగేవాడు. లేదా ఒక గుప్పెడు నొప్పి బిళ్ళ[లు] [కావాలని] [డిమాండ్] చేసేవాడు. కానీ ఈ రవీందర్ మాత్రం.

'ఏమండీ ! ఈ పూట ఎలా వుంది ? [నొప్పి] [ఎ]క్కు[వగా] వుందా', అని అడిగితే 'భరించగలను డాక్టర్' అంటూ [నవ్వాడా]యన.

"ఈ పూట డ్రస్సింగులన్నీ మార్చాక .. ఓర్చుకోలేరేమో మత్తు ఇంజక్షను ఇవ్వమంటారా?"

"ఎందుకు డాక్టర్! ముందు డ్రస్సింగ్ చే[య]ం[డి]. [అ]త[ర్వాత] నొప్పి ఎక్కువ వుంటే టాబ్లెట్ వేసుకుంటాను' అంటా[డు]. నొ[ప్పి] భరించటమే కాదు. అతనిలో విచార[ం] [కా]నీ [ఈ] [చే]తి[కి] ఏమవుతుందో అనే ఆందోళన కానీ, ఈ చిన్న వయసు[లో] ఇలా జరిగిందేమిటి? ఇక ముందు అంతా [ఎ]లా [బ]తుకు[తానో] అన్న దిగులు కానీ కన్పించదు. ఎంతటి [ని]బ్బరం?

× × ×

"చూడండీ, ఈరోజు డాక్టర్‌గారు కొన్ని పిన్నుల[ు] [తీ]సేశా[రు]. కానీ మీ ఎముకలు ఇంకా పూర్తిగా అత[క]లేదు. కా[నీ] మోచె[యి] బిగుసుకుపోకుండా వుండాలంటే ఈ పిన్నులు తీసేసి, [కొన్ని] ఎక్సర్సైజులు చేయాలి. చాలా నొప్పిగా [వు]ంటు[ంది]. ఎక్సర్సైజులు చేయగలరా? ఇంకో పది రోజులు [ఆ]గు[దా]మా?"

"ఇప్పుడే మొదలెడదాం డాక్టర్, [ఎ]ంత [బా]ధనైనా భరిస్తాను. కానీ నా చేయి మాత్రం స్వాధీనంలోకి రావాలి. త్వరగా వీలయితే అంత త్వరగా ....."

"ఎందుకండీ అంత తొందర ? ఇలాంటివి నెమ్మదిగా క్రమక్రమంగా చేసుకుంటూ వుండాలి.'

"నా దగ్గర అంత టైము లేదు డాక్టర్.... హాస్పిటల్‌లో, ఏ పనీ లేకుండా, పుస్తకాలు చదువుతూ ఎన్నాళ్ళు కూర్చుంటాను? నేను త్వరగా ఫీల్డుకు వెళ్ళిపోవాలి! ఎంత కాలం పడుతుంది డాక్టర్ ! వీలయినంత త్వరగా నన్ను పంపించండి "-

× × ×

"రవీంద్రగారూ, మీ చేతికి బయట వేసిన వైర్లన్నీ తీసేసాము. లోపల వేసిన ఒక పిన్ను పొడుచుకువచ్చింది. ఎముకలో బలం లేకపోవటం వల్ల మరీ చిన్న చిన్న ముక్కలు కావటంవల్ల ఈ స్క్రూలు కూడా లూజు అయ్యాయి. కనక ఇవి తీసివేసి, ఎముకల్ని తిరిగి సెట్‌చేసి సిమెంట్ పట్టీ వేయవలసి వస్తుంది."

"ఇప్పటికే 2 నెలలు పూర్తయ్యింది డాక్టర్. ఇంకా ఎంతకాలం ఈ కట్లు" - కొంత అసహనం ధ్వనించినా అగౌరవం లేదు. ఆతృత లేదు; ఆందోళన లేదు. అనుకున్నంత త్వరగా చేయి బాగవటం లేదు.... ఇంకా కొంత కాలం తన కార్యకలాపాలన్నీ పక్కనపెట్టవలసి వస్తోందే అన్న అసంతృప్త తప్ప. "ఎంత కాలం తర్వాత సిమెంట్ కట్టు తీసేస్తారు. మొదలెట్టిన ఎక్సర్‌సైజులు, పూర్తి స్థాయిలో చేయాలంటే ఇంకా ఎంత కాలం పడుతుంది ?"

"చూడండి రవీంద్రా - మీకు తగిలిన గాయం, బుల్లెట్ల తాకిడికి పూర్తిగా ధ్వంసమయిన మీ మోచేయి అంత త్వరగా స్వాధీనంలోకి రాదు. కనీసం 6 నెలల పాటు ఈ చేతితో మీరే పని చేయలేరు. అలాగని నిరుత్సాహపడకండి. ఒక నెల తర్వాత ఈ కట్లన్నీ తీసేస్తాం. ఆ తర్వాత మీరు చేసే ఫిజియోథెరపీ మీద ఆధారపడి, మీర ఎంత పట్టుదలగా మేము సూచించే వ్యాయామాలు చేస్తే అంత త్వరగా ఫలితం వుంటుంది. మందుల ద్వారా సాధించేదేమీ లేదు. మీ మనోబలంతో వ్యాయామాలు చేయండి.

× × ×

"ఇప్పటికే దండ ఎముకలు మోచేతి ఎముకలు కొన్ని ముక్కలు అటూ ఇటూ అతుక్కునిపోయి కీలు అనేదే లేకుండా పోయింది. పేరు మోసిన ఎముకల డాక్టర్లు మీ ఎక్స్‌రేలు చూసి ఈ మోచేయి ఇక పని చేయదు. బిగుసుకుపోయింది. ఎల్బో రిప్లేస్‌మెంట్ చేయవలసి రావొచ్చు అంటున్నారు" అన్నాను ఒకరోజు.

"కాస్త వివరంగా చెప్పండి డాక్టర్... నా భవిష్యత్తును ప్లాను చేసుకోవాలంటే ఈ వైద్యం గురించి నాకు పూర్తిగా తెలియాలి కదా!" అన్నాడు. తొలిసారిగా అతనిలో నాకు ఆందోళన కనపించింది.

"ఎల్బో రిప్లేస్‌మెంట్ అంటే మోచేతిని తొలగించి కృత్రిమ కీలు అమర్చటం. చాల ఖరీదయిన ఆపరేషను ఈ ఆపరేషన్లు చాల అరుదుగా మాత్రమే చేస్తారు. మన రాష్ట్రంలోనే ఈ ఆపరేషను చేసే డాక్టర్లు చాల కొద్ది మందే వున్నారట... ఇదంతా తర్వాత చూద్దాం. ప్రస్తుతానికి ఈ కట్లు, పట్టీలు అన్నీ తీసివేస్తాము. రోజుకి మూడు గంటలు చొప్పున మీరే మోచేతి కదలికలు ప్రాక్టీసు చేయాలి మూడు నెలలకు 30 డిగ్రీల కదలిక వస్తుందేమో ! ఈ ప్రయత్నం చేయటం మినహా మనకు అందుబాటులో మరే పద్ధతి లేదు. ఇన్ని నెలలుగా ఈ కండరాలకు ఎంత విశ్రాంతి లభించిందో, ఇప్పుడు అంతకుమించిన పరిశ్రమ చేయాలి"......

"అలాగే సర్. నా ప్రయత్నం నేను చేస్తాను. ఈ చేతితో తిరిగి నేను ప్రజా యుద్ధంలో పాల్గొంటాను. తుపాకిని ఆపరేట్ చేయలేని నేను వృధా.... ప్రజా శత్రువులపై ఆయుధం ఎక్కుపెట్టలేని ఈ చేయి వృధా..." "మళ్ళీ కలుస్తాను డాక్టర్ ... ! అంటూ శెలవు తీసుకున్నాడు రవీందర్.

"ఏమిటీ కుర్రాడు? అతనికి చేయి కావలసింది ప్రజా యుద్ధం చేయటానికే అంటాడు" అని ఆశర్యంలోనూ ఆలోచనలోనూ మునిగిపోయాను.

× × ×

ఖచ్చితంగా 45 రోజుల తర్వాత వచ్చాడు రవీందర్. నేను అతన్ని రమ్మన్నరోజు... ఖచ్చితమైన టైముకు వచ్చాడు. ఈసారి ఆనందంగా, చిర్నవ్వుతో.... అనుకున్నది సాధించాలననే విజయ హాసంతో....

-"చాలా థాంక్స్ డాక్టరుగారు" అంటూ నారూమ్‌లోకి వచ్చాడు.

"దేనికయ్యా థాంక్సు అంటూ చేతిని పరీక్షించాను. నాకే ఆశ్చర్యం వేసింది.

అప్పటికే 45-50 డిగ్రీల కదలికతో మోచేతిని వుపయోగించగలుగుతున్నాడు రవీందర్. పిడికిలి పట్టు బలంగా వుంది.

"రైఫిల్‌ప్రాక్టీసు చేస్తున్నాను సార్. ఇంకొక్క ఇరవై డిగ్రీలు వంచగలిగితే మునపటి గురి సాధిస్తాను సార్. నా జీవితం తిరిగి పాత గాడిలో. జనం కోసం బతుకుతాను సార్...! హుందాగా చెప్పాడు రవీందర్.

"నీ పట్టుదలంతా నీ చేయిలోకి చేరిందయ్యా. పనికి రాదనీ, తీసేయవలసివస్తుందేమోననీ, స్పెషలిస్టు డాక్టర్లే భయపడిన చేతిని ఇంత త్వరగా, పనికవచ్చేట్టు చేసావంటే అది నీ పూనిక. లక్ష్యశుద్ధి.. ఇప్పుడు నాకు కూడా పూర్తి నమ్మకం చిక్కింది. ఇంకో నాలుగు నెలల్లో నువ్వు తిరిగి యుద్ధం ఆరంభిస్తావు".

ప్రజల కోసం చేసిన సాహసం.

ఉద్వేగపూరితంగా సాగించిన పునర్నిర్మాణం.

జరిగిన ప్రమాదాన్ని పరిహసించింది.

ఇంత జరిగాక ఆ యువకుడు మళ్ళీ అడవిదారి పట్టాడు. ఆయుధపాణిగా ముందుకు సాగాడు. కానీ.... మళ్ళీ నా దగ్గరకు రాలేదు. కారణం? ఇతన్ని నా దగ్గరకు తెచ్చిన మిత్రుడే మరో రెండు నెలల తర్వాత ఒకరోజు వచ్చి చెప్పాడు.

"మీ పేషెంట్ ఎన్‌కౌంటరయిపోయాడు సార్. అతని చేతికి సరిపడేట్లుగా తయారుచేసుకున్న ఆయుధంతో పోరాడుతూనే ఒరిగిపోయాడు.. గుర్తించగలరేమో చూడండి అంటూ పాత వార్త పేపరు చూపించాడు.... ఆ వ్యక్తి గురించి పేపర్లో చదివాక మరీ ఆశ్చర్యంతో దిగులుపడ్డాను.

నాతో అన్నాళ్ళు వున్న యువకుడు ఇంత పెద్ద నాయకుడా ? అంత బాధ్యతగల రాజకీయ వ్యక్తా ? పొరపాటున కూడా తనేమిటో చెప్పలేదు. ఆ సంస్థలో అంతటి పెద్ద వ్యక్తి.... ఎంతో సామాన్యంగా వున్నాడు. ఎంత సాధారణ జీవితం గడిపాడు? ఏదో సామాన్య కార్యకర్త అనే అనుకున్నాను. ఇప్పుడనిపిస్తోంది. అంతటి గుండె ధైర్యం, మనోనిబ్బరం, క్రమశిక్షణ గల వ్యక్తి సామాన్యుడు ఎలా అవుతాడు ? ఆచితూచి మాట్లాడటం, హాస్పిటలు స్టాఫుతో కలిసిపోయి వుండటం, ఎవరిమీదా అసంతృప్తిగా వ్యాఖ్యలు చేయకపోవటం, కరెంటు, నీళ్ళు తదితర చిన్న చిన్న ఇబ్బందుల గురించి సాధారణంగా పేషెంట్లు చేసే కంప్లెయింట్లు చేయకుండా సర్దుకుపోవటం, ఎవరికీ ఇబ్బంది కలగకుండా వొద్దికగా వొదిగిపోవటం, ఇవన్నీ ఎంత మంచి లక్షణాలు ! ఎంతో శిక్షణ పొందిన వాళ్ళు, క్రమశిక్షణ గల వాళ్ళు తప్ప సామాన్యుడు ఇంత అర్థవంతంగా ఎలా ప్రవర్తించగలుగుతాడు ?

ఉద్వేగంగా రెండు కన్నీటిబొట్లు....

ఉన్నత ఆశయంతో, ఉత్తమ కార్యాచరణతో

కరిగిపోతున్న రవీందర్‌లు ప్రాణాలు ఎవరి కోసం బలిచేశారు ? ఎవరి కోసం ?

త్యాగమనే మాట ఈ చరిత్రకు చాల చిన్నది కదూ ?

ప్రజావిముక్తి గానమే.

ఎత్తిన ఆయుధం దించని తపనే.

చీకటిని కాల్చే అరుణకిరణరూపమే రవీందర్....

× × ×

"ప్రజల కోసం ప్రాణాలిస్తాను". -- ముఖ్యమంత్రి ఉపన్యాసం ఆ పేపరు అలాగే విసిరికొట్టాను.

కథ

చంద్రవంక



నల్లూరి రుక్మిణి

పొద్దున్నే లేచి మొహం కడుక్కుని వంటింటి వైపు దొడ్లోకి వెళ్ళి జాం చెట్టు క్రింద కూర్చుంది కాంతమ్మ .... ఏవేవో జ్ఞాపకాలు కలవరపెట్ట సాగాయి.

పొద్దున్న పూట అందరూ ఎవరి పనుల హడావిడిలో వాళ్ళుంటారు. తాను చేతులు ముందు పెట్టుకుని వాళ్ళకెదురుగా వూరికే కూర్చోవడమెందుకని వెనకవైపు వచ్చి కూర్చుంటోంది.

నెల రోజులుగా ఇదే దిన చర్య. తన ఇంటికి దూరంగా కౌసల్య ఇంట్లో అందరూ వెళ్ళేదాకా ఓ మూల కూర్చోవడం, తరువాత ఇంట్లోకి రావడం. అన్నానికో, టిఫిన్‌కో పిలిస్తే ప్లేటు ముందు కూర్చుని, రెండు ముద్దలు తిన్నాననిపించడం.

"ఎన్నాళ్ళిలా? తనకీ అనిపిస్తోంది. ఏదో ఒకటి చెయ్యాలని మధనపడుతోంది." కానీ ఆమె వశం కావడం లేదు. ఆమేదో ఒకటి తెలియడం లేదు...... ఎంతకాలం తన చిన్ననాటి నేస్తం......... కూతురు ఇంట్లో వుండడం.

కాంతమ్మను చూస్తుంటే జీవం లేని కట్టె నడుస్తున్నట్టుగా వుంది. తుఫానొచ్చి సర్వం వూడ్చి పెట్టినట్లు, ఇక మిగిలిందేమీ లేనట్లు, కళ్ళల్లో చీకట్లు కమ్ముకున్నట్లుంది........ బతుకు పొడుగూతా ఎన్నో, మరెన్నో ఉప్పెనలు, తుఫానులు అతలా కుతలం చేసినట్టు.

ఒకటిరెండు తక్కువ యాభై ఏళ్ళు [illegible] ఛాయకు ఓ రంగు ఎక్కువగా వుండి, ఇ[illegible] వుంటుంది ముఖం. మంచి శరీర సౌష్టవ[illegible] కూడా ఒకసారి చూడగానే కళగ[illegible] చూడాలనిపించేట్టుగా వుంటుంది

ఉదయాన్నే కూతురు కౌసల్యప[illegible] అనీ కావు. పిల్ల అన్నిటికీ పేచీనే. స్కూల[illegible] కూతురుకు అన్నం తినిపించాలని ప్రయత్నం చేస్త[illegible] చూస్తుంటే తన కూతురు సత్యవతి గు[illegible] కాంతమ్మకు......

కౌసల్య అన్నపూర్ణమ్మ కూతురు అన్న[illegible] ఒకే వూరులో పుట్టి పెరిగారు. చిన్న[illegible] స్నేహితులు. అన్నపూర్ణ చనిపోయి చా[illegible] మంచితనం వారి మధ్య బంధాన్ని పెంచి[illegible]లో తేడా వున్నా, కౌసల్య కున్న అర్థం చేసుకు[illegible] ఇక్కడికి తెచ్చింది.

నరిపూడిలో ఐదో తరగతి వర[illegible] హైస్కూలుకు పంపడం సమస్యయి[illegible] చదివించడం ఇంట్లో ఎవరికీ ఇష్టం లేద[illegible] చదువు లాగే బతుకూ ముగిసింది. స[illegible] కాకూడదనే మేడికొండూరులో చేర్చింది [illegible] ముందు కూతురు పనులు చేసి, కారేజీ సి[illegible] పని ముట్టుకునేది కాదు. లేవగానే పిల్లప[illegible] అత్త రోజూ సణిగేది. తను లెక్క చేసేదే [illegible] తరవాతే ననిపించేది. 'తన ఆరా[illegible] నీటి మూటలుగా మిగిలిపోయాయి'.... [illegible] కూతురుతో ముడి పెట్టుకుంది.

కూతురు గారాబం, కౌసల్య మురిపె[illegible] ...... [illegible] మనసులో మబ్బులు కమ్మినట్లయింది. [illegible] స్మృతులు కదల సాగినవి.

భార్యాభర్తలిద్దరూ ఎంతో అన్యోన్యం గా[illegible] మాటతీరు, అర్థం చేసుకునే తత్వం, వ[illegible] ప్రభావితం చేసినట్లని పించసాగింది. [illegible] మాట్లాడినట్లని పించదు.

"తన కూతురు వయసుదే అయినా [illegible] నిండైన మనసు," తన కూతురు అట్లా ఎ[illegible]

కౌసల్య చూపినంత శ్రద్ధ తన గ[illegible]రించి [illegible] పట్టించుకున్న వారేరీ ? కాంతమ్మ మొ[illegible]లోకి ఒకసా[illegible] రక్తం పాకింది.... తను వెర్రి వ్యామోహం[illegible] గానీ -

అక్కయ్య, తమ్ముడు, భర్త, కూతు[illegible] ...... అవ[illegible] నాన్నా అందరూ కదిలారు. ఏరీ తన వా[illegible] అంద పరాయిదా తను! అందుకు తప్పంతా తన [illegible]? [illegible] వారిది. ఎవరి స్వార్థం వారిది. తన కుటుం[illegible] కోసం [illegible] బత[illegible]

నట్టేట్లో ముంచాడు తండ్రి. ఎవరూ లేని అనాథ అయిందే చివరకు,........... దుఃఖం ముంచు కొచ్చింది కాంతమ్మకు.

కాంతమ్మ తండ్రి రంగయ్యకు ఇరవై ఎకరాల సేద్యం. మరో పదెకరాలు దేవాలయ భూములు నామ మాత్రపు కౌలుతో అతని అధీనంలో వుండేవి. పాడికి లోటు లేని కుటుంబం. వెంటవెంటనే ఇద్దరాడ పిల్లలు కలిగారు. ఆ తరువాత చాలా రోజులు పిల్లలు పుట్టలేదు. ఇక తనకు సంతానం కలగదనుకున్నారు. మగపిల్లవాడు లేడని, ఇంటిపేరు నిలబడదనే దిగులు మనసులో వుండేది. కాంతమ్మ పుట్టిన ఏడెనిమిదేళ్ళకు కొడుకు పుట్టాడు. కొడుకు పుట్టాడన్న సంతోషంలో అప్పటికప్పుడు ఇంట్లో పండగ చేయించాడు. ఊరంతా హడావిడి చేశాడు. ఊళ్ళో వాళ్ళూ రంగయ్య సంతోషానికి సంబర పడ్డారు.

కూతుళ్ళనిద్దరినీ బాగానే పెంచాడు రంగయ్య. అప్పట్లో ఆడపిల్లలకు చదువులంటే లోకం ఇష్టపడని రోజులు. అయినా కూతుళ్ళనిద్దరినీ సిరివురం పంపి పెద్ద కూతురుని ఎనిమిది, కాంతమ్మని ఏడో తరగతి చదివించాడు. ఆడ పిల్లలకు ఆ కాలంలో పల్లెటూళ్ళో అంతవరకు చదివిందే ఎక్కువ. పెద్దకూతురు ఏ అభిప్రాయమూ ప్రకటించలేదు.

కానీ కాంతమ్మ చదువు కుంటానని బాగా గొడవ చేసింది. తన ఆసక్తులను నులిపివేయడం - గింజుకున్నది. మూడు రోజులు అన్నం తినకుండా మొండితనంగా ఒకటే ఏడ్చింది. పక్కవాళ్ళు సహితం కాంతమ్మ ఏడుపు చూసి "ఎందుకే దాన్నట్లా ఏడిపిస్తారు, దానికిష్టమై చదువుకుంటానంటోంది కదా?" మొదలుపెట్టి ఆపడమెందుకే? అని తల్లితో అంటే, ఇంకా చదివిస్తే ఆడపిల్లల పెళ్ళి చేయొద్దా! చదువుకున్న మొగుళ్ళ నెక్కడ తెద్దాం? అందులో దీన్ని సత్యానికిద్దామనుకుంటున్నామని, మనసులో మాట బయటపెట్టింది తల్లి.

"మీ చిన్నమ్మాయి చురుకయిందండీ, బాగా అర్థం చేసుకుంటుంది లెక్కలవీ, పెద్దమ్మాయి కంటే చిన్నదే బాగా పట్టుకుంటుంది. క్లాసులో మొగ పిల్లలతో పోటీపడుతుందనుకోండి రంగయ్యగారూ' ' అని చెప్పిన మాష్టర్ల మాటలన్నీ గాలిలో కలిసి పోయాయి. పిల్లల్ని స్కూలుకు పంపనని చెప్పిన రంగయ్య దగ్గర పంతుళ్ళు బాధ పడ్డారు. బాగా చదువుకునే పిల్ల చదువు లెందుకు పాడు చేస్తారంటూ.

పెళ్ళికోసం చదువులు మూలన పడ్డాయి.

"మూడు రోజులుగా ఇంట్లో వాళ్ళను నిద్ర పోనీయకుండా గొడవ చేస్తున్న తనను మామయ్య కిచ్చి చేస్తానన్నప్పుడు ఎంత దిమ్మెరపోయింది! తన వొళ్ళెంత జలదరించింది! పెళ్ళంటే తెలిసీ తెలియని రోజుల్లో కూడా, తన మొగుడుగా సత్యం మామను వూహించుకోలేక పోయింది. వళ్ళంతా బిగుసుకు పోయిన జ్ఞావకం ఇప్పటివ్పుడే జరిగినట్లని పిస్తోంది."........... కాంతమ్మకు.

పెళ్ళి మాటతో చదువు మీద ధ్యానపోయి బతుకు మీద కొత్త భయం పట్టుకుంది.......... తను అంతర్ముఖమై, అజ్ఞాతమై పోయిందప్పటినుండే .... తనను నిలువెల్లా వణికించిన కాపురం.

చిన్నప్పటి నుండి మేనమామనే చొరవతో తన భర్తతో చనువుగా మాట్లాడే వాళ్ళు అక్క చెల్లెళ్ళిద్దరూ. తమ కంటే పెద్దవాడైనా ఏదో ఒకటి అని ఆట పట్టించేవారు. సత్యం మాటతీరు, పనులూ నచ్చేవి కావు. పెద్దగా గౌరవం గాని, మన్నన గాని లేని సత్యం మామను చేసుకోవడమంటే, మనసు ఎదురు తిరగసాగింది. అప్పటి దాకా చదువు చదువంటూ భీష్మించుకున్న తాను, మారు మాట్లాడకుండా, లేచిపోయి అన్నం పెట్టుకుని తినడం, తల్లికి ఎంత ఆశ్చర్యమేసింది? అదంతా పెళ్ళి మీద మోజనీ ఎంత ఉబలాటపడింది. ఆమెకేం తెలుసు నా మనసు. వాళ్ళకు కావలసింది సత్యం మామతో నా పెళ్ళే కదా!

అక్కడినుండే, అదే మొదలు తన జీవితాన్ని పాములు మింగడం ప్రారంభమయింది. పరమ పద సోపానం ఎక్కాలన్న తన ప్రయత్నాలన్నీ వ్యర్థమయ్యాయి. తన చేతిలో లేని తన బతుకు మీద భయంతో పాటు నిరాశా, నిర్వేదం ముంచు కొచ్చాయప్పటినుండే.

అందుకే కూతురు సత్యవతి చదువుకోసం తను అంతగా తాపత్రయ పడింది. పట్టు బట్టి చది వించింది. చదివితే తనలాగా చెడిపోతారని భర్త కూతుర్ని చదివించవద్దని మొండితనం చూపాడు. ఎప్పటి కప్పుడు అడ్డుపుల్లలు వేస్తూనే వుండేవాడు. అయినా ఎవర్నీ లెక్కచేయకుండా విశాఖ పట్నం పంపి.......... పెద్ద చదువులు తన కందని చదువులు చదివించింది. కానీ .... "ఏం ఫలితం?"

కూతురు గుంటూర్లో చదువుతుండగానే మార్పేదో కనబడేది. సత్యవతికి అర్థమయి, కానట్లుండేది. అలాంటప్పుడు కడుపులో, పేగుల్లో, కలవరమేదో కలిగేది. తనమీద తనకే జాలి కలిగేది. తన కూతురు ఎట్లా పెరుగుతోంది? ఏమా లోచిస్తోంది? ఎటువైపు ప్రయాణం చేస్తోంది?

సత్యవతి చూపులు, మోహం కాంతమ్మను కలవరపెట్టి అంతదూరంలో నిలబెట్టేవి..... కూతురుకు తనకూ మధ్య అడ్డుగోడలేవో లేస్తున్నాయి.

కౌసల్య పిలుపుతో ఈ లోకంలో కొచ్చింది కాంతమ్మ.

'పిన్నీ రండి టిఫిన్ చేద్దాం' - ఆ పిలుపుతో జాం చెట్టు క్రింద నుండి ఇంట్లోకి వచ్చింది కాంతమ్మ.

సత్యవతికి, కౌసల్యకూ రెండేళ్ళు తేడా. సత్యవతే ఎక్కువ చదివింది. ఒకే కాలం పిల్లలయినా ఇద్దరి ఆలోచనల్లో ఎంతో వ్యత్యాసముంది. తీర్చి దిద్దినట్లుండే మాటతీరు, మనసూ చూస్తుంటే కౌసల్య పట్ల తెలియని ఆప్యాయత కలగ సాగింది.

కౌసల్యను చూసినప్పుడు 'అన్నపూర్ణ' గుర్తుకొస్తుంది. చిన్నప్పుడు తామిద్దరూ ఎంత కలిసి తిరిగారు. అక్కయ్యతో కంటే అన్నపూర్ణతో ఎక్కువ స్నేహంగా వుంటానని ఎన్నిసార్లు అమ్మతో ఫిర్యాదు చేసింది అక్కయ్య. అప్పట్లో గోరింటాకు ఎక్కడంటే అక్కడ వుండేదే కాదు. అన్నపూర్ణ వాళ్ళ కెలా వచ్చిందో ఓ చెట్టుండేది. ఊరంతటికీ అదే. ఇంట్లో వాళ్ళు కాస్త లోపలుంటే చాలు, ఎవరో ఒకరు వచ్చి చాటుగా ఇగుళ్ళు కూడా కోస్తుండేవారు. అప్పుడు చూస్తే అరిచేవారు. అందుకూ అన్నపూర్ణ వాళ్ళంటే పిల్లలకి చాలా మందికి కోపముండేది.

ఆ కోపంలో పిల్లలు చెప్పిన మాటలు విని, ఊళ్ళో వాళ్ళు అప్పుడప్పుడూ, అమ్మా వాళ్ళ దగ్గర "ఎప్పుడూ మీ పిల్ల ఆ కంసాలి వాళ్ళింట్లో వుంటుం దేమిటి." అని విసుక్కునేవారు. "మీ పిల్లకు మనోళ్ళు ఎవరూ పనికి రారేంటి? ఆ కంసాలి పిల్ల తప్ప" - అనేవారు.

అట్లా ఎవరన్నా అన్నప్పుడు అమ్మకు కోపం వచ్చి, ఇక నువ్వు వాళ్ళింటికెళ్ళావంటే, వాళ్ళింటి చుట్టూ తిరగావంటే తంతానని తిట్టేది. రెండు రోజులు పోతే మామూలే. అయినా అన్నపూర్ణ స్నేహాన్ని మానుకోలేదు తాను. తల్లితో చెప్పిన వాళ్ళకు, ఇంకా మండేటట్లు వాళ్ళ ముందు మరీ చేసేది కాంతమ్మ. 'దీనికి తిక్క ఎక్కువ' అన్న బిరుదు చిన్నప్పుడే పొందింది తాను.

"అవును ఆ తిక్కే నన్నింతదాకా తీసుకొచ్చింది.' ' జయమో, అపజయమో తెలియని నిర్వేదం మనసులో మెదిలింది.

అన్నపూర్ణ వాళ్ళ కుటుంబం అంతంత మాత్రమే. తండ్రి తూగలేక ఐదు చదివించి, మాన్పించాడు. భర్త మంచి వాడవటంతో అన్న పూర్ణతో స్నేహానికి అడ్డం రాకపోయింది. శలవలు వస్తే కూతురు సత్యవతిని వాళ్ళ ఊరు పంపేది, అన్నపూర్ణ కౌసల్యనూ తమింటికి పంపేది. ఆ కుటుంబంతో స్నేహం కొనసాగించాలని కాంతమ్మ ఉద్దేశం. వాళ్ళ పరిచయంలో తన కూతురు తనను అర్థం చేసుకోగలదని ఆశపడింది.

కానీ తన ఆశ నిరాశగా మిగిలిపోయింది.

వయసు పెరుగుతున్న కొద్దీ సత్యవతిలో మార్పు మరో దిశలో సాగింది. తను కనిపెంచిన బిడ్డ దగ్గరే తలవంచుకోవాల్సివస్తుందేమో నన్న సందేహం అప్పటి నుండే ప్రారంభమయింది కాంతమ్మకు.

తన గతం వర్తమానంలో ప్రశ్న వేస్తూ మిగిల్చి పోయింది.

ప్లేటులో ఇడ్లీలు పెట్టి, టేబుల్ దగ్గరకూర్చున్న కౌసల్య, కాంతమ్మ ఇంకా రాలేదేమిటాని వెనక్కి చూసింది. లోపలికొచ్చిన కాంతమ్మ వాకిటి దగ్గర నించుని ఎటో చూస్తూ, ఈ లోకంలో లేనట్లుంది.

ఆమెను చూసి కౌసల్య మనసంతా ఎలాగో అయింది.

"పిన్నికి ఏమని చెప్పి ఓదార్చాలో తెలియడం లేదు. ఒకరితో చెప్పి ఒప్పించగలిగే విషయం కాదు. తానా ఎంతో చిన్నది. అమ్మతో పాటు దానితో అరిందలా ఓదార్చాలంటే మొహమాటంగా వుంద' 'నుకోసాగింది కౌసల్య.

కళ్ళలో నీళ్ళు తిరుగుతూ, మొహం అంత కందినట్లున్న కాంతమ్మను చూస్తూ "అలా అయితే ఎలా పిన్నీ, వచ్చిన దగ్గర నుండి చూస్తూనే వున్నాను. రోజు రోజుకూ నువ్వు బాధపడటం ఎక్కువవు తుందేగానీ, కాస్త తేరుకుంది కనబడటం లేదు."

"నీ సంగతి అర్థం చేసుకోవడం కష్టం పిన్నీ, ఎంతో సంస్కారముంటే తప్ప అర్థంకానివి మను షుల మధ్య సంబంధాలు".........."సత్యవతి చాలా మామూలు ఆడపిల్ల. చిన్నప్పటినుండి చూస్తున్నాను కదా, తన ఆలోచనలు, పద్ధతే వేరుగా వుండేవి కాదూ' '......... అన్నట్టుగా చూసింది కౌసల్య కాంతమ్మ కళ్ళల్లోకి.

శలవలకి తను, సత్యవతి కలుస్తూనే వుండే వారు. అంత చిన్నవయసులోనే సత్యవతిలో భేషజం కనబడేది. తల్లితో పాటు వచ్చేదే గానీ, తన పట్ల స్నేహం కోసం తహ తహ లాడినట్లెప్పుడూ అని పించేదే కాదు. రాను రానూ పెరిగే కొద్దీ, చదువు ఎక్కువయిన కొద్దీ ధోరణి అలాసాగిందే తప్ప, మనుషులను అర్థం చేసుకోవాలనే ప్రయత్నం చేసేదే కాదు. మిగిలిన వారినెలా వున్నా తల్లి పట్ల కూడా సత్యవతి ధోరణి విపరీతంగా వుండేది. ఏమైనా చివరికి తల్లికి ఈ స్థితి కల్పించింది...... కౌసల్య మనసులోనే మదనపడసాగింది. పోనీ తల్లి దాని జాలైనా చూపకపోయింది.

"ఆడవాళ్ళు అయినంత మాత్రాన అందరికి అన్నీ అర్థం కావు పిన్నీ. కన్నబిడ్డ కదా నీకు ఏ మూలో తన మీద నమ్మకముండేది గానీ, నాకే నాడో పోయింది. తన మాటలు ధోరణే వేరుగా వుండేవి.' '.... కౌసల్య.

సత్యవతి మాటలు గుర్తుకు రాసాగాయి కౌసల్యకు.

అప్పటికి డిగ్రీ చదువుతోంది సత్యవతి. ఓరోజు మాటల సందర్భంలో తల్లిని గురించి సత్యవతి మాట్లాడిన మాటలు ఆశ్చర్యం గొలిపాయి. తల్లంటే ప్రేమ లేదు, మన్నన లేదు. అంతరాంత రాలలో తల్లి మీద ద్వేషం ఎంతుందో అర్థం చేసుకుంటే ఆశ్చర్యమేసింది. సత్యవతి ఆవేశాన్ని, బాధనూ అర్థం చేసు కుంటూనే, కాంతమ్మ స్థితినీ, ఆమె మనసులోని గాయాల్ని అర్థం చేయించడానికి ప్రయత్నించింది కౌసల్య.

"అందులో మీ అమ్మ తప్పేముంది సత్యవతీ, మీ తాతయ్యకు తెలియదా ?- మీ నాన్న తీరు, మీ అమ్మ తీరు తన హోదాకి, సుఖానికి, ఆదాయానికి కష్టం కలక్కుండా వుండటం కోసం, తన స్వార్థమే చూసుకున్నాడు తప్ప, వాళ్ళిద్దరికీ ఎలా కుదురు తుందనుకున్నాడు. భార్యాభర్తలంటే ఓ ఆడకి, మగకి పెళ్ళి చేస్తే సరిపోతుందా ?" .... "నువ్వు చెప్పరాదూ, ఇప్పటికీ, ఈనాటికి కూడా వాళ్ళిద్దరూ భార్యా భర్తలంటే ఎలా వుంటుందో ?" ఎంత తేడా కొట్టవచ్చినట్లు కన్పిస్తుందో ?...... చదువు తక్కు వయినా, మీ అమ్మ ఎంత పొందిగ్గా, సంస్కారంగా వుంటుంది. మీ నాన్ననూ నేను అనను, ఆయన పరిస్థితి అది. కానీ వాళ్ళిద్దరికీ కలుస్తుందను కోవడమే మీ తాతయ్య తప్పు"... అసలంత దూరం ఆయనెక్కడ ఆలోచించి వుంటా డంటావు ?" ... కౌసల్య.

"ఏదో ఒకటి పెళ్ళి చేస్తే ఇంట్లో పడి వుంటాడన్న ధ్యాస తప్ప మీ అమ్మకు మాత్రం పదిమందిలో చెడ్డదనిపించుకోవడం ఇష్టమా ? మీ అమ్మ జీవితం 'నలుగురిలో చర్చకావటానికి' మీ తాతయ్య స్వార్థం కారణం కాదా సత్యవతీ ?"..... కౌసల్య.

సత్యవతికి తండ్రి పోలికలు. సత్యం బాగా నలుపు. పైగా మోటుగా కొట్టవచ్చినట్లుండే వాడు. కనుముక్కు తీరుకూడా దానికి మరింత దోహదం చేసినట్లుండేవి. తండ్రి పోవడంతో, అతని బాగోగులపై శ్రద్ధ పెట్టేవాళ్ళు లేక, చదవనుకూడా చదవలేదు. పల్లెవాతావరణంలో చిన్నప్పటినుండి గాలి వాటంగా పెరిగాడు.

సత్యవతికి తను తండ్రి పోలిక అయినందుకు కోపమే. పైకి ఏమీ అనకపోయినా, చుట్టు పక్కల వాళ్ళు నవ్వుతూ అనే మాటలు మనసులో ముల్లులా గుచ్చుకునేవామెకు.

'నీకంటే మీ అమ్మే బావుందే', ... అంటే ఒప్పుకునేది కాదు. ఏడ్చేది. ఏడుస్తూ తల్లిని పిడికిళ్ళతో గుద్దేది. అలా అన్నప్పుడు చాలా సేపు తల్లితో కూడా మాట్లాడేది కాదు. చిన్న పిల్లవడంవల్ల ఉడు క్కుందనుకునేది కాంతమ్మ. కానీ ఆ విషయం వట వృక్షంలా కూతురు మనసులో పెరుగుతుందనీ గమనించలేకపోయింది. తరువాత కాలంలో ఏడ్చేది

కాదుగానీ తల్లికి దూరమైంది [illegible] ఆ[illegible] కంగా తల్లిని వాటేసుకునేది [illegible] పోతూ ముద్దులు కురుస్తూ పే[illegible] దూరంగా వుండే మాట్లాడే[illegible].

ఒక్కతే పిల్లవడంవల్ల ఆ[illegible] చిన్నపిల్లల్లేక పెద్దరికం [illegible] కాంతమ్మ భావించేది.

కానీ సత్యవతి మనసు తన[illegible] తోందని గ్రహించలేకపోయింది [illegible] ఊళ్ళో వాళ్ళ మాటలు విని [illegible] అభిప్రాయం పెంచుకోసాగింది [illegible] అనుకునే మాటలు కూతు[illegible]

బాగా చదివితే, తన [illegible] పరి నుండి దూరంగా వుండే[illegible] కుంటుందన్న కాంతమ్మ [illegible] అయ్యాయి. "చదివేస్తే ఉ[illegible] మనుషుల్ని అర్థం చేసుకోవ[illegible] చదువు, మనుషుల్ని చీదరి[illegible] వచ్చింది. పైగా మధ్యతరగ[illegible] కొత్త ఆలోచనలు, తానెంతో [illegible] సత్యవతి ఆలోచనల నెటో [illegible]

"సత్యవతి పట్ల కౌసల[illegible] ననుకోసాగింది " కాంతమ్మ ....

తన కూతుర్ని తనే అర్థం [illegible] అర్థమవుతూనే వున్నా, ఆ నిజ[illegible] మనసు సిద్ధంగా లేకపోయింది.

పాత జ్ఞాపకాల రో[illegible] మనసులో దుఃఖాన్ని దిగమి[illegible].

ఎప్పటి జీవితం ? పాత[illegible] 'ఇంతింతై', ఇప్పుడు తనన[illegible] నుండి బయటకు వచ్చేట్లు [illegible].

'ఇందులో తప్పంతా నా[illegible] ? [illegible] గతాన్ని ప్రశ్నించుకోసాగింది

తను చిన్నప్పుడు ఏమి [illegible] లేదు. ఈ పెళ్ళి మూలంగా [illegible] మీద ఎప్పుడూ 'కచ్చ' మ[illegible] వుండేది. వాళ్ళను ఏదో విధ[illegible] మనను వెతుకులాడేది. [illegible] బతికిందెప్పుడు ? జీవితా[illegible] దిగులు ఎప్పుడూ వెంటాడు[illegible] చివరికి ఎక్కడా నిలువనీయ[illegible] ఇక్కడి దాకా వచ్చింది [illegible] కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.... ...

కాంతమ్మ తండ్రి రంగ[illegible]

పెళ్ళయిన కొద్ది రోజులకే భర్త చనిపోయాడు. తండ్రి పోయిన్నాటికి సత్యం చిన్నవాడు. చెల్లెలూ ఏమంత వ్యవహారం తెలిసింది కాదు. అత్తగారింటిలో నెగ్గుకు రాలేదని ఆస్తి పాస్తులు స్థిర పరచుకుని తిరిగి పుట్టింటికే తీసుకు వచ్చారు. అప్పటి నుండి పుట్టినింటి మీద ఆధారపడి మంచికీ, చెడుకూ అన్నను కని పెట్టుకునేది. అత్తగారింటినుండి తమ వాటాకు వచ్చిన సొమ్ముతో నాలుగెకరాలు పొలం కొనుక్కుంది. సత్యాన్ని చిన్నప్పటినుండి పనిపాటల్లో పెట్టింది. చదివించాలని తల్లికీ అనిపించలేదు. రంగయ్యను పట్టించుకుని చదివించనూ లేదు. చదువుకుంటే మనకు చేసేవాళ్ళెవరున్నారనే దృష్టి తల్లికుండేది. చిన్నప్పటినుండి వ్యవసాయంపనుల్లో మునిగి తేలిన సత్యానికి, పొలం పోని రోజు కాలం వెళ్ళేది కాదు. క్రమంగా మేనమామ వ్యవసాయం కూడా చూడగలిగే వయసుకొచ్చాడు.

చెప్పినట్లు వింటూ, పొలాలంటే పడి చచ్చే సత్యాన్ని చూస్తే ముచ్చట వేసేది రంగయ్యకు. సత్యం ఎదిగే కొద్దీ వ్యవసాయం గురించి నిశ్చింతగా వుండసాగేడు. ఈ నిశ్చింత మూలంగా సత్యం ఎల్ల కాలం ఇలా వుండిపోతే బావుండుననిపించసాగింది. అందుకే తన పిల్లల్లో ఎవరినో ఒకర్నిచ్చి పెళ్ళి చెయ్యడమే మంచిదనే అభిప్రాయానికి వచ్చాడు.

రంగయ్యకున్న ఇరవై ఎకరాల సొంత భూమి పిత్రార్జితంగా వచ్చిందేమీ కాదు. తండ్రి ఇచ్చిన ఐదెకరాలకు తోడు దేవాలయ భూమి కూడా చేస్తూ, మరో పదిహేనెకరాల దాకా సంపాదించాడు. ''కలిసొచ్చే కాపురమన్నట్టు '' ఏటా ఎకరమో, రెండెకరాలో భూములు కొంటున్న రంగయ్య ఊళ్ళో పెద్ద మనిషి కూడా అయ్యాడు. ఖద్దరు కండువా మీదేసుకుని, వీధి వాకిట్లో మామ పంచాయితీలు చేస్తుంటే, వ్యవసాయ మంతా నాదేనన్నట్లు సత్యం రెక్కలరగ తీసుకునేవాడు.

రంగయ్య ముప్పై ఎకరాల్లో, ఏ పంట ఎన్ని ఎకరాల్లో, ఏ చేనుకు మందు కొట్టాలో, ఏ చేను కలుపు తియ్యాలో, ఎంత మంది కూలీలను పిలవాలో అంతా సత్యం పెత్తనమే. కమతమంతా అతని మీద వదిలేసాడని, ''నీకేం రంగయ్యా ఎద్దులాగా పని చేసే అల్లుడు దొరికాడు.'' అని ఒకళ్ళిద్దరూ అసూయగా అంటుండేవారు. అన్ని పనులూ అయిపంట చేతికొచ్చాక, అమ్మకాలప్పుడు రంగయ్య రంగం మీదకు వచ్చి సత్యం చేతి మీదగా డబ్బు జేబులో వేసుకునేవాడు. రంగయ్య కులాసాగా వున్నరోజు షికారుగా పొలం చూసి వచ్చి, సత్యం పనితనాన్ని, నలుగురి దగ్గరా మెచ్చుకునే వాడు. అది సత్యానికి చేరుతుందని రంగయ్యకు తెలుసు.

ఇదే రంగయ్య ఆలోచనలను రూపం మార్చాయి. కొడుకింకా చిన్నవాడు. అయినా ఊళ్ళో చదువులు బాగా పెరిగాయి. బయటికెళ్ళి ఉద్యోగాలు చేస్తున్నారు కొందరు. కొడుకును కూడా చదివించాలని మనసులో కోరిగ్గా వుంది. ఇది జరగాలంటే సత్యం ఇంట్లో వుండాలి.

అందుకే చదివే ఆడపిల్లల్ని ఆపు చేశాడు రంగయ్య. సత్యం తెలివి మీద రంగయ్యకు అంతగా నమ్మకం లేదు. అందుకే చిన్న పిల్లయితే చురుగ్గా వుంటుందని, ఇంటి అజమాయిషి చేస్తుందని కాంతమ్మను సత్యానికివ్వడానికి మనసులో నిర్ణయించుకున్నాడు.

దానికి తోడు పల్లెటూళ్ళో పెద్దవాళ్ళ హాస్యాలు. ''ఏరా రంగా, ఇద్దరినీ చదువులకు పంపుతున్నావ్, సత్తిగాడికి నోట్లో మట్టేనా ?''

అప్పటికి సత్యానికి పద్దెనిమిది నిండాయి. సత్యం తల్లి కూడా అన్నమీద ఆశతో ''వాడికి ఇరవై నిండొస్తున్నానయి. వాడికేం దారి చూపక పోతిరి, '' అంటూ సతాయించసాగింది.

ఇవన్నీ కలిపి .... ''చెల్లెలు నమ్ముకుంది,'' అనే సాకుతో మేనల్లుడు చిన్నప్పటినుండి ఇంట్లో పడి వుంటున్నాడు, ఇప్పుడు కాదు పొమ్మంటే ఊరేమనుకుంటుందని, తన పని సులువు చేసుకున్నాడు రంగయ్య. కాంతమ్మ పెళ్ళి పేరిట అల్లుకున్న అనేక బంధాలివి.

సత్యాన్ని చేసుకోనని మొరాయించింది కాంతమ్మ. కానీ ఆమె మాట సాగింది కాదు. నలుగురూ ఏమనుకుంటారు. చాకిరీ చేయించుకుని, ఇన్నాళ్ళూ వట్టి చేతులతో పంపించా రనీ నిందించరూ.... అంటూ సమర్ధించుకున్నారు తల్లి దండ్రులు..

వాడెక్కడ ? కాంత ఎక్కడ ? వాడు చేతులకు మట్టి అంటకుండా గాడిద చాకిరీ చేస్తాడని సత్యానికి కట్టబెడుతున్నారు దాన్నంటూ చాటుగా అనుకున్న వారు లేక పోలేదు.

పెళ్ళి పీటల మీద కూర్చుండే గాని, మొహం మీద నవ్వు ఛాయ కనబడలేదు కాంతమ్మకు. కళ్ళల్లో నీళ్ళు కళ్ళల్లో తిరుగుతుండగానే పెళ్ళి కూడా అయిపోయింది. పెళ్ళి పందిట్లో పీటల మీద కాంతమ్మను చూసి బాధ పడని వారు లేరు.

అప్పటి నుండి తనకు చచ్చిపోవాలనే ఆలోచన కలిగి రోజురోజుకూ పెరగ సాగింది. రాత్రులకు రాత్రులు నిద్రలేకుండా ఎన్ని రోజులు గడిపిందో, ఏ రాత్రి వచ్చి సత్యం చెయ్యి మీద వేస్తాడోనని భయంతో బిగుసుకు పోయి కొరివి దెయ్యంలా గుడ్లు మిటకరించి కూర్చునేదో... జ్ఞాపకాలు తెరలు తెరలుగా కళ్ళముందు కదలసాగాయి కాంతమ్మకు.

తన భర్త తనను కదిపే ప్రయత్నం చేస్తాడని పసిగడితే చాలు, ఏదో ఒక సాకుతో గొడవ చేసేది. అది చాలా రోజులు నమ్మారు ఇంట్లో వాళ్ళు. కానీ ఎన్నాళ్ళో తన భర్తని దూరంగా వుంచడం సాధ్యం కాదని అర్ధం కాసాగింది కాంతమ్మకు.

సత్యం తల్లి దగ్గర గొణగ సాగేడు. మేనత్త ఎత్తి పొడుపుగా దానిమీదో, దీనిమీదో పెట్టి దెప్పసాగింది. అవున్లే మేము ''గతిలేక వచ్చినవాళ్ళం'' 'చాకిరికయితే బాగానే పనికి వస్తాడు గానీ, మొగుడిగా చేదయ్యాడా', మాకేం చదువులా, చట్టు బండలా ? వాడికీ వాడి తండ్రుంటే, అందలమే ఎక్కించును ,'' - వాడి ఖర్మకు చాకిరీ రాసుంది, ఇలా కుళ్ళిపోవాల్సి వచ్చిందంటూ ఇంట్లో గొడవ మొదలుపెట్టింది.

సత్యం భార్యమీద కోపంతో పొలం పనులు ఎగ్గొట్టడం ప్రారంభించాడు. పోనీలే కొన్నాళ్ళు పోతే సర్దుకుంటుందని, తల్లిదండ్రులు చూసీ చూడనట్లు వూరుకున్నా, ఇంట్లో గొడవలతో కాంతమ్మను తల్లి ఏదో ఒక దాని మీద పెట్టి తిట్ట సాగింది. చివరికి కాంతమ్మకు బలవంతపు కాపురం చెయ్యక తప్పని స్థితి నెట్టుకు వచ్చింది.

అందరి, అన్ని బలవంతాల మీద భర్తకు భార్య కాక తప్పింది కాదు.

కాంతమ్మకు తొలి రాత్రి అనుభవం చేదు మాత్రగా మిగిలిపోయింది.

ఆ రాత్రి మొగుడు గురకపెట్టి నిశ్చింతగా నిద్రపోతుండగా, తను కార్చిన కన్నీళ్ళకు ఏ దేవతా కరగలేదు. తెల్లవార్లూ ఏడ్చిన ఏడ్పుకు కళ్ళన్నీ వాచిపోతే అది చూసి ఆడవాళ్ళు హాస్యాలు చేయడం .... నిజంగా వాళ్ళ మాటలు విన్నప్పుడు కలిగిన ఆవేశం, వాళ్ళందరినీ కత్తితో పొడవాలన్నంత కోపం............ ఆ కోపంలో తనెట్లా అరిచిందీ........... అరుస్తూ, అరుస్తూ భోరున ఏడిస్తే .... అంతా మౌనం వహించారు. తెల్ల వార్లూ నిద్ర లేక నరాలు భరించలేని ఆవేదనతో చిట్లిపోతాయేమోనని పించడం .... ఇంకా పచ్చి పచ్చి గానే కన్పించ సాగాయి కాంతమ్మకు.

అప్పటి నుండీ చచ్చి పోవాలి...... చచ్చి పోవాలీ అని ఎన్ని సార్లు అనుకుంది ?

తల్లితో మాటలు పూర్తిగా మానేసింది అప్పుడే.

ఆ లొంగుబాటుతో తన శరీరంపై పెత్తనాన్ని సత్యం స్థిర పరుచుకున్నాడు.

తన శరీరం ప్రతి నిమిషం ఎదురు తిరిగేది. చివరికి తనవంటి మీద అసహ్యం కలగసాగింది. ఏ ఆనందమూ,, ప్రేమ దేని మీదా లేనప్పుడు తను బతకడంలో అర్ధం కనబడలేదు.

ఇక ఇంట్లో అంతా ప్రశాంతంగా, నిశ్చింతగా

వున్నారు. తనని మొగుడు విజయగర్వంతో చూస్తుంటే, అసహ్యం కలిగేది. అందరికీ పడివుండక ఏ చేస్తుందనే నమ్మకం కలిగింది.

కానీ తన మనసులో రగులుతున్న మంటను పట్టించుకున్నవారు లేకపోయారు. నేను ఎవరికీ అక్కర్లేదు... ఆనాడైనా, ఈనాడైనా ......

తను చచ్చి పోవాలనుకుని చేసిన ప్రయత్నం వ్యర్థమై, నిర్దయగా బతికి పోయిన గతం వేధించ సాగింది... ఈ రాతంతా రాసి వుంటే, చచ్చిపోవాలను కుంటే మాత్రం చచ్చి పోగలమా ? ఏమిటో పిచ్చి గానీ ?..... తను బతికి నందుకు సంతోషంతో తలమునకలైంది ఏనాడూ లేదు.........కష్టం కలిగినప్పుడల్లా బావిలో దూకిన్నాడయినా చచ్చి పోకపోతినే అని ఇప్పటికి ఎన్నిసార్లనుకుందీ ''....

అదిగో అప్పుడు తటస్థపడ్డవాడే హనుమయ్య . ఆ ఊరు స్కూల్లో పంతులు.

హనుమయ్యకు బాగోలేక తెల్లవార్లూ ఇబ్బంది పడుతున్నాడు. బయటికెళ్ళి వద్దామని చెంబు తీసుకొని అటుగా వెళ్ళిన హనుమయ్యకు, దూరంగా ఓ ఆకారం, పరిగెత్తుతున్నట్లు గబగబా నడవడం కనిపించింది.

ఆ నడవడం, అదీ ఆడవాళ్ళురాని వైపు, ఓ ఆడమనిషి ఆ రాత్రి పూట రావడం అతనికెందుకో అనుమానంనగా తోచింది. అటువైపు పదినిలువుల లోతున్న 'ఊరబావి' వుంది. ప్రమాదాన్ని శంకించిన హనుమయ్య గబగబా నడుస్తూ 'ఎవరదీ' అంటూ కేకలు వేసి పరిగేత్తే లోపే, ఆ ఆకారం బావిలో దూకడం జరిగిపోయింది.

అతనికేం చెయ్యాలో అర్థం కాలేదు. తనూ బావిలోకి దూకాడు. అసలే వెలుతురు లేదు. నీళ్ళల్లో ఏమీ కనిపించలేదు. ఎంతో జాగ్రత్తగా చూస్తూ శబ్దం వచ్చిన వైపు ఈదుతూ బావంతా వెదుకుతున్నాడు. ఇంతలో చేతికందే దూరంలో, మునక తేలుతూ ఆకారం పైకి లేచింది. ఉలిక్కి పడ్డ హనుమయ్య తేరుకుని చెయ్యి చాచి, ఆ ఆకారం జుట్టు పట్టుకుని ఒడ్డుకు లాక్కొచ్చాడు.

ఒడ్డుకు వచ్చిక గానీ ఆ మినిషి కాంతమ్మని తెలియలేదు. ఆమె పెండ్లి విషయం ఊళ్ళో చర్చ కావడం గుర్తుకొచ్చింది.

పొట్టనొక్కి నీళ్ళు కక్కించాడు. కొద్ది సేపటికి ఆమెలో కదలిక వచ్చింది. కాస్త తేరుకున్నాక 'ఇదేంపని' చచ్చి ఏం సాధించాలంటూ మెల్లిగా మందలించాడు. అనునయపు మాటలు, తను చేసిన పని వ్యర్థం కావడం భరించలేక భోరుమందామె. ఏడుస్తున్న కాంతమ్మను ఓదార్చడం కష్టమైంది. కానీ తెల్లవారితే కష్టం. వివరాలు అడుగుతూనే, ఆమెను వెంటబెట్టుకుని అక్కడినుండి తీసుకొచ్చాడు. ఊరికి దగ్గరవుతుండగా, తాను దూర దూరంగా నడుస్తూ రంగయ్య ఇంటిదాకా తీసుకొచ్చాడు. ఆమె ఇంట్లోకి వెళ్ళిందాకా వుండి వెనక్కి వెళ్ళి పోయారు.

అప్పటికే వాళ్ళింట్లో అలికిడిగా వుండటం గమనించాడు హనుమయ్య.

కాంతమ్మ పూర్తిగా తడిసిపోయి వుండటం, ఇంట్లోని వారికి ఏమి జరిగిందో , అర్థమయింది. అయితే ఆ సమయంలో ఎవరో ఒకరు వుండి వుండాలని, గబగబా బయటికొచ్చి చూస్తే ఎవరూ కన్పించలేదు. మాట్లాడకుండా బట్టలు మార్చుకుని పడుకున్న కాంతమ్మను, వివరాలు అడగటాన్కి ఎవరికీ ధైర్యం చాలకపోయింది.

అప్పుడు గానీ తల్లి దండ్రులకు కాంతమ్మ స్థితి అర్థం కాలేదు. తల్లి మనసులో ఆరాటపడింది. "ఎందుకొచ్చిన పెళ్ళి ?, దానికిష్టం లేకుండా చెయ్యకపోతే, ఏం బోయిందను"కోసాగింది. ఈ పెళ్ళి ఆ పిల్ల ప్రాణాలు తీయడానికి వచ్చిందా ? ఏమిటి ?

రంగయ్యకూ, తాను చేసిన పెళ్ళి కాంతమ్మను ఎంతు కుంగదీసిందో అర్థమవుతూనే వున్నా, ఇంతదాకా వస్తుందనుకోలేదు. నాలుగు రోజులు పోతే సర్దుకుంటుందనుకున్నాడు గానీ ఆమె జీవితాన్ని నాశనం చేస్తుందని గ్రహించలేక పోయాడు.

ఆయన అంతరాంతరాలలో కదిలిన 'పేగు' బయటకు రాకపోయింది. తను చేతులారా వద్దంటున్నా చేసిన పెళ్ళికి ఎవర్ని నిందించాలి ?

అయినా తనసుఖమే గానీ, కుటుంబ అవస రాలు తనకు మాత్రం అక్కర్లేదా ? అంటూ తనకి తనే సమాధాన పర్చుకున్నాడు.

తన తప్పును పెద్దరికం చాటున కప్పివేశాడు.

"నీకేం తక్కువ చేశాం, అక్కయ్యకు మాత్రం పాతిక వేలేగా ఇచ్చింది. నీకు ఐదెకరాలు ఇస్తానంటిని కదా ! చిన్న దానివి, కళ్ళ ముందు కనిపెట్టుకు నుంటా వనుకున్నాంగానీ, నీ మీద మాకేమన్నా పగా."

"వాళ్ళకు జీతం వస్తే ఖర్చులకే చాలవు. మీకేం ఖర్చు మీ ఆదాయమంతా వెనకేసుకోవచ్చు. అంతా వాడి చేతిమీదనే జరుగుతుంది కదా ! ఇంట్లో నీ యిష్టమే గానీ, కాదన్నదెవరు ?"

"ఇంకోసారి ఇలా జరిగిందంటే తాట తీస్తాను, కుటుంబం గౌరవంగా బతుకుతోంది. పరువుతీసే పనిచేస్తే సహించనంటూ" వార్నింగ్ ఇచ్చాడు తండ్రి.

ఆ తరువాత కొద్ది రోజులకు సత్యవతి కడుపునబడిందని తెలియసాగింది.

కాంతమ్మ దారిలో కొస్తుందని అందరూ ఆశించారు. పిల్లలు పుడితే అన్నీ సర్దుకుంటాయని సంతోషించారు.

.........మంట మరింత [illegible] నీత

గర్భం పేరుతో భర్తను [illegible]

కాంతమ్మ. ఆమెలోనూ వ [illegible]

వచ్చినట్లయింది........

ఒత్తిడిలోంచి - హనుమ [illegible]

దగ్గరయ్యారు.

అతనితో పరిచయం [illegible]

ఒత్తిళ్ళు ? నా తండ్రి అత [illegible] చే

బెదిరింపు, అతని మీద చె [illegible]

చేస్తారనే తన మొండితనం, [illegible]

యుద్ధాలు,.... నిజమే అ [illegible]

నిటబెట్టింది అదే నన్ను. . [illegible]

పోరాటం.

రంగయ్యతో పేచీ హ [illegible]

మొండి చేసింది. ఉద్యో [illegible]

బోయాడు రంగయ్య. కానీ కా [illegible]

నిజాయితీ అతన్ని నిలబెట్ట [illegible]

హనుమయ్య కుటు [illegible]

వచ్చాయి. రంగయ్య పెట్టే ఇ [illegible]

కాంతమ్మతో సంబంధం వ [illegible]

ఈ విషయం కాంతమ [illegible]

వారింటికి వెళ్ళింది. హనుమయ్య భా [illegible]

గానీ, నీ కుటుంబానికి [illegible]

రానివ్వనమ్మా నా ప్రాణ [illegible]

చెప్పింది. నీ కుటుంబాన్ని నే [illegible]

చేయనమ్మా, నా అన్న మని [illegible]

పంచుకునే వారు లేక, అత [illegible]

గానీ మిమ్మల్ని విడదియ్యాల [illegible]

వస్తే, నాకై నేనే చెప్పుకుంటా [illegible] చా

చస్తాను. నాలాంటి దానివే [illegible]

పెట్టి పాపం గట్టుకోనంటూ [illegible]

కుని కన్నీళ్ళు పెట్టుకుంది.

ఈ విషయం తెలిసిన ర [illegible]

గుగ్గిలం అయ్యాడు. ఇంటి [illegible]

వంశం పరువు తీసిందన్నాడ

అప్పటి వరకు ఎద [illegible]

కాంతమ్మ "మీకు నామీద [illegible]

చెయ్యలేదు. మీ ఆస్తులు [illegible]

జీతంలేని వాడు కావాలి, క [illegible]

చేశారు. నాగొంతు కోసింది [illegible]

తిరిగింది.

కాంతమ్మను చం [illegible]

వచ్చింది గానీ, ఊరికి భయ [illegible]

పోయాడు తండ్రి.

పంతులుతో సంబంధ [illegible]

ఘర్షణకు గురి చేసింది. ఊరిలో బరి తెగించిందనీ తన్నునుకుంటున్నారన్న బాధ. హనుమయ్యతో మనను పంచుకున్న స్నేహం మరోవైపు...... ఎంతగానో ఊగిసలాడింది.

మునపటి లాగా ఎవరేమన్నా ఊరుకోక కాంతమ్మ ఎదురు తిరగ సాగింది. మాటకు మాట సమాధానం చెప్పసాగింది.

ఊళ్ళో ఎంతమంది లేరిట్లా దీని లాగా సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారా? గుట్టు చప్పుడు కాకుండా సర్దుకోవడం లేదా ? అంటూ తల్లి సణిగింది.

'నీతో మాట్లాడితే పాపం', 'నీలాంటిదాన్ని చెల్లెలని చెప్పుకుంటే, నా మొగుడు, అత్తమామలు తన్నితరిమేస్తూరంటూ' అక్కయ్య మాటలు బందు చేసింది. పాతికెళ్ళగా రాకపోకలే లేవు.

కాంతమ్మకు తెలుసు తన అక్కయ్య తనతో ఎందుకు మాట్లాడటం మానేసిందో, ఎన్నిసార్లో తాను ఇంట్లో పడి తింటున్నానని అసూయతో దెప్పేదో ? ఆ మంట ఇలా చల్లార్చుకుంది.

ఈ గొడవలతో తల్లి దండ్రులతో సర్దుకోలేక, తండ్రిమీదకోపంతో తండ్రి ఇంట్లోనుండి బయటకు రావడం...... కాంతమ్మకు రీలులాగా తిరిగినట్లు కనబడసాగింది.

వేరుపడ్డ కాపురం, ఉన్న ఒక్క పిల్ల సత్యవతిని చదివించాలని తన ఆరాటం......ఉన్న ఊళ్ళో వుండాలనిపించక పోవడం .... సత్యవతి హైస్కూలుకు వచ్చేటప్పటికి పేటకు కాపురం మార్చటం, ఎంత క్షణాల్లో అయిపోయిట్లయ్యాయి.

భర్తకు పేటకు రావడం ఇష్టమే లేకపోయింది. తప్పని సరై తమతో పాటు వుండేవాడు. వ్యవసాయపు పనులప్పుడు పోయి వస్తుండేవాడు.

సత్యవతి పెరిగే కొద్దీ ఈ విషయాలన్నీ ప్రభావం చూపిస్తూనే వుండేవి.

అన్నపూర్ణ బతికున్నరోజుల్లో కౌసల్యతో, తనకూ, కాంతమ్మకు వున్న స్నేహం, కాంతమ్మ పెళ్ళి, హనుమయ్య స్నేహం అన్నీ చెప్పేది. నిజానికి మనసులో మాట అర్థం చేసుకుంది అన్నపూర్ణే. తల్లి చెప్పిన విషయాలు, తను పెద్దదవుతున్న కొద్దీ చూసిన లోకానుభవం కౌసల్యకు కాంతమ్మ పట్ల అభిమానాన్ని, ఆత్మీయతనూ పెంచింది.

నిజానికి హనుమయ్య ఎంత బాధ్యతగా వుండేవాడు. సత్యవతికి కళ్ళు మూసుకుపోయి జరిగిన విషయాలు కూడా చూడటం లేదు గానీ, ఆమె పనులన్నీ చేసి పెట్టింది ఎవరు ? తనకా అన్నీ తెలియవు, తండ్రీ అంతంత మాత్రమే. చివరికి పరీక్షలు రాయడానికి కూడా తీసికెళ్ళి తీసుకొచ్చేవాడు ఆఖరికి గుంటూరు కాలేజీలో చేర్పించింది తనుకాదూ? అన్నీదగ్గరుండి చూసి, హాస్టల్లో చేర్చి, ఎప్పటికప్పుడు వెళ్ళి అవసరాలు కనుక్కుని, చూసి వచ్చేవాడు కాదు. సత్యవతి ఇవన్నీ ఒక్క కాలితో నెట్టివేసింది గానీ ? నిజంగా ఇంత అభివృద్ధిలోకి తను లేకుండా, తన సహాయం లేకుండానే వెళ్ళ గలిగిందా ?

చదువుకుంటే అర్థం చేసుకుంటుందని, సంస్కారవంతంగా ఆలోచిస్తుందని.......... తను ఆశించింది వట్టిదైపోయింది.

లోకం దృష్టిలో "హనుమయ్య నుంచుకుందని, తను చెడిపోయిందనీ' కోడైకూసింది. కానీ భర్తగా సత్యాన్ని ఒక్కసారైనా అనుకున్న ఘటనలేనే లేదు..... మొదటిలో పెళ్ళి పీటల మీద కూడా....

కుటుంబ వత్తిడి వల్ల, తన చిన్నతనం వల్ల ఆ కొద్దిరోజులు, ఏం కాపురం చేసిందో అతనితో.......... బిడ్డ కడుపులో పడింది. .... అదే ఆఖరు తన మొగుడు తన వంటి మీద చెయ్యి వెయ్యడం.

.... తను ఇంకా రావడం, పోవడం నాతో పరిచయంలో వుండటం, నా శరీరం కోసమేనని తన కూతురు ఉద్దేశం .... అది ఏనాడో అంతమయిందని తనకేం తెలుసు. పిల్లలు పెద్దవాళ్ళు కావడం, చాటుగా వ్యవహరించాల్సిన స్థితి మీద విరక్తి పెరిగి. శరీరం మీదే వ్యామోహం పోయిన సంగతి తనకేం అర్థమవుతుంది......

కాంతమ్మకు దుఃఖం ఆగడం లేదు.

కౌసల్య కాంతమ్మను చూస్తూనే వుంది. ఆమె బాధను తాను ఏం చెప్పి, ఏం ఓదార్చి మాన్పించ గలదు.

నిజానికి బాబాయి కూడా ఎంత మంచివాడు. ఇంకొకరయితే పిన్నిని ఉపయోగపెట్టుకుని, ఈ పాటికి వదిలేసేవాళ్ళు. ఈ వయసులో కూడా, కట్టుకున్న వాడికంటే కూడా బాధ్యతగా వుంటున్నాడు.

హనుమయ్య వచ్చి వెళ్ళిన్నాటి విషయాలు కౌసల్య మనసులో మెదిలాయి. పిన్నికిలా అయిందంటే ఎంత తల్లడిల్లాడు. 'నా మూలంగానే నమ్మా, తనకీ కష్టాలంటూ ఎంతకుమిలిపోయాడు, కన్నీళ్ళతో పిన్నిని చూస్తూ మౌనంగా ఎంతసేపు కూర్చున్నాడో ?.

నిజానికి వాళ్ళిద్దర్నీ చూస్తుంటే తనకే అనిపిస్తుంది, ఒకరిపట్ల ఒకరికి ఎంత ప్రేమ, గౌరవం. వీళ్ళిద్దరూ భార్యాభర్తలు కారంటే, ఎందుకో మనసు ఒప్పుకోవడం లేదు. పిన్నికి, బాబాయి ఎంత అండగా నిలబడ్డాడు. ఒక కప్పు కింద వుండలేదనేగానీ, ఆమె కష్టసుఖం, మంచి చెడ్డలు చూడందెప్పుడు? ఎంత మంది మొగుళ్ళు అంత మాత్రం అర్థం చేసుకున్నారు.

చదివిందే గానీ, సత్యవతికేం అర్థకావెందుకో ? "మా అమ్మకు సిగ్గులేదు కౌసల్యా ", ఇన్నేళ్ళొచ్చినా అతను రాకుండా వుండడు. అతన్ని చూడగానే ఈమె మొహం చూడాలీ, ఛీ.......ఛీ....., వెలిగిపోతుందనుకో.

"ఏ బిడ్డకూ ఇలాంటి తల్లి వుండకూడదు కౌసల్యా"

"ఈమె ఛాయలు కూడా నా పిల్లల మీద పడనీయను."

సత్యవతి ఆలోచనలు, మాటలు తెలిసిన కౌసల్య కాంతమ్మకీ పరిస్థితి వస్తుందని అనుమానిస్తూనే వుంది.

తన మీద ద్వేషంతో సత్యవతి తండ్రికి దగ్గరవడం.....కాంతమ్మకు తెలుస్తూనేవుంది. తనతో మనసు విప్పి మాట్లాడి ఎన్నాళ్ళయింది?...గుర్తుకు రావడమే లేదు. 'తను' వచ్చినరోజయితే దేనిమీదో, ఓ దాని మీద పెట్టి రుసరుసలాడుతోంది. అది ఎందుకో అర్థమవుతూనే వున్నా, కొత్తగా కూతురు చూపిస్తున్న నిరసనే అర్థం చేసుకోలేకపోయిందామె.

ఇన్నేళ్ళుగా తన మీద పంతంతో, ఎవరైతే దూరమయ్యారో వాళ్ళందరితో మళ్ళీ పరిచయాలు పెంచుకుంది. తన రక్తం పంచుకున్న సొంత అక్కయ్య తరువాత నయినా, ఎలా వున్నానో పట్టించుకున్నది కాదు.

తనకేం చదువుకుని ఉద్యోగం చేస్తున్న భర్త, ఇంకోళ్ళ మనసు కష్టం గురించి ఏమాలోచిస్తుంది? కాలు కదపకుండా కూర్చుని చేయించుకుంటుంది. ఏ కష్టం లేకుండా పిల్లల్నిద్దర్ని చదివించాడాయన. మంచి స్థితిలో వున్నారు.

తను అంత హోదాలో లేదుగా మరి.........తన నీడ కూడా ఆమెకు కష్టమే మరి.

కానీ సత్యవతి చిన్ననాటి నుండి ఇవన్నీ కళ్ళారా చూస్తూనే, ఎందుకిట్లా మారిపోయింది ? తన అక్కయ్యతో తిరిగి బంధుత్వాలు ఎలా కలప గలిగింది ?

తన మీద పగ ఇలా తీర్చుకోవాలని కాకపోతే ......

లోకాన్ని లెక్క చెయ్యకుండా ఏ బిడ్డ కోసమైతే బతికుందో ఆ కూతురే, చివరికి లోకం ముందు తలవంచుకునేట్లు చేస్తోంది.

హనుమయ్యతో కూతురులోని మార్పులు చెప్తూనే వుంది. ఆయనా చెయ్యగలిగిందేమీ కనిపించలేదు. "మనం దుఃఖంలో కలిశాం కాంతా - మనక్షోభ పిల్లలకేం అర్థమవుతుంది కాంతా " అన్నాడు.

సత్యవతి అందర్నీ బాధ పెడుతున్నా, తనేమీ మారలేదు. తన పట్ల అంత నిరసన చూపిస్తున్నా.....తన కూతురు కోసం ....కన్న తండ్రి

కంటే కూడా ఎంత ఆరాట పడ్డాడు ? ఎన్ని సంబంధాలు చూశాడు .... సత్యవతి పెళ్ళయితే తమ బాధ్యత తీరుతుందని ఎంత ఆవేదన చెందాడు...నిజానికి తనకేమంత పూచీ? కానీ తను నన్ను దృష్టిలో పెట్టుకుని .... నాకోసం .... కాదా ? ఇంత ఆరాటపడింది.

పదెకరాల భూమి, పేటలో ఇల్లు, బంగారం, డబ్బు అంతా లెక్క వేసుకునే తనల్లుడు ఈ సంబంధం సంతోషంతో చేసుకున్నాడు.

సుధాకర్ ప్రవర్త, మాటలు చాలా మంచి వాడనిపించాడు. బ్యాంకులో ఉద్యోగం, అంతో ఇంతో ఆస్తి.... కూతురుకు ఫరవాలేదనిపించింది. పెళ్ళయిందాకా సత్యవతికి ఎంత కోపమున్నా, బయట పడలేకపోయింది. తనకి బలమైన ఆధారంలేదు. అందుకే అప్పటిదాకా ఆగినామె, పెండ్లి కావడంతో తన ఆధిక్యాన్ని చూపడం మొదలుపెట్టింది.

తల్లిని తేలిగ్గా మాట్లాడటం మొదలుపెట్టింది.

సుధాకర్‌కి గుంటూరులోనే ఉద్యోగం. రోజూ పేటనుండి వెళ్ళివచ్చేవాడు.

అతని ఆసరా, సత్యవతిలోదాగిన చిన్న మొత్తుతనం మెల్లగా బయటకు రాసాగాయి.

పెండ్లయిన కొన్నాళ్ళకే పొలం లెక్కలు, ఇంటి అద్దె, అన్నీ అడగసాగింది. తండ్రి, కూతుళ్ళు వాటి విషయాలు మాట్లాడుకోసాగారు. తన ప్రమేయం లేకుండా.అంతా అర్థమవుతూనేవుంది.

తనకోసం తన చేతిలో ఒక్కరూపాయి వుంచుకోకపోతినే ననుకో సాగింది.

'తాను ఇంటికి పరాయిది కావడం'. ఆమె భరించలేక పోయింది. కానీ ఏం చెయ్యగలదు ....

తను ఇంటినుండి బయటకు రావడానికి దారితీసిన ఘర్షణ .... గుర్తుకు రాసాగింది.

ఎన్నిమాటలు.......... ఎంత రాద్ధాంతం, తనకూతురు తనని అన్నిమాటలు అడగ గలుగుతుందని కలలో కూడా ఊహించిందా తాను ....

"మాకు ట్రాన్స్‌ఫర్ అయింది........... విజయవాడ పోతున్నాం.", "రోజూ తిరగడం కష్టం".......... సత్యవతి.

"ఎప్పుడు బదిలీ అయిందమ్మా....... నాకు తెలియనేలేదు" కాంతమ్మపదిరోజులయింది........ విజయవాడలో ఇల్లుచూసుకుని పోతాం....... ఈ లోపు ఇక్కడి పనులు సర్దుకోవాలి!

.... కాంతమ్మ మౌనంగా వింది.

'దానికోసమే నీతో మాట్లాడుతున్నా!

'ఏంటి సత్యవతి.' 'ఏం మాట్లాడాలి'?

"నాన్నఎప్పుడూ ఇక్కడవుండేదితక్కువేకదా, ఊళ్ళోనే వుంటాడు కదా, నువ్వుఒక్క దానివేగా, ఇంత ఇల్లెందుకూ ?"

కూతురు మాట్లాడుతుంది అర్థంకాలేదామెకు.

"వెనుకగదులున్నాయిగా, ఆగదుల్లో వుండు నువ్వు"...........

"అదేంటమ్మా, నేను ఆరేకుల గదుల్లో వుండటమేమిటి ?, మరి ఇల్లు ఏం చేస్తాం"

'ఇల్లు అద్దెకిచ్చిపోతాం', ... 'అందుకే మీ సామాను ఆగదుల్లోకి మార్చమని చెప్పటానికే'.

కూతురు మాటలు వింటున్న కాంతమ్మకు కోపం నర్నాల్లో పాకసాగింది.

శాంతంగా మాట్లాడాలని ప్రయత్నం చేస్తున్నా, కోపం ఆగకపోవడం తెలుస్తూనే వుంది.

"ఏమిటి చెయ్యాలి తాను", దీనితో ఏ బంధం లేనట్లేనా ?

ఇల్లు కట్టడానికి పడ్డతిప్పలు, కళ్ళముందు కదిలాయి. ఖర్చు అనుకున్న దానికంటే ఎక్కువ కావడం..... అప్పులు తేవడానికి నానాయాతన పడ్డం....... ఆ తరవాత అవి తీర్చటానికి ఇబ్బందులు ....ఎంతయాతనలు .... భర్తకు ఇల్లు కడుతున్నారన్నధ్యాసే వుండేదికాదు. ఊరికిపోయి కూర్చునేవాడు. కూలీలతో ఇబ్బందులు, సామాను కోసం అప్పుడప్పుడు పరుగులు పెట్టిస్తే.............. టెన్షన్‌పడలేక...........ఇంట్లోపని........ ఇంటికోసం నెలలతరబడిశ్రమ........ ఆ ఇంటిలో ప్రతి అంగుళం తనకు పరిచయం .... తానులేకపోతే ఆ ఇల్లు కట్టేదెవరు ?

'అదిప్పుడు వదిలి పోవాలా? ఎంత నిర్దయగా మాట్లాడగలుగుతోంది'...............

కాంతమ్మకు కూతురు మాటలు జీర్ణం కావడంలేదు, అంటే ఇంటిమీద మాకేం లేదా సత్యవతీ .... అంతా నీ యిష్టమేనా ? ....

'అవునండీ, పెళ్ళప్పుడు 'మాకెవరున్నారు...... అంతా తనకే నన్నారుకదా'' ! .... అందుకే ఏం మాట్లాడకుండా చేసుకున్నాను" ...... సుధాకర్

అయితే ఇద్దరూ కూడబలుక్కునే ఈ వ్యవహారం చేస్తున్నానుకొంది కాంతమ్మ.

"ఇప్పుడైనా, ఆమాటకు మార్పేముందయ్యా. మాకు మాత్రం ఎవరున్నారు. కానీ మేము బతికుండగానే, దిక్కులేనట్లు ఓమూలనపడుండాలా? కాళ్ళు చేతులు బావుండగానే ? మాతదనంతరం అంతా మీకు కాక ఎవరికి ? అలా అని మేము ఉండటానికి నీడకే కూడా లేకుండానా ? ఏమిటి సుధాకర్ నువ్వుమాట్లాడేది ? ", అల్లుడితో అంది కాంతమ్మ.

"ఆమాట, అంత వివరంగా చెప్పలేదే ఆ పెద్దమనిషిఆనాడు? కావాలంటే ఆయన్నేఅడగండి " ....

హనుమయ్య గుర[illegible] ఆ[illegible]

కాంతమ్మ మతి పోయింద[illegible]

మౌనం వహించింది

ఇందులో భర్త పాత్ర [illegible]

సంప్రదించివుంటారనే అ[illegible] కలిగి[illegible]

అవునని మనసు చెప్తు[illegible] స[illegible]

తీర్చుకోవాలనిపించింది.

'మీనాన్న ఏమంటు[illegible]

"ఏమీ అనలేదు [illegible]

అందుకే అద్దెకివ్వాలని నిర్ణ[illegible]

దీనిమీద ఏ రాద్ధాంతం చె[illegible] [illegible]మ

కూతురు తేల్చి చెప్పింది

'ఇల్లు తనదే అయి[illegible]

కూతురికి, ఆ ఇల్లు ఏర్ప[illegible]

తెలియదా ?

"ఎవరినైతే ఈ రోజు [illegible]

డించుకుంటుందో, అతనే [illegible]

ఈ ఇల్లు, తన చదువు, తన [illegible]

.... ఇదంతా ఎట్లా [illegible]

కృతజ్ఞతన్నా లేదే ఆతనిప[illegible]"

తండ్రితో తగాదాపడి [illegible]

ఇక్కడికి వచ్చాక, అన్నీ తనే [illegible]

డబ్బుపెట్టకపోవచ్చు [illegible]

సద్వినియోగం చెయ్యటం చేతకావాలి కదా

పేట వచ్చాక, ఇంటి [illegible]

పొయ్యడం ఇబ్బందైపోయి[illegible]

వచ్చి అద్దె ఇంట్లో ఇరుకు[illegible]

వుండేది. సొంత ఇల్లు వు[illegible]

అనగానే, ఆశలవలంతా [illegible]

వైపులా విచారించి, తమకు [illegible]

నిర్ణయించి కొన్నది .... [illegible]

"ఆరువేలకే ఆ స్థల[illegible]

.... అందరూ మెచ్చుక[illegible]?

ఆ స్థలం కొనడానికి [illegible]

.......పిల్లచదువైతే తిరిగి ఊ[illegible]

.... అతని ఆలోచన.

తిరిగి ఊరు వెళ్ళాల[illegible]

ఎందుకన్నాగానీ ఒకసారి పొలి[illegible]

తిరగి వెళ్ళడం .... తన[illegible] కష్టం

అప్పటిదాకా మిగిల్చి[illegible] డబ్బు[illegible] స్థల

రిజిస్ట్రేషన్ చేయించారు.

రిజిస్ట్రేషన్ రోజు సత్య[illegible] పేర[illegible] చే[illegible]

మంటే హనుమయ్యకు ఇ[illegible] లేక[illegible]

"వద్దు కాంతా, నీ [illegible]

రేపటి రోజు ఎలావున్నా, త[illegible]

వుండేవిగా ", తిన్నా తినక పోయినా ఇంట్లో పడివుండొచ్చు"......

కానీ ముందు చూపుతో తను చెప్పిన విషయాన్ని నేనే కాదన్నాను..... అందుకే అనుభవిస్తున్నాను............ మదనపడసాగింది.

భర్తకు స్థలం కొనడం ఇష్టంలేకపోవడం .... తామిద్దరూ అతనికి అన్యాయం చేస్తామని లోకమనుకుంటుందేమో ననే భయం....... స్థలం అతని పేరుతో పెట్టడానికి కారణమయ్యాయి.

భర్తకు, ఆస్థలం తనపేరుతో వుందని చాలా రోజులు తెలియనే తెలియదు. ఇంటికి పర్మిషన్ కోసం, అప్లికేషన్ పెట్టేటప్పుడు అతని వేలిముద్రలు కోసం.......... అతనితో చెప్పాల్సి వచ్చింది.

ఆరువేలకి కొన్న స్థలం ఇవ్వాళ లక్షల్లోకి పెరిగింది. ఊళ్ళోవున్నపొలమంతా అమ్మినా అంత ఖరీదు చెయ్యదు.

అందుకే అల్లుడికి, కూతురుకు దీనిమీద అంతశ్రద్ధ. వాళ్ళిద్దరేకాదు. భర్తకూడా కలిశాడు ఈ వ్యవహారంలో, నాపైవున్న కోపం తీర్చుకునే అవకాశం 'ఇట్లా' వచ్చింది.

ఎంత మర్చిపోవాలన్నా జరిగిన విషయాలు తొలుస్తూనే వున్నాయి కాంతమ్మకు.

× × ×

నాలుగైదు రోజులైనా సామాను మార్చుకునే విషయమైతల్లిమాట్లాడకుండా, పట్టనట్లుండటం, సత్యవతికి సలసలా కాగుతోంది.

ఏదోఒకటి తేల్చాలని, మనుషుల్ని పిలిపించి, తను తీసికెళ్ళేవి వేరుగా సర్ది మూటలు కట్టించింది. తండ్రి సామాను వెనకగదుల్లోకి మార్చింది. అయినా తల్లి మాట్లాడక పోవడం కోపం రగులుతోంది.

తల్లి మొండితనం........ తల్లిఏమంటుందోననే జిజ్ఞాస........... సత్యవతిని ఆవేశపరుస్తున్నాయి.

చివరికి ఏ ఉపోద్ఘాతం లేకుండా ' నీ బట్టలు కూడా సర్దుకో,'

"ఎందుకూ సర్దుకోవడం "

నువ్వు సర్దకపోతే, ... నేనే మూటకట్టి అక్కడపడేస్తాను "

"నా సామాను తియ్యడానికి నీకేం అధికారం ' '....... ఈ ఇంట్లో అందరికంటే నాకేహక్కువుంది."

'......... కూతురుతో ఘర్షణ పడకతప్పదనుకుంది.

భర్త చూస్తూ నిలబడ్డాడు. కాంతమ్మ మీద అతనికీ కోపం రగులుతూవుంది....'అతని కళ్ళల్లో కసి' .... కాంతమ్మ గమనించసాగింది.

"పాతికేళ్ళ కోపం, ... తనను ఖాతరు చెయ్యలేదన్న కోపం "

చుట్టు పక్కలవారు వింటారని, తండ్రీ బిడ్డలకెదురుగా ఎందుకని లోపల గదిలోకి వెళ్ళి గడపనానుకుని కూర్చుంది.

తనను చూస్తే మౌనంగా వుండే భర్త, కూతురు ప్రోత్సాహంతో అతనిలో ఇటీవల మార్పు........ భర్తను గమనిస్తున్న కాంతమ్మ ఆలోచనలో పడింది.

కాంతమ్మ లోపలికెళ్ళడం 'వుండు మీద కారం 'చల్లినట్లయింది. తండ్రీ కూతుళ్ళిద్దరికీ.

"ఇటు మాట్లాడుతుంటే, అటుపోతావేంది ? మనుషులంటే లెక్కలేదే నీకు "

"వాడు.... ఆముండమోపాడు తప్ప......నీకు ఎవరూ ఆనరే ? , లంజముండా ! వాడి వత్తాసు చూసుకునే, నీకింత పొగరు '.... అంటూ ఆవేశంతో పూనకం వచ్చినట్లు ఒక్క అంగతో కాంతమ్మదగ్గరకు దూకాడు.

కూర్చున్న కాంతమ్మ జుట్టు పట్టుకుని 'ఏమే ఇన్నేళ్ళూ మమ్మల్ని ఏడిపించింది చాల్లేదా? పిల్లను గూడా ఏడిపించాలని చూస్తున్నావ్" అంటూ వంగదీసి, వీపుమీద దబ దబ గుద్దాడు. కోపం పట్టలేక జుట్టు పటుకుని, తలను గోడకేసి కొట్ట సాగాడు.

గోడకు తగిలిన తలను అబ్బా ! అంటూ చేత్తో పట్టుకుని నేలమీద పడిపోయింది కాంతమ్మ.

అదే ఆ ఇంటిలో చివరిగుర్తు.

× × ×

పిన్నీ అన్నే కౌసల్య పిలుపుతో ఈ లోకంలో కొచ్చింది కాంతమ్మ. కౌసల్యపనులన్నీఅయిపోయి నట్లున్నాయి, స్నానం చేసి వచ్చింది. తనింతసేపూ అలానే కూర్చునుంది కాబోలు.

కాంతమ్మకు ధైర్యమివ్వాలని కౌసల్య సంకల్పం, సమయమున్నప్పుడల్లా ఏదో ఒకటి చర్చించుకుంటుంటారు.

'ఏం చేస్తున్నావ్ ! పిన్నీ, ఇంతసేపూ' ? .... కౌసల్య

"ఏముందమ్మా చేసేది, ఖాళీగాకూర్చుని, తిరిగిరాని గతాన్ని తవ్వుకోవడమేగా "..........

"నీ కదే చెప్పేది పిన్నీ, అవన్నీ వదిలెయ్యి ! వాళ్ళందరితో నీకెందుకు, నా దగ్గరవుండిపో, మా అమ్మబదులు నువ్వే అనుకుంటాను. నాకుమాత్రం ఎవరున్నారు '

నీ మంచితనం అలా అన్పిస్తోంది కౌసల్యా ! నువ్విప్పటికి చేసిందే ఎక్కువ, నెలరోజులపైగా అయింది నీ దగ్గర కొచ్చి ....'మీవి మాత్రం ఎంత కాపురాలు."

"అదేం లేదు పిన్నీ..... నువ్వొక్కదానివి, ఎక్కువవుతావా ?"

"అదిలావుంచులే కౌసల్యా. నాకున్న దేదో నాకుందిగా, నాతండ్రి చేసిన మేలేమైనా వుంటే, ఆరోజుల్లో, అంతకోపంలోనూ, నాకిస్తానన్నదికూడా సత్యం పేరు మీద పెట్టలేదమ్మా........ ఏమాలోచించాడో ఐదెకరాల పొలం నాపేరు మీద పెట్టాడు".

"నాభుక్తికేలోటురాదమ్మా, నాబాధఅదికాదు కౌసల్యా!"

"నీబాధతెలుసుపిన్నీ, కానీనువ్వనుకున్నట్లు సత్యవతి ఎలా పెరుగుతుంది ?" చుట్టూ మనుషుల్లేరా? వాళ్ళప్రభావాలుండవా? లోకాన్నంతా మనం సంస్కరించగలమా ".

"కానీ,.... ఇంత దౌర్భాగ్యంగానా కౌసల్యా ? కనీసం కన్న తల్లి అన్న విశ్వాసం కూడా లేక పోయిందే ?"

"నేను తలపగిలి ఆసుపత్రిలో వుంటే, సామాను అవతలేసి, ఇల్లు అద్దెకిచ్చి పోతుందా ? ఇంత కలి కాలమా ? తన పిల్లలు తనను ఇలా చేసినాడు గానీ అర్థం కాదు"....... నిజానికి వాళ్ళలాగే నేనూ మొండికేసి, అక్కడే వుండాలనుకుంటే ఏం చేస్తారు నన్ను? ఏం బెట్టి సంపాదించాడు సత్యం ....?

× × ×

తండ్రి పట్టలేని కోపంతో తల్లి తలను గోడకేసి కొట్టడంతో, దెబ్బతగిలి తల్లి పడిపోవడంతో కంగారు పడింది సత్యవతి.

జరిగింది విన్న డాక్టరు కేకలేశాడు.

"మనుషులా ! పశువులా ! చదువుకున్నారు కూడానూ అంటూ సత్యవతిని అరిచాడు. అంత దగ్గరున్న దానివి, ఆమాత్రం తండ్రిని ఆపలేక పోయారా ? కేసుపెట్టాలి మీ లాంటి వాళ్ళ మీదన్నాడు ".

ఆమెకు స్పృహ వస్తే గాని చెప్పలేమన్నాడు.

అది జరిగిన మూడోరోజు, చూసి పోదామని వచ్చిన హనుమయ్యకు హాస్పటల్లో వుందని పక్క వాళ్ళు చెప్పారు.

ఆసుపత్రి కొచ్చినాయన, ఆమె కళ్ళు తెరిచి, మాట్లాడే దాకా అక్కడేవున్నాడు.

సత్యవతిఒక్కమాట మాట్లాడలేదు. విషయం అర్థమయినహనుమయ్యకౌసల్యకు, రమ్మనిఫోను చేశాడు.

"నీవైపు నుండి, నువ్వాలోచిస్తున్నావుగానీ, సత్యవతి వైపునుండి ఆలోచించుపిన్నీ ! తల్లి మంచిది కాదన్న అపవాదు చిన్నప్పటినుండి ఆమెనెంత ఘర్షణకు గురిచేసి వుంటుంది. లోకం తీరు అర్థం చేసుకుని, తట్టుకోగలిగిన శక్తి ఎంత మందికుంటుంది", ... "ఇందులో ఎవర్నని ఏంలాభం పిన్నీ "........

"నువ్వన్నదీ నిజమే ! కాదనను .... అంతగా అర్థం చేసుకోలేకపోయింది అనుకో ... అలాంటప్పుడు తన దారిన తానుండొచ్చుగా, ఇష్టమైతే

మాట్లాడేది, లేదంటే లేదు".

"నేను మంచిదాన్నికాదనే విషయానికి, ఇంటి మీద, పొలాలమీద పెత్తనానికి సంబంధమేముం దమ్మా" ..... "నేనైనా ఎవరికి పెడతాను" ......

"ఏనాడూ నావి ఒక్కపైసా కూడా తనెప్పుడూ తీసుకుని ఎరుగడు కౌసల్యా,........ ఏపని చేసు కొచ్చినా, అన్నీ వివరంగా ఖర్చురాసి మరీ ఇచ్చేవాడు గానీ",......

"అయినా నా పొలం ఆదాయం ఆ యింటి మీద పడలేదా"? ....'మరినా శ్రమంతానూ' ....

"నేను చేసిన పని ఇష్టం లేకపోయినా, ఎన్ని చేసినా విననను కుని తెల్సుకున్నాకనైనా, నాకిస్తా నన్నపొలం నాపేరే పెట్టాడు నాతండ్రి..... మాట వినడం లేదని పొలం యివ్వననలేదు, సత్యం పేరుతోనూ పెట్టలేదు."

నేనే ఇంకా జాలిపడి ఆ ఇల్లు అతని పేరుతో పెట్టాను.

సత్యమయినా, ఇన్నేళ్ళతరవాత, సత్యవతి వల్ల అలా ప్రవరించాడు గానీ, నేను తనను పట్టించుకోక పోయినపుడు, వదిలేసి, మరో పెళ్ళి ఎందుకు చేసుకోక పోయాడు? ....

తను మాత్రం తన బాగోగులు తాను చూసు కోలేదా? ఎంత మంది చెప్పలేదూ? పోనలే తను మాత్రం మనిషేకదా? సహజమైన కోరికలుండవా అనుకున్నాను. నావల్ల జరిగిన కష్టానికి, అతనేదో దారి చూసుకున్నాడనే భావించానమ్మా... ఎన్నడూ అతనేం చేస్తుందీ పట్టించుకోలేదు? కౌసల్యా.

"వీళ్ళందరికీ తెలునమ్మా" ...... 'వద్దని ఏడుస్తున్నా నాపెళ్ళెందుకు జరిగిందో'.....'అందులో నా ప్రమేయం ఎంత వరకో'!

'అందుకే భరించారు'..... "మరి ఆ మాత్రం కన్నతల్లి బతుకేమిటో కూతురు అర్థం చేసుకోలేక పోవడం" - "నిజంగా దురదృష్టమమ్మా"

అదేనమ్మా, నన్నెక్కువ బాధపెడుతున్న విషయం".

"బతకడమేముందీ, నాపొలం కౌలు నేను తెచ్చుకున్నా, నాకు జరిగిపోతుంది"......."ఆపొలం మీదకైతే రాలేదుగా"

"పేటలో కనక ఇంత గొడవ చేసింది గానీ, అదే మా ఊలో అయితే చేసేదా?...... నేనెంత చెడ్డదాన్ననుకున్నా, మనుషులకు అన్యాయం జరుగుతుంటే ఎవరో ఒకరు అనక మానరమ్మా!"

"అక్కడ అన్నీ పట్టించుకుంటారమ్మా"

"అదికాదు విషయం...లోకాన్ని లెక్క చెయ్య కుండా బతికి, చివరికి బిడ్డవల్ల లోకం ముందు తలొంచుకోవాల్సి వచ్చిందే నన్నదే బాధ".

నేను ఎక్కడ వుంటానన్నది కాదు. గుంటూరు లోనా, పేటలోనా అన్నది కాదు సమస్య! ఏ ఊరులో వున్నా! నా గురించి నా వూళ్ళో ఏమనుకుంటు న్నారన్నదే నా ధ్యాసంతా, అదే నాకు నిద్రపట్టని విషయం కౌసల్యా!

"దానికోనమేనమ్మా ఈ విచారమంతా, అదేనన్ను కలిచి వేస్తోందమ్మా"

కాంతమ్మ ఆ బరువైన స్థితిని భరించలేక దొడ్లోకి వెళ్ళింది.......... అక్కడ జామచెట్టు మీద చిలుక అరుస్తోంది....పక్కన బొప్పాయి చెట్టుమీద పండిన పండు తింటూ కోయిల సంతోషంతో కూస్తోంది...... గాలి విసురుకు చెట్టు సొయగంగా ఊగుతోంది.......

కాంతమ్మకు ఒక్కసారిగా ఏదో తెలియని పరవశం కలిగింది ...... గుండెల నిండా కొత్తగాలి పీల్చుకుంది.

"తన కష్టం తనది ..... తన చీకటితనది ..... తన వెలుగు తనది .... తను అనేక స్థితులను అనుభవించింది.... ఎదుర్కొన్నది."

"బతుకులో అంతా దుఃఖమేనా? హనుమయ్యతో తను పంచుకున్న జీవితం..... అయినా ఇవన్నీ ఇతరులకెట్లా అర్థమవుతాయి - కావాలనీ .... వాళ్ల సానుభూతి కోసం తనెందుకు ఎదురు చూడాలి?"

"తనెంత కష్టంలో ఆ చీకటి రాత్రి బావిలో పడింది, ఆ కష్టం ఒక్కరికైనా అర్థమయిందా?" ...... 'కష్టమైనా, నిష్ఠూరమైనా తను ఎదురొడ్డి నిలబడ్డది'......అంతా డబ్బు మనుషులైన లోకంలో, తన కోసం పలవరించి, కలవరించే, మనిషితోడు దొరికింది........."

కాంతమ్మ ముఖంలో కొత్త వెలుగు ..... చిత్రమైన కదలికతో బొప్పాయి చెట్టుమీది కోయిలమ్మకు 'వంత' పలికింది. కోయిల ఒక్క క్షణం ఆగి ఉత్సాహంతో కూయసాగింది......కాంతమ్మకు లోలోపల యేదో కదలిక.....

వెన్నెల విరిసిన మొహంతో కాంతమ్మ లోపలకొచ్చింది.

కౌసల్య ఆమె మొహం మీద చంద్రవంకను చూసింది.

గమనిక

అరుణతారకు రచనలు, చందాలు ఎడిటర్ అడ్రస్‌కు పంపండి.

జి. కళ్యాణరావు
12-1-38,
పార్వతమ్మ గుడి వద్ద,
గంటా పాలెం,
ఒంగోలు - 523 002.

జనకవి 'నాగార్జున'కు జోహార్

బాబానాగార్జున, లోక్ కవి నాగార్జున సుప్రసిద్ధుడైన హిందీ కవి నాగార్జున ఏళ్లపైబడి సంపూర్ణ జీవితాన్ని సాహి వ్యక్తిత్వాన్ని అనుభవించి నవంబర్ మరణించాడు. రాహుల్ సాంకృత్యాయన్ బీహార్‌లో జన్మించిన నాగార్జున బౌద్ధ ప్రభావం, మార్క్సిజం ప్రభావాలను సాహిత్యంలోకి 'లోక్‌కవి'గా ప్రవేశించా వేమన, కాళిదాసులవలె ప్రజల మన్నన ప్రవక్తవలె తాను నమ్మిన సత్యాన్ని నిత్యం పాడాడు.

ఈదేశంలో ఆయన సాహిత్య వ్యక్తిత్వా కమ్యూనిస్టు ఉద్యమానికున్నంత ప్రభా వున్నది. ప్రగతిశీల లేఖన సంఘం, ఇప్టా మొ నక్సల్బరీ, బీజపూర్ పోరాటాల వరకు అం ప్రజా ఉద్యమాలన్నిటిలో ప్రయాణం చేసా అయితే మార్క్సిజం ఎంతగ ప్రభావితం చేసి బౌద్ధమతం కూడ అంతే ప్రభావిత చేసినందువల్ల ఆయన బా నాగార్జునుడయ్యాడు. ప్రవక్తవలే గంగా తీరంలో బీహార్, యుపిరాష్ట్రాలో తాను నవి సత్యాన్ని గానం చేస్తూ తిరిగాడు ఎమ కాలంలో అప్పటికే ఎంతో లబ్ధప్రతిష్ఠ నాగార్జునను ఇందిరా గాంధీ అరెస్టు చెయ పోయింది. ఆ అవకాశాన్ని తీసుకొని ఆం గ్రామీణ బీహార్‌లో ప్రజలను ఎమర్జెన్సీ వ్యతిరేకంగా తన పాటల ద్వారా సమీకరి లోక్ కవి నాగార్జున అనిపించుకున్నా అంతకన్నా శిఖరాయమానంగా నక్సల్బ శ్రీకాకుళాల ఉన్నత రూపంగా పరిణతి చెం బీహార్‌లోని భోజపుర్ రైతాంగ సాయుధ విప్లవా భోజపూరి భాషలో గానం చేసాడు

హిందీ సాహిత్యంలో నాగార్జునుడి ప్రముఖ మైన స్థానం అవార్డులు, సన్మానాలకన్నా ఆయ స్థానం ప్రజల హృదయాల్లో స్థిరంగా నిలుచు లోకసంచారిగా తిరుగుతూ ప్రజల మధ్య కాగడాగా వెలుగుతూ అతినిరాడంబర జీవిత నడుపుతూ పేదరికంలోనే కన్ను మూశా నాగార్జున. జీవితాన్ని ఒక సందేశాన్ని కర్తవ్యంగా ఎంచుకున్న కవి నాగార్జ ప్రజాస్వామ్య, సామ్యవాద, సెక్యులర్ సంప్రదాయానికి వెలుగు చూపిన వేగుచుక్క ఆయన ఒకరు.

విరసం జనకవి నాగార్జునకు వినమ్ర జోహార్లు చెప్తుంది.

నవల

(గత సంచిక తరువాయి)

అంటరాని వసంతం



నిజానికి తిరిగి రాకూడదని వెళ్ళలేదు ఎల్లన్న. రావాలనే వెళ్ళాడు. కాని ఎప్పుడు అనేది అతనికే తెలియలేదు. అట్టా కొట్టుక పోయ్యాడు. సుడిగాలికి గిర్రున తిరిగిన ఆకు తనకు తెలీకుండానే ఏదో వైపు విసిరి వేయ బడ్డట్టు, పట్టుమని పదిరోజులు ఏవూళ్ళోనూ వుండలేదు. ఒక్క గుంటూరు ప్రాంతంలో మాత్రం ఒకే వూళ్ళో కొన్ని నెలలున్నాడు. ఆ తర్వాత కడపలో కొంతకాలమున్నాడు.

జి. కళ్యాణరావు

పెరిగే పైరు పంటలమీద పాటలల్లాడు. నాటుకు వంగిన కూలీల కష్టాన్ని పంచుకొంటూ గానం చేశాడు. చేల గట్ల పై నారుకావిళ్ళ మీద పదాలు పేలికాడు. పంటకోతని, నురిసే కుప్పని అట్టా నేలమీద జరిగే ప్రతి విన్యాసాన్ని పలికాడు. అంతే అప్పటికప్పుడు అల్లుకోవడమే.

ఏ గ్రామం చేరినా, అక్కడి మాలపల్లెకో మాదిగపల్లెకో చేరేవాడు. ఉన్న నాలుగు రోజులూ అక్కడే గడిపేవాడు. ఆ నాలుగు రోజులూ అక్కడ రాత్రంతా పాటలే. రాత్రంతా సందడే. మాల బైరాగి అని·తాను పేరు పెట్టుకోలేదు. జనం అట్టా పిలిచారు. పిలుచుకోనిమ్మని వూరుకున్నాడు.

అల్లిన ప్రతి పాటలో సుభద్రను వుంచాడు. సుభద్రకు చెబుతున్నట్టే పాడాడు. అతని పాటకి పల్లవి సుభద్ర. అల్లికకు అనలైన దారం. ఆ దారం చుట్టూ పాటల దండలు కూర్చుకపొయ్యాడు.

కురిసే వానలో, మెరిసే మేఘంలో, పారే పంట కాల్వల్లో, పైరుమీద పరుగెత్తే పసి తెమ్మెరలో, చిగురు దొన్నెల్లో, పార్లే ఆశలో, పులకించే మనసులో, కురిసే ఏడ్పులో, ఆ కెరటాలలో, ఎన్నెల పిట్ట రొదలో, నిశ్శబ్దంలో, నర్తనలో, బతుకు జీరలో, అట్టా జీవితం ప్రతి అంచునా తన పల్లవి సుభద్ర. అట్టా సుభద్రని వెంటేసుకొనే తిరిగాడు. ఎవరీ సుభద్ర అంటే ఏదీ మాట్లాడడు. నవ్వి వూరుకొంటాడు. ఆ నవ్వే అతన్ని బైరాగిని చేసింది, మాల బైరాగిని చేసింది.

వేమనని వెలికి తీసిన బ్రౌన్ దొర తెలుగు భాషకు అనన్యంగా కృషి చేస్తున్న రోజులు. తెలుగు సాహిత్యం, సంస్కృతిలో బోలెడు విచిత్రాలు. యాదృచ్ఛికాలని కొట్టెయ్యలేము. వేమన కోసం బ్రౌన్ వెతికే రోజుల్లో, తాళపత్ర గ్రంథాల కోసం చేసిన అన్వేషణలో బ్రాహ్మణ కవుల ముట్టడి తక్కువ. కాబట్టే వేమన బైటకు రాగలిగాడు. ఆ తర్వాతే జాన పదానికి, పల్లె పదానికి, శ్రమజీవి అల్లిన అసలైన జీవితానికి ద్రోహం జరిగింది.

బ్రౌన్ చుట్టూ బ్రాహ్మణ పండితులు మూగారు. బ్రౌన్‌కు ఎల్లన్నలు కన్పించే అవకాశమే లేకుండా పోయింది. ఈ బ్రాహ్మణ పండితులు, వ్రాయసగాండ్రు గ్రామాలు తిరుగుతూ గ్రంథాలు సేకరించారు. అన్నీ శతకాలు, అన్నీ పురాణేతి హాసాలు, కాశీ పురాణాలు, విష్ణు పురాణాలు, సూర్య తనయా పరిణయాలు, అట్టా ఎంత దూరం వెళ్ళారంటే మంత్రగాడి మంత్ర తంత్రాలు కూడా తెలుగు సాహిత్యంగా చెలామణి చేశారు. వేమనని కవిచేడప్పని, సుమతీశతకాన్ని, పోతన భాగవతాన్ని అట్టా కొన్నిటిని పక్కన పెడితే మిగిలిందంతా తెలుగు కాని తెలుగుని తెలుగుగా చెలామణి చేశారు. వెలగపూడి వాళ్ళు, ములగపాకవాళ్ళు, రావిపాటి వాళ్ళు, చిలకమర్రి వాళ్ళు.

సముద్రాల, తిప్పాభట్ల, పురాణం వాళ్ళు, పువ్వాడ వాళ్ళు............ అంతా చేరి అసలైన తెలుగు పదాన్ని వెలికితీసి పదిలపరచే అవకాశమే లేకుండా చేశారు.

అవును. ఎల్లన్నల జీవితాలకి ఏ కాలంలో ద్రోహం జరగలేదు ? వాళ్ళ భావాలకి ద్రోహం జరిగింది. వాళ్ళ మాటకి, బాణీకి జరిగిన ద్రోహం అంతాయింతాకాదు. ప్రజల సంస్కృతి ప్రాణం తీశారు. ఏ ఎండకి ఆ గొడుగు పట్టి ప్రజలదికాని సంస్కృతికి పెత్తనమిచ్చి పట్టం కట్టారు. తమ పీఠాధిపత్యం నిలబెట్టుకోడానికి ఏ అడ్డమైన గడ్డయినా కరవటానికి వెనుకాడలేదు ఈ పండితులు. కేవలం అయిదుగురు, ఆరుగురో మెచ్చుకొనే కళని, సాహిత్యాన్ని తొంభైశాతం ప్రజలపైన రుద్దారు.

ఆలయం బయటి కళంతా, సాహిత్యమంతా, సంస్కృతంతా అలగాజనానిదైపోయింది. ఆలయం లోపలి జీవంలేని పెనుగులాటంతా కళై ముందు కొచ్చింది. అప్పటి కాళిదాసు శకుంతల, అల్లసాని వరూధుని, నిన్నటి నండూరి ఎంకి, యిప్పటి విశ్వనాథ కిన్నెర అంతా ఊహ సుందరులు. కాని ఎల్లన్న సుభద్ర ఊహ కాదు. ఆమె పుట్టి పెరిగిన కులం ఊహకాదు. వేసిన అడుగులు, చూసిన ఎదురు చూపులు, ఎన్నెలదిన్నీ ఊహలు కావు. నెత్తురూ, మాంసం కలిసిన ఊపిరున్న సజీవరూపం.

అయినా అది క్షేత్రయ్య పదం కాదు, అన్నమయ్య పదం కాదు, త్యాగయ్య పదం కాదు, సీతమ్మకు చేసి యిచ్చిన చింతాకు పతకం కాదు. ఓ మాల బతుకు. ఓ మాదిగ బతుకు. ఓ అంటరాని వాడి పదం. అందుకే ఎల్లన్న పదాలు గ్రంథస్థం కాలేదు కాని ఎవడెంత అడ్డుపడ్డా గుండెలోతుల్ని పూడ్చలేరు

ఎల్లన్న పదాలని గాలి మోసుకెళ్ళింది. శ్రమ ఆ వూరి నుండి ఈ వూరికి, ఈ వూరి నుంచి ఆ వూరికీ వలస వెళ్ళినప్పుడల్లా ఆ పదాలని మోసుకెళ్ళింది. నెల్లూరు ప్రాంతంలో ఎల్లన్న పదాలు పలకని మాలపల్లె మాదిగపల్లె లేదు. బృందగానం చెయ్యని చేలగట్లులేవు.

అప్పుడే ఓ సన్నివేశం జరిగింది. పండితులు తాళ పత్ర గ్రంథాల కోసం, వాటిని పరిష్కరించడంకోసం, అట్టా పరిష్కరించడంలో తమ తెలివితేటల్ని కలపటం కోసం అమిత ఉత్సాహంగా ఊళ్ళు గాలిస్తున్న రోజుల్లో జరిగిన సన్నివేశం.

కుమ్మరి పెదకోటేశ్వరుడు. కుండలు మలచడంతో పాటు ద్విపదలు కూడా రాయటం మొదలుపెట్టాడు. బోలెడు రాశాడు. బాగా రాస్తాడనే పేరు వుందికూడా. ఒకానొక సముద్రాల వారియింట పుట్టిన పండిత శ్రేష్ఠుడు మాత్రం కుమ్మరి పెద కోటేశ్వరుడి ద్విపదుల కన్నా ఆయన చేసిన కుండలు మిన్న అని ఓ చలోక్తి విసిరాడు. పండితలోకం చప్పట్లు కొట్టింది. అట్టా వాళ్ళ గుండె బరువు తీర్చుకొన్నారు. శంఖంలో పోసిందే తీర్థం. పరమ బూతైనా బ్రాహ్మణుడు పలికిందే వేదం. ఏ పలుకు పలికినా వాళ్ళే పలకాలి. వాళ్ళు పలికితే సంస్కృతం సంస్కృతమౌతుంది. తెలుగు తెలుగౌతుంది. చివరకు యింగ్లీష్ కూడా యింగ్లీష్ కావాలంటే వాళ్ళే పలికి తీరాలి. అవసరమైతే బ్రహ్మని బ్రౌన్ దొరని చెయ్యగలరు. బ్రౌన్ దొరని బ్రహ్మని చెయ్యగలరు. నిజంగా అట్టాగే చేశారు. బ్రాహ్మణుల్ని తిట్టిన వేమన పద్యాలను సేకరించి వెలుగు చూపినందుకు బ్రౌన్‌ని హిందూ వ్యతిరేకి అని అన్నారు. ద్విపద కావ్యాలని "ముదువిటులు, విధవలంజలు, పదకవితలు" అంటూ తిట్టిన పండితులు బ్రౌన్ ద్విపద కావ్యాలమీద మక్కువ చూపినపుడు రూపాయికి యిన్ని ద్విపదలు రాసేట్టు కూలి పని చేశారు. విచిత్ర జీవులు. ఛీ ఇది గాడిద అని అంటూనే అవసరమైతే దాని ఓండ్రులో ఓంకారనాదం వినగలరు.

కుమ్మరి పెద కోటేశ్వరుడు ద్విపదలు శివుడిమీద రాయలేదు. జంగాల ద్విపదల్లో గొప్ప తనం చూశాడు. తన ద్విపదల్లో పోతులూరి వీరబ్రంహాన్ని రాశాడు. కులంపేరుతో హెచ్చు తగ్గుల్ని నిరసించాడు. తాను కులాన్ని వదిలాడు. కుమ్మరి చక్రంలో జీవిత చక్రాన్ని మలిచాడు. అంతా మట్టే. బ్రాహ్మణుడు, రెడ్డి, కుమ్మరి, చాకలి, మాల, మంగలి, మాదిగ అంతా మట్టే. చక్రం తిరిగే కుంది. సాన పట్టే కుంది. విడిపోయే ఆకారం మనిషి. వాడు ఒక్కడే. అట్టా తనకు తోచిన పద్ధతిలో తన వేదాంతం రాశాడు. పండితులు దాన్ని మట్టికుండ వేదమని హేళన చేశారు. అతను వెనక్కి తగ్గలేదు. మట్టితో వినాయకుణ్ణి చేశాడు. దాన్నే బేడ డబ్బులకి అమ్మాడు. అదే పూజలందుకొంటున్నప్పుడు పండితులకన్నా మిన్నగా నవ్వాడు. మాలపల్లె వెళ్ళాడు. వాళ్ళ మగ్గం గుంట దగ్గర కూర్చొని మాట్లాడాడు. ఆకలివేళ మాలచేతి పున్నీళ్ళే తాగాడు. కాకపోతే కాస్త సొంటి కలపమనేవాడు. మాదిగ పల్లె వెళ్లేవాడు. ఆకలైతే అక్కడ తినేవాడు. తనకి వడ్డించింది ఏదీ అని అడగలేదు. అప్పుడప్పుడు 'బసవడి' కోసం వెతుకుతున్నాననేవాడు. కుమ్మర్లు యింటికి రానిచ్చేవారు కాదు. ఎవరు రానిస్తే వాళ్ళింటికే వెళ్ళేవాడు.

వీరబ్రహ్మాన్ని, బసవణ్ణి కలిపితే తన ద్విపద అసలు రూపమనేవాడు. అట్టాంటి కుమ్మరి పెద కోటేశ్వరుడు మాలబైరాగిని విన్నాడు. గాలి, శ్రమ మోసుకొచ్చిన అతని పాట విన్నాడు. చూడాలనుకొన్నాడు. తన పక్క వూరులో వున్నాడని తెలిసి చెనగవప్పు బెల్లం మూట కట్టుకొని బయల్దేరాడు. చేరాల్సిన గమ్యానికి తన వారి[illegible] వెతుక్కుంటూ బయలుదేరాడు సం[illegible] చేరాడు. మాల బైరాగి కోసం వాకబు చేశాడు. ఆ వూరి పండితుడు అతన్ని గుర్తుపట్టాడు. ఎవరి[illegible] అని రెట్టించి అడిగాడు. చాలా ప్రశాంతంగా మాల బైరాగి కోసమన్నాడు. పండితుడు వింతగా చూశా[illegible] మళ్ళీ అడిగాడు. "నీ భగవంతుడు నీకు చెప్ప[illegible] ఎందుకిచ్చాడు?" అని ఆ పండితుని ప్రశ్నించా[illegible] పండితునికి కోపం వచ్చింది. మాల బైరా[illegible] కలవడానికి రాజమార్గంలో. అందున బ్రాహ్మ[illegible] బజారులో నడిచే హక్కు నీకు లేదు ఆచారవ[illegible] కుమ్మరి కుండలు చెయ్యడం కాదు తరువాత [illegible] యిక్కడ నుంచి అంటూ అరు[illegible] నీళ్ళు చల్లడానికి బిందె చేతికి తీసుకొన్నా[illegible] పదిమందీ చుట్టూ చేరారు ఈ కుమ్మరి మాలవాణ్ణి కలిసేందుకు బ్రాహ్మణ బజారులోంచి పోతున్నాడు. తరమండి ఈ అప్రాచ్యుణ్ణి అం[illegible] అరవటం మొదలెట్టాడు. కుమ్మరి కోటేశ్వరుడు పండితునికేసి వింతగా చూశాడు కాలు [illegible] కాలికున్న మట్టిని చేతిలో తీశాడు ఈ ప[illegible] కాలు అపవిత్రమైంది అంటూ ఆ మట్టి [illegible] విదిలించాడు. ఖాండ్రించి నేల మీద ఉమ్మాడు. ఉమ్మి అంటరానిదైతే దీన్ని మీ పవిత్రమైన చేతు[illegible] ఎత్తి వేసుకోండి అంటూ వెనక్కి [illegible] అడుగులు మాలపల్లి వేపు వేశాడు [illegible] చూస్తూవుండిపోయారు. అతను వెళ్ళగా [illegible] నోరు ఆగలేదు. వీణ్ణి కుమ్మరి కులం [illegible] అన్నాడు. యింత అవమానం చేసిన వాణ్ణి చూ[illegible] వూరుకోరాదన్నాడు. ధర్మాన్ని రక్షి[illegible] ముందుకు రండని గావుకేక వే[illegible] పూనకం వచ్చింది. ఊగిపో[illegible] కోటీశ్వరుడనే ద్రోహికి బుద్ధిచెప్ప[illegible] వేయడానికి సిద్ధమయ్యారు

మాలబైరాగి మాలపల్లెలో లేడు [illegible] గుట్టమీద వున్నాడని తెలిసింది [illegible] దగ్గర పడుతోంది. అద్భుత[illegible] విన్పిస్తోంది. శబ్దం డప్పులదే గాని [illegible] శబ్దంలా లేదు. అదో వింత శబ్దం [illegible] గ్రోవి నాదం. గొంతు మగాడిది కాదు [illegible] వెళ్ళేకొద్దీ పాట స్పష్టమౌతోంది యిప్పుడు మగ గొంతు విన్పిస్తోంది.

భామరో నాపేరు అభిమన్యుడండ రే
అబ్బేమో అర్జునుడు, అమ్మేమో సుభద్ర
భామరో ....

భామరో నా పేరు అనే దగ్గర రగడ మొదలైంది. అభిమన్యుడందురే దగ్గరవంత పలికింది.

కుమ్మరి కోటేశ్వరుడు దూరంగా ఆగిపోయాడు. అతని కళ్ళు మాల బైరాగి కోసం వెతికాయి. తన దృష్టి ఆగిన చోట యిసుక తిన్నెపై కూర్చొని తదేకంగా చూస్తున్న గడ్డం పెరిగిన వ్యక్తిని మాల బైరాగి అయివుంటాడనుకొన్నాడు. అడుగు ముందుకు వెయ్యబోయాడు. యింతలో శ్రావ్యమైన సన్నని గొంతు.

ఎవ్వరైతేనేమీ పోరా
నాతో పరిహాసమెందుకు లేరా
దవ్వులనుండుము దగ్గరకు రాబోకు .దవ్వుల.

దవ్వుల దగ్గర మళ్ళీ రగడ... మాల బైరాగి తన్మయుడై చూస్తున్నాడు. అతను మాల బైరాగి దగ్గరకెళ్ళాడు. ఒక్క సారి పాట ఆట దరువు ఆగిపోయాయి.

తాను ఎవ్వరో చెప్పాడు. ఎందుకొచ్చిందీ చెప్పాడు. మాల బైరాగి అతనికేసి చూశాడు. ముందుకు దువ్విన తెల్లని పొట్టి వెంట్రుకలు. మూడొంతులు నెరిసిన వెలిదిరిగిన గడ్డం. ఎప్పుడైందో రణం కాలికి కట్టు కట్టి వుంది. చూపు చూటిగా వుంది. దీక్షగా చూస్తే అవతలి మనిషిని కాల్చిమసి చేసేలా వుంది. ఎందుకో తెలియటం లేదుగాని అతనికి గురుస్థానం యివ్వాలనిపిస్తోంది. ఆ మాట పైకి అనక పోయినా అంత గౌరవంగా చూశాడు మాలబైరాగి అతనికేసి.

"ఇల్లొదిలి చాలా ఏళ్ళయింది. ఎర్ర గొల్లల ఆట చూశా. కొత్తయిండ్లు, కోటకొండ వాళ్ళ ఆటలు చూశా. చిందువాళ్ళ, చిన మాదిగల, చిలకల వాళ్ళ ఆటలు చూశా. జగం వాళ్ళ, జంగాలి పల్లి వాళ్ళ ఆటలు చూశా. దాసరి వాళ్ళ, పిచ్చి గుంటల వాళ్ళ ఆటలు చూశా. సరే మాల వాళ్ళ ఆటలు ఆడా. కాని యానాదుల ఆటల్లో వున్న వాడుపు నాకు ఎక్కడా కనపడలా. ఆ గొప్పతనం వీళ్ళ నడుములో వుంది. అంత అందమైన నడుము మరే కులానికీ లేదు. ఆట కోసం పుట్టిందా నడుము. ఆ తిరుగుడు తిరగొచ్చు కాని అంత అచ్చు గుద్దినట్టు అందరికీ వుండదు."

మాల బైరాగి చెప్పుకపోతున్నాడు. అతన్ని కుమ్మరి పెదకోటేశ్వరుడు వింతగా చూస్తున్నాడు. పండితుల్లో వుండే ఈర్ష్య, పీఠాధిపత్యం కోసం చేసే కుట్ర యితన్లో లేదనిపించింది. అనలు జానపదంలోనే ఆ స్వచ్ఛత, నిజాయితీ వుంది. నిర్మలత్వం సహజత్వం వుంది. అందుకే అది విసిరేయబడ్డా, వెలివేయబడ్డా సజీవంగా వుంది.

"చుక్కలు ఎట్టా వున్నయ్..."

ఆ మాటకి మాల దాసరి ఆకాశంకేసి చూశాడు. చుక్కల గుత్తులు. ఆ గుత్తికి ఈ గుత్తికీ మధ్య పరుగు తీసే ఒంటరి చుక్కల పరుగులు.

"చుక్కల మీద పాట పాడు. వినాలనే యింత దూరం వచ్చా. ఈ రాత్రంతా పాడు. నువ్వు పాడిన ప్రతి పాటా నేను రాస్తా. కడపలో కాయితం బాగానే వుంది. నెల్లూరులో కూడా అమ్మకం వుంది. తాళ పత్రాల మీద పదాలు కాయితంమీదికి ఎక్కిస్తున్నాడు తెల్లదొర. పండితులంతా వూళ్ళు గాలిస్తున్నారు. నేను బసవడి కోసం తిరుగుతున్నా. వాడి మాటలు కావాల నాకు. చాలా మటుకు రాశా. దాలిగుంట పెడదాం. ఆ వెల్తురులో రాస్తా. ఆకులు మంచివే తెచ్చా."

పెదకోటేశ్వరుడు చెప్పటం ఆపి మాల బైరాగి కేసి చూశాడు.

దాలి గుంట మండుతోంది.

రాత్రి వింత శబ్దం విన్పిస్తోంది. యానాది రమణయ్య డప్పుపైన పుల్ల కొడ్తున్నాడు. రాత్రి వింత శబ్దంలో డప్పు పుల్ల కలిసిపోతోంది. ప్రకృతి ఒక్కసారి ఒళ్ళు విరిచి కళ్ళు యింతవి చేసుకొంది. వింత పులకరింత దానికి, ప్రతిక్షణం తన సొంతం చేసుకొంటో.

మాల బైరాగి గొంతు విప్పాడు.

ఎంత దూరం ఎన్నెల దిన్ని ? ఎంతో దూరం లేదు. పెద కోటేశ్వరుడి రాతలో దాగిపోతుంది.

రాత్రి గడిచిపోతోంది.

మాలబైరాగి గొంతు, యానాది రమణయ్య డప్పు పై పుల్ల లయ, కుమ్మరి పెద కోటేశ్వరుడి రాత.

ఏదో జరుగుతోంది యిక్కడ, ఈ దాలి గుంట వెలుతురు సాక్షిగా. ఏ సాహిత్యం. ఏ సంగీతం ? ఎందుకింత అద్భుత సృష్టి ? సత్యం అంటారు. శివం అంటారు. సుందరం అంటారు. ఈ త్రిత్వం ఎందుకు అంటరానిదయింది ?

పెదకోటేశ్వరుడు మనస్సులో వెయ్యి ఆలోచనలు. సానెమీద అద్భుత ఆకారాన్ని పొందే కుండకు ఎంత గుండెకోత. ఆ వేడికి దూరం కావాలని ఎంత ఆరాటం. తాను మట్టిగా వున్నప్పుడు, కేవలం మట్టిగానే వున్నప్పుడు ఎంత ప్రాణం దాని ప్రతి అణువులో. ఎంత గొప్ప నేస్తం కట్టేది అది పూలతో, చెట్లతో, రెల్లు గడ్డితో. అవును కదూ ఆ మట్టే కదూ ఈ పాటలు. ఆ సజీవమే కదూ ఈ సంగీతం. అంత సహజత్వాన్ని, అంత నిండు ప్రాణాన్ని బలితీస్తారు. శాస్త్రీయమంటో ఎందుకింత దారుణంగా హత్య చేశారు, మాటని, పాటని ఈ పండితులు. ఈ కాలిన కుండలు. ఈ పగిలే కుండలు. ప్రాణం లేని భావ చిత్రాలు. ప్రకృతితో ఎంత గొప్పగా మమేకమైంది ఈ మట్టి అల్లిక. మాల బైరాగి నీ పేరు చెప్పు. రాస్తున్నాను. సుభద్రని రాశాను. ఎన్నెలదిన్నిరాశాను. నాగన్నని, మాతయ్యని రాశాను. నారిగాణ్ణి రాశాను. చెప్పు నీ పేరు. చెప్పవయ్యా. చెప్పు. పెదకోటేశ్వరుడు రాస్తూనే అడుగుతున్నాడు.

రెండు జాములు దాటాక దాలిగుంట నుసినికదుపుతూ మాల బైరాగి అన్నాడు.

"అడిగావు. చెబుతున్నా. ఎల్లన్న. ఆటెల్లడు. పాటెల్లడు."

పెదకోటేశ్వరుడు అట్టాగే చూశాడు. పక్కనే రొద చేస్తో ఎన్నెల పిట్ట దూచుకపోయింది. ఎల్లన్నకి నవ్వొచ్చింది.

"విను దాని రొద"

చాలా దూరం దాని రొద విన్పిస్తూనే వుంది.

"ఏం విన్పిస్తుంది దాని రొదలో నీకు"

"అంటరానివాడి గుండె గొంతుక"

గుండె గొంతుక ! ఎట్టా అల్లావు ఆపదాన్ని"

"నేను కాదు. బతుకు. బతుకు అల్లింది. కాదూ? యిదంతా బతుకు అల్లిన అల్లిక కాదూ? చిన్నిఎల్లడు అంతపరుగు తీసి ఆగినప్పుడు..... ఉరుముల శబ్దం కదూ వాణ్ణి బతికించింది. అది బతుకే. అదే అల్లింది ఆటని మాటని. **పాట నాయింట పుట్టింది. మాట నాయింట పుట్టింది. ఆట నా బతుకులో లయ నేర్చుకొంది. అందుకే వాళ్ళు నన్ను ఎంత విసిరేసినా అవి నాయింటికే పరుగుతీశాయి. నాతో పుట్టి నాతోనే** మట్టవుతాయి.

"నువ్వు వేదాంతివి"

"అది పండితుల కిరీటం. నాకొద్దు ఆపదం. నాదిబతుకు. మనిషిబతుకు. మట్టి బతుకు"

శబ్దం నీ పాదాల దగ్గరుంది"

"తప్పు. నాగుండెలో వుంది.

అట్టా సాగింది ఆ యిద్దరి మధ్యా రెండు జాములు దాటిందాకా.

ఆతర్వాత ఆ యిద్దరూ ఆదమరచి నిద్రపోయ్యారు. యానాది రమణయ్య డప్పుపుల్ల కొడుతూనే వుంది జీవుడు మాత్రం ఎప్పుడో నిద్రలో జారుకొన్నాడు.

తెల్లవారింది. రాతంతా మూట గట్టి మాల బైరాగి చేతిలో పెట్టాడు పెదకోటేశ్వరుడు. వద్దన్నాడు. నీదగ్గరే ఉంచమన్నాడు మాల బైరాగి.

'వస్తాను ఎల్లన్నా'

'ఆ పేరిని చాలా ఏళ్ళయింది"

నవ్వులు. నవ్వుల తోనే వీడ్కోలు చెప్పుకొన్నారు. వీడ్కోలు చెప్పుకొంటూనే చాలా దూరం నడిచారు. యానాది రమణయ్య కళ్ళతోనే నవ్వుతున్నాడు. కళ్ళతోనే మట్లాడుతున్నాడు. అతని నడుము నాట్యాన్ని, కళ్ళు భావాన్ని ఆవిష్కరిస్తాయి. మాట అతనికి ఎప్పుడో కాని అవసరం వుండదు.

మాలా మాదిగ పల్లెల్ని ఊరిని వేరు చేసే పొలిమేర దగ్గర ఆగారు.

"నేను యిటు వెళ్ళను"

"ఏం"

"వచ్చేటప్పుడు నాకాలిమట్టి తుడిచి విసిరాను. ఖాండ్రించి ఉమ్మిమరీ వచ్చాను."

"పక్కదారి బాగుండదు"

"దారిఎవ్వడూ బాగుండదు. నడిస్తే బాగౌతుంది. చెయ్యాల్సింది నడవటమే. ఇది వేదాంతం కాదు. బతుకు పాఠం" అంటూ నవ్వాడు. ఎల్లన్న నవ్వాడు. రమణయ్య కళ్ళు నవ్వాయి.

ఎల్లన్నను గుండెలకు హత్తుకున్నాడు. రమణయ్యని గుండెలకి హత్తుకొన్నాడు. వీడ్కోలు అంత భారంగా వుండకూడదు. అయినా తప్పదు. నలుగురూ నడిచిన దారివొదలి ఎవ్వరూ నడవని దారికి నడకని పరిచయం చేస్తూ ముందుకు సాగాడు. చూస్తూ వుండి పొయ్యారు మాల బైరాగి ఎల్లన్న, యానది రమణయ్య.

వెనుక్కివెళ్ళాలని అన్పించడంలేదు. ఎత్తుగా పెరిగున్న వకే వక్క తాటిచెట్టు మొముకేసి చూశాడు రమణయ్య. కాలికి బందం వేశాడు. కత్తి బొడ్లో దొపుకొన్నాడు. మూడు మాటల్లో చెట్టు మొము దగ్గరకూర్చొన్నాడు. బాగా దిగిన రెండు తాటిగెలలు కొట్టాడు. కాయలు కొట్టుకొంటూ, ముంజులు తింటూ అక్కడే వుండి పొయ్యారు.

అట్టావున్నారు కాబట్టే ఆ ఆర్తనాదం విన్నారు. తలెత్తారో లేదో అమలుపు అంచున ప్రాణాలు చేతులు పట్టుకొని పరుగెత్తే పెదకోటేశ్వరుణ్ణి చూశారు. తరుముకొస్తున్న అగ్రవర్ణాలను చూశారు. వాళ్ళ చేతుల్లో కర్రలు, బరిసెలు, కత్తవ పారలు, గొడళ్ళు చూశారు. అందరికన్నా ముందు రొప్పుతూ పరుగెత్తే పండితుణ్ణి చూశారు. కళ్ళముందే నేల మీద పడ్డ మిత్రుణ్ణి చూశారు., అతని వీపున దూచుక పొయిన బరిసెను, తలపైదాడిచేసే కర్రల్ని చూశారు.

పండితుడు వేమూల విసిరేసి కాలున్నతన్న రాతప్రతుల్ని చూశారు. దూరంగావున్నా ఒక్క క్షణంలో అన్నీ చూశారు. పెద్దగా అరుస్తూ పరుగుతీశారు. వాళ్ళ అరుపులు మాలపల్లితాకాయి, మాదిగ పల్లి తాకాయి, యానాది గుట్టలో పుట్ట పగిలింది. అరుపుల్తో అంతా ఆ దారుణ దృశ్యం వైపు పరుగుతీస్తున్నారు.

పరిగెత్తే జనాన్ని చూసి, చెయ్యాల్సిందంతా చేశారు కాబట్టి అగ్రవర్ణాలు పారిపొయ్యారు. అలగా జనం అక్కడకి చేరారు.

నెత్తురుమడుగులో కుమ్మరి పెదకోటేశ్వరుడు. మందుతున్న మాలబైరాగి ఎల్లన్న పాటల చివ్వరి తాళ పత్రం.

మిత్రుడి తలని వొళ్ళో పెట్టుకొన్నాడు ఎల్లన్న. పెదకోటేశ్వరుడు ఎల్లన్నకేసి చూశాడు. రమణయ్య కేసి చూశాడు. చుట్టూ మూగిన జనాలకేసి చూశాడు. తృప్తిగా నవ్వాడు. 'పిలిచాడు. ఎల్లన్న. బసవడు!' చివ్వరిమాట ఎల్లన్నతో అన్నాడు.

చితికి ఎల్లన్నే నిప్పుపెట్టాడు.

ఎవరీ బసవడు.

ఎట్టాకలుస్తాడు వాడు. చితి మంటల్లోకి చూస్తూ ఎల్లన్న అనుకొన్నాడు. పోతులూరి పదాలు తెలుసు. ఈ బసవడు అసలు తాను విననేలేదు. కాని బసవడిమాట పెదకోటేశ్వరుడి నోట రెండు మూడు సార్లు విన్నాడు. చివ్వరి మాటా అదే. నాగన్నతన పురాణ రహాశ్యాల్లో చెప్పలేదు. బహుశా చంద్రప్ప చెప్పివుండడు. కాని ఈ బసవడు ఎప్పటివాడు.

చితిమంట ఆరేంతవరకూ అక్కడే వుండి పొయ్యాడు. అస్తికలు పోగుచేసి సమాధి కట్టాడు. రమణయ్య అక్కడ ఓ సంపెంగ మొక్కనాటాడు. చుట్టూతా గంగిరేగి చెట్లు బారువేశాడు. ఎల్లన్న ఆవూరు వొదిలినా రమణయ్య ఆ చెట్టకి నీరు పోస్తూనే వున్నాడు.

రెండేళ్ళ తర్వాత ఎల్లన్న అక్కడికి [illegible] వచ్చాడు. ఆ చెట్ల నీడల కిం[illegible] రమణయ్య [illegible]తూనే వున్నాడు. ఇప్పుడది [illegible] వుంది. రమణయ్య కల్లా[illegible] వున్నాడు. ఆనాటి గొంతుల [illegible] కళ్ళలో ఆనవ్వు చెరిగి పోలేదు.

ఆ రాత్రి వెన్నెల్లో సం[illegible] నిశ్శబ్దానికి కదలిక యిస్తో మాలబైరాగి [illegible] పాడే పాట. రమణయ్య [illegible] ప్రకృతికి మరోసారి వింత అనుభూ[illegible] వెన్నెల నీడల్లో ఏదో పనిప[illegible] గురులు. చుక్కలు మాత్రం [illegible] సందడి వాటికి.

అట్టా వూళ్ళు తిరుగుతో [illegible], రెండే[illegible] అక్కడికి వస్తూనే వున్నాడు మాలబైరాగి [illegible] రమణయ్య ఆ చెట్ల నీడ్లో అ[illegible] కొకసారి మాలా మాదిగ [illegible] గుమిగూడుతున్నారు. కుమ్మరి పెదకోటేశ్వ[illegible] సమాధి. అలగా జనం సంద[illegible] ప్రతిమూలలలో అట్టాంటి [illegible] విచిత్ర సన్నివేశం. మాలబైరా[illegible] ఎల్లన్న [illegible] అయితే అదో కళా ప్రాం[illegible] నృత్యాలు, పాటలు, ఆటలు [illegible] కింద జనం వాళ్ళంతట వాళ్ళ [illegible] వేసు[illegible] కలయిక. ఈ కలయికకి స[illegible] పెడుతుంది. ఏదో ఒకటి అ[illegible] ఆ ప్రాంతం కుమ్మరికులం ఆ [illegible] వుంటోంది. అట్టా అగ్రవర్ణా[illegible] అదో పుణ్యక్షేత్రం. ఏ దేవుడ[illegible] అడుగు అక్కడ వేశాడనే స్థల పురాణ[illegible] కల్పనలకు యిక్కడ చోటులేదు [illegible] దీన్ని శాసించలేదు. యిక్కడ వుంది [illegible] పాట కలసిన ఓ సుందర దృశ్యం [illegible]

మూడో అధ్యాయం

ఎల్లన్న వూళ్ళు పట్టి తిరుగుతూనే వున్నాడు.

శివయ్య ఎన్నెల దిన్నిలో పెరుగుతున్నాడు.

తిరిగే ఎల్లన్న కోసం ఎదురుచూడడం, పెరిగే శివయ్య కోసం చేల గట్లకు శక్తినంతా ధార పొయ్యటం తప్ప సుభద్రకు చెయ్యాల్సింది యింకేమీ లే[illegible] అంతా ఆశే. ఎప్పటికన్నా ఎల్లన్న వస్తాడనే ఆశ. శివయ్య తండ్రి దగ్గర లేకపోయినా గొప్పగా ఎదగాలనే ఆశ. ఆశకి దూరమూ తెలీదు. దగ్గరా తెలీదు. గెలుపు ఓటమికి తన దగ్గర చోటు లేదు. అందుకే దాన్ని ఆశ అన్నారు. మనిషి బతకటానికి మనిషికన్నా ముందు పుట్టిన నమ్మకమైన ఔషధం ఆశ. [illegible] బతికించడమే తెలుసు. చంపటం బొత్తిగా తెలీదు. నిజంగా ఆ ఆశే, ఎల్లన్న ఎప్పటికన్నా వస్తాడనే చిన్ని ఆశే లేకపోతే, శివయ్యని ఎన్నెల దిన్నిలో సుఖ[illegible] బతికేలా వుంచాలనే ఆ గొప్ప ఆశే లేకపోతే పిట్టోడికి ఎంతో గుండె కోత కోసేది సుభద్ర. ఆ కోతకు వాడు తట్టుకొనే వాడు కాదు.

బిడ్డని చూడాలంటూ కలవరించి మంచం మీదే కన్నుమూశాడు ఎర్రెంకడు. మొగుణ్ణి కాదని నేను ఎట్టా వుంటాన్రా శివా, అంటో లింగాలు త[illegible] దారి తా వెతుక్కుంది. కాలం ఆగిందా, గాలంతా ఎన్నెలదిన్ని పొలిమేరలు దాటి వీచనంటే వీచనని భీష్మించికూర్చుందా. ఎండాకాలం అట్టా ఆ[illegible]దా చెట్లు ఆకు రాలిపోతే, కొమ్మలు వూరుకొన్నాయా. కొత్త రెమ్మలు పుట్టకుండా ఆగాయా. ఏదీ ఆగలా. కాలంతో పాటు, దాని నడకతో పాటు, దాని పరుగులతో పాటు [illegible] పంచిన పన్నీటిని, కన్నీటిని సమంగా ఎన్నెలదిన్ని మాలా మాదిగ యిళ్ళు ముంగిళ్ళలో కళ్ళాపి చల్లుకుంటూనే వున్నాయి.

పిట్టోడు వూళ్ళు తిరిగి యిళ్ళు కట్టలేనన్నాడు. యింటిముందే నాగళ్ళు చెక్కుతో కూర్చొన్నాడు. భుజాన పెట్టుకొనే పెదబాడిసె చేతిలో పట్టుకొనే చిన్న బాడిసె, ఉలి యివ్వుడు వక్కనే వుండిపోతున్నాయి. లేకపోతే పిడిసేన పట్టడానికి తాడు పట్టుకొని చిన్నమ్మి కూర్చుంటుంది. ఆ యిద్దర్ని అట్టాచూస్తే అదో తపస్సులా వుంటుంది. ఆ తపసంతా శివయ్య కోసమే. శివయ్య దేవుడు కాదు. దేవుడైతే ఓ టెంకాయతో సరిపుచ్చుకొనేవాళ్ళు. యింత ఈబూది మొఖాలకు రాసుకొనేవాళ్ళు. శివయ్య మనవడు. వాడి కోసం వయసన్న మర్చిపోయే తపస్సు అది. శ్రమ. మాలా మాదిగలకి మిగిలివుంది, దక్కిందీ అదే. శ్రమ.

భూగోళంమీద ఎక్కడో ఏదో మార్పు జరిగింది. నేతగాళ్ళ బతుకుమీద తెల్లోడు గురిచూసి చావు దెబ్బకొట్టాడు. ఉత్తరాదిన మగ్గాలు ఆడటం మాని రాట్నం మీద దారం మాత్రమే తిరుగుతోంది. ఎవడో దూది యిచ్చిపోతాడు. ఆనక నూలు కండీలు ఏరుకుపోతాడు. ఒక్కోదానికి యిన్ని దమ్మిడీలు లెక్క. వడికిన నూలు అక్కడెక్కడో మిల్లు వుందంటారు. అక్కడికి చేరుతోంది. ఆ తర్వాత ఆ బట్ట ఏమౌతుందో అంతా తెల్లాడి మాయ. తెల్లాడితో చేతులు కలిపిన నల్లడి లారీ వ్యాపారుల మాయ. చీరాల పేరాల ప్రాంతాలే కాదు. మగ్గం నమ్ముకున్న అన్ని ప్రాంతాలలో అంతే. నేత బతుకు సాలీలు, నేత బతుకు మాలలు, ఎవరైనా అంతే.

యిప్పటిదాకా మగ్గంగుంట దగ్గరే సంచకరువు పెట్టేవాడు ఎంకటనర్సు. మగ్గంగుంట దగ్గరే కోసిన దుప్పట్లు, పంచలు కొనుక్కొని మూట కట్టుకొని తిరిగేవాడు. కాని యిప్పుడది కాదు. దారం కదుర్లు కండెలు తానేం చేసుకుంటాడు. మిల్లు దగ్గరకి వెళ్ళాలంటే కొత్త. అక్కడి వ్యాపార భాషవేరు. తీరువేరు. చాలా మారింది. ఈ మార్పు మింగుడు పడలేదు. యిక తిరిగి లాభం లేదనుకొన్నాడు. చివ్వరి సారి వస్తూ వస్తూ గోగునార కట్టలు తెచ్చుకున్నాడు. నులక పేనటం, మొదలెట్టాడు. యింటి పట్టునే వుండిపోయాడు. గోగునారతోనే రకరకాల విన్యాసాలు మొదలెట్టాడు. మంచం నులక, ఎద్దుల మువ్వల పట్టెడ, మూతికి సిక్కాం, ముక్కుకు ముకుతాడు, పగ్గాలు అట్టా అనేక రూపాల్లోకి మారుతోంది గోగునార. నూలు బట్టతో ముడి పడ్డ బతుకు గోగునారతో పూర్తయ్యేలా వుందనిపించింది ఎంకటనర్సుకు. మాలాడి దిబ్బ కయ్యల్లో అక్కడక్కడా గోగులు చల్లారు. కరంతా గోగులు పెట్టారు. గోగులు పనికి వచ్చాక పీకి ఎండబెట్టేవాళ్ళు. దాన్ని ఏటి నీళ్ళల్లో తొక్కేవాళ్ళు. నానాక గోగు తీసేవాళ్ళు. బూదేవికి నానిన గోగు ముందేసుకొని నీళ్ళలో గోగులు బయటకు తీసే ఎంకటనర్సుని చూస్తుంటే యిప్పుడు విచిత్రంగా వుంటుంది. యిదేదో బాగానే వున్నట్టనిపిస్తోంది. మనిషి యింటిపట్టున వుంటున్నాడు. ఆ క్షణమే ఎల్లన్న గుర్తొస్తాడు. మనిషి యింటి పట్టున వుండడంలో సంతోషం ఏ గాలిలోనో కొట్టుకపోతుంది. అయినా ఎంకటనర్సు చేతిలో గోగునార ఎన్ని కళలు మారుతుందో చూస్తుంటే అబ్బురంగానే వుంటుంది.

కళలంటాం మనం. అరవైనాలుగు కళలున్నాయని చెప్పుకొంటాం. ఎట్టా వచ్చాయా కళలు. అనుకొంటే అదోలా వుంటుంది. ఆశ్చర్యంగానూ అద్భుతంగానూ వుంటుంది. వాటిలో జీవితానికి ఆధారాన్ని యిచ్చిన సజీవ కళలు ఎట్టావున్నాయి. పశువుల చర్మాన్ని అతి నేర్పుగా తియ్యడం, దాన్ని మృదువుగా చెయ్యటం, మట్టితోటి, కర్రతోటి కొయ్యతోటి కుండలు చెయ్యడం, నాగళ్ళు చెయ్యడం, బొమ్మలు చెయ్యడం, పాడివుంటే పాలు పితకటం, వెన్న చిలకడం, కాసి నెయ్యి తియ్యడం, నువ్వుల నుండి కొబ్బరినుండి ఆముదాల విత్తనాల నుండి, పిచ్చి దిండిగ మొక్కలనుండి నూనె తియ్యటం, దూది వడకడం బట్ట నెయ్యడం, నాగలి పట్టి నిటారుగా కొంద్ర వేసి దున్నడం, విత్తడం కుప్పలు నూరవటం, నీళ్ళు వుండే చోటు అన్వేషించి పుల్లనాటి చూపితే తియ్యటివో, వుప్పటి నీళ్ళో పడటం, తాటి నారతో, గోగునారతో, తాటి ఆకుతో, వెదురుతో వేముతో ఈతపుల్లలతో ఆకుతో చివ్వరకు నీళ్ళకాలవ అంచుల వెంట విస్తారంగా పెరిగే రెల్లుతో తాళ్ళు, బుట్టలు అనేక రకాల అల్లకాలు అల్లడం, కమ్మరి కొలిమిలో యినుము కొడవళ్ళు కావటం, కత్తులు కావటం, గొడ్డళ్ళు కావటం, యిళ్ళు కట్టడం, గ్రామాన్ని ముడిపెట్టుకొని, జీవితాన్ని అంటిపెట్టుకొని ఎన్ని కళలు, జానపదుడు ఎంత స్పష్టంగా చెప్పాడు కళ ప్రజల కోసమే అని. యిదంతా అనుకొంటే సామాన్యుల బతుకుల్లో దాగున్నది చిన్నా చితకా కళ కాదు.

గొడ్డు చర్మాన్ని అతి లాఘవంగా నైపుణ్యంగా వొలిచే పోలడు, కొయ్య చెక్కే పిట్టోడు, నారతో నానా విధాలు నాట్యాలు చేయించే ఎంకటనర్సు ఎంత గొప్ప సజీవ కళాకారులు.

శివయ్య ఆ ముగ్గురి నెరిసిన గడ్డాల్లోకి వేళ్ళు పెట్టి రుద్దుతో వాళ్ళు చేసే పని చూస్తూ వుండేవాడు. "తోలు అట్టా ఎట్టా వలుత్తావే తాతా" అని పోలడ్ని అడిగేవాడు. "తియ్యమను యిట్టా పిట్టోడ్ని యదవనాయాల్ని" అని పోలడు అనేవాడు. శివయ్యకి నవ్వొచ్చేది. "ఆడు సేసినట్టు నాగలి నువ్వు సేత్తావా" పోలడి పెళ్ళాం ఎత్తిపొడిసేది". మాట పడ్డీదు" అంటానే తోలు తీసేవాడు. దాన్ని చేరో వైపు శివయ్య, పోలడు పెళ్ళాం పట్టుకుంటే ఓ వైపు పోలడు పట్టుకొని లాగి నేలమీద పరచి యింకా లాగి ముడుచుకుపోకుండా నాలుగు వైపులా నాలుగు మేకులు కొట్టేవాడు. కక్కులు తాకకుండా నులక మంచం తిరగవేసి నాలుగు వైపుల నాలుగు రాళ్ళు పెట్టేవాడు. అదంతా శివయ్య చూస్తూ వుండేవాడు. చర్మం ఎండాక తుమ్మచెక్క నీళ్ళలో వేసి నాన బెట్టడం కూడా దగ్గరుండి చూసేవాడు. నానిన చర్మాన్ని నునుపు చెయ్యడం వింతగా వుండేది. ఆ వింతలో తాను భాగం పంచుకొనేవాడు.

పిట్టోడు బొంగరానికి తరిణ పట్టడం చిత్రంగానే వుండేది. తరిణ పట్టేటప్పుడు తాడు లాగుతో చిన్నమ్మి చేతులు చేసే విన్యాసాలు కూడా చూడ ముచ్చటగా వుండేది. బొంగరం చేతికిచ్చి దాని ముక్కుకి ములుకొట్టి ఆడుకోరా శివా అంటే ఆ బొంగరం తీసుకొని ఎంకటనర్సు దగ్గరికి వరుగు తీసేవాడు. ఎంకటనర్సు బొంగరానికి తాడు పేనేవాడు. అంత సన్నగా, అంత నునుపుగా ఎంకటనర్సు తాడు పేనుతుంటే కళ్ళప్పగించేవాడు. తాడు ముడి దగ్గర చిన్న మువ్వ కట్టి ఎట్టావుంది రా శివా అంటే ఎగిరి భుజం మీద కూర్చొనేవాడు. ఆ భుజంమీదే బజారంతా తిరిగి ఒక్కవుదుటున కిందికి జారేవాడు. అక్కడ తీసిన పరుగుతో మాదిగ పల్లె చేరేవాడు. పోలడి యింటిముందు బొంగరం తిప్పి పోలడి నెరిసిన గడ్డాం రాస్తూ, తాడు కున్న మువ్వతో తన బుగ్గల మీద మెల్లగా కొట్టుకొనేవాడు. మువ్వ ముచ్చటగా మోగేది. తిరిగే బొంగరాన్ని చూస్తో, మోగే మువ్వని వింటో రెండు చిన్ని చర్మం ముక్కల్ని తీసుకొనేవాడు పోలడు. పట్టీలు వేసేవాడు. శివయ్య కాళ్ళకి తొడిగేవాడు. శివయ్య సంబరం శివయ్యకే తెలుసు. వాణ్ణి చూసినప్పుడల్లా బూదేవి అనుకొనేది యింతకన్నా అబ్బురంగా పెంచేను ఎల్లన్నని అని. అంతలోనే అర్థం కాని నిరాశ గుండెల్ని తాకేది.

పిట్టోడు ఎంకటనర్సు పోలడు బాగా నలిగిపోయారు. అయినా ఓపిక చావలేదన్నట్టు ఏదో ఒకటి చేస్తూనే వున్నారు. అయితే చలిమంట ముందు కూర్చొంటే అంత తొందరగా లెగవటానికి యిష్ట పడడం లేదు. ఆకూవక్కా నలగ్గొట్టి పెడ్తుంది బూదేవి ఎంకటనర్సుకి. మాంసం ముక్క తగిలితే పళ్ళునొప్పి, చెంప నొప్పంటున్నాడు పిట్టోడు. ఆ యిద్దరి కన్నా పోలడే కాస్త మెరుగు. అదేమంటే ఎదుతలలు ఏటు కుతిన్నవోల్లుది పిట్టోడా ఎదవనాయాల అంటాడు.

యిప్పుడు ముగ్గురూ ఒకచోట కూర్చొంటే అన్నీ వెనుకటి కబుర్లే. వాళ్ళ కబుర్లతో అచ్చిరెడ్డి ఎట్టా ఎదిగిపోయింది వుంటుంది. పిల్లకరణం పట్టణానికి కాపురం ఎత్తేసింది వుంటుంది. వెళ్తూ వెళ్తూ పిల్ల కరణం ఓ పని చేశాడు. అది మంచికి చేశాడో చెడుకు చేశాడో తెలీదు. అచ్చిరెడ్డి చేలకి మాలడి దిబ్బకి మధ్య వున్న బంజరంతా మాలా మాదిగకి యిచ్చేశాడు. అది అసలు ఎవరిదనేది ఏ ఒక్కరికీ

నందేహం రాలేదు. ప్రభుత్వం అంటే కరణమే అనే భావనకి వాళ్ళింకా దూరం కాలేదు. అట్టా యివ్వ టానికి వీల్లేదన్నాడు అచ్చిరెడ్డి. యివ్వాలనుకొన్నాను యిచ్చేశాను అన్నాడు పిల్లకరణం. అచ్చిరెడ్డికి పిల్ల కరణాన్ని కాదనే అవకాశం దొరకలేదు. కాని దాన్ని మాలామాదిగలు వంచుకొన్నప్పుడు తన కోపాన్నంతా కరణం ముందువెళ్ళగక్కాడు. కరణానికికావాల్సిందికూడా అదే. అచ్చిరెడ్డికి మాలా మాదిగలకి ఎప్పుడూ ఏదో ఒక రగడ వుండి తీరాల్సిందే. అందుకే అంత దాన కర్తలా వ్యవహరిం చాడు. పిల్లకరణం పెద్ద కరణమంత 'యిదైనోడు' కాదని మాలామాదిగ పెద్దలు అన్నారు. 'యిదైనోడు' అంటే అసలైన అర్థం ఎవ్వరికీ తెలీదు. ఏదైనా కావచ్చు.

పిల్ల కరణం దానం చేసిన బాడవ. అతను అనుకున్నంత పనీ చేసింది. ఎన్నెల దిన్నిలో చేలకి నీళ్ళు పట్టడం ఓ పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఆ పద్ధతి పెద్ద కరణమే చేశాడు. ముందు కరణం పొలాలు తడపాలి. ఆ తర్వాత కాస్త పెద్ద రెడ్లు, ఆ తర్వాత సన్న రెడ్లు, ఆ తర్వాతే ఇతర కులాలు. మాలాడి దిబ్బ సాగుబడి కొచ్చిందాక మాలామాదిగలకి నీళ్ళు సమస్యే లేదు. ఆ వరస పూర్తయ్యే సరికి తూములో నీళ్ళు పారటం ఆగేది. మాలాడి దిబ్బ తడవటం జరిగేది కాదు. నాగన్న బతికున్న రోజుల్లో మాట. యిప్పుడు కరణం దానం యిచ్చిన బాడవలో కరణం చేలకి, రెడ్ల చేలకి నీళ్ళు పెట్టేటప్పుడు పంటకాలవలు పొర్లిపారేవి. అట్టా పొర్లి పారిన నీళ్ళు బాడవలో బండ్లబాటని నీళ్ళకాలువ చేసేవి. అక్కడక్కడా గుంటలుంటే ఆ గుంటలు కూడా నిండేవి. దానికి తోడు చేలలో వూట నీళ్ళు కూడా అక్కడ చేరేవి. ఆ నీటికి మాలాడి దిబ్బకు మళ్ళించాడు నాగన్న. పొర్లి నిండిన ఎడ్లబాట నీళ్ళని, ఊటనీళ్ళని గుంటకి మరల్చారు. ఆ గుంటని పెద్దది చేశారు. ఆ గుంటకు ఏతాం పెట్టారు. ఏతాం దగ్గర్నుంచి మాలాడిదిబ్బదాకా నడుం ఎత్తు యిసుక దిన్ని పేర్చారు. దాన్నే కాలవలా మార్చారు. ఏతాం నీళ్ళు ఎత్తయిన ఆ యిసుక కాల్వ గుండా మాలాడి దిబ్బకు చేరేవి. ఏతాం తొక్కటం వంతులవారీగా జరిగేది.

బాడవ దానం జరిగాక అచ్చిరెడ్డికి కడుపు మండింది. నిజానికి అందంతా తాను కలుపు కోవాలనే ఆలోచన వుండేది. చూస్తూ చూస్తూ అంత భూమి మాలామాదిగలకి దక్కడం మింగుడు పడటం లేదు. తోటిరెడ్లని పురికొల్పాడు. పంటకాల్వ పొర్లి నీళ్ళని దారి మళ్ళించాడు. ఊట నీళ్ళు బాడవ చేలోకి వచ్చినా అవి పది పదిహేను ఏతాం బాన లొతాయి తప్ప చేలు తడిసే నీళ్ళనిపించుకోవు.

తూము నీళ్ళు కరణం చేలు తడిపాయి. అచ్చిరెడ్డి చేలు తడుపుతున్నాయి. ఆనక సన్నరెడ్ల కయ్యలు తడుపాల్సివుంటుంది. మిగిలితే యితర కులాల సెంటోకుంటో తడుపుతాయి. ఆ యేడు అందాకా వచ్చేలా లేవు. నీళ్ళు తడవక పోతే మాలాడి దిబ్బ ఎండిపోవటం తప్ప మరొకటి వుండదు. ఏది చెయ్యాలో మాలామాదిగలకి అర్థం కావటం లేదు. పొర్లుడు నీళ్ళు దారి మళ్ళి అచ్చిరెడ్డి పడమటి చేల బయట చేరుతున్నాయి. అక్కడ నుంచి దిన్ని పొయ్యటం జరిగే పని కాదు. అచ్చిరెడ్డి చెబుతున్న కుంటిసాకు బండ్లబాట ఉమ్మడిలెక్కలోదికాబట్టి బాడవ మాలమాదిగల దైనప్పుడు ఉమ్మడి బాట అట్టా నీళ్ళతో నిండి పోతే రెడ్ల బళ్ళుకు దారే లేకుండా పోతుందని. ప్రతి సంవత్సరం నీళ్ళు పెట్టే రోజుల్లో నీళ్ళతో నిండిన బాట, కుప్ప నూరి పిళ్ళ రోజుల్లో చక్కటి బళ్ళ బాటగానే వుంటుంది. 'ఎప్పుడూ లేంది యిప్పుడు మీకు కాకుండా పోద్దా' అని మాలామాదిగలన్నారు. ఎప్పుడూ లేంది బాడవ యిప్పుడు మీదైందిగా అని అచ్చిరెడ్డి విరుచుకు పడ్డాడు.

మాలామాదిగలకి దారి దొరకటం లేదు. అచ్చిరెడ్డి అక్కస్సు అర్థమైంది. అంతా ఒక్కచోట గుమిగూడారు. నాగన్న లేని వెల్తి కన్పించింది. వాళ్ళ మాటల్లో కరణం అసలు బుద్ధి బయటకు రాలేదు. అది అర్థం కూడా కాదు. అచ్చిరెడ్డే వాళ్ళకు పెద్ద ద్రోహిగా కన్పిస్తున్నాడు. రెండు రోజులు అట్టాగే గుమిగూడారు. మీరే ఏదో ఒకటి చెయ్యండని పిట్టోడి నెత్తిన పొలడి నెత్తినా భారం మోపి మూడో రోజు యింతకాలం "బూముండే బతుకుతున్నామా" అనే వేదాంతంలోకి జారిపొయ్యారు. మూడో రోజు రచ్చదగ్గర పొలడు, పిట్టోడు, ముసలయ్య మరో అయిదుగురు అదే ఈడు వాళ్ళు కూర్చొన్నారు.

అర్ధరాత్రయింది. ఏదీ ఒక కొలిక్కి రావటం లేదు. రచ్చకి ఎదురు యింట్లోంచి మల్లయ్య నీళ్ళకావిడితో బయటకొచ్చాడు. నీళ్ళకి రావంటోయ్ పిట్టయ్ మావో అన్నాడు. "అపరాత్రి అయిందా" అని పిట్టోడు అన్నాడు. "కాక నీకోసం కూకుంటదా' 'అంటూనే వెళ్ళాడు.

"యిట్టాసేత్తే ఎట్టావుంటదిరా పిట్టోడా" అని పొలడన్నాడు.

"ఎట్టాసేత్తే"

"మంచి నీళ్ళు తోడుకోవడంలా అపరేత్రి.... అట్టాగ".

పిట్టోడు పొలడి మాటల్ని కొట్టి పారెయ్యలేదు. దారి దొరికిందనుకొన్నాడు.

మాలామాదిగలకి మంచినీళ్ళ బావిలేదు. ఊరి మొత్తానికి వున్నది ఒకటే మంచినీళ్ళబావి. దాన్నే బొడ్డుబాయి అంటారు. అక్కడ తప్ప ఎన్నెల దిన్నిలో ఎక్కడ తవ్వినా సవ్వ నీళ్ళే. ఆ బావి గమిటి చెట్టుకు తూర్పున వుంది. మాలామాదిగలు తప్ప పూరంతా తాగటానికి ఆ నీళ్ళే వాడుతారు. మాలామాదిగలైతే బుంగలు పట్టుకొని బావి దూరంగా ని[illegible] అగ్ర కులాల పుణ్యాత్ములు వా[illegible] తోడుకునేటప్పుడు దయత[illegible] నీళ్ళ[illegible] పోస్తే తాగడానికి నీళ్ళు దొరుక[illegible] పోతే నీళ్ళు పోసినంత సేపు ఆ పుణ్యాత్ము[illegible] వాళ్ళు పొగుడుతూనే వుంటారు. ఆ పుణ్యాత్మ[illegible] ఈ అంటరాని వాళ్ళని తి[illegible]తూనే వుంటా[illegible] బుంగెడు నీళ్ళు కోసం పెద్ద క[illegible] ప్రతి ఉదయం బావి దగ్గర అ[illegible] బ్రతిమలాటలు, భంగపడ[illegible] టాలు, తిరస్కారాలు అంతా [illegible] నీళ్ళ[illegible] దప్పిక తీరటం కోసం.

ఒక్కోరోజు ఏ పుణ్యాత్[illegible] పనుల రోజుల్లో అయితే అ[illegible] తల[illegible] ఒక్కోసారి మిట్టమధ్యాహ్నం [illegible] పాదాలని కాలుస్తుంటే, పుణ్యాత్ముల [illegible] పోసే పుణ్యాత్ముల కోసం ఎ[illegible] పోవాల్సివుంటుంది. అదిగో ఆ [illegible] మనుషులు నీటి దొంగలౌతారు. అర్ధరాత్రి [illegible] మేలుకొని వుంటారు. దొంగల్లా బావి ద[illegible] చేరుతారు. దొంగల్లా నీళ్ళతో [illegible] ప్రాణాలే పోతాయని నీళ్ళ కావిడితో పరుగు తీస్తారు. ఆ పరుగులాటలో [illegible] బుంగలు పగలటాలూ మామూలే. ఈ నీళ్ళ దొం తనం పనుల రోజుల్లోనే జరు[illegible] నీళ్ళ[illegible] బావిదగ్గరే పడి గాపులు కాస్తు కూర్చు[illegible] రోజుల్లో కుదరదు. కూలిబతుకి[illegible] పండగ రోజులు.

"దొంగతనంగా మడవ[illegible]

"తప్పదొరో'

పిట్టోడికి నవ్వొచ్చింది. గొంతు తడ[illegible] దొంగతనం. గొంతు తడపటాని[illegible] దొంగత[illegible] అంటరానివాడు. వాడిమది [illegible] 'అంట' టానికి దొంగతనం. శా[illegible] దన్నా పేరు పెడుతుందా. సమాజం [illegible] కాకుండా యింకోలా ఆలోచిస్తు[illegible] నవ్వుకి అవేవీ తెలీవు. తెలి[illegible] పోరాటమే.

చీకటి రాత్రి. పారే కాలవ నీళ్ళ [illegible] యింకేది విన్పించడంలేదు [illegible] కొంటున్న శబ్దం పిట్టోడికి, పొల[illegible]కి ము[illegible] మల్లయ్యకి మాత్రమే విన్పిస్తుం[illegible]. మల్ల[illegible] దొంగగా గొప్ప పేరుంది. మాలామాది[illegible] పేరున్న దొంగలుంటారు. అదో [illegible] మహోన్నత సంస్కృతిలో. అచ్చిరెడ్డి మడవ దగ మల్లయ్యే వెళ్ళాడు.

మడవ దగ్గర వున్న పెద్ద జీతగాడు యింటికెళ్ళాడు. తిరిగి వాడొచ్చేది చుక్క పొడిచాకే. ఏది జరిగినా ఈలోపే జరగాల్సివుంది. అడుగులో అడుగు వేస్తూ అక్కడికి చేరాడు. మడవ దగ్గర పంటకాల్వ సుడులు ఆగిన దృశ్యం కన్పిస్తోంది. అక్కడిదాకా తూము నీళ్ళు వస్తాయి. అక్కడ నుంచి ఏ వైపు తెంచితే ఆ వైపు వెళ్తాయి. తక్కిన వైపు కట్ట పోస్తారు. కట్టనిలవటంకోసం తాటిబొంతలు కూడా తొక్కుతారు. మల్లయ్య అక్కడ నిలబడి పొలాలకేసి చూశాడు. యిక్కడ తెంచడం వరకూ యిబ్బంది లేదు. నీళ్ళు ఏవైపు పంపాలి. ఎటు పంపితే మాలాడి దిబ్బదిన్నికాలవకు అందుతాయి. సన్నరైతుల వైపు తెగ్గొడితే దగ్గర్లో అందుతాయి. అయితే అచ్చిరెడ్డి చేలు తడవటం యింకా పూర్తికాలేదు. ఈ రాత్రి సన్న రైతుల వైపు నీళ్ళు పారితే బోలెడు అనుమానాలొస్తాయి. పార పై భుజాన పెట్టుకొని పిట్టోడి దగ్గరకొచ్చాడు. పిట్టోడు, పొలడు తూము దగ్గరున్నారు. ముసలయ్య మాట కోసం చూస్తున్నారు. మల్లయ్య ఎత్తమంటే లాకులు ఎత్తటానికి సిద్ధంగా వున్నారు. మాలాడి దిబ్బ మొదట్లో మరో నలుగుర్ని వుంచారు. నీళ్ళని కయ్యలకి మరల్చటం అక్కడ వాళ్ళు చెయ్యాల్సివుంది. అసలు సమస్య ముందుంచాడు మల్లయ్య. అంతా తాటిచెట్టుక్రింద కూర్చొన్నారు. నీళ్ళు ఎటు పంపాలో అర్థం కావడం లేదు. పొలడు పైకిలేశాడు. పక్కనున్న కొత్తగా ఎదిగిన తాటి చెట్టు బారుకేసి వెళ్ళాడు. తాటి మట్టలు తీసి కాలిబందాం చేశాడు. మాటాపలుకూ లేకుండా వాళ్ళు కూర్చొన్న చెట్టెక్కాడు. కల్లు దుత్త దింపాడు. 'కల్లు దొంగ' పిట్టోడు నవ్వుతూ అన్నాడు. కల్లుతాగారు. మాలాడిదిబ్బకేసినడిచారు. దిబ్బంతా తిరిగారు. అంతా కలిసి మళ్ళీ మడవ దగ్గరకొచ్చారు. మల్లయ్య చేతిలో పారపిట్టోడు తీసుకొన్నాడు. సన్న రెడ్లవైపు తెంపాడు. పారతో తెంపినట్టు కాకుండా కట్ట తెగినట్టు కన్పించేలా చేశారు. కాలవలో నిలవ వున్న నీరంతా ఆదార్న పారింది. ఆ రోజుకు అది చాలనుకొన్నారు. రేపు రాత్రికి తెంచితే కొత్తగా తెంచినట్టువుండదు. అనుకొన్నట్టే జరిగింది. పెద్ద జీతగాణ్ణి తిట్టాడు అచ్చిరెడ్డి. సన్నరెడ్ల చేల దగ్గర గట్టు అట్టాగే వున్నాయి కాబట్టి కావాలని తెంపినట్టు అన్పించలేదు. నీళ్ళు మాత్రం ఆ దారి కాలవంతా నిండాయి.

మరునటి రోజు అనుకొన్నది అనుకొన్నట్టు చేశారు. అర్ధరాత్రి నుండి చుక్క పొడపుదాకి ఎంత నీరు పారుతుందో అంత నీరు పారేలా చేశారు. చీకటి రాత్రి. దొంగల జాము. నీరు కూడా దొంగలాగే దారి మళ్ళింది. దొంగలాగే మాలాడి దిబ్బ గొంతు తడిపింది.

తెల్లవారింది. మాలపల్లిలో, మాదిగపల్లిలో, వింత అనుభూతి. తెలిని భయం. అర్థంకాని ఆందోళన. తడిసిన దిబ్బను చూసుకొన్నప్పుడు ఆనందం. అయినా ఆనందం కూడా భయమే. ఆ అనుభవం కూడా ఆందోళనే. అయితే సాహసానికి భయంలేదు. ఆందోళనలేదు. వుంటే అది సాహసం కాదు. కాదు కాబట్టే పిట్టోడు, పొలడు, ముసలయ్య, మల్లయ్య మాలాడి దిబ్బ మీదే కూర్చొన్నారు. ఆ రోజంతా కూర్చొన్నారు. తడవాల్సినరెండు మూలలు ఎట్టా తడపాలనేది వాళ్ళ ముందున్న ఆలోచన. అప్పుడే అనుకోని సంఘటన జరిగింది.

అప్పుడు యిట్టా జరిగింది అంటే నమ్మలేం. సామాన్యులు అంత సాహసులంటే గొప్పతనం చచ్చినా ఒప్పుకోదు. అయినా కొన్ని అట్టా జరుగుతాయి. అందుకు గొప్పవాళ్ళు, వాళ్ళ గొప్పతనం చరిత్రని క్షమించాల్సివుంది. చరిత్రకి అరమరికలు లేవు.

ఊహించలేదు. సుభద్రలో అంత సాహసం వుందని. ఎన్నిలదిన్ని ఊహించలేదు. కన్న తండ్రే తన బిడ్డ అంత గట్టిదని అనుకోలేదు. మొండిదని మాత్రమే అనుకొన్నాడు.

మాలాడి దిబ్బ తడిసిన మూడో రోజు జరిగింది ఆ సంఘటన. అప్పుడు సన్న రైతుల కయ్యలు తడుస్తున్నాయి. సన్న రైతుల కయ్యలు తడిసేటప్పుడు మరో అర్థరాత్రి మాలాడి దిబ్బరెండో విడత తడిసింది. ఆ యేడుకు ఆ నీళ్ళు చాలనుకొన్నారు. మాలాడి దిబ్బ ఏతాం పట్టకుండానే ఎట్టా తడిసిందనేది అచ్చిరెడ్డి రచ్చలో చర్చయింది. మాలపల్లిలో మహా పిరికి గొడ్డు చంద్రాయిని గొడ్ల కొట్లో కట్టేసి చింత బరికెలు తీశారు. వాడు అంతా చెప్పాడు. అచ్చిరెడ్డి ఉగ్రుడైపోయాడు. మందిని మాలాడిదిబ్బ మీదికి దండెత్తించాడు. పిట్టోడ్ని, పొలడ్ని ఏరి పట్టుకొన్నట్టు కిందపడేసి కర్రల్తో కొట్టారు. అనుకోని సంఘటన కాకపోయినా అట్టా అనుకొని పద్ధతిలో జరుగుతుందనుకోలేదు. అంతా అయోమయంలో పడ్డారు. చెయ్యాలనుకొన్న దాడి చేసి అచ్చిరెడ్డి మనుషులు చక్కా వెళ్ళారు. పిట్టోడికి చెయ్యి విరిగింది. పొలడి నడుంమీద బలమైన దెబ్బే తగిలింది. మల్లయ్య తప్పుకొన్నాడు గాని ముసలయ్యకి దెబ్బ తగిలింది.

మాలామాదిగలు అవాక్కయి చూశారు. తేరుకోవడానికి పట్టిన సమయంలోనే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అంతా దెబ్బతిన్న పిట్టోడికేసి, పొలడి కేసి చూడలేకపోతున్నారు. పిట్టోడి చెయ్యి నెత్తురు కారుతోంది. పొలడి వీపు నెత్తురు కారుతోంది. మాలామాదిగల కళ్ళు కన్నీళ్ళు కారుస్తున్నాయి. ఆ నెత్తుటి మధ్య సుభద్ర వుంది. ఆ కన్నీటి మధ్య సుభద్ర వుంది. పక్కనే వున్న పార తీసుకొంది. అంతా చూస్తూనే వున్నారు. కోక బిగదీసి గోచి పెట్టింది. అంతా గుడ్లప్పగించి చూస్తున్నారు. పవిట వో తిప్పు తిప్పి దోపుకుంది. ఎండలో మెరిసే పచ్చని బంగారం తీగలా వుంది. కళ్ళు మండుతున్న కొలిమిలా వున్నాయి. పార తీసుకొని ముందుకు కదిలింది.

"యాడకే సుబద్రా"

ఆ గొంతు పిట్టోడిది మాత్రమే కాదు. బూదేవిది మాత్రమే కాదు. పొలడి దొక్కడిదీ కాదు. చాలా మంది అంటరాని వాళ్ళది. ఎన్నెలదిన్ని మాలా మాదిగలు ఒకే సారి కలిసి అన్న మాట "యాడికే సుభద్రా" అని.

సుభద్ర ఆగలేదు.

ఎవరి మాటకి ఎదురు చూడలేదు. అడుగులు కాదు అవి పరుగులే. కసి నిండిన పరుగులు. తెగించిన పరుగులు. ఎందుకు కదిలారో తెలీదు. ఎట్టా పరుగెత్తారో తెలీదు. పొలడు భార్య వెర్రిగా కేక పెట్టింది. "ఆగే సుబద్రా...... రాండే నా సవుతుల్లారా......ఆగే బిడ్డా......." వెర్రి పరుగు. బిడ్డకోసం తల్లి పరుగు. ఆ పరుగులో బూదేవి వుంది. ఆ తర్వాత ఎన్నెలదిన్ని మాలామాదిగ తల్లులు, బిడ్డలు......

"ఆగే సుబద్రా .... ఆగే సుబద్రా ....."

సుభద్ర ఆగింది. అచ్చిరెడ్డి మడవ దగ్గర. మడవ అంచున కాలు పెట్టింది. బలహీనమైన పసుపు కొమ్ము సుభద్ర. పనివాడు ఆదమర్చితే మంటల్లో వెంటనే కరిగిపోయే అతి సన్నని బంగారు తీగ సుభద్ర. .. నడుం వంచింది. పిచ్చి బలం. మడవ మీద బలంగా పారని దింపింది. మట్టి లాగి పక్కకు తోసింది. గండి పడ్డ నీళ్ళు. పార ఎత్తి అట్టాగే నిలబడింది. పారే నీటిపైని సూర్యుడి తళుకులు ఆ బంగారు ఒంటిమీద నాట్యం చేస్తుంటే హతాసులై చూస్తున్న అచ్చి రెడ్డి మనుషులకేసి కాళిలా చూస్తోంది. ఆ క్షణానికి అచ్చిరెడ్డి వచ్చాడు.

ఈ వైపు మాలామాదిగలు. ఆ వైపు రెడ్లు. మధ్యలో అచ్చిరెడ్డి చేలో పన్జేస్తున్న యితర కులాలవాళ్ళు. వాళ్ళలో చాకళ్ళు , మంగళ్ళు , కుమ్మర్లు చూస్తున్నారు.

"దేవతెలిసిందే సుబ్బప్పా"

చాకలి వెంకాయి అట్టాగే చూస్తూ అంది.

"సుభద్ర ఈమేనా......."

కాపరానికి కొత్తగా వచ్చిన కుమ్మరోళ్ళ కోడలు వెంకాయిని అడిగింది.

"ఆ బిడ్డే. బంగారం... గడపదాటి ఎరుగదు. మాల్దై. మారాజు బిడ్డలా పెంచేడు పిట్టోడు. మొగుడు ఆటలెల్లడం. దేశాలు పట్టి ఆటల్లాడతా పోయేడు."

"యదవ కాని ఎదవ. ఎట్టా పొయ్యేడు."

"దాని బతుకు అట్టా కాలింది. బిడ్డకోసమే బయ్యారపోళ్ళ కోడలా అది సేలగట్ల తొక్కింది."

సూర్యుడు నడినెత్తిన లేడు సుభద్ర సూటిగా చూస్తున్న కళ్ళల్లో దాక్కొన్నాడు.

దృశ్యం ఆందోళనగా వుంది.

దృశ్యం గుండెల్ని తన్నుతోంది. ఏదో ఒకటి మాదిమసి కావటానికి సిద్ధమౌతున్నట్టు ఊహించని విచిత్రమైన అనుభవం. దాన్ని ఎట్టా అర్థం చేసుకోవాలో రెడ్లకి తెలీటంలేదు. ఎట్టా ముగుస్తుందో మాలామాదిగలు పట్టించుకోవటం లేదు.

వాళ్ళు చూస్తున్నదల్లా ఒక్కటే.

ఓ ఆడకూతురు, అందులో మాలది నీళ్ళకాల్వ తెంచి పార ఎత్తి నిలబడ్డది. దమ్ముంటే తనని కదిలించమని సవాల్ విసురుతోంది.

"పిల్లకి పూనకం పట్టింది."

రెడ్లలో చుక్కరెడ్డి అన్నాడు. అచ్చిరెడ్డి పక్కనే వున్నాడు. చుక్కరెడ్డి అంతటితో ఆగలేదు. చుక్కరెడ్డికి గట్టి నమ్మకం దేవతలు పట్టినవాళ్ళే యిట్టా చెయ్యగలరని.

"జాతర్లోకూడా అంతే. ఈ పిల్ల ఒల్లు పొంగుద్ది. పాప ఆడిదు నోరెత్తి పలకదు."

అచ్చిరెడ్డి వింటూనే వున్నాడు. వింటూనే సుభద్ర కేసి చూశాడు. నిజమే పాప కొట్టడంలేదు. చూపు మరల్చడం లేదు. ఎత్తిన పార దించడం లేదు. పెట్టిన పాదం వెనక్కి తియ్యటంలేదు. నీళ్ళు పాదాల్ని చుట్టివెళ్తున్నాయి. అట్టాగే చూశాడు. ఒంట్లో ఎందుకో తెలీదు. చిన్న ఖుషరం మొదలైంది. చుక్కరెడ్డి మాట్లాడుతూనే వున్నాడు. నిజానికి చుక్కరెడ్డికి సుభద్ర సుభద్రగా కన్పించటం లేదు. ఆ పిల్లని అమ్మతల్లి ఆవరించింది. అమ్మతల్లే అట్టా చేస్తుంది.

పల్లెనమ్మకం విచిత్రమైంది. వాటికి కారణాలు దొరకవు. ప్రతి అద్భుతం వాళ్ళు దేవుళ్లలో, దేవతల్లో, దయ్యాల్లో చూస్తారు. కాబట్టే ఈ పల్లె జీవనంలో అన్ని గ్రామ దేవతలు కాపురం చేస్తున్నారు. మనుషులైతే అట్టా చెయ్యరని వాళ్ళ నమ్మకం. పోలేరమ్మ, అంకానమ్మ, ముంగమారమ్మ అట్టా వందలాది అమ్మదేవతలున్నారు. పార్వతి అచ్చమైన అంటరాని దేవత. మాలాళ్ళు పారాతమ్మ అని ముద్దుగా పిల్చుకొంటారు. నిజంగా యిప్పుడు యిక్కడ సుభద్ర అట్టాగే నేలకొరిగితే సుభద్ర దేవతే అవుతుంది. పారోతమ్మ తోబుట్టువో, మేనకోడలో అవుతుంది. అక్కడే ఓ రాయి మొలుస్తుంది. సోది చెప్పే ఎంకటలచ్చిమికి పూనకం వస్తుంది. ఆ పూనకంలో సుభద్ర తనకి గుడి లేదురా అచ్చిగా అంటుంది. అచ్చిరెడ్డి గుడి కట్టిస్తానంటాడు. ఉమ్మి భూమ్మీద వేసి అది ఆరేలోపు కట్టమంటుంది. అది సాధ్యం కాదు. అక్కడ గుడి ఏర్పడదు. కాని జాతర జరుగుతుంది. సుభద్ర నీళ్ళతల్లి కావచ్చు. మడవమ్మ కావచ్చు. పాలాలమ్మ కావచ్చు, చేలమ్మ కావచ్చు కాకపోతే సుభద్రమ్మే కావచ్చు. విచిత్రమేమిటంటే సుభద్రకోపానికి అచ్చిరెడ్డి కుటుంబం గురికాకుండా ప్రతి ఏటా ఈ జాతర అచ్చిరెడ్డే చెయ్యొచ్చు. పసుపు కుంకుమ పిట్టోడి యింటినుండి ప్రతి ఏడూ ఎల్లన్న యింటికొస్తే, ఎల్లన్న వంశం వాళ్ళు జాతర రోజు తీసుక రావచ్చు. అట్టా జరగొచ్చు. జరగే అవకాశం వుంది.

సుభద్ర నీళ్ళ కాలువ గండి కొట్టింది. పార ఎత్తి నిలబడింది. సుభద్ర మాలల ఆడపడుచు. అంటరాని కులంలో పుట్టింది. మాలదిగానో, అంటరానిదిగానో అయితే అంత సాహసం చెయ్యదు. పిట్టోడిలా, పోలడిలా రాత్రి దొంగతనం చేసేది. మల్లయ్యలా అర్ధరాత్రి బావినీళ్ళు దొంగతనంగా తోడేది. కాని పట్టపగలు, అందరి రెడ్ల ముందు అంత తెగించి అట్టా చెయ్యదు. కాబట్టి సుభద్రని దేవతే ఆక్రమించింది. జాతరలో సుభద్రకి పూనకం వస్తుంది. కాబట్టి నిజంగా దేవతే ఆమెలో జొరబడింది. చుక్కరెడ్డి దాన్ని నమ్ముతాడు. లేదు నేను సుభద్రగానే ఈ పని చేశాను అని సుభద్ర గట్టిగా అరచి చెప్పినా చుక్కరెడ్డి నమ్మడు. చాకలి వెంకాయికి అసలే సుభద్రంటే అమిత ప్రేమ. ఆమె యాపమంటే అమిత యిష్టం. సుభద్ర చిన్న పిల్లగా వున్నప్పుడు చిన్నమ్మి బిడ్డని సంకనెత్తుకొని చాకిరేవుకెళ్ళింది. బిడ్డని యిసకలో దింపి బట్టలు తపిపి ఒడ్డున వేస్తోంది. బిడ్డ యిసకలో బంతాడుతుంటే చూసింది వెంకాయి. బంగారం తాడాడినట్టనిపించింది. చూసన్నా వూరుకోలేకపోయింది. అటూ యిటూ చూసింది. రేవులో మనుషుల్లేరు. పిల్లనెత్తుకొంది. మళ్ళీ చూసింది. మాలపిల్ల నెత్తుకుంటే మాటపడాల్సి వస్తుంది. ఎవ్వరూ చూడటం లేదనిపించింది. బిడ్డని ముద్దాడింది. నీళ్ళల్లో గుడ్డలు తడుపుతూ చిన్నమ్మి చూస్తూనే వుంది. వెంకాయి బిడ్డనెత్తుకొని చెట్టుచాటుకుపోయింది. ఎందుకెళ్ళిందో అర్థంకాని చిన్నమ్మి చెట్టు దగ్గరకి వచ్చి తొంగి చూసి ఆశ్చర్యపోయింది. బిడ్డకి రొమ్మిచ్చి పాలుతాపుతోంది వెంకాయి.

"పాలిత్తున్నా"

చిన్నమ్మి చుట్టుపట్లా చూస్తూ నిల్చుంది. అట్టా మాలపిల్లని వళ్ళో కూర్చోపెట్టుకొని పాలివ్వటం ఎవరన్నా చూస్తే వూరికనే పోదు. బిడ్డ తాగినంత సేపు తాగి రొమ్ము పక్కకు నెట్టి నోట్లో నాలుక అడ్డం పెట్టి "ట్టా" అని అంది. వెంకాయి ఎంత మురిసిపోయిందో. ఆ పిల్ల కళ్ళలోకి చూస్తూ ఈ కళ్ళు ఈ పిల్లకి ఎట్టా వచ్చాయే సిన్నే అని ఎన్నిసార్లు అందో. ఆ బిడ్డే గా ఈ సుభద్ర. 'ట్టే' అంటో ఎంత వెర్రి నవ్వు నవ్వింది. ఆ రోజు గజ్జెల కాళ్ళతో కడుపులో ఎంతకుమ్ము కుమ్మింది. అట్టా మాలింట పుట్టి అచ్చిరెడ్డి మడవ మీద కాలెట్టి నిలబడ్డ ఈ మనిషి మనిషి మాత్రం కాదు. కానే కాదు.

"అది దేవత బిడ్డరా .. అ[illegible] సేపువుంటాది.. దింపద్రా పాపని".

వెంకాయి పరుగెత్తింది సుభద్రకేసి [illegible] కొత్త కోడలు మాత్రం సుభద్ర [illegible] చూస్తోంది.

వెంకాయి మాటా విన్నాడు అచ్చిరెడ్డి వెన తగ్గాడు. అక్కడ యింక వుండకూడదని [illegible] చుక్కరెడ్డి మాటలు ఆపలేదు. [illegible] వున్నాడు. అప్పుడే కాదు వూళ్ళోకి వచ్చాక కూ[illegible] మాట్లాడుతూనే వున్నాడు. చుక్కరెడ్డి [illegible] అన్నాడని యిళ్ళిళ్ళూ తిరిగి వెంకాయి [illegible] వుంది. అచ్చిరెడ్డి భార్య వెంకాయిని [illegible] జరిగిందంతా చెప్పమంది. చుక్కిరెడ్డి [illegible] సుభద్రలోకి దేవతే జొరబడ్డది సుభద్ర మాలి పుట్టినా పెరిగిన పద్ధతే వేరు [illegible] ఎప్పుడూ మందిలోకి రాని సుభద్ర ఆ [illegible] చేసిందంటే అదంతా దేవత పనే [illegible] పనే. చుక్కి రెడ్డిని పూర్తిగా న[illegible] యింకొన్త కథ కలిపింది. అచ్చిరెడ్డి భా[illegible] అప్రయత్నంగానే చేతులెత్తి మొక్కింది.

విచిత్రమేమిటంటే మూడో రోజు అచ్చి[illegible] మాలచ్చమ్మ చెట్టు దగ్గర సద్ది పెట్టారు [illegible] మాలామాదిగలు తిన్నారు. తిన్నాక [illegible] సద్ది తిన్న వాళ్ళని పొలిమేర దాకా [illegible] యిప్పుడు బాడవలో పారే నీళ్ళ [illegible] పారటం మొదలెట్టాయి. అక్కడ [illegible] మాలాడి దిబ్బ తడవటం మళ్ళీ మొదలైంది [illegible] గడిచి పోతున్నాయి. ఎవరేమనుకున్నా [illegible] పుట్టినా సుభద్ర మామూలు మనిషే. చాల మామూలు మనిషే. శివయ్య కోసం [illegible] ఎల్లన్న కోసం ఎదురుచూసే [illegible]

అంతాగతం. దాన్నిముందే [illegible] పిట్టోడు, ఎంకటనర్సు, పోలడు వాళ్ళ [illegible] తిరిగి తిరిగి సుభద్ర దగ్గర ఆగుతుంది [illegible] వున్నాడో అనే నిరాశతో ఆగుతుంది [illegible] నాలుగు తిట్టిందాకా. సంక్రాంతి రోజు [illegible] మంటల దగ్గర్నుంచి లేవరు. ఎండాక[illegible] మాట్లాడుకుంటూ అట్టాగే రచ్చదగ్గరే [illegible] టాడు. ఏదో జామున "ఎదవనా[illegible] లెగ్గొట్ట కూడదా" అంటో పోలడు [illegible] దులుపుకొంటూ లేస్తాడు. అట్టా సాగిపోతుంది వాళ్ళ బతుకు ఎన్నిల దిన్నిలో. వాళ్ళకి [illegible] ఒక్కోసారి వింతగా వుంటుంది ఒక్కోసా[illegible] "సత్తే ఈడ్నే సావాల" అనేంత [illegible] ఒక్కోసారి "యదవ్వూరు యింకేదైనా వుంటే బాగుండేది" అనేంత విసుగ్గా వుంటుంది [illegible]

ఎట్టాగో గడిచింది. ఈ రోజు యిట్టా గడుస్తోంది. రేపు తమకంటూ ఏదీ లేదు.

సుభద్రకి అట్టా నిరాశలేదు. ఉన్నదంతా ఆశే. పొద్దున్న లేస్తుంది. మాలాడి దిబ్బకేసి వెళ్తుంది. రోజంతా అక్కడే కయ్యల్లో గడ్డ కొడుతూనో, కలుపుతీస్తూనే ఏదో ఒకటి చేస్తూనే వుంటుంది. తన కయ్యకి పక్కనే పిట్టోడి కయ్య బూదేవి కయ్యా వున్నాయి. మూడిటినీ కలిపే పండిస్తున్నారు. వరి నాటినా, లేదా పండినా, గోగులు ఎక్కొచ్చినా అంతా ఆ భూమే. మూడు కయ్యలు కలిసినా ఎకరాకి యింకొరెండు సెంట్లు కొరవే. పిట్టోడు వద్దన్నా వినదు. నీ చాకిరి మేము చూడలేమే చిట్టితల్లీ అన్నా పట్టించుకోదు. యిప్పుడు తాను చిట్టితల్లికాదు. కళ్ళముందు శివయ్య వున్నాడు. కనిపించని ఎల్లన్న మనసులో వున్నాడు. తనకితాను ఓ గీత గీసుకొంది. ఆ గీతలోనే తిరగాడుతుంది. ఆ గీతకి పల్లె మరో అర్థం చెప్పుకొంది.

ఆ గీతలోనే తిరిగింది. చాలా ఏళ్ళు. తల అక్కడక్కడా తెల్లపడుతోంది.

బాలనరువున్నడు పిట్టోడు. చిన్నమ్మికి నవ్వొచ్చింది. పిట్టోడికి సుభద్ర యింకా చిన్నపిల్లే. కాలి చెప్పు మర్చి మాలాడి దిబ్బకెళ్తే, ఆ చెప్పులు తీసుకొని పరుగెత్తి బిడ్డ కాలికి తొడిగి గాని యింటికి రాడు. అప్పుడు గాని తినడు. ఆస్తులు లేని చోట ఆప్యాయతలే ఆస్తులు. ప్రేమలే జీవితాలు. ఈ పేదాళ్ళు ఎంత గొప్ప ప్రేమికులు. వాళ్ళు మనిషిని ఎందుకట్టా ప్రేమిస్తారు. అట్టా చెయ్యటం కన్నా గొప్ప విలువ ఏది వుంది ప్రపంచంలో. ప్రవక్తలు విలువల్ని బోధిస్తారు. పేదలు విలువలతో జీవిస్తారు.

ఓసారి ఎల్లన్న కబురు మా సీలుకు వలస కూలీలు వస్తే వాళ్ళ ద్వారా తెలుసుకొంది. ఆ తెలుసుకోవటం కూడా తమాషాగే జరిగింది. కోతల్లో కూలీలు పాటపాడారు.

సూబద్రయినవే
సూరుకింద నీరు సిట్టేలికతాగే ॥సూ॥
సూబద్రయినవే
మబ్బులేని సోట వానెట్టకురిసే ॥సూ॥
సూబద్రయినావే
వానా కురవక పోతే వాగెట్టనిండె ॥సూ॥
సూబద్రయినావే
వాగు నిండకపోతే సేనెట్టు తడిసె ॥సూ॥
సూబద్రయినావే
సేను తడవకపోతే నాటెట్ట ఏసె ॥సూ॥
సూబద్రయినావే
నాటు యెయ్యక పోతే కంకెట్ట వచ్చె ॥సూ॥
సూబద్రయినావే
కంకె కొట్టకపోతే గింజెట్టరాలె ॥సూ॥
సూబద్రయినావే
గింజారాలకపోతే గాదెట్టా నిండే ॥సూ॥
సూబద్రయినావే
గాదె నిండకపోతే నామెట్టా తీరే ॥సూ॥
సూబద్రయినావే
నామూ తీరిపోయే ఆకాలి మిగిలే ॥సూ॥
సూబద్రయినావే
అరు కాలము పంట అయ్యలకి కొలతే ॥సూ॥
సూబద్రయినావే
సూరు కిందా నీరు సిట్టెలికతాగే ॥సూ॥

కూలీలు పాడే ఆ పాటంతా విన్నది. ఆ పాట తన పేరుతో మొదలౌతుంది. వంతలో తన పేరే వుంది. పాడే పిల్ల గొంతు కూడా బాగుంది. వరస ముగింపులో ఆ పిల్ల రాగం విరుపు అచ్చు ఎల్లన్న విరిసినట్టేవుంది.

ఆ పాట ఎల్లన్నే అల్లాడు.

ఆపాట కట్టి ఆ పిల్ల వుండే వూళ్ళో ఎల్లన్నే పాడాడు. చాలా సార్లు పాడి వుంటాడు. అట్టా జరగకపోతే ఆ విరుపురాదు. ఈ కూలిలు ఉత్తరాది నుండి వచ్చారని మాత్రమే తెలుసు. నెల్లూరు ప్రాంతానికి గుంటూరు, క్రిష్ణ ప్రాంతమంతా ఉత్తరాది కిందే లెక్క. ఉత్తరాదిలో ఏవూరు వీళ్ళది. బూదేవితో తన అనుమానం చెప్పింది. బూదేవికూడా ఆ పాట విన్నది. తన పక్కన పన్లో వున్న పోలడి భార్య కూడా విన్నది. యిద్దరికీ సుభద్ర పేరు ఆ పాటలో వుండటం ఆలోచన లేవకపోలేదు. సుభద్ర చెప్పడంతో బూదేవికి గట్టి నమ్మకమే కుదిరింది. రాత్రికి వాళ్ళని కలవాలనుకొంది. సుభద్ర కూడా వాళ్ళ దగ్గరికి వస్తానంది.

ఉత్తరాది కూలీలు రెడ్డేనాది గుట్టమీద వుంటున్నారు. రెడ్డేనాది గుట్ట పొలాల మధ్య వుంది. అక్కడ యానదుల కుటుంబం ఒక్కటే వుంటుంది. రెడ్డే నాది చాకిచర్ల నుండి వచ్చాడు. అక్కడ వాళ్ళ అయ్య, తాత రెడ్డిని కనిపెట్టుకొని వాళ్ళ వాముల్లోనే కాపురం పెట్టారు. ఎన్నేళ్ళ క్రితం పెట్టారో తెలీదు. వాళ్ళ యింటిపేరు మర్చిపొయ్యారు. రెడ్డేనాదులు పెద్దకొడుకు ఎన్నిలదిన్నొచ్చాడు. రెడ్డి చేల కాపలా కాస్తూ గుట్టమీదే వుండిపోయాడు. రెడ్డి యానాది మగాడు, ఆడది వాళ్ళ యిద్దరు పిల్లలు. గుట్ట చాలా పెద్దది. కోతల కాలం వలస వచ్చిన కూలీలు అక్కడే వుంటారు. అక్కడికి బయల్దేరారు. మాదిగ పల్లె మీదుగా వెళ్తుంటే పోలడు, పోలడు భార్య తోడుగా బయల్దేరారు.

నడుస్తూ పైకి చూసింది సుభద్ర.

జిలుగు చుక్కలు. లేత వెన్నెల. నెలసొన అనాచ్చు. కోసి భూమ్మీద పరచిన వరి బోదెల పైన మెరవనా వద్దా అన్నట్టున్న తెలి లేత నెల వెన్నెల. అట్టా పరవకుండా ఖాళీగా వున్న వరి కయ్యల్లో బాతుల వాళ్ళు మల్లోలిన బాతుల గుంపుల గొంతుల శబ్దాలు. ఎంతో వింతగా విన్పిస్తాయి అవి. ఆరితేరిన గాయకులు అనేకమంది ఒకేసారి వంత పాడినట్టు. చెప్పా పెట్టకుండా ఆగిపోతాయి. విచిత్రమైన నిశ్శబ్దం. మళ్ళీ మొదలు. ఒకేసారి కలిసికట్టుగా.

అట్టాంటప్పుడు ఆగి వినేవాడు ఎల్లన్న. ఎందుకంత యిష్టంగా వాటి గొంతులు వినేవాడో అర్థంకాదు. కోతల ముగింపు రోజుల్లో బాతుల గుంపు రాక ఎల్లన్నని ఎంత సంబరపరుస్తుందో అనుకొంటే విచిత్రంగా వుంటుంది. అదీ లేత వెన్నెల్లో. అట్టాంటి సందర్భాన్ని ఎల్లన్న సక్కటి ఎన్నెల అనేవాడు. ఒక్కోసారి సలవాయి ఎన్నెల అనేవాడు. సక్కటి ఎన్నెలకి సలవాయి ఎన్నెలకి తేడా తెలీదు సుభద్రకి. కాకపోతే తనవాడు అట్టా అనేవాడు. వాడు పక్కనున్నప్పుడు వాటి ప్రత్యేకత కోసం వెతకలేదు.

కాని యిప్పుడు వెతుకుతోంది. నెలవంక పొడిచినప్పుడు, జిలుగు చుక్కలు మెరుస్తున్నప్పుడు, బాతుల గుంపులు రెక్కలు ఆడిస్తో అరుస్తున్నప్పుడు, ఈ మట్టి నేలమీద, ఈ గట్ల చేలమధ్య, ఎండీ ఎండకుండా వుండే పంటకాల్వల అంచున సక్కటి ఎన్నెల. ఎట్టా వుంటుంది అది. సలవాయి ఎన్నెల ఎందుకౌతుంది అది. ఎంత వెతికినా తన వెతుకులాట ఉట్టిదే అవుతోంది. వాడు అట్టాగే చేశాడు. ఎన్నెల దిన్నిలో ఎన్నెలంతా గూడేసి తోడుకొని వుట్టి దిన్ననే యిక్కడ వదిలేసి వెళ్ళాడు. కుళ్ళుమోతు.

ఎన్నెలకి ఎన్ని పేర్లు పెట్టాడు. ఒకటా రెండా. లేతెన్నెల, నిండెన్నెల, పండెన్నెల, పిండెన్నల, అట్టా ఎన్ని పేర్లు. నవ్వొస్తుంది ఒక్కోసారి. ఎంత చితనాపి పేరు పెట్టి నవ్వేవాడు. యిప్పుడు యిక్కడ తనకి ఏ వెన్నెలా కన్పించడం లేదు. అంతా చీకు చీకటి. కాటుక పొగ. కాకపోతే వాడు అల్లిన పాటల మాటలు మాత్రం ముందు నిలుస్తాయి. ఎట్టా అల్లాడు వాడు. తన మీద. అనుకొంటే ఒళ్ళు పొంగుతుంది. ఎదిగిన బిడ్డ తల్లిననే మాటే మర్చి పోతుంది. అంతా దొంగెన్నెల. పాడాలనుంది. తన వెనుక నడుస్తున్న యిద్దరు ఆడాళ్ళు విన్నా, ముందు నడుస్తున్న పోలాయి మామ విన్నా పెదాల్ని ఆ పదాలు కదుపుతున్నాయి. గుండె లోతుల్లోంచి ఓ మూగ స్వరం మొదలౌతోంది. కాని ఆ స్వరం తాను మాత్రమే వింటోంది. పాడుతోంది తానుకాదు. వాడు. ఎల్లన్న. ఎల్లడు. గుండె గుప్పిట్లో పెట్టుకొన్నవాడు. ఎన్నెట్లో తన బొమ్మని తన యిష్టమొచ్చినట్టు గీసినవాడు. ఎట్టా అన్నాడు వాడు.

మిన్నూ పానుపు మీద
దూదీ దుప్పటి పైన
సుక్కాల పూల గుత్తి సూబద్రా
నువ్వు పచ్చి పగడానివే సూబద్రా

మిన్ను పానుపు, దూది దుప్పటి, సుక్కల పూలగుత్తి. ఏది ఎట్టా వుంటుంది. ఇది యిందుకన్నానని చెప్పిచస్తేగా. పచ్చిపగడం. ఎట్టా కన్పించింది అప్పుడు వాడికి తను. ఏడ్పు ఆగడం

లేదు. ఎందుకిట్టా చేశాడు యిప్పుడు.

పెళ్ళికి ముందు చుక్కల ముగ్గు కర్ర అంటో పాడినప్పుడు. దొంగలా వాడి దగ్గరకి చేరి, అయ్య అలిగినా, అమ్మ తిట్టినా నీదే తప్పంతా అంటో వాడి గుండెల్లో దాగి వాడి పాటకి ముగింపు చెప్పినప్పుడు. ఎందుకంత కలవరించాడు అప్పుడు. ఆ కలవరింత అంతా అబద్ధమని ఎట్టాకొట్టి పారేస్తుంది తాను. అబద్ధమైతే అట్టా ఎందుకుంటుంది. రెడ్డేనాది దిబ్బ దగ్గరౌతుంటే ఏది గుర్తొస్తుంది తనకి. ఆ దిబ్బ పక్క తాటి బారు అంచున వాడు ఎన్నో పేర్లతో పిలిచే ఎన్నెల వానలో తడుస్తో, “వొరదే” అని రెడ్డేనాది పంటకాపలా కాస్తోకేక వేస్తే కంటపడకుండా పరుగెత్తడం ఎన్నిసార్లు జరిగింది. సిగ్గులేని రోజులు. అయినా ఎంత మంచి రోజులు. అవి ముమ్మాటికీ అబద్ధాలు కావు. ఏటిపైన మెరిసే వెన్నెల. ఆ మెరుపుల్లో చేసిన చలి స్నానాలు. మరీ లజ్జ లేకుండా పోయిందే దీనికి అని అమ్మ తిట్టినా అవి తిట్లుగా అన్పించిందా అప్పుడు. ఆ స్నానాలు అబద్ధాలు కాదు. ఆ తిట్లు అబద్ధాలు కాదు. తన కోసం ఎదురు చూస్తో, నిద్రకి దూరంగా గడిపి నువ్వు వత్తావని రాత్రంతా నిద్రపోలా అని వాడంటే వాడి కళ్ళల్లో ఎర్రజీర చూసి ఎంత జాలి పుట్టేది తనకి. అప్పుడే కదూ వాడు బజార్లో నిలబడి అట్టా చూస్తే తెగించి వాడి చెయ్యి పట్టి వాడ్ని యింట్లోకి లాగింది. అప్పుడే కదూ అయ్య చూసింది. అలిగి కూడు తినకుండా కూర్చొంది. కోళ్ళదిన్ని పెళ్ళికొడుకును వెతికింది. తెగేసి చెప్పాక. ఎల్లడ్ని తప్ప యింకొడ్ని చేసుకోనని చెప్పాక ఎంత గొప్పగా చేశాడు తమ పెళ్ళి. అదంతా అబద్ధం ఎట్టా అవుతుంది. వాడు అబద్ధం కాదు. వాడితో పెళ్ళి అబద్ధం కాదు. ఎన్నెల, ఏరూ, పదాలు పరుగులాటలు ఏవీ అబద్ధం కాదు. కానప్పుడు, ఏదీ అబద్ధం కానప్పుడు ఎందుకిట్టా విసిరేసి పోయినట్టు.

కళ్ళ నీళ్ళు కళ్ళల్లో దాగటం లేదు. గుండెకోత గుండెల్లో దాగటం లేదు. అక్కడే కూర్చోవాలనుంది. వెక్కి వెక్కి ఏడ్వాలనుంది. ఈ ముగ్గురూ లేక పోతే గొంతెత్తి అరవాలనుంది. యిప్పుడే రావాలా ఈ జిలుగు చుక్కల వెన్నెల. గాయంలా వెన్నాడుతున్న జ్ఞాపకం. తమాయించుకొంది. పైటతో కళ్ళు తుడుచుకుంది.

రెడ్డేనాది ఎప్పట్నుంచి చూస్తున్నాడో “ఏందమ్మో యెట్టొచ్చేరు” అని పలకరించేడు. వలస కూలీల్ని కలుద్దామని అని పోలడు చెప్పాడు. అప్పుడే అన్నాలు తిన్నట్టుంది. ఆడాళ్ళంతా గుంపుగా కూర్చొన్నారు. మగాళ్ళు యిసకమీద చాపలు పర్చుకొని పడుకొని వున్నారు. వచ్చిన వాళ్ళని చూసి వాళ్ళు పైకి లేచారు. ఆడాళ్ళు తలెత్తి చూశారు ఎన్నెట్లో సుభద్ర వాళ్ళకి వింత అనుభూతినిచ్చింది. కూర్చోమంటూ ఆప్యాయంగా పిలిచారు. సుభద్ర ఆ పిల్ల పక్కే కూర్చొంది.

“కోతకోత్తూ పాడావే. ఆ పాట యినాల” అంది.

ఆ పిల్ల సిగ్గు పడింది. “పాడే” అని ఆడాళ్ళ వంతపలికేరు. పిల్ల గొంతెత్తింది. పాట మొదలైంది. రెండు మూడు చరణాలు మళ్ళీ మళ్ళీ పాడించుకొంది.

“యాడ నేర్చావ్”

“మాలబైరాగి నేర్పాడు”

“యీ పాటొక్కటేనా”

“శానా నేర్పాడు”

“మిన్నూ పానుపుమీద......”

సుభద్ర మొదటి పాదం అందుకొందో లేదో ఆ పిల్ల పాడటం మొదలెట్టింది. దూదీ దుప్పటిపైన అంటో పాటంతా పాడింది.

తాను అనుకొన్నది నిజమైంది. ఎల్లన్నే. తన ఎల్లడే. కాని ఆ పిల్ల మాలబైరాగి అంది.

“ఎవరు నేర్పారన్నావు”

“మాలబైరాగి”

“ఎల్లన్న కాదూ....”

“ఎల్లన్నా!”

“అదే.... ఆ ఎల్లడు పాటెల్లడు”

“ఎల్లన్నెవురో తెలవదు”

సుభద్ర నీరసంగా చూసింది. ఆ పిల్లకి ఎట్టా చెప్పాలో అర్థం కాలేదు. ఎట్టా ఆ పిల్లనుంచి తెలుసుకోవాలో అర్థం కాలేదు. తలదించుకొంది. బొట్లు రాలిపడ్తున్నాయి. అప్పటిదాకా తదేకంగా సుభద్రనే చూస్తున్న ఆ పిల్ల అయ్య ముందుకొచ్చాడు. పేరు సినసుబ్బన్న అని చెప్పాడు. ఆటలాడతానన్నాడు. బలరాముడి పాత్రకి పెట్టింది పేరన్నాడు. ఆ వేషం తప్ప మరో వేషం కట్టనని కూడా గర్వంగా చెప్పుకొన్నాడు. ఆ పిల్ల పేరు చెప్పాడు. ఆ పిల్ల పేరు చెప్పాక బలరాముడి వేషంమీద అతనికెంత మోజో అర్థమైంది. ఆ పిల్ల పేరు శశిరేఖ.

ఆ పేరు పలకటం కూడా అచ్చు బలరాముడు పలికినట్టే పలికాడు. సుభద్ర పేరు నాగన్న అట్టాగే పిల్చేవాడు. మాలవీధి భాగవతుల్లో యిదో వింతైన అంశం. వీధి భాగవతాలు ప్రదర్శించే ప్రత్యేక తెగ అంటూ ఈ కులంలో లేదు. ఎవరైనా నేర్చుకొంటారు. అయితే ఆ యింటి ఆడబిడ్డ పుడితే ఈ యింటి నాన్నో, తాతో, మేనమామలో ఎవరో ఒకరు ఆటగాడైతే ఆ బిడ్డకి పౌరాణిక పేరు పెడతారు. పలకటం కూడా చాలా స్వచ్ఛంగా పలుకుతారు. బూదేవిని పలికినట్టు లచ్చిందేవిని పలికినట్టు లేకుండా సుభద్ర, శశిరేఖ, ప్రభావతి అట్టా స్పష్టంగాద పలుకుతారు.

ఆ పిల్లపేరు చెప్పాక ఆ పిల్లకేసి చూసింది సుభద్ర.

శశిరేఖ! అట్టా అని ఎందుకు పలికిందో తెలీదు. పలికింది. ఆ పిల్ల తలెత్తి చూసింది. కాస్త దూరంలో వున్న దిండిగయిత్తుల సవురు దీపం ఎత్తిపట్టి చూసింది. కుళ్లు పుట్టింది. లేతెన్నెల్లో అంతస్పష్టంగా కన్పించలేదు ముందు. కాని ఈ పిల్లతీరు వేరుగా వుంది. పిల్ల అంత ఎరుపు కాదు. అంత నలుపు [illegible] కన్ను వడుపు. నవ్వొచ్చింది బూదే[illegible]కి. [illegible] వెతుక్కుంటూ వచ్చినప్పుడు సుభద్ర అ[illegible] చూసింది. తనకి తెలియకుండ నే కంటి కాటుక [illegible] అంచున తీసి ఆ పిల్ల బుగ్గమీద చుక్కె[illegible] [illegible] ఆ పిల్ల బిత్తరపోయింది.

సినసుబ్బన్న చెప్పటం మొదలెట్టాక [illegible] పిల్లలకి పాట నేర్పే మనిషిని చూశాడు [illegible] ఎల్లన్నని అట్టా చూశాడు. గొంతు గొప్పగా వు[illegible] దగ్గరకెళ్లాడు. చెంచు నాటకంలో కీర్తన [illegible] వున్నాడు. గడ్డం పెరిగింది. అక్క [illegible] గుడ్లు విశాలంగా వున్నాయి. ముక్కు [illegible] చక్కగా వుంది. నవ్వినప్పుడు అ[illegible] వున్నా[illegible]

“ఏ వూరు బైరాగి”

అతను ఆశ్చర్యంగా చూశాడు. తన మాటలు అ[illegible] ఎందుకు ఆశ్చర్యపరచాయో తెలీ[illegible] [illegible] వెతుక్కొన్నట్టు చూశాడు. తనని కొత్తగా [illegible] చూశాడు. ఊరు చెప్పలా.

“పేరేంటి”

“బైరాగి...... మాలబైరాగి”

నవ్వుతూ అన్నాడు. ఎందుకు న[illegible] కా[illegible] కాని మళ్లీ నవ్వితే బాగుండునని [illegible] కూటిమూట విప్పి ముందుంచాడు [illegible] యింటికి పోదామంటే మూర[illegible] వచ్చాడు. మాలపల్లికి ఆట నేర్పా[illegible] అ[illegible] ఆడించాడు. గుడ్డలు పెట్టా[illegible] [illegible] యిచ్చారు. ఎక్కడ నుంచి వచ్చా[illegible] చె[illegible]లేదు ఎందుకొచ్చిందీ చెప్పలేదు. కాని ఎప్పుడూ ఏదో ఒకపాట అల్లుతూనే వున్నాడు. అల్లిన ప్రతి పాటలో సుభద్ర వుండేది. ఆ సుభద్ర ఎవ[illegible] చె[illegible]లా. [illegible] రోజు శశిరేఖ అడిగింది. “సుభద్ర అత్త పే[illegible]” అ[illegible] “ఏ వూరు బైరాగి” అన్నప్పుడు ఎట్టా [illegible]శాడో “సుభద్ర అత్తపేరా” అన్నప్పుడు అట్టాగే చూశాడు.

నాకూ మింగుడుపడలా. ఈ పిల్ల సుభద్రని అత్తా అంది”.

సుభద్ర శశిరేఖ కేసి మరోసారి చూసి[illegible] ఆ పిల్ల తలదించుకొనే వుంది.

“తలెత్తు” సుభద్ర అంది.

శశిరేఖ తలెత్తింది.

“యిట్టా సూడు. ఎట్టుంది అత్త’

చంట వోదులమీద పరిగెత్తే గాలి ఒక్కసారి ఆగింది. వలస కూలీలు ఒక్కసారి సుభద్రకేసి చూశారు. సినసుబ్బన్నకి నోటమాట రాలేదు. అందరి మనసుల్లో ఒక్కసారి పేచిన పదాలు. ఎల్లన్న పదాలు.

(సశేషం)

అధ్యయనం

చరిత్ర

ప్రాచీనకాలంలో సాంఘిక పోరాటాలు

కె.వి.ఆర్.

మేక్స్‌బీర్
ప్రాచీనకాలంలో సాంఘిక పోరాటాలు
సంక్షిప్తానుసరణ 1980

4. గ్రాబ్‌సే, కేటిలైన్, సీసిరో

కులీన రోమన్ వర్గానికి చెందిన అన్నదమ్ములిద్దరు - టైబీరియస్ గ్రాచస్ హేమ్రస్ గ్రేచస్ - రైతాంగానికి మళ్లీ సుస్థితి కల్పించబూనుకున్నారు. క్రీ.పూ. 134 లో టైబీరియస్‌ను జనం తన ట్రిబ్యూన్‌గా ఎన్నుకుంది. రాజ్యభూముల అనుభవం తమకు కలిగించవలసిందిగా పేదసాద పౌరులు అతన్నాదేశించారు. యేడాది తిరిగిందో లేదో, ఆ భూములకే ఎవరైనా ఏ మేరకు సొంతం చేసుకోవలసి వుంటుందో ఆ పరిమితి విధించాడు టైబీరియస్. ఇలా విముక్తి పొందిన దానిలో ఇరవైయెకరాల భూమికి వంశపారంపర్యంగా కౌలుకు తీసుకుని అనుభవించవచ్చునని కూడా అన్నాడు. ఆ భూమిని అనుభవిస్తూ వచ్చిన వెనకటి యజమానులకు నష్టపరిహారం చెల్లిస్తామని మాటిచ్చాడు. పశువులను కొనేందుకు బక్క రైతులకు ప్రభుత్వమే ధనసహాయం కూడా చెయ్యాలి.

ఈ ప్రతిపాదనలు సంపన్నులకు నచ్చలేదు. వాళ్లు ప్రతిఘటించారు. అయినా టైబీరియస్ తన పట్టు వదల్లేదు. ఇటలీలో మృగాలకు గుహల్లాంటి ఆశ్రయాలైనా వున్నాయి గాని, దేశం కోసం రక్తం చిందించే ధీరులకు మాత్రం గావ్ పెంచుతూ తప్ప మరేదీ లేదన్నాడు. ఇళ్లు లేక వాళ్లు ఆలుబిడ్డలతో సహా దిమ్మరులు కావలసి వస్తాంది. యుద్ధాలలో చావుకు తెగించి సైనికులు చేసే పోరాటం ఫలితం దొడ్డవారి సిరిసంపద పెరగడమేనని వర్ణించాడు. టైబీరియస్ ప్రతిపాదించిన చట్టాలను సెనేట్ ఆమోదించే సమయం దగ్గర బడింది. సమాజాని కంతటికీ చెందిన వస్తువులన్నిటినీ సమాజమే పంచుకోవాలంటూ అతడు ఉపన్యసించసాగాడు. జయించిన దేశాలను జయించగా మిగిలినవాటిని మహాసైన్యాలు జయించనైనా జయించాలి లేదా ఆ సైన్యాలలోని పోటుబంట్లు తమకున్నదాన్ని పోగొట్టుకోనైనా పోగొట్టుకుని దిక్కు మారిపోవలసి వుంటుందని కూడా చెప్పాడు. వాళ్ల ప్రతాపం పరదేశాల పట్లనే, ఇంట్లో గబ్బిలాల కంపే. స్వదేశంలో వాళ్లకే బలమూ లేదు. అసూయ మాత్రం వుంది. ఇలాంటి పరిస్థితుల్లో సంపన్నులు తమంతతాముగా తమ ఆస్తిని కొంతైనా వదులుకోక తప్పదు. లేకుంటే రాజ్యానికవసరమైన సంతానాన్ని సాకి పైకి తెచ్చేవాళ్లేమీ కావాలి? సొంత భూములుంటేగాని వీళ్లు బాగుపడరని గూడా పేదల పక్షాన వాదించాడు. రోమన్ మహాసేనల సంఖ్యాబలమే అతని దృష్టిలో ముఖ్యం. విదేశ విజయాలు ఇతోధికం కావాలనేదే అతని కోరిక. ఇవన్నీ విజయం పొందాలంటే పేదలస్థితి మెరుగు కావాలి. ఇది సాంఘికంగా మితవాద దృక్పథమే గాని పేదలకు లాభించేది. అంచేతనే వాళ్లు అతని వెనక నిలిచారు. దీన్నిచూసి సెనేటు టైబీరియస్ సూచించిన చట్టాలను ఆమోదించింది. బాగానే వుంది కాని అమలు పెట్టడంలోనే అడ్డంకు లెదురయ్యాయి. అవి స్వల్పమైనవేమీ కాదు. అంచేత టైబీరియస్ క్రీ.పూ. 132 లో ట్రిబ్యూన్ ఎన్నికలలో పోటీకి దిగి మహోపన్యాసాలు చేశాడు. ఒకసభలో సెనేటు పార్టీ మనుషులు ఆయుధాలతో మీదబడి, టైబీరియస్‌నూ అతని అభిమానులనూ చంపేశారు. అయినప్పటికీ వ్యవసాయక చట్టం పూర్తిగా అమలుకాకుండా పోలేదు. రమారమి 80,000 సన్న రైతు కమతాలు యేర్పడ్డాయి.

టైబీరియస్ వధ తర్వాత అతని తమ్ముడు కేయస్ రంగంలోకి వచ్చాడు. క్రీ.పూ. 123 లో ట్రిబ్యూన్‌గా ఎన్నికైనాడు. రాజ్యం తానుగా ప్రతీమాసం చివర కొంత ధాన్యాన్ని జనానికి వుచితంగా ఇవ్వాలనే ప్రతిపాదనను నెగ్గించాడు. న్యాయపరిపాలక వర్గాన్ని సంస్కరించాడు. ఇటలీ ఆ కొసనుంచి ఈ కొసకు పొడవాటి రోడ్లు వేయించాడు. ఇలాగైనా పనిలేనివారికి ఉపాధి దొరికింది. ఎన్నికల వద్ధతిని కూడా ప్రజాస్వామికమయేలా సవరించాలనుకున్నడు. దేశంలో పలే వలసల నేర్పరచాలని చూశాడు. ఇవన్నీ సంపన్నులను కలవరపరిచాయి. ఫలితంగా 121 లో కేయస్ కూడా హత్యకు గురయ్యాడు. ఈ సోదరులిద్దరినీ కలిపి గ్రాబీ అంటారు. వారి హత్యాస్థలంలో హృదయ సమ్మేళన పేర దేవాలయాన్ని కట్టించడం, రోమన్ల కపటానికే దాఖలా.

హృదయసమ్మేళన! దాన్నటుంచి, బానిసల తిరుగుబాట్లూ అంతర్యుద్ధాలూ మొదలయ్యాయి. క్రీ.పూ. 100 లో ప్రజాస్వామిక వాదినని బాకాలూదుకొన్న మారియస్ 50 మంది సెనేటర్లనూ 1000 మంది యోధులనూ చంపిస్తే, అతని పోటీదారైన సుల్లా క్రీ.పూ. 82 లో, 40 మంది సెనేటర్లనూ 1600 మంది యోధులను చంపించాడు. ప్రభుత్వం వీరి ఆస్తిని జప్తు చేసుకుంది. సుల్లా ఆస్తి కిమ్మత్తు నలభైలక్షల పౌన్లు! అక్రమ వడ్డీ వ్యాపారులూ ధనికులైన వర్తకులూ ఈ ఆస్తిని కొనుగోలు ధరకు నాలుగింతలిచ్చి కొన్నారు. క్రీ.పూ. 73 లో బానిసల తిరుగుబాటు మొదలైంది. ఇలాంటి అలజడిని అదును చేసుకుని క్రీ.పూ. 63 లో కేటిలైన్ కుట్ర చేశాడు. ప్రజలేమో విప్లవభావ పూరితంగా వున్నారు. వారికందరికీ నాయకత్వం వహించింది. కేటిలైన్ రోమన్ చరిత్రకారుల మితవాదం అతన్ని రాక్షసుడుగా చిత్రించింది. ప్రజల అసంతృప్తిని ప్లేగువ్యాధితో పోల్చింది. కేటిలైన్ అద్భుతమైన తన వాగ్ధాటితో ఎదుర్కొన్నది. సిసిరో అనే వ్యక్తి వీరిమధ్య అఖాతమంతటి భేదం. రోమ్ నగరానికి చెందిన అత్యున్నత సంపన్న వంశం కేటిలైన్‌ది. ఏ రాష్ట్రం నుంచో రాజధానికి వచ్చి న్యాయవాద వృత్తిలో పేరుకి పేరూ డబ్బుకి డబ్బూ సంపాదించిన నడమంత్రపు సిరిగాడు. సీసిరో, వేటికైన్. ఉన్నతాధికారి అయివుండీ ఎంతో గుండె నిబ్బరంతో అణగారిన రోమన్ పేదసాదల పక్షాన నిలిచాడు. మధ్యతరగతి కింది ఫాయాకు చెంది పైకి ఎగబాక జూస్తూ తన ఆస్తిపాస్తులను పదిలం చేసుకున్న వ్యక్తి సీ.సి.రో., క్రీ.పూ. 63 లో ఇద్దరూ కౌన్సల్ పదవికి పోటీపడ్డారు. ఆస్తిపరుల ప్రయోజనాలను సీసిరో బలపరిస్తే ఆస్తి పోగొట్టుకుని అనాథలైనవారి ప్రయోజనాలను కేటిలైన్ బలపరిచాడు. వాళ్లందరికీ ఎంతో కొంత భూస్థితి కలిగించే

సంస్కరణలు అవసరమన్నాడు. వాళ్ళ రుణభావాన్ని తగ్గించాలన్నాడు. ప్రభుత్వ ఆర్థిక విషయాల మీద గట్టి నిఘా వుండాలన్నాడు. అదే విధంగా, రోమ్ దండయాత్రలకు చితికిపోయిన పరాయి ప్రజల స్థితిని బాగు చెయ్యాలన్నాడు. ఇలాంటి వాదాలే ఫలించడమంటూ జరిగిందా రోమన్ రాజ్యాంగం పునాదులే కదిలిపోతాయని, ప్రతి ఒక్కడి ఆస్తీ ఏ ఉపద్రవం లేకుండా నిబంధనలకులోబడకుండా వాడి అనుభవం కొనసాగాలని సిసిరో రాశాడు. ఎంతోకాలంగా భూములు సాగుచేసుకుంటూన్న వారి చేతుల నుంచి దాన్ని తప్పించి భూస్థితే లేని వారికివ్వడం ఏ పాటి న్యాయమని ప్రశ్నించాడు. కౌన్సల్ పోటీలో గెలిచాడంటే ఆశ్చర్యం లేదు. చట్టాన్ని, భద్రతని, ఆస్తిని కాపాడేందుకు కేటిలైన్ వ్యతిరేకించసాగాడు. తన ఉపన్యాసధార, ప్రజలను మాటలతో మభ్యపెట్టే శక్తి, తనను వారూ వీతిదూరులనీ, ఉచితజ్ఞులు కారనీ, ఈ ఆత్మగౌరవహీనులనీ మసిబూసి చూపే దుర్మార్గం - ఇవి సిసిరోకు బాగా పనికి వచ్చిన ఆయుధాలు. చరిత్రలో కేటిలైన్ ఇలా వికృత చిత్రణకు గురయ్యాడు. ఇతర చరిత్రకారులైన అతనికి న్యాయం చెయ్యలేదు. అయితేనేం, జనం మాత్రం అతన్ని ఏ సంకోచం లేకుండా సగౌరవంగా అభిమానించింది. కేటిలినేరియన్ల సేనా నాయకుడు మాన్లియస్ రోమన్ సేనాని మార్సియస్‌కు రాసిన లేఖను చూస్తే, కేటిలిన్ అనుచర వర్గం ఆశయ మేమైందో తెలుస్తుంది. ప్రపంచంలో యుద్ధాలకూ, తగాదాలకూ మూలకారణాలైన ఆధిపత్యంగానీ సంపదగానీ తమకు అక్కరలేదన్నాడు. "మేమడిగేదొక్కటే - స్వాతంత్ర్యం!".

రాజ్యాన్ని కొంత జమీగా యెంచి స్వార్థం పరమార్థంగా భావించే కొద్దిమంది సర్వాధికారుల నోటి పళ్ళు పీకి, జనానికి తమ స్వేచ్ఛనీ హక్కుల్నీ తిరిగి యివ్వడమే కైటిలైన్ సంకల్పం. ఇది చట్టం ద్వారానే నెరవేరాలి గనక ఒకటికి రెండుమార్లు కౌన్సలర్‌పదవికి పోటీలో ప్రతిసారీ భద్రతావాదులే నెగ్గారు. చట్టబద్ధమైన దారిని మూసేశారు గనకనే కేటిలైన్ తిరుగుబాటు ప్రయత్నాలు మొదలెట్టవలసి వచ్చింది. అసంతృప్తి చెంది వుండిన బీదాబిక్కీ జనాన్ని కూడగట్టసాగాడు. అయితే ఈ ప్రయత్నాలన్నీ ఎప్పటికప్పుడు సిసిరో గూఢచారులకూ తాబేదారులకూ తెలిసిపోతూ వచ్చాయి. వాళ్లు ఇక్కడా అక్కడా అనిగాక అంతటా వుండేవారు. రోమ్ నగరాన్ని విడిచి నేటిలైనా దేశం లోపలికి వెళ్లింది. రోమన్ సైన్యంతో సంబంధాలు పెట్టుకోడానికేనన్న విషయం పొక్కింది. క్రీ.పూ. 63 డిసెంబరు మాసం 5వ తారీఖున రోమ్‌లో కేటిలైన్ రహస్య [illegible] బట్టబయలైపోయింది. [illegible] పురిదీశారు. వేటిలైన్ తన సే[illegible]లతో [illegible] దాపున రోమన్ సేనతో 62 [illegible] శత్రుబలం అధికం కావడం వల్ల యు[illegible] సేనాధిపతి మాన్లియస్‌తో [illegible] అయితే కేటిలైన్ సేన చూపిన [illegible] చరిత్రకారుడైన సల్లస్ట్‌కు [illegible] కలిగించాయి. మరణం[illegible] కేటిలైన్ విశిష్టతను చూపెట్టాడు. [illegible] తన అనుచరుల మధ్య గాక [illegible] శత్రు[illegible] మధ్య కనిపించిందని రా[illegible] గాయపడ్డాక గూడా [illegible] భయంకరమైన ధీరత్వం క[illegible] రాశాడు. రూటిలైన్ ప్రయత్నం [illegible] గాని అప్పటికే బాగా భ్రష్టుపట్టి[illegible] రోజులు దగ్గరపడ్డాయి. కే[illegible]లైన్ [illegible] రెండేళ్లలోనే సైనికనాయకుల[illegible] క్రాసస్, జూలియస్ సీజర్ - వు[illegible] సాగారు. సేనాబలం ఆధారం[illegible] ప్రపంచ సామ్రాజ్యాన్ని వశంచే[illegible]

([illegible])

(చంద్రశేఖర్ ఆజాద్ ..... 48వ పేజి తరువాయి)

ఎడంచెయ్యి వుందిగా, దాంతో పిస్టల్ అందుకున్న ఆజాద్ గురిచూసి కాల్చిన మొదటిగుండుతో సూపరెంటెంట్ కారు టైరు పంచర్ అయింది. ఆ వెంటనే సూపరెంటెంట్ పారిపోయే అవకాశం లేకుండా కారు ఇంజన్ మీద గుళ్ళవర్షం కురిపించాడు ఆజాద్. అంతేకాదు, గుళ్ళు అయిపోగానే ఎడంచేత్తోనే మళ్ళా గుళ్ళు వర్షించి, చెట్టుచాటునుంచి తనమీద గురిచూస్తున్న విశ్వేశ్వరసింగ్ (డెప్యూటీ సూపరెంటెంట్)ని "నల్లపుటకపుట్టి తెల్లదొరల తొత్తువవుతావటరా పిరికిపందా ! మనిషివైతే ఎదురుగారా ! భారతీయ విప్లవకారుడి ముందు నక్కలాదాక్కుంటావే?" అని ఛాలెంజ్ చేశాడు. ఈ లోగా నలభై తుపాకులు ఒక్కసారి పేలాయి (డజను పైగా భారతీయ పోలీసులు కావాలని గురి తప్పించారు. ఆజాద్‌పట్ల వాళ్ళు చూపించిన అభిమానానికి ప్రభుత్వం వాళ్ళని వెంటనే డిస్‌మిస్ చేసింది) రెండోసారి పోలీసులు పేల్చబోతూంటే, అప్పటికే ఒళ్ళంతా జల్లెడ అయిపోయిన ఆజాద్ "నేను మీ స్వేచ్ఛ కోసమే పోరాడుతున్నాను. మీరు నావాళ్ళు. మిమ్మల్ని కాల్చడానికి నామనసొప్పదు" అంటూనే తెల్లసూపరెంటెంట్‌ని గురిచూస్తూ అతని వేపు పాకుతూ వెళుతున్నాడు. ఈ లోగా విశ్వేశ్వరసింగ్ ఆజాద్‌ని బూతులు తిడితూ గుండు పేల్చాడు. రక్తం ఓడుతూన్నా ఆజాద్ వీరకేసరిలా లంఘించి వాడి దవడ ఎముక విరిగేలా పేల్చి మళ్ళా బూతులు తిట్టే అవకాశం రాకుండా చేశాడు. ఈ దెబ్బతో వాడు పారిపోయాడు. ఇంత గొప్పగా పోరాడుతున్న విప్లవ వీరుడెవరైవుంటారారా అని పార్కుచుట్టూ చేరిన జనం తర్జన భర్జన పడుతూండగా "ఎవరో బందిపోటులెమ్మ"ని పోలీసులు మభ్యపెట్టారు. జనాన్ని బెదరగొట్టమని ఆర్డర్, అయినా జనం కదల్లేదు. ఫైర్ ఆర్డర్ ఇమ్మని కలెక్టర్‌ని సూపరెంటెంట్ కోరాడు. కాని కలెక్టర్ ఒప్పుకోలేదు.

ఇంతలో ఆజాద్ తన పిస్టల్ కణతకి గురి పెట్టుకుని తనమాట నిలబెట్టుకున్నాడు. బతికి వున్న ఆజాద్ అంటే ఎంత భయమో, చనిపోయిన ఆజాద్‌ని తాకాలంటే కూడా తెల్లపోలీసులకి అంతభయం. అందుకని అతను నిజంగా చనిపోయాడని నిర్ధారించుకున్నాక గాని అతన్ని సమీపించలేకపోయారు.

ఆజాద్ శవదహనం కోసం అనుమతించమని పోలీసుల్ని అడిగాడు పురుషోత్తంగాస్ టాండన్. వాళ్ళు ఒప్పుకోకపోతే నెహ్రూ జోక్యాన్ని కోరాడు. కాని ఎందుకనో నెహ్రూగారు ముందుకి రాలేదు ("యువతరం విప్లవకారుల, టెర్రరిస్టుల ప్రభావానికి లోనవుతున్నారు. ఇది మనకి చాలా ప్రమాదం. నెహ్రూ లాంటి శాంతి ప్రియుడు, అహింసావాది దారితప్పిన యువ[illegible] వహించేలా చూడాలి" అని ప్రభుత్వరహస్య పత్రాల[illegible] గమనార్హం). టాండన్ మళ్ళీ వెళ్ళి పోలీసుల్ని అడిగాడు. జనం[illegible] అలజడీ, ఆందోళన చూసి పోలీసులు పునరాలోచి[illegible] అప్పగించారు. కమలా నెహ్రూని తోడు తీసుకుని [illegible] ఆజా[ద్] దహనసంస్కారాలు జరిపించాడు. జనం తండోపతండాలు[illegible] వచ్చి పాతికేళ్ళ యువ విప్లవ వీరునికి తమ శ్రద్ధాంజలి ఘ[illegible]

తెల్లదొరలు హాయిగా ఊపిరి పీల్చుకుని ఆజాద్ పైన [illegible] ఆజాద్ ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఎప్పటికీ నిలిచే వుంటూ [illegible] స్ఫూర్తినిస్తూనే వుంది. అతను కూర్చున్న చెట్టునీ, పార్కునీ జనం [illegible] దర్శించడం చూసి పాలకులు ఆ చెట్టుని కొట్టేయించారు [illegible] గుళ్ళ గుర్తుల్లో ఆజాద్ కనిపిస్తాడు గద ! అయినా జనం ఆ పార్కు[illegible] పార్కుగానే పిలుచుకుంటున్నారు. దాన్నెవరూ కొట్టెయ్యలే[illegible]

లాఠీఛార్జీలు, అరెస్టులు, కుట్రకేసులు, జైలు[illegible] ఎన్‌కౌంటర్లు - మనదేశంలో తెల్లవాళ్ళ పాలననుంచీ ఉ[illegible] కొస్తే ప్రథమ భారత సంగ్రామమే సాయుధంగా మొద[illegible] దేశా[illegible] గాంధిగారు అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తెచ్చి పె[illegible] సత్యంకాదు. చరిత్ర పుటల్లోకి తొంగిచూస్తే ఈ పోరాట[illegible] అమరులయ్యారు. ఇది దాచేస్తే దాగని సత్యం.

ప్రాచీన భారతాన్ని గురించి పురాణాలు, చరిత్ర కల[illegible] లోపమే స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రక్కూడా అంటుకుంది. [illegible] నడిచిన వలస వ్యతిరేక ఉద్యమాలు, పోరాటాలు ప్రపంచ[illegible] కాని వీటిని గురించిన సరైన సమాచారం మాత్రం ఇంకా [illegible] భారతంలో జిల్లాల వారీగా దీన్ని సేకరిస్తేనే గాని సమగ్రత [illegible] క్రితం ఈ ప్రయత్నం కొన్ని రాష్ట్రాల్లో కొన్ని జిల్లాల్లో మొద[illegible] పథకం ప్రకారం కొనసాగిస్తేనే గాని మన స్వాతంత్ర్య సంగ్రా[illegible] దక్కదు.

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సాయుధపోరాట[illegible] తగ్గించి చెప్పడం అటు అధికార చరిత్రకారులకీ, ఇటు అ[illegible] చరిత్రకారులకీ ఆనవాయితీగా వస్తోంది. ఈ చరిత్రకారు[illegible] బయటపెట్టడానికి భారత స్వాతంత్ర పోరాటాన్ని మనం [illegible] అధ్యయనం చేయాల్సిన అవసరం వుంది. అప్పుడే ఇంక [illegible] సీతారామరాజులు, చంద్రశేఖర ఆజాద్‌లు మనకి సాక్షాత్క[illegible]

పుస్తక సమీక్ష

ఎండ్లూరి సుధాకర్
'కొత్త గబ్బిలం'

వర్తమాన సంఘర్షణల ప్రతిరూపం "కొత్త గబ్బిలం"

సజ్జా వెంకటేశ్వర్లు

వర్తమాన భౌతిక సంఘర్షణలకు ఈ కొత్త గబ్బిలం ఒక మంచి నిదర్శనం. ఈ దీర్ఘ కవితను ఎండ్లూరి సుధాకర్ తన ముందు నిలదొక్కుకుంటున్న దళిత ఉద్యమాలతో తానూ గొంతును కలిపి నడపటం మూలంగానే, కేవలం ఇరవై ఎనిమిది పేజీల సుదీర్ఘ కవిత్వం లిఖించి మన ముందుంచటానికి ఈ కవికి మూడు సంవత్సరాల పైచిలుకు కాలం పట్టింది. అంటే ఇది ఉత్త వస్తువు, శిల్పానికి మాత్రమే పరిమితమైనది కాదని అర్థం అవుతుంది. అయితే మరీ ఇంత కాలం ఎందుకు అవసరమైంది ? అని ప్రశ్నించుకుంటే, ఆ మూడేళ్ళ పై చిలుకు కాలంలో నడిచిన పోరాటాల వద్దకు వెళ్ళవలసిందే.

అక్కడక్కడ అప్పుడప్పుడు మాత్రమే ఎర్రబస్‌ల వీపుల మీద నినాద ప్రాయ రూపంలోనూ, రైల్వే స్టేషన్ గోడల మీద, కలక్టరేట్ కాంపౌండ్ వాల్స్ మీద పత్రికల్లో జిల్లా ఎడిషన్స్‌కు మాత్రమే పరిమితమై ఉన్న రూపం నుండి సాగిన ఎబిసిడిల వర్గీకరణల పోరాటం, అటు పిమ్మట ఆంధ్ర రాష్ట్రంలోని మారుమూల పల్లెల దాకా చేరి ఆమరణ నిరాహారదీక్షా శిబిరాలై, అసెంబ్లిని చుట్టు ముట్టేదాకా నడిచిన దళిత జనుల మహా ప్రస్థానం ఈ కొత్తగబ్బిలానికి ప్రధాన భూమిక అయినందువల్లనే ఈ దీర్ఘ కవిత బయటకు వచ్చేటందుకు ఇంత కాల పరిణామాలు అవసరమైంది.

అలాగే నిన్నటి వరకు మౌఖిక సాహిత్యం సృష్టికర్తలుగానే బతికిన దళిత సాహిత్యానికి వారసులుగా, ఇవాళ్టి దళిత కవులు అక్షరబద్ధ సాహిత్యాన్ని సృష్టించటంలో ఒక చారిత్రక అవసరాన్ని నెరవేర్చారు. బిడ్డపుట్టేటప్పటి ప్రసవ వేదనకు సైతం ఆ తల్లే తన బాధకు భాషా రూపాన్నిచ్చే సుగుణం తమ సాహిత్య సంపదకు మూలధాతువుగా ముందుకొచ్చింది. ముఖ్యంగా కవిత్వంలోనే ఈ సుగుణాలు దండిగానే దర్శనమిచ్చాయి. పీడితుల ఆగ్రహ వ్యాకరణాన్ని సాహిత్యంలో విప్లవీకరించినందుకు దాన్ని "శాడిజం" అని ముద్ర వేసిన బాలగోపాల్ వంటి మేధావులకు, ఈ దళిత కవిత్వంలోనూ అవే గుణాలు కోకొల్లలుగా కనిపిస్తాయి.

అయితే నేడు వెలువడుతున్న మొత్తం దళిత సాహిత్యాన్నీ దాని సంఘీభావ ధోరణుల్ని జీర్ణించుకోడానికి, అది విస్తృతి చెందటానికీ, జరిగిన ఈ దశాబ్ద కాలంలో ఎన్నో భౌతిక సంఘర్షణలు తెలుగు సాహిత్య ఎజెండా మీదకు తెచ్చాయ్. అవి తమ అనుభవ సారాన్ని, చేదు వాస్తవాల్ని కాలంతో పాటు నడుస్తూ వెంటబడి వస్తూనే వున్నాయి.

ఒక దశాబ్ద కాలం క్రితం భూస్వామ్య బ్రాహ్మణీయ భావజాల పీడనలకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవ పోరాటాల నేపధ్య రూపంలో మొదలైన దళిత సాహిత్యం నేడు ఎబిసిడిల వర్గీకరణ పోరాటం బలోపేతం అయ్యేసరికీ, అప్పటి వరకు తాము ఉమ్మడిగా ఎదుర్కొన్న శత్రువు ముందు "ఒక పులి, నాలుగు ఎద్దుల కథ" చందంగా పరిస్థితులు నేడు మార్పు చెందాయి.

శతాబ్దాల గత చరిత్రలో మూతికి ముంతలు కట్టి, ముడ్డికి తాటాకులు కట్టి ఊరికి దూరంగా విసిరేసిన బ్రాహ్మణీయ విషదంష్ట్రాల చిక్కి నలిగిపోయిన బతుకుల్లోని ఇన్నేళ్ళ ఆవేదన, ఆక్రందనలకు దళిత సాహిత్యం నుండి ధిక్కార ధోరణులు పుట్టి, అవి ఒక నిర్దిష్ట రాజకీయ తాత్విక భూమిక ఏర్పడవలసిన సందర్భంలో భ్రమలూ, విభేదాలు తారాస్థాయికి చేరుకోడం కనిపిస్తుంది. ఇది భౌతిక శక్తుల్లోని అనైక్యత వల్ల ఏర్పడిన ఒక ప్రత్యేక పరిస్థితి. దీన్ని అధిగమించలేని బలహీనత ఈ కొత్త గబ్బిలంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

దళిత సాహిత్యాన్ని ముట్టుకోటానికి సైతం వెనుకాడిన వారందరికీ ప్రస్తుత పరిస్థితులు ఆబగా దొరికాయంటే అతిశయోక్తి కాదు.

నేటికీ కొనసాగుతున్న కుల వ్యవస్థలోని వికృత ధోరణుల్నీ, అగ్ర వర్ణాలు దళిత కులాలపై జరుపుతున్న దాడుల్ని వ్యతిరేకిస్తున్న వారు సైతం, నేటి దళిత వాదం మూలంగానే ఎన్నడూ లేనంతగా కుల వాసనలు ప్రబలిపోయి దారి తప్పిన సమాజం ముందు మరో కొత్త ప్రశ్నగా ఇది మొలకెత్తింది. అంతిమంగా కుల వాదాన్ని పెంచి పోషించి దళితులు రాజకీయ అధికారం కోరటం కేవలం ఒక ఫార్స్ మాత్రమే అనీ, ఇది నయా వలస వాద అంతర్జాతీయ రూపంగా, అభిప్రాయ పడేవారి తప్పుడు విశ్లేషణలు, ఒక వేదిక అవసరం లేకుండానే నిరంతరం కొనసాగుతూనే వున్నాయి.

ఒక మత తత్వ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చి తానే నిజమైన సెక్యులర్ భావాలు కలిగిన పార్టీగా అభివర్ణించుకుంటున్న రోజుల్లో బతుకుతున్న మనకు తలలు తెగుతున్న వాస్తవ సన్నివేశంలో నిలబడి కూడా చెవిపోగుల గురించి ఏడ్వడం సముచితమైన ఆలోచన కాదని కొందరికి అనిపించవచ్చు. ఈ వర్గీకరణల విషయంలో ఇవి కలుషిత భావ జాలాన్ని ప్రేరేపిస్తాయి.

అయితే అగ్రకులాల సంపన్న వర్గాల ఆదిపత్యంలో వున్న ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలన్నింటిలోనూ "మచ్చుకొంగ"లుగా నిరంతరం బలి అయిపోతున్న దళితుల గురించి ఈ కొత్త గబ్బిలంలో ఎన్నో ప్రతీకలు దర్శనమిచ్చాయి. రాజమండ్రి నుండి బయలు దేరిన తన దండురా సోదరునితో కవి పంచుకున్న తన అనుభవ సారం అంతా, రకరకాల కల్మషాల్ని విడమర్చడానికి సుధాకర్ ప్రయత్నించడం కనిపిస్తుంది.

అయితే కొత్తగబ్బిలం ఏ లక్ష్య సాధనలో భాగంగా రాజధానికి బయలు దేరాడో దాని గురించిన అవగాహన, అధ్యాయన అవసరాలు, పాటించవలసిన సంయమనం దాని ఊసు చాలా తక్కువగా చెప్పటం జరిగింది. అంటే లక్ష్యేతర విషయాలకిచ్చిన ప్రాధాన్యత లక్ష్య సాధన కలిగిన స్పృహను అందివ్వక పోవటం వల్ల ఉద్యమ అవసరాలు నెరవేర్చటంలో ఈ కొత్తగబ్బిలం ఒక అడుగు ఉద్యమాని కన్నా వెనుకనే వుంది.

కారంచేడు సంఘటనపై ఇటీవల ఈ ప్రభుత్వ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తమ అగ్రకుల వర్గ స్వభావ రాజకీయ ఆధిపత్యాన్ని నగ్నంగా ప్రదర్శించిన పై సంస్కృతికి జవాబుగా ప్రజా ఉద్యమాలు కారంచేడు బాధితుల కళ్ళల్లో కన్నీళ్ళే కాదు కసినీ చూపించి, దెబ్బతిన్న వారి మనోబలాన్ని కొడిగట్టకుండా నిన్నటి బీహార్ సంఘటనల దాకా కాపాడుకుంటూనే వచ్చాయ్. ఈ చారిత్రిక పోరాటాల నేపథ్యంలో దళిత కులాలన్నీ వాటివాటి అస్థిత్వాన్ని నిలబెట్టుకుంటూ, దళిత సాహిత్య ప్రయోజనాన్ని కాపాడుకోవటం మన అందరికీ అవసరమే !

('కొత్తగబ్బిలం' కవి : ఎండ్లూరి సుధాకర్ ! వెల : 10 రూ., ప్రతులకు, మానస ప్రచురణలు, 78-12-5, No-3 గాంధీపురం, రాజమండ్రి - 3)

పుస్తక పరిచయం

గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్-మరోదృష్టి

గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్

ఎన్. వేణుగోపాల్

అరుణతార ఆగస్ట్ '98 సంచికలో అచ్చయిన 'గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్' పుస్తపరిచయం ('ఒక చిలిపి సవాలు') ఆశ్చర్యం కలిగించింది. అన్వయం కుదరని, ఏ అర్థమూ ఇవ్వని వాక్యాలను, వ్యాఖ్యలను పక్కన పెట్టి చూసినా, వ్యాస శీర్షికా, వ్యాసంలో వ్యక్తమయిన కొన్ని అభిప్రాయాలు ఆశ్చర్యానికి కారణం.

'గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్' ఒక ముఖ్యమైన సీరియస్ పుస్తకం. నక్సల్బరీపంథా, విరసం విశ్వసించే రాజకీయార్థిక అభిప్రావయాలకు భిన్నమైన అభిప్రాయాలను ప్రకటించిన పుస్తకం. కనుక విరసం అధికార పత్రికలో ఆ పుస్తకం మీద విమర్శనాత్మకమైన సమీక్షో, ఆ పుస్తకంలోని అభిప్రాయలతో ఎక్కడ ఎందుకు విభేదిస్తున్నావెూ చెప్పే వివరణో ఆశించేవాళ్ళకు ఈ 'చిలిపిసవాలు' నిరాశను కలిగిస్తుంది. సీరియస్‌గా చర్చించవలసిన పుస్తకం పైన ఇంత అలవోకగా, పైపైన తడుముతూ, అనవసరంగా తప్పుడు భావాల్ని ప్రకటిస్తూ ఈ పరిచయం రావడం అటు పుస్తకానికీ ఇటు పాఠకులకూ కూడ అన్యాయం.

మొట్టమొదటి విషయం: భారత సమాజం అర్థవలస, అర్థ భూస్వామ్య సమాజం అవునా కాదా అని చర్చించమని సవాలు చేయడం 'చిలిపి సవాలు' కాదు. ఆ చర్చ భారతవిప్లవోద్యమం ముందున్న ఒక కీలకచర్చ. నిజానికి అది చిలిపిసవాలు అని 'గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్' ప్రచురణ కర్తలు కూడా అనుకోరనుకుంటాను.

"అర్థవలస, అర్థ భూస్వామ్య అంటూ విశ్లేషిస్తున్న 'సంప్రదాయ' మార్క్సిస్టులు కొందరు చర్చకు ఇష్టపడడంలేదనీ, వారు వారి సంప్రదాయ ఆలోచనల్నుంచి బయటికొచ్చి ప్రపంచ పరిస్థితిని కొత్తగా దర్శించి విశ్లేషించే ప్రయత్నం చేయాలనీ, ఇలాంటి సందర్భాలు వచ్చినప్పుడు చర్చలలో పాల్గొనాలనీ ఓ చిలిపి సవాలు విసిరారు" అని సి.యస్.వ. రాశారు.

భారత సమాజంలో అక్కడక్కడ మినహాయింపులూ, చరిత్రగతిలో ఎగుడుదిగుళ్ళూ కనిపిస్తున్నప్పటికీ, 1947 నుంచీ ఇది ప్రధానంగా అర్ధవలస, అర్ధభూస్వామ్య సమాజంగానే ఉన్నదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. ఇట్లా విశ్వసించడం "సంప్రదాయ" మార్క్సిజమైనా సరే ! 1960ల చివరి నుంచీ ఇప్పటివరకూ ఎంతోమంది ఆర్థికశాస్త్రవేత్తలు, ఉద్యమకారులు తాము ఎందుకు అర్ధవలస, అర్ధభూస్వామ్య అని విశ్లేషిస్తున్నారో వివరించే ఉన్నారు. "ప్రపంచ పరిస్థితిని కొత్తగా దర్శించ" వలసిన అవసనం వచ్చిన తర్వాత కూడ, 1990ల తర్వాత కూడ ఈ సమాజం నయావలసగా మారిందా, అర్ధవలసగానే ఉందా అని తీవ్రమైన చర్చలు జరిగాయి. (చివరికి అరుణతారలో కూడ అర్ధవలస, నయావలస భావనల్ని వివరిస్తూ ఎందుకు నయావలస కాదో వివరించడానికి నేను ప్రయత్నించాను - మే 1993)

చివరికి ఈ పుస్తకం ఆవిష్కరణ సభలో పాల్గొని కూడ నేను పుస్తకం మీద నా విమర్శ ప్రకటించాను. మరి "ఇటువంటి సందర్భాలు వచ్చినప్పుడు చర్చలలో పాల్గొనాలని" కొత్త ఉచిత సలహా ఇవ్వాల్సి అవసరమూ, దానివెంట దానికి 'చిలిపితనం' జోడించవలసిన అవసరమూ ఎందుకొచ్చాయి ?

అసలు పుస్తకం గురించి చర్చించే ముందు పరిచయ కర్త ప్రకటించిన మరొక అభిప్రాయాన్ని చర్చించాలి. "కొందరు మేధావులు అనుకుంటున్నట్టు ప్రపంచీకరణ వైవిధ్యానికి ప్రమాదం కాదు. ఈ వైవిధ్యాలు కొనసాగినప్పుడే పెట్టుబడి లాభమూ మనుగడా...." అని ఆయన అంటున్నారు. ప్రపంచీకరణ అంటే ఆయన ఏమని నిర్వచించుకుంటున్నారో తెలియదుగాని, ప్రపంచీకరణ అంటే మార్కెట్ ఏకీకరణ, విశ్వవ్యాప్త మార్కెట్ సమన్వయం. విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసమో, ఏదైనా ఒక ప్రత్యేక సంస్కృతి కోసమో పెట్టుబడి ప్రపంచీకరణ నినాదాన్ని తలకెత్తుకోలేదు. తన సరుకులు ప్రపంచవ్యాప్తంగా అమ్మడానికి వీలయిన ఒకే కొనుగోలుదారు సంస్కృతిని వ్యాపింపజేయడం దాని లక్ష్యం. ఆయా సమాజాలలో ఇప్పటికి కొనసాగుతున్న ఆచారవ్యవహారాలు, విధినిషేదాలు, సంస్కృతి, ఇష్టాయిష్టాలు ఈ సరుకుల మాయను ఎంతో కొంత నష్టపరుస్తాయి. కాబట్టి ఈ ఆటంకాలేమీ లేని మార్కెట్ సంస్కృతి విస్తరించాలని సామ్రాజ్యవాదం కోరుకుంటోంది. వందల, వేల విశిష్టసంస్కృతులలో, ధనాశను పెంచి పోషించడం ద్వారా మార్కెట్ సంస్కృతిని నెలకొల్పవచ్చునని సామ్రాజ్యవాదం అనుకుంటోంది. కాని, చారిత్రక, సాంస్కృతిక కారణాల వల్ల ఈ వైవిధ్యాన్ని రద్దుచేయడం అసాధ్యం. వైవిధ్యం రద్దు కాకపోతే ఏ పెట్టుబడిదారీ సరుకుకైనా విశ్వవ్యాపిత మార్కెట్ సాధ్యంకాదు. అందుకే ప్రపంచ వ్యాపితంగా ఒకే తిండి తినే, ఒకే దుస్తులు ధరించే, ఒకే సంగీతం వినే, ఒకే జీవితం గడిపే మరమనుషుల్ని సృషించాలని సామ్రాజ్యవాదం ప్రయత్నిస్తోంది. దీన్నే కొందరు మేధావులు మెక్‌డొనాల్డైజేషన్ అని వ్యవహరిస్తున్నారు. పెట్టుబడికీ, మార్కెట్‌కూ సహజ స్వభావాలైన విస్తరణను, దురాక్రమణను అడ్డుకోవాలంటే ఇవాళ వైవిధ్యమే ఒక ముఖ్యమైన సాధనం.

ఇక, గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్ పుస్తకం విషయానికొస్తే, ప్రధానంగా మార్క్సిస్టు లెనినిస్టులు చర్చించవలసిన అంశాలు కనీసం నాలుగున్నాయి. (నిజానికి ఈ పుస్తకం మీద వివరమైన,

నిశితమైన విశ్లేషణే జరపవలసి ఉంది. అటువంటి విశ్లేషణ మార్క్సిస్టు-లెనినిస్టు శిబిరంలోనే తలెత్తుతున్న రివిజనిజాన్ని అర్థం చేసుకోవడానికి చాల ఉపయోగపడుతుంది. ఇక్కడ రివిజనిజం అనే మాటను దాని తొలి అర్థంలో-(ప్రామాణిక సూత్రీకరణలను ఏవో కుంటిసాకులతో రివైజ్ చేయడం అనే అర్థంలో-వాడుతున్నారు. కాని ఇక్కడ అటువంటి వివరమైన పరిశీలనకు కాక. ప్రధానమైన సూత్రీకరణలకే పరిమితమవుతున్నాను) మొదటిది, ప్రపంచీకరణ ఎందుకోసం? రెండు, భారతదేశానికి స్వాతంత్ర్యం రాలేదని అనడం సరైందేనా? మూడు, ఇది అర్ధవలస, అర్ధభూస్వామ్య సమాజమా? నాలుగు, మూడో ప్రపంచదేశాలలోకి ప్రవహిస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ) లక్ష్యం ఏమిటి?

ఈ నాలుగు ప్రశ్నలూ, వాటిపై చర్చా కేవలం రాజకీయార్థశాస్త్రపు పండిత చర్చ కాదు. ఈ ప్రశ్నలకు జవాబులలోనే భారత విప్లవోద్యమ ఆచరణ ఇమిడి ఉంది. గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్ రచయితలు పైకి ఎంతగా అది తమ లక్ష్యం కాదని ప్రకటించినప్పటికీ, వాళ్ళ విశ్లేషణ నుంచి తార్కిక అంచనాలను, విప్లవోద్యమ ఆచరణ ఎట్లా ఉండాలనే విషయంలో వాళ్ళ అభిప్రాయాలను గ్రహించవచ్చు.

మొదటిగా, ఇవాళ ప్రపంచీకరణ ఎందుకు జరుగుతున్నదనే విషయంలో పుస్తకరచయితలకు మొత్తంగా మార్క్సిస్టు-లెనినిస్టులందరికన్న భిన్నమైన అభిప్రాయలున్నాయి. సాధారణంగా, మార్క్సిస్టు లెనినిస్టులందరూ ప్రపంచీకరణ నినాదాన్ని సామ్రాజ్యవాద దోపిడీకి కొత్త సాధనంగా చూస్తారు. యుద్ధాన్ని వాయిదా వేసే వ్యూహంలో, తమ సంక్షోభం నుంచి బైటపడే ఎత్తుగడలో భాగంగా సామ్రాజ్యవాదం, బహుళజాతి సంస్థల నాయకత్వంలోని ద్రవ్య పెట్టుబడి ఎంచుకున్న కొత్త నినాదం ప్రపంచీకరణ. ఈ నినాదాన్ని, దాని పరిణామాలను అర్థం చేసుకోవడానికి 'మారని దోపిడీ వ్యవస్థ-మారుతున్న దోపిడీ రూపాలు' అనేది విశ్లేణా సాధనంగా ఉండాలి. మారుతున్న దోపిడీ రూపాలను మరింత ఎక్కువ నిశితంగా, వివరంగా విశ్లేషించాలనే మాట నిజమే. కాని, ఆ విశ్లేషణ దోపిడీని తక్కువ చేసి, రూపాల అధ్యయనంలో తనను తాను మరిచిపోగూడదు.

గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్ అట్లా తన ప్రారంభాన్ని మరిచిపోయింది. పెట్టుబడి మార్చుకుంటున్న రూపాల మిరుమిట్లకు గురయి, అసలు ప్రపంచీకరణ మూడో ప్రపంచ దేశాలను పెట్టుబడిదారీ దేశాలుగా మార్చడానికే జరుగుతున్నదనే నిర్ధారణకు వచ్చింది. "మూడో ప్రపంచ పెట్టుబడిదారీ అభివృద్ధి మార్గంలో అటంకాలు కల్పించడం గాని, స్థానిక భూస్వామ్య వర్గాలను తమ సాంఘిక ఆధారంగా వాడుకోవడం గాని ఇంకెంత మాత్రమూ సామ్రాజ్యవాదుల వ్యూహంలో భాగం కావని ఈ రచయితలు అంటారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రపంచీకరణ ప్రయత్నాలు ఈ రచయితల నిర్ధారణలను నిజం చేయడం లేదు. కనీసం భారత సామాజిక వాస్తవికతనే తీసుకున్నా, 1990ల తర్వాతనైనా దేశంలో పెట్టుబడిదారీ ఉత్పత్తి శక్తులను గాని, సంబంధాలను గాని అభివృద్ధి చేసే ప్రయత్నం జరిగితే కొనసాగుతున్న అర్ధభూస్వామ్య ఉత్పత్తి సంబంధాల కన్న అది ప్రగతిశీలమైందే. కాని అరకొరగా జరుగుతున్న పెట్టుబడిదారీ అభివృద్ధి కూడ పూర్తిగా బహుళజాతి సంస్థల పైన ఆధారపడేలా చేసేందుకే జరుగుతోంది తప్ప మరొకందుకు కాదు. దళారీ వర్గాన్ని (అది ఉత్పాదక పెట్టుబడిదారీ వర్గం కూడ కాదు, కేవలం వడ్డీ వ్యాపార, చట్టా వ్యాపార, మధ్యవర్తిత్వ దోపిడీ వర్గం మాత్రమే) తయారు చేయడం, పెంపొందించడం మినహా ప్రస్తుత ప్రపంచీకరణ దేశంలో స్వతంత్ర పెట్టుబడిదారీ వర్గ పెరుగుదలకు అవకాశం కల్పించిందెక్కడ? ఆటంకాలు కల్పించనిదెక్కడ? ఇంతకూ ఇక్కడ స్వతంత్ర పెట్టుబడిదారీ వర్గాన్ని అభివృద్ధి చేయడమంటూ జరిగినా దానికి తొలిరోజుల పెట్టుబడిదారీ ప్రగతిశీల లక్షణాలుండే అవకాశం ఉందా? అసలు, సామ్రాజ్యవాదమే ఎంత దిగజారిపోయిన దశలో మనం ఉన్నామంటే, తన దోపిడీ నిరాటంకంగా సాగడం కోసం ఒకప్పుడు తనను ఎదిరించిన భూస్వామ్యం తోనే అది మిలాఖత్తవుతోంది. శివసేనతో ఎన్రాన్ పొత్తు నుంచి వందలాది సంఘటనల్లో మొత్తం క్రమంలోనే ప్రపంచీకరణ భూస్వామ్యంతో ఎంత బాగా సహజీవనం చేస్తున్నదో కనబడుతూనే ఉంది.

ఈ వాదన నుంచి విస్తరించేదే 'గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్'లోని రెండో నిర్ధారణ. మూడో ప్రపంచ దేశాల్లోని వలసానంతర ప్రభుత్వాల రాజకీయ స్వాతంత్ర్యాన్ని అంగీకరించడంలో వామపక్ష వాదులు తమ తిరస్కారాన్ని వదులుకోవాలని ఈ పుస్తకం పదేపదే చెపుతుంది. ప్రస్తుత ప్రపంచీకరణలో మూడో ప్రపంచదేశాలు స్వతంత్రంగా పాల్గొంటున్నాయని అంటుంది. పాతభావాల్లో చాల వాటిని వదుల్చుకోవాలనీ, మార్చుకోవాలనీ అంటుంది. పాత భావాలు పిడివాదంగా మారిపోయాయి గనుక వాటిని వదుల్చుకోవాలనే ఒక సరికొత్త ధోరణి ఈ మధ్య పదేపదే వినబడుతోంది. ఈ ధోరణికి వాస్తవ, అవాస్తవాలతో సంబంధం లేదు. ఏదైనా చాలకాలంగా చెపుతున్నామంటే తప్పు! మార్పు కావాలి గనుక కొత్త మాటలు మాట్లాడాలి! సూర్యుడు తూర్పున ఉదయిస్తాడని చాలకాలంగా అంటున్నాం గనుక అది పిడివాదం! ఇకనైనా దాన్ని వదుల్చుకోవాలి!

భారతదేశానికి 'స్వాతంత్ర్యం' వచ్చిందా లేదా అనే పండిత చర్చ చాలా కాలంగానే జరుగుతోంది. భారత కమ్యూనిస్టు పార్టీ కలకత్తా కాంగ్రెస్ (1948) సామ్రాజ్యవాదం ఏ ఒత్తిళ్ళవల్ల దళారీ వర్గాన్ని చేరదీసి స్వాతంత్ర్య ప్రకటనల నాటకమాడిందో సరిగా, స్పష్టంగా ప్రకటించిన నాటి నుంచి భారత పాలకవర్గాలకు, పాలక వర్గాలలోని ఏదో ఒక సెక్షన్‌కు సత్ప్రవర్తన సర్టిఫికెట్ ఇవ్వదలచిన వాళ్ళందరూ ఏదో ఒక స్థాయిలో స్వాతంత్ర్యం వచ్చిందని సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు. కాకపోతే ఆ పండిత చర్చను మరింత క్లిష్టం చేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యానికి, రాజకీయ స్వాతంత్ర్యానికి మధ్య విభజన రేఖలు కూడా గీస్తున్నారు. 'గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్' ఆ ఆలోచనా ధారలో మరొక కెరటం. అంతే.

దేశంలో 1947 ఆగస్ట్ 15న జరిగింది అధికారమార్పిడి మాత్రమేనని, పాలకవర్గాలలో పెద్దమార్పు రాలేదని గుర్తించడానికి నిజానికి మార్క్సిస్టు-లెనినిస్టులే కానక్కరలేదు. నిజాయితీగల స్వాతంత్ర్య సమరయోధులనుంచి ఉదార ప్రజాస్వామిక వాదుల దాకా ఎందరెందరో ఈ స్వాతంత్ర్యం ఎంత బూటకమో ప్రకటించే ఉన్నారు. ప్రజలను దోపిడీ చేయడానికి స్వాతంత్ర్యం వచ్చిన వాళ్ళు, స్వాతంత్ర్య అనే భావజాలపు మాయలో పడిపోయినవాళ్ళూ స్వాతంత్ర్యాన్ని కీర్తిస్తున్నారు. ఆ స్వాతంత్ర్య కీర్తన బృందగానంలో కొత్తగా చేరుతున్నారు. ఈ పుస్తకరచయితలు. ఆ క్రమంలో, స్వాతంత్ర్యం బూటకత్వాన్ని విప్పి చెపుతున్న మార్క్సిస్టు-లెనినిస్టుల మీద విసుర్లు విసురుతున్నారు.

స్వాతంత్ర్యం వచ్చిందా లేదా అనే ప్రశ్ననుంచి భారత సమాజ స్వభావం ఏమిటనే ప్రశ్న తలెత్తుతుంది. భారతదేశాన్ని అర్ధవలస, అర్థభూస్వామ్య సమాజంగా అర్థం చేసుకునేవాళ్ళను ఈ పుస్తకం అవహేళన చేసింది. కార్మికవర్గ నాయకత్వాన మాత్రమే నిజమైన స్వాతంత్ర్యం, అట్లా అనేవాళ్ళు సామ్రాజ్యవాద విధానాలలో వస్తున్న మార్పులను చూడలేని గుడ్డివాళ్ళుగానూ భావించే ఈ పుస్తకం, యుద్ధానంతరం దశాబ్దాలలో వచ్చిన మార్పులు మన సాంప్రదాయికభావాలలో చాలసమూలమైన, మార్పులు చేసుకోవలసిన స్థితిని కల్పించాయంటుంది. యథావిధిగా పాత భావాలను నమ్ముకుంటే గమ్యం నిష్ఫలమైపోతుందని వీళ్ళంటూరు. అర్ధవలస, నయావలస, అర్ధభూస్వామ్య అనే వాళ్ళందరినీ కట్టగట్టి ఈ అవహేళనలన్నీచేసినతర్వాత, పుస్తకం హఠాత్తుగా తీర్పరి స్థానంలోకి వెళ్ళి అసలు మొత్తం కమ్యూనిస్టు కార్యకర్తల ఆలోచనా పద్ధతులు మార్చుకోవాలని ఉచిత సలహాలిస్తుంది.

పెట్టుబడిదారీ అభివృద్ధి సహజంగానే అసమానంగా ఉంటుందని ఒకవైపు తామే ఒప్పుకున్నారు గనుక దేశం పెట్టుబడిదారీ దేశమయిందనీ అనలేకపోయారీ రచయితలు. పోనీ, తాము అర్ధభూస్వామ్య, అర్ధవలస, నయావలస వాదనలను ఎందుకు ఖండిస్తున్నారో, ఆ వాదనలలోని తప్పేమిటో వివరించలేకపోయారు. ఆ వాదనలను "సాంప్రదాయికం" అని కొట్టివేస్తే సరిపోదని గ్రహించనట్టున్నారు. గనుక హఠాత్తుగా సర్వసాపేక్షిక, నిర్లిప్త వాదంలోకి వెళ్ళి "ఇటువంటి విషయాలు సాఫీగా పరిష్కారం కావు. వివాదాలూ, సందేహాలూ తప్పవు ....." అని జ్ఞానోదయం తెచ్చుకున్నారు. తామే సృష్టించుకుని ఇరుక్కుపోయిన ఈ గందరగోళంలోంచి బైటపడడానికి, కొన్ని ప్రశ్నలకు జవాబులు ఉండకపోవచ్చుననీ, ప్రతి విషయం మీద ఒక వైఖరి ఉంటుందనే భ్రమనుంచి కమ్యూనిస్టు కార్యకర్తలు బైట పడాలనీ సలహా ఇచ్చారు.

కొన్ని ప్రశ్నలకు జవాబులు ఉండకపోవచ్చుననీ, ప్రతి ప్రశ్నకూ తుది జవాబు తమ దగ్గర ఉంటుందని కొందరు అమాయకులు అనుకుంటారనీ అనడం సరే. కాని, దేశంలో కొనసాగుతున్న ఉత్పత్తి విధానం ఏమిటనేది అటువంటి ప్రశ్నేనా ? ఆడలేక మద్దెల ఓడన్న సామెతలాగ, ఉత్పత్తి విధానం ఏమిటో నిర్ధారిస్తే విప్లవమార్గాన్ని నిర్ణయించాల్సి వస్తుంది గనుక, అసలు ఉత్పత్తి విధానం మీద ఏ నిర్ధారణకూ రాగూడదనడం జరిగిందా ?

దేశంలో కొన్ని ప్రాంతాల్లో పెట్టుబడిదారీ ఉత్పత్తి సాధనాలు ఏదో ఒక మేరకు ప్రవేశించినప్పటికీ, దేశవ్యాప్తంగా అర్ధ భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలే కొనసాగుతున్నాయి. వ్యవసాయ మిగులును పంపిణీ చేసుకుంటున్న పద్ధతులు, వడ్డీవ్యాపారం, పెద్దఎత్తున శ్రమశక్తిని వ్యవసాయ రంగానికి కట్టివేయడం, కుల సంబంధాల ప్రాబల్యం, భూస్వామ్య సంస్కృతి వంటి ఎన్నో కారణాలతో పాటు చట్టప్రకారం రద్దయిన భూస్వామ్య సంస్కృతి వంటి ఎన్నో కారణాలతో పాటు చట్టప్రకారం రద్దయిన భూస్వామ్య ఆచరణలో కొనసాగడం మన సమాజాన్ని అర్ధ భూస్వామ్య సమాజంగా చూపుతున్నాయి. అట్లానే, దేశీయ పాలకవర్గాలు రాజకీయాధికారాన్ని అనుభవించగలుగుతున్నప్పటికీ, ఆ రాజకీయాధికారం కూడ సామ్రాజ్యవాద గుత్త పెట్టుబడి ప్రయోజనాలకు లోబడి ఉంది గనుక, వాస్తవంలో ఆర్థిక, రాజకీయ, సైనిక రంగాలలో సామ్రాజ్యవాద శక్తులమీద ఆధారపడుతున్న రాజ్యం కొనసాగుతున్నది. గనుక దీన్ని అర్ధవలస అని పిలుస్తున్నాం.

ఈ సమాజం అర్ధ భూస్వామ్య, అర్ధవలసగా ఉన్నదని గుర్తించడం కేవలం అకడమిక్ విశ్లేషణ కాదు. అట్లా గుర్తించడమంటే, ఈ సమాజంలో ప్రధాన వైరుధ్యం అశేష ప్రజానీకానికీ భూస్వామ్యానికీ మధ్యన ఉందని గుర్తించడం. కార్మిక, కర్షక, మధ్యతరగతి, జాతీయ బూర్జువా వర్గాలు ఒకవైపునా, భూస్వామ్య, దళారీ పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాదశక్తులు మరోవైపునా మోహరించిన యుద్ధం జరుగుతున్నదని గుర్తించడం. ఇట్లా గుర్తించడం ఒక నిర్దిష్ట కార్యాచరణకు దారితీస్తుంది గనుక, కార్యాచరణను వ్యతిరేకించడానికే అసలీ ప్రశ్ననే బ్రహ్మ పదార్థం చేసే ప్రయత్నం జరిగింది.

'గ్లోబలైజేషన్ ఆఫ్ కాపిటల్' చదువుతుంటే 'సమాచారపు కుప్పలో కోల్పోయిన జ్ఞానం' అనే టి ఎస్ ఇలియట్ వాక్యం చాలసార్లు గుర్తుకొచ్చింది. పెట్టుబడిదారీ దేశాల నుండి మూడో ప్రపంచంలోకి ప్రవహిస్తున్న విదేశీ ప్రత్యక్షపెట్టుబడి (ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్) గురించి పేజీల కొద్దీ గణాంకాలు ప్రకటించిన ఈ పుస్తకం, ఆ సమాచారపు కుప్పలో పడి అసలు ఎఫ్‌డిఐ ఎందుకొస్తున్నాదో విశ్లేషించడం మరిచిపోయింది. ఎఫ్‌డిఐ వల్ల పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందబోతున్నదని తాను అమాయకంగా నమ్మి పాఠకులను నమ్మించబోయింది.

అసలు ఈ పుస్తక రచనకు తమను పురికొల్పిందని రచయితలు చెప్పుకున్న కారణమే తమ నిరాశను, సందేహాలను, అపనమ్మకాన్ని లోకానికి బదిలీ చేసే ప్రయత్నాన్ని తెలియజేస్తుంది. సామ్రాజ్యవాదాన్ని మరణశయ్య మీద ఉన్న పెట్టుబడిదారీ విధానమని లెనిన్ నిర్వచించాడని పాఠం చెపుతున్నప్పుడు యభైఏళ్ళయినా ఇది నిజంకాలేదు గదా, పెట్టుబడిదారీ విధానం ఇంకా సజీవంగా, శక్తివంతంగా ఉన్నది గదా అని ప్రశ్న వచ్చిందట. నిజానికి ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం కష్టమేమీ కాదు. చారిత్రక గమనంలో ఒక శతాబ్దం ఎక్కువకాలం కాదని చెప్పవచ్చు. పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదం సజీవంగా, ఎక్కువ శక్తివంతంగా కనబడుతున్న ఈ రూపం వెనుక దాగిన బలహీనతల సారాన్ని విప్పిచెప్పవచ్చు. కాని పుస్తకరచయితలు ఈ ప్రశ్నకు బెంబేలు పడిపోయి, జవాబు చెప్పలేకపోయామని, చెప్పిన జవాబులు చెపుతున్న వాళ్ళను కూడ సంతృప్తి పరచలేకపోయాయని అన్నారు. అందువల్ల, మళ్ళీ కొత్త విశ్లేషణకు పూనుకున్న ఫలితంగా ఈ పుస్తకం తయారయింది.

విలువైన సమాచారం, గణాంకాలు ఉండి కూడ దృక్పథంలో లోపాలుంటే ఎంత అసమగ్ర, అపసవ్య విశ్లేషణ వస్తుందో గుర్తించడానికి ఈ పుస్తకం ఒక తాజా ఉదాహరణ. సామ్రాజ్యవాదం తన చివరి యుద్ధంలో అన్ని అస్త్రాలనూ ప్రయోగిస్తున్న దశలో దాన్ని ఎదుర్కోవాలంటే మొట్ట మొదట సరైన దృక్పథం ఉండడం అవసరమని, లేకపోతే మనం గందరగోళపడి, పాఠకులను గందరగోళపెడతామని ఈ రచయితలు గుర్తించాల్సి ఉంది. ○

ఉత్తరాలు

అమర్త్యసేన్ అర్థశాస్త్రం ఏ వర్గం కోసం?

98 నవంబరు 'అరుణతార'లో వచ్చిన వ్యాసంలో వేణుగోపాల్ గారు 'నోబెల్ బహుమతులకు విలువ ఇవ్వక్కర్లేదంటూనే' అమర్త్యసేన్‌కి నోబెల్ బహుమతి వచ్చిన సందర్భంగా ఆ 'మేధావి'ని ఆకాశానికెత్తేశారు.

వేణుగోపాల్ గారు తన వ్యాసం చివరలో 'అమర్త్య సేన్' మన మిత్రుడు, ప్రజల మిత్రుడు, ప్రజా సంక్షేమాన్ని నిజాయితీగా కోరిన మేధావి అంటూ అమర్త్యసేన్‌ని శ్రామిక వర్గ మిత్రుడైనట్టు ప్రశంసించారు. అయితే అమర్త్యసేన్‌కి ఇది వర్గ సమాజమనీ, తాము కోరుతున్న ప్రజా సంక్షేమం పీడక వర్గానికి ఎంతమాత్రమూ అంగీకారం కాదనీ తెలియదనుకోం(పైగా ఈయన మార్క్సిస్టు అయిన మారిస్‌డాబ్ శిష్యుడు!) గానీ, అదంత ముఖ్యమైన సమస్యకాదనీ ఆయన అనుకుంటాడు' అని అంటున్నారు.

'వర్గాలు'అనే సమస్యని ముఖ్యమైన సమస్యగా తీసుకోని అర్థికవేత్తని మార్క్సిస్టు అయిన వ్యక్తి ఇంత ఎత్తున కీర్తించడం చాలా వింతగా వుంది.

ఇది వర్గ సమాజమనీ, దోపిడీ సమాజమనీ తెలిసి కూడా ఆ సంగతి పట్టించుకోకుండా సంక్షేమ పథకాల గురించి అమర్త్యసేన్ ఎందుకు మాట్లాడుతున్నాడు ? అలాంటి వ్యక్తి ప్రజలకి మిత్రుడెలా అవుతాడు ?

పంపిణీలో లోపాల వల్లే కరువు బారిన పడి జనం చచ్చిపోతారని అమర్త్యసేన్ చూపడాన్ని ఎటువంటి విమర్శలేకుండా ప్రశంసాపూర్వకంగా ప్రస్తావించారు వేణుగోపాల్‌గారు. ఉత్పత్తి సాధనాల పంపిణీయే ప్రధానమనీ 'తయారైన ఉత్పత్తి పంపిణీ దాని పర్యవసానమనీ మార్క్సన్నట్ల అయిన వేణుగోపాల్‌గారు గ్రహించలేరా ? అసలు ఉత్పత్తి సాధనాల మీద శ్రామిక వర్గపు పట్టులేకుండా, విద్యా వైద్యమూ, ఆరోగ్యమూ అనే అంశాలలో అందరికీ సమానావకాశాలు కల్పించడం అమర్త్యసేన్‌కి గానీ, ఆయనకు కితాబునిస్తున్న వేణుగోపాల్‌గారికి గానీ సాధ్యమేనా ?

అమర్త్యసేన్ ఆలోచనల్లో మనం ఆలోచించవలసినవీ, అంగీకరించవలసినవీ కూడా ఉన్నాయట ! సంక్షేమ పథకాలేనా అవి ? శ్రమ దోపిడీ గురించి మాట్లాడవలసిన మార్క్సిస్టులు అమర్త్యసేన్‌లాంటి బూర్జువా ఆర్థిక వేత్తలు చూయించే సంక్షేమ పథకాల్ని చూసి ముగ్ధులౌతున్నారు !

ఇంతకీ అమర్త్యసేన్, శ్రామిక వర్గం నుండి పెట్టుబడిదారీ వర్గం దోచుకొనే అదనపు విలువలో నుండి కొంత ముక్కను తగ్గించుకోమని ఆ వర్గానికి ఉపదేశం చేసినందుకేనా ఈ ప్రశంసలు ?

అమర్త్యసేన్ శ్రమ సంబంధాలు మారాలని చెప్పివుంటే, పెట్టుబడిదారీ వర్గం ఈ బహుమానాలిచ్చి గౌరవించి ఉండేదేనా? ఆ సంగతి అమర్త్యసేన్‌కి కూడా తెలుసు. ప్రజల పట్ల ప్రేమగల మనిషి ఆ ప్రజలు దోపిడీలో పడి ఉండగా వడ్డీల ద్వారా వచ్చే ప్రైజు డబ్బుని ఎలా తీసుకుంటాడు ? (తర్వాత ఆ డబ్బుని ప్రజల మొహాన బిచ్చంలా పడేస్తే పడేయవచ్చుగాక). అలాంటి శాస్త్రవేత్తని పట్టుకుని 'లోపం' అనే నాజూకు పదంతోనూ 'అమాయకత్వం' అనే ఉదారవాదంతోనూ ప్రస్తావించడం చాలా దిగ్భ్రమ గలిగించే విషయం.

"ఒకవేళ ప్రపంచీకరణ ప్రజలకేమైనా మేలు చేయగలిగితే దాన్ని సమర్థిస్తాను" అని అన్నారట అమర్త్యసేన్. దాన్ని ప్రజల పట్ల ప్రేమగా వేణుగోపాల్ గారు అభినందిస్తున్నారు. అంటే నిజంగా ప్రపంచీకరణ వల్ల శ్రామిక ప్రజలకు ఏమైనా మేలు ఉందా ? లేదా అనే విషయం తేల్చి చెప్పగల అర్థశాస్త్ర జ్ఞానం అమర్త్యసేన్‌కు లేదా ? అదేం నిజాయితీ ? ప్రపంచీకరణ పెరగడమంటేనే సామ్రాజ్య వాద విస్తరణం అంటే దోపిడీ ద్వారాలు ప్రపంచం నలు మూలలా తెరుచుకోవడమే! మరి ప్రపంచీకరణ మీద ఇంత అధ్యయనం చేసిన వ్యక్తికి ఆ మాత్రం తెలియదా ? తనకి నోబెల్ ప్రైజ్ పేరుతో 4 కోట్ల రూపాయలు బూర్జువా కంపెనీ ఎందుకిచ్చినట్టు? ఒక బూర్జువా ఆయుధ కంపెనీ ఏజంటుని పట్టుకుని మార్క్సిస్టు సంఘంలోని వ్యక్తి ఇంత విచక్షణ లేకుండా పొగడటం నాబోటి మార్క్సిస్టు అభిమానులకు చాలా వికృతంగా ఉంది.

18.1.'99. **- M. యాదగిరి**

మనవి

1998 ఆగస్టు అరుణతారలో 'వేల నిండా వాళ్ళ నెత్తురింకి రోజూ తినే అన్నం నెత్తురోసనేస్తోంది' అనే నాదముని స్వామి ఉత్తరం ప్రచురించాం. తెలంగాణాలో నిత్య ఎన్‌కౌంటర్ల గురించి, హత్యాకాండ గురించి యిటీవల ఎన్‌కౌంటర్ ఘటనలపై ఆవేదనగా రాసిన ఈ ఉత్తరం రెండో పేరా చివరిలో అభ్యంతరకర పదజాలం ఉన్నది. విరసం గౌరవించి, ఆచరిస్తున్న విలువలకు భిన్నంగా ఉన్న వాక్యాలను ఎడిట్ చేయకుండా యథాతథంగా ప్రచురించినందుకు చింతిస్తున్నాం. - సంపాదకుడు

విరసం విశేషాలు

విరసం రాష్ట్ర సాహిత్య పాఠశాల - జనవరి 14, 15

బహిరంగ సభలో 'అక్షరతూణీరం' ఆవిష్కరిస్తున్న డి. రామచంద్రారెడ్డి

కామ్రేడ్ కె.వి.ఆర్ మొదటి వర్ధంతి సందర్భంగా విరసం రాష్ట్ర సాహిత్య పాఠశాల జనవరి 14, 15 తేదీల్లో కావలిలో జరిగింది. విరసం, AILRC సంస్థాపక కార్యదర్శిగా, విరసం అధ్యక్షులుగా విప్లవ సాహిత్యోద్యమానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ కె.వి.ఆర్ అమరత్వాన్నీ, ఆశయ వారసత్వాన్నీ సాహిత్య పాఠశాల ఎత్తిపట్టింది. ఎందరో జ్ఞాత, అజ్ఞాత రచయితల, కళాకారుల ఆచరణను పుణికిపుచ్చుకున్న విరసం చరిత్రలో ఈ సాహిత్య పాఠశాల గుర్తించదగింది.

14వ తేదీ ఉదయం 10.00 గంటలకు కె.వి.ఆర్ నగర్‌లో కామ్రేడ్ గద్దం కోటారెడ్డి కుమారుడు కృష్ణారెడ్డి విరసం పతాకాన్ని ఆవిష్కరించారు. నల్గొండలో అమరుడయిన జననాట్య మండలి కళాకారుడు కామ్రేడ్ పల్లెర్ల స్వామి సహచరి నిర్మల AILRC పతాకాన్ని ఆవిష్కరించారు. సంస్థ అధ్యక్షులు కామ్రేడ్ చలసాని ప్రసాద్ ఎత్తినాం విరసం జెండా..... అంటూ పతాక గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రజాకళామండలి కళాకారులు సాహిత్య సాంస్కృతికోద్యమంలో త్యాగాలు చేసిన అమరులకు పేరుపేరునా లాల్‌సలామ్‌లు చెప్తూ పాట పాడారు. పాఠశాల ఉద్దేశ్యాన్ని అధ్యక్షులు వివరించారు. ప్రతినిధులు, సభ్యులు హాల్లోకి వెళ్ళగానే కె.వి.ఆర్‌పై పాటతో ఉదయం సెక్షన్ ప్రారంభమయింది. కార్యదర్శి కళ్యాణరావు

జిల్లాలోని ప్రజాపోరాట సాంప్రదాయాన్ని, విప్లవ సాహిత్యోద్యమ వారసత్వాన్ని గుర్తుచేస్తూ స్వాగతోపన్యాసం చేశారు.

అనంతరం హిందూ ఫాసిజం వికృతరూపం అనే అంశంపై కామ్రేడ్ షరీఫ్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా హిందూత్వ శక్తులు క్రైస్తవ మైనారిటీలపై దాడులు చేస్తున్న సందర్భంలో హిందూఫాసిజాన్ని మరింత స్పష్టంగా అర్థం చేసుకోవలసి ఉందని అన్నారు. తన సుదీర్ఘమైన ఉపన్యాసంలో మత శక్తులు రాజ్యాధికారాన్ని సంపాదించుకొని ఫాసిజాన్ని అమలుచేస్తున్న తీరు గురించి, అది సామాజిక జీవన కోణాలన్నింటా హిందూత్వాన్ని ఎట్లా పునరుద్ధ రిస్తున్నదో, పెంచిపోషిస్తున్నదో సూక్ష్మస్థాయిలో వివరించారు. బాబ్రీ విధ్వంసానికి ముందు నుండి పాలక వర్గాలు హిందూ మతోన్మాదాన్ని రాజకీయాధికారంతో కలిపి సామాజిక జనానాన్ని, విలువలను హిందుత్వం మాయం చేయడానికి చేసిన ప్రయత్నాలను వివరించారు. ఈ అంశానికి అధ్యక్షత వహించిన కా॥ విమల హిందూత్వం సమాజంలోని దళితుల, మైనారిటీల, స్త్రీల హక్కులను కాలరాస్తున్న తీరు వివరించారు. తర్వాత హిందుత్వ వికృత రూపాన్ని అర్థం చేసుకోవడం, దానికి వ్యతిరేకంగా ప్రజాపోరాటాల ఆవశ్యకతపై విస్తృత చర్చ జరిగింది. డిసెంబర్ అరుణతార హిందుత్వ వ్యతిరేక సంచికను కా॥ వి.వి ఆవిష్కరించారు.

మధ్యాహ్నం 2-30 పూలే, అంబేద్కర్‌ల సాంఘిక పోరాటాలపై కా॥ సుధాకిరణ్ ఉపన్యసించవలసి ఉండింది. అనివార్య కారణాల వల్ల వక్త రాలేక పోవడంతో కులం-వర్గం-సంస్కృతి అనే అంశంపై కా॥ చలసాని ఉపన్యసించారు. కులానికీ, వర్గానికీ ఉండే సంబంధం గురించీ, ఈ రెండింటికీ ఉత్పత్తి సంబంధాల ప్రాతిపదిక గురించి వివరించారు. నిత్య జీవితంలో కుల సంస్కృతి ఎట్లా ప్రవర్తించేదీ వివరించారు. సాంస్కృతిక రంగాన్ని అగ్రకుల శక్తులు అన్నిమార్గాల్లో బ్రాహ్మణీకరించి, హిందూ ఫాసిజానికి భావజాల పునాదిని పెంచి పోషిస్తున్నాయని చెప్పారు. ఈ సెక్షన్‌కు కా॥ పాణి అధ్యక్షత వహించారు.

సాయంకాలం 6.00 గంటలకు కామ్రేడ్స్ శ్రీనివాసమూర్తి, వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కవి సభ జరిగింది. హిందుత్వంపై, క్రైస్తవులపై దాడులు, చంద్రబాబు బూటకపు అభివృద్ధి పైన, నిర్బంధంపైన విరివిగా కవితలు వచ్చాయి. కవి సభలో యువ కవులు ఎక్కువగా పాల్గొనడం విశేషం. తర్వాత ప్రజాకళామండలి, జె.ఎన్.యం బృందాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

15వ తేదీ ఉదయం 9.00 గంటకు 'సాహిత్య విమర్శ - పత్రికారంగం' అనే అంశంపై కామ్రేడ్ చెంచయ్య మాట్లాడారు. అధ్యక్షత వహించిన కా॥ వేణుగోపాల్ సాహిత్య విమర్శ ఒక సాధనంగా సాంస్కృతి రంగంలో నిర్వహించే పాత్ర వివరిస్తూ ప్రస్తుతం పత్రికల్లో సాహిత్యం పేజీ దృష్టి కోణాన్ని విమర్శిస్తూ ప్రారంభించాడు. వక్త చెంచయ్య తెలుగు పత్రికా రంగంలో మొదటి నుండి సాహిత్యం భాగమవుతూ వచ్చిందని, సాహిత్య విమర్శ కూడా ఏదో ఒక రూపంలో కొనసాగుతూ వచ్చిందని వివరించారు. ప్రస్తుతం పత్రికలకు సాహిత్య సామాజిక దృష్టి కంటే వ్యాపార దృష్టి బలంగా ఉండటం వల్ల సాహిత్యంలో నిందలు, అపవాదులు, పొగడ్తలను సాహిత్య విమర్శగా చెలామణిలోకి తెచ్చి విమర్శ సాంప్రదాయాన్ని కలుషితం చేస్తున్నాయన్నారు.

11.00 గంటలకు ఆఫ్రికన్ సాహిత్యోద్యమంపై ఉన్న పాఠం స్థానంలో పాలమూరు కరువు -ప్రజా జీవనంలో దాని ప్రతి ఫలం అనే అంశంపై విరసం సభ్యుడు కా॥ రాఘవాచారి ఉపన్యసించారు. పాలమూరు కరువును గణాంక వివరాల్లో విశ్లేషించే పనికంటే కూడా మానవ సంబంధాల్లో జీవన ప్రమాణాల్లో అవి చేసే విధ్వంసాల్ని గుర్తించవలసిన అవసరాన్ని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో కూడా తెలంగాణకు, ముఖ్యంగా పాలమూరుకు అన్యాయం జరుగుతున్నదని ఆధారాలతో సహా వివరించారు. ఈ కార్యక్రమంలో కా॥ ఉదయ్ అధ్యక్షత వహించారు. మధ్యాహ్నం 2.00 గంటలకు 'నక్సల్బరీ అర్థం చేసుకోవడంలో పెద ధోరణులు" అనే అంశంపై కా॥వి.వి ఉపన్యసించారు. నక్సల్బరీ ఉద్యమానికి ఉన్న గుణాత్మక లక్షణాలను, విప్లవ లక్షణాలను వక్రీకరించడం, వ్యతిరేకించడం ఒక పెడధోరణిగా ఎదిగింది. సామాజిక వైరుధ్యాలన్నింటిని చూడటానికి, ప్రశ్నించడానికి నక్సల్బరీలో మూలాలున్నాయి. సమస్త సామాజిక అంశాలను నక్సల్బరీ ప్రభావితం చేస్తున్నది. వాటిని విప్లవీకరించడానికి జరుగుతున్న కృషిని వ్యతిరేకించడానికి పూనుకోవడం అన్నిటికన్నా పెడధోరణి అని వివి తన సుదీర్ఘ ఉపన్యాసంలో నక్సల్బరీ విస్తృతినీ వివరించారు. ఈ సెక్షన్‌కు కామ్రేడ్ కళ్యాణరావు [illegible] అధ్యక్షత వహించారు.

అనంతరం కె.వి.ఆర్. ప్రాంగణం [illegible] అరుణ పతాకాలతో, విప్లవ నినాదాలతో [illegible] జోహార్లు చెప్తూ కావలి పట్టణం ప్రధాన వీధుల గుండా ఊరేగింపు పల్లెర్ల స్వామి వేదిక ([illegible] ఆవరణ) చేరుకుంది. బహిరంగ సభకు కా॥ [illegible] అధ్యక్షత వహించారు. కా॥ [illegible] కళ్యాణరావు, వేదిక కన్వీనర్ సవీ[illegible] బహిరంగ సభ ప్రారంభంతో కె.వి.ఆర్ 'అక్షర తూణీరాన్ని' కె.వి.ఆర్ సన్నిహితులు [illegible] వ్యవస్థాపకులు డి. రామచంద్రారెడ్డి ఆవిష్క రించారు. పాఠశాల సందర్భంలో చేసిన తీర్మానాలు [illegible] కార్యదర్శి వివరించారు. కా॥ గద్దర్ [illegible] జోహార్లు చెప్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు [illegible] నిర్బంధం గురించి, ప్రజాకళల [illegible] వాద సంస్కృతి చొరబాటు [illegible] పాడారు. దాదాపు 5 వేల మంది [illegible] బహిరంగ సభలో వక్తలు సాహిత్య రంగం [illegible] నిర్వహిస్తున్న పాత్ర, BJP హిందుత్వ రాజ [illegible] సామ్రాజ్యవాదం, చంద్రబాబు [illegible] వివరించారు. కా॥ గద్దర్, ప్రజా కళా [illegible] సాంస్కృతిక ప్రదర్శనలు విప్లవ స్ఫూర్తిని [illegible] అందిస్తూ ఆకట్టుకున్నాయి

ఆరువందల మంది ప్రతినిధులతో [illegible] పాటు జరిగిన సాహిత్య పాఠశాల సాహిత్య [illegible] అంశాలను విస్తృతంగా చర్చించి [illegible] విప్లవోత్సాహంతోను, క్రమశిక్షణగాను [illegible] జరిగింది. ఈ సందర్భంగా విరసం [illegible] మార్క్సిస్టు వ్యతిరేక రచనలపైన [illegible] తప్పిన బాలగోపాల్ అనే పుస్తకాన్ని [illegible] ఆవిష్కరించాడు. ఈ అంశంపై [illegible] రాసిన 'కల్లోలంలో మేధ [illegible], [illegible] ఉదాహరణ' అనే పుస్తకానీ కా॥ [illegible] ఆవిష్కరించారు. ఖమ్మం స్టడీ సర్కిల్ [illegible] 'కులం-వర్గం', 'పరాయీకరణ' [illegible] చలసాని, రావిశాస్త్రీయం [illegible] కాకరాల ఆవిష్కరించారు [illegible] కవిత్వాన్ని రవిచంద్ర, వడ్డెబోయిన [illegible] మార్గం రిపోర్ట్' కవిత్వాన్ని వేణు, [illegible] 'దేవుడు, దయ్యాలు, మను[illegible]' [illegible] శ్రీనివాసమూర్తి, పతంజలి '[illegible]' సంకలనాన్ని కా॥ దానీ ఆవిష్కరించారు

విరసం కృష్ణాజిల్లా యూనిట్ సభ్యుడు 'భరద్వాజ' బహిష్కరణ

విరసం అభిమానులు, నిజమయిన అభిమానులు అనే పేరుతో గత సంవత్సరం రెండు కరపత్రాలు వెలువడ్డాయి. వీటిలో [illegible] కొందరు సభ్యులపై దుష్ప్రచారాలు, నిందారోపణలు ఉన్నాయి. సంస్థను విచ్ఛిన్నం చేయాలనే కుట్రపూరిత ఆలోచనలనుంచే కరపత్రాలు విడుదలయ్యాయి. విరసం కార్యవర్గం వీటిపై పరిశీలన జరపడానికి ఒక ఎంక్వయిరీ కమిటీని నియమించింది. కమిటీ [illegible] సమాచారం ఆధారంగా జనవరి 13, 14 తేదీల్లో కావలిలో జరిగిన సర్వసభ్య సమావేశం విస్తృతంగా చర్చ చేసింది. కరపత్రాలు రావడం వెనుక కృష్ణాయూనిట్ సభ్యుడు భరద్వాజ పాత్ర ఉన్నట్లు నిర్ధారణయింది. కార్యవర్గం ప్రతిపాదనలు సర్వసభ్య సమావేశం [illegible] భరద్వాజను సంస్థ నుండి బహిష్కరించింది.

ఈ కరపత్రాలపై జనరల్ బాడీ చర్చల వెలుగులో రూపొందించిన సమాధానాన్ని వచ్చే సంచికలో ప్రచురిస్తాం.

వ్యక్తిత్వం

చంద్రశేఖర్ ఆజాద్

టి. కృష్ణాబాయి

సహాయ నిరాకరణోద్యమం (1920 - 22) దేశం నలుమూలలా ఉవ్వెత్తుగా ఉరకలు వేస్తోంది. ప్రజలు వీధుల్లోకి పరుగులతో వచ్చి ఎక్కడికక్కడ ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారు. దేశం యావత్తూ ఒక్క తాటి మీద నిలబడింది. తెల్ల ప్రభుత్వానికి గంగవెర్రులెత్తి దారుణ నిర్బంధాన్ని ప్రయోగించింది. కాశీలో పెద్ద ప్రదర్శన జరుగుతోంది. నినాదాలతో వాతావరణమంతా కోలాహలంగా వుంది. తెల్ల పోలీసులు రంగంలోకి దిగి వూరేగింపుమీద విరుచుకు పడ్డారు. లాఠీలు ప్రయోగించారు. ఊరేగింపులో జనం కొందరు కకావికలయ్యారు. ఆ దెబ్బల్నీ, బెదిరింపుల్నీ వేటినీ లెక్క చెయ్యకుండా ఒక కుర్రోడు ధైర్యంగా నిలబడ్డాడు. అతనికి నిండా 15 ఏళ్ళు కూడా లేవు. పోలీసులతన్ని అరెస్టు చేసి కేసు పెట్టి మేజిస్ట్రేటు ముందు హాజరు పరిచారు. మేజిస్ట్రేటు విచారణ -

నీ పేరేమిటి ? - ఆజాద్ !

తండ్రి పేరు ? - స్వాతంత్ర్యం !

మీ ఇల్లెక్కడ ? - జైలు !

పోలీసులతో పాటు మేజిస్ట్రేటుక్కూడా ముచ్చెమటలు పోశాయి. అతనికి 15 బెత్తపు దెబ్బల శిక్ష వేశాడు.

స్కూల్లో పంతులు కొట్టే పేము బెత్తపు దెబ్బల్లాంటివి కావు పోలీసుల దెబ్బలు. నిలువుగా వున్న నిలుచదరపు చెక్కకి రెండు చేతులూ కట్టేస్తారు. గుడ్డలు తీసేస్తారు. పిర్రల మీద మలాంలాంటి మందు పూస్తారు. నీళ్ళలో నానబెట్టిన బెత్తాలతో పిర్రల మీద గట్టిగా కొడతారు. మొదటి దెబ్బకే రక్తం చిందుతుంది. కాని దెబ్బ దెబ్బకీ 'అబ్బా !' అనకుండా ఆజాద్ వందేమాతరం, మహాత్మా గాంధీకీ జై అని నినదించాడు. ఈ పట్టుదల, ధైర్యసాహసాలే అతన్ని చిరస్మరణీయుడిని చేశాయి. అప్పటినుంచీ ఆజాద్ విప్లవకార్యక్రమాలకే అంకితమయ్యాడు.

అతని అసలుపేరు చంద్రశేఖర్. ఆనాటినుంచీ అతను చంద్రశేఖర్ 'ఆజాద్'గా పేరుపొందాడు. అతనిది నిరుపేద కుటుంబం. బాంపరా అనే వూళ్ళో పుట్టి పెరిగాడు. ఆ వూరు అప్పట్లో యు.పి.లో వున్నా ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో వుంది. తివారి, జగరాణీదేవి తల్లిదండ్రులు. తండ్రి తోటకాపరిగా చేసినా పది రూపాయల జీతంతో పనిచేసేవాడు. తివారి కోపదారి. ఆజాద్ ఎంత అల్లరి చేసినా తల్లిగారాబం చేసేది. తండ్రి కొడుతూండేవాడు. ఒకసారి ముత్యాల వర్తకుడు ఊళ్ళోకి వచ్చాడు. అతను చెప్పే బొంబాయి ముచ్చట్లువిని అతనితో పాటు బొంబాయి వెళ్ళిపోయాడు ఆజాద్ - ఇంట్లో చెప్పా పెట్టకుండా. బొంబాయి నగరం మిరుమిట్లు గొలిపింది. అంగట్లో అన్నీ వున్నాయిగాని ఆజాద్ చేతిలో డబ్బులేదు. కొన్నాళ్ళు ఓడకూలీగా పనిచేశాడు. జీతం డబ్బు చాలేదికాదు. నగరజీవితం దుర్భరంగా తోచింది. తిరుగు ప్రయాణానికి రైలెక్కాడు. ఊరు వెళ్ళబుద్ధి కాక కాశీలో దిగిపోయాడు. కాశీలో బెత్తపుదెబ్బలు తిన్నాకకూడా, కొన్నాళ్ళు ఉధృతంగా నడిచిన ఉద్యమంలో ఆజాద్ పనిచేశాడు. చౌరీచౌరా సంఘర్షణ సాకుతో గాంధీ ఉద్యమాన్ని ఆపేసిన తర్వాత దేశంలోని యువతరం సాయుధపోరాట మార్గాలు అన్వేషించసాగింది. హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌లో ఆజాద్; రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాక్ ఉల్లాఖాన్ మొదలైనవారు చేరారు. సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు గనక ఆయుధాల తయారీకీ, మందుగుండుకి డబ్బు అవసరం. ప్రభుత్వం సొమ్ముదోచి, దానితోనే ప్రభుత్వాన్ని కూలదోయాలని పథకం వేసుకున్నారు. తొలి చర్యగా కాకూరి రైలు దోపిడీ (1925) చేశారు. ఇంతకీ ఆ దోపిడీలో వీళ్ళకైవసం చేసుకోగలిగింది కేవలం 1541/- రూ॥లు ! అయితే ప్రభుత్వం కాకోరి కుట్ర కేసు నడిపేందుకు పదిలక్షల రూపాయలు ఖర్చు చేసింది !! అంటే ఇప్పటి విలువ ప్రకారం పదికోట్లు అన్నమాట ! కాకోరికుట్ర కేసులో నలుగురిని ఉరితీశారు (రాంప్రసాద్ బిస్మిల్; రాజేంద్రనాథ లాహిరి, రోషన్ సింగ్, అష్ఫాకుల్లాఖాన్ వారసీ. ఎంతో మందికి యావజ్జీవకారాగారవాస శిక్ష విధించారు.

"ముస్లిం అయిన అష్ఫాకుల్లాఖాన్ విప్లవపార్టీలో చేరి ఆర్య సమాజికుడైన రాంప్రసాద్ బిస్మిల్‌కి కుడి భుజం అయి ఉరిశిక్షకి లోనయ్యాడు. మరి భారతదేశంలోని హిందూ ముస్లింలు తమ చిన్న చిన్న స్వార్థప్రయోజనాలని విస్మరించి దేశం కోసం ఒక్కటికాలేరా?" అని బిస్మిల్ తన ఆఖరి క్షణాల్లో ఎంతో ఆర్తితో పలవరించాడు. అది ఇప్పటికీ కొరుకుడుపడనిదే కదా !

కాకోరి కుట్రకేసులో ఆజాద్ కూడా ముద్దాయే కాని అతను పోలీసులకి చిక్కలేదు. ఆనాటినుంచీ అజ్ఞాతవాసంలో వుంటూ అనేక ప్రాంతాలు తిరుగుతూ విప్లవకారుల్ని సమైక్యపరిచేందుకు విశేషంగా కృషి చేశాడు. అందులో భాగంగానే భగత్‌సింగ్, శివవర్మ, విజయకుమార్ సిన్హాలాంటి వారితో కలిసి హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీని స్థాపించారు. దానికి సామ్యవాద లక్ష్యంవుంది, యుద్ధ వ్యూహం వుంది. దాని కమాండర్ ఇన్ చీఫ్ చంద్రశేఖర ఆజాద్.

ఆజాద్‌ది భారీకాయం. "నువ్వు లావు కదా, ఒక ఉరితాడు సరిపోదు' 'అని భగత్సింగ్ ఎగతాళి చేస్తే "నేనసలు ఉరికంబం ఎక్కితేగదా ! అరెస్ట్ అయి జైల్లో చేతులు కట్టుకు కూర్చోడం నావల్లకాదు. నా పిస్తోలులో వున్న 8 గుళ్ళూ కాక, మరో 8 గుళ్ళ మాగజీన్ వుంటుంది కద. పదిహేను గుళ్ళతో శత్రువుని కాలుస్తాను. పదహారోది ఇక్కడ" అని కణతకి పిస్తోలు ఆనించుకునేవాడు. చివరికి అక్షరాలా అంతే చేశాడు.

అతని రైఫిల్ గురి గొప్పది. సహచరులకి గురి నేర్పించడం అతనికి మహా ఆనందం. ఎప్పుడూ కసరత్తు చేస్తూనో, చేయిస్తూనో, రైఫిల్ తుడుస్తూనో కనిపించేవాడు.

"ఇంగ్లీష్ వాళ్ళు పరిపాలకులుగా ఉన్నంతకాలం యుద్ధం తప్పదు. వాళ్ళతో రాజీబేరాలు, ఒప్పందాలు అర్థంలేని మాటలు., వాళ్ళు మూటాముల్లె సర్దుకుని పోయేదాకా మనం యుద్ధం సాగించాల్సిందే" అనేదే అతని హెచ్చరిక.

ఆజాద్‌ని దుడుకు వాడనుకుంటారుగాని, యాక్షన్ విషయంలో చాలా జాగ్రత్తవహిస్తాడు. "చావడానికీ చంపడానికి సిద్ధమైనా ఈ యాక్షన్ ఎంతవరకు విజయవంతమవుతుంది ?" అని అంచనావేయడంలో నేర్పరి. కాకోరి కుట్రకేసులోగాని, శాండర్స్ హత్య కేసులోగాని, అసెంబ్లీలో బాంబు కేసులోగాని ఉరిశిక్షల పాలయిన సహచరుల్ని జైళ్ళ నుంచీ తప్పించే ప్రయత్నాల్లో పరిస్థితులు అనుకూలించకపోతే యాక్షన్ విరమించేవాడేగాని దుస్సాహసానికి ఒడిగట్టేవాడు కాదు.

విప్లవానికి బాంబుల ఫ్యాక్టరీ ఎంత అవసరమో, ప్రెస్ కూడా అంత అవసరమని నొక్కి చెప్పేవాడు.

ఆజాద్‌కి ప్రాణం పెట్టేమిత్రులు, అభిమానులు కోకొల్లలు. అతని వ్యక్తిత్వం, నిస్వార్థం ఎందరికో ప్రీతిపాత్రం. "కనీసం చలికాలంలోనయినా ఉన్నిబట్టలు వేసుకో" అని మిత్రులు బతిమాలితే "మా కామ్రేడ్స్ 34 మందికీ చాలినన్ని ఉన్నిబట్టలు దొరికిననాడు నేనూ వేసుకుంటా" నన్నాడు. ముతకపంచె, చొక్కా అతని వేషం.

ఆజాద్‌కి స్త్రీలంటే చాలాగౌరవం. కాని బ్రహ్మచర్యం గురించి సనాతన భావాలుండేవి. స్త్రీ, ప్రేమ, సౌందర్యం అతనికి సరిపడవు. స్త్రీప్రస్తావన రాగానే "స్త్రీ నూదంటురాయిలాంటిది. మనం సైనికులం. అడదానితో పనేమిటి ?" అనేవాడు. కాని క్రమేపీ మార్పు వచ్చింది. సహచర వీరవనితల్నీ, త్యాగమూర్తుల్నీ చూసి మనసు మార్చుకున్నాడు. విప్లవం జీవితాంతం కొనసాగించవలసిన ఉద్యమం. అయినప్పుడు ఆదర్శవంతురాలైన విప్లవకారిణి తారసపడితే పెళ్ళాడ్డం ఉత్తమం. అడవుల్లో, కొండల్లో విప్లవకార్యాచరణలో, యుద్ధంలో కూడా కలిసిమెలిసి వుంటాం' అనేవాడు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు ఉరికంబం (23-3-1931) ఎక్కేందుకు సరిగ్గా నెల ముందుగానే చంద్రశేఖర ఆజాద్ అలహాబాద్‌లో పోలీసులతో హోరాహోరి పోరాడి ప్రాణాలు వదిలాడు (27-2-1931). ఇది బూటకపు ఎన్‌కౌంటర్ గాదు, నిజమయిందే. అయితే అతను బతికుండగా అతని ఫోటో కూడా చేజిక్కించుకోలేని పోలీసులు, అయిదేళ్ళపాటు అజ్ఞాతవాసంలో వున్న ఆజాద్‌ని ఎలా పట్టుకోగలిగారు ? అంటే ఆనాటికే కత్తుల సమ్మయ్యలూ, జడల నాగరాజులూ, సోమ్లా నాయక్‌లు వున్నారన్న మాట !

అలహాబాద్ ఆల్‌ఫ్రెడ్ పార్కులో ఉదయం 9 గంటలకి ఆజాద్ తన సహచరుడితో ఓ చెట్టుకింద కూర్చుని ముఖ్యమైన విషయాలు చర్చిస్తున్నాడు. ఇంతలోనే చుట్టుముట్టారు పోలీసులు. ఈ వీరసింహాన్ని ప్రాణాలతో పట్టుకోలేమని ఏకంగా కాల్పులతోనే మొదలెట్టారు. సిఐడి పోలీసు సూపరింటెంట్ నాట్ బాపర్ కారు దిగుతూనే ఆజాద్‌ని కాల్చాడు. కుడితొడ ఎముక విరిగిపోయింది. తన సహచరుణ్ణి పారిపొమ్మని చెప్పి పిస్తోల్ కోసం కుడిచెయ్యి జేబులోకి పోనిచ్చాడు. చెట్టుచాటునుంచీ ఒకగుండు కుడిచేతిని చీలుస్తూ వచ్చి ఊపిరితిత్తుల్ని దెబ్బతీసింది. కుడి చెయ్యి లేకపోతేనేం

(తరువాయి 41వ పేజీలో)

విరసం సాహిత్య పాఠశాల - జనవరి 14, 15

కావలి



KLVA(0)M116

క్రయిమ్ అండ్ పనిష్మెంట్, ది గాంబ్లర్, ది ఇడియట్, ది డెవిల్సు, ది బ్రదర్సు ఆఫ్ కరమజుల్, శ్వేతరాత్రులు, పేదజనం మొదలైన మహోన్నత రచనలు చేసిన దోస్తోవ్‌స్కి జనవరి 28, 1881 న అమరుడయ్యాడు. ఆయన అంతిమయాత్రలో 30 వేల మంది పాల్గొన్నారు. రష్యన్ చరిత్రలో ఒక రచయిత అంతిమయాత్ర అంత గొప్పగా జరగటం మొదటిదీ, చివ్వరిదీ కూడా.

Printed at Nagendra Press, VJA-2, on behalf of Venkataramana Printers, Guntur-1,
for Revolutionary Writers' Association

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	**KLVA101M116**
పుస్తకం పేరు	అరుణతార
తారీఖు	**08 February 2025**
ముందు అట్ట	ఉంది
వెనుక అట్ట	ఉంది
మొత్తం పేజీలు	1+0-53
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	Susmitha
పేజీలు విడదీసినది	Bhanu sree
స్కాన్ చేసినది	akshaya
పరీక్ష చేసినది	sireesha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good.